04-3Pg1exHMNWJQE 1 GNT_04-3Pg1exHMNWJQE.qxd 04/Mar/26 12:03 AM Page 1

ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త
epaper.vaartha.com WWW.VAARTHA.COM
గుంటూరు
fb.com/vaartha Digital
Published from Guntur, Vijayawada, Hyderabad, Visakhapatnam, Rajahmundry, Nizamabad, Ongole, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem, Srikakulam
4-3-2026 బుధవారం సంపుటి: 32 సంచిక: 32 పేజీలు: 12 వెల: 6.50

యుద్ధంతో ఆయుధ సంపద ఆవిరి
యూట్యూబ్‌లో ప్రధాని మోడీకి 30 మిలియన్ల ఫాలోయర్లు
9వ



# హోరా హోరీ

- అమెరికా దౌత్యకార్యాలయాలపై ఇరాన్ క్షిపణి దాడులు
- యుద్ధనౌకపై దాడిలో ముగ్గురు భారతీయులు మృతి
- అమెరికా మిలిటరీ బేస్‌లే లక్ష్యంగా ఇరాన్ దాడులు
- ఇరాన్ అధ్యక్ష భవన కాంప్లెక్స్ ధ్వంసం చేసిన ఇజ్రాయెల్
- 1000కిపైగా నిలిచిపోయిన విమాన సర్వీసులు
- చర్చలకు పిలుస్తున్నారు, కానీ చాలా ఆలస్యమైందన్న ట్రంప్



## వార్-4

**టెహ్రాన్,టెల్‌అవీవ్,వాషింగ్టన్, మార్చి 3:** అమెరికా ఇజ్రాయెల్ జాయింట్ ఆపరేషన్‌లో వందలకొద్దీ డ్రోన్లు, క్షిపణులు బాంబులతో ఇరాన్ నగరాలను టార్గెట్‌చేసి దాడులుచేస్తుంటే ఇరాన్‌కూడా తక్కువేమీ తినలేదంటూ పది గల్ఫ్‌దేశాల్లో ఉన్న అమెరికా ఎంబసీలను టార్గెట్‌చేసి దాడులు చేస్తోంది. తాజాగా ఇజ్రాయెల్ క్షిపణులు ఇరాన్ ఎయిర్‌పోర్టును టార్గెట్‌చేసి దాడులుచేస్తే ఇరాన్ క్షిపణులు ఇజ్రాయెల్‌లోని టెల్ అవీవ్ ఎయిం పోర్టు లక్ష్యంగా దాడులుచేయడంతో ఉద్రిక్తతలు మరింతగాపెరిగిపోయాయి. ట్రంప్ వైఖరి రోజు రోజుకూ మారుతోంది. యుద్ధం ఇప్పట్లో ముగుస్తుందని భావించడంలేదని, రానున్న రోజుల్లో మరింత తీవ్రస్థాయి యుద్ధంచేస్తామంటూ చేసిన హెచ్చరికలు కూడా ఇరాన్ ఖాతరు చేయలేదు. సౌదీపై జరిపిన దాడుల్లో కేవలం అమెరికా స్థావ రాలేకాకుండా >>2

# స్త్రీ శక్తి పథకంతో తగ్గిన ప్రమాదాలు



- దేశానికే ఆదర్శంగా డ్వాక్రా సంఘాలు
- దశలవారీగా సూపర్ సిక్స్ పథకాల అమలు
- మైక్రో ఎంట్రాప్రెన్యూర్లు 93 వేల మంది..
- అధికారులతో సమీక్షలో సిఎం చంద్రబాబు

**విజయవాడ,మార్చి3,ప్రభాతవార్తప్రతినిధి:** స్త్రీ శక్తి పథకం అమలు తరువాత రాష్ట్రంలో రోడ్డు ప్రమాదాలు గణనీయంగా తగ్గాయని ఏపీ చంద్రబాబు నాయుడు తెలిపారు. మంగళవారం రాజధాని అమరావతిలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రకాశం జిల్లా ఉన్నతాధికారులతో సమీక్షను వర్చువల్‌గా నిర్వహించారు. ఈ సందర్భంగా రోడ్డు ప్రమాద మృతుల సంఖ్య జిల్లాలో గణనీయంగా తగ్గిందంటూ సీఎం చంద్రబాబు దృష్టికి జిల్లా ఎస్పీ హర్షవర్థన్ రాజు తీసుకెళ్లారు. స్త్రీ శక్తి పథకం అమలుకు ఆరు నెలల ముందు, తర్వాత పోల్చుకుంటే..19 శాతం మేర మరణాలు తగ్గినట్టు ఈ జిల్లా పోలీసులు ఇచ్చిన నివేదికలో స్పష్టం చేశారు. ఈ నేపథ్యంలో రాష్ట్రవ్యాప్తంగా ఇదే తరహా అధ్యయనం చేయించాలంటూ ఉన్నతాధికారులకు సీఎం చంద్రబాబు ఆదేశించారు. గతంతో పోల్చుకుంటే ప్రకాశం జిల్లాలో10 శాతం మేర మరణాలు తగ్గినట్టు నివేదికలో వెల్లడించారు. దాంతో రోడ్డు ప్రమాదాలపై రాష్ట్రవ్యాప్తంగా అధ్యయనం చేయాలంటూ ఉన్నతాధికారులకు సీఎం చంద్రబాబు సూచించారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత సూపర్ సిక్స్ పథకాలను దశల వారీగా ప్రవేశపెట్టి.. అమలు చేస్తోంది. అందులో ఒక్కటి స్త్రీ శక్తి పథకం. ఈ పథకంలో భాగంగా మహిళలకు ఉచితంగా ఆర్టీసీ బస్సులో ప్రయాణం కల్పించారు. ఈ పథకంతో రాష్ట్రంలో రోడ్డు ప్రమాదాలు గణనీయంగా తగ్గుతున్నాయి.ఈ మేరకు ప్రకాశం జిల్లా పోలీసుల అధ్యయనంలో వెలుగులోకి వచ్చింది. ఈ తరహాలోనే స్త్రీశక్తి పథకం అమలు అనంతరం ఎంత మేరకు రోడ్డు ప్రమాదాలు తగ్గాయనే అంశంపై అధ్యయనం చేయాలని సీఎం చంద్రబాబు ఆదేశించారు. మహిళల ఆర్థిక ప్రగతి కోసం తాను స్థాపించిన డ్వాక్రా సంఘాలు దేశానికే ఆదర్శంగా నిలిచాయని సీఎం చంద్రబాబు అన్నారు. పొదుపు సంఘాల ద్వారా మహిళలు ఆర్థిక స్వావలంబన సాధించినందుకు సంతోషంగా ఉందన్నారు. .డ్వాక్రా సంఘాలను చూస్తే నాకు ఎంతో గర్వంగా ఉంటుంది. మహిళలు ఆర్థికంగా వారి కాళ్లపై సొంతగా నిలబడాలనే ఉద్దేశంతో నేను 30 ఏళ్ల క్రితం డ్వాక్రా వ్యవస్థను తీసుకొచ్చాను. ఆనాడు డ్వాక్రా మహిళలు మీటింగుల కోసం బయటకు వస్తే ఎంతోమంది ఎగతాళి చేశారు. కానీ నేడు డ్వాక్రా సంఘాలు తిరుగులేని వ్యవస్థగా దేశంలోనే రికార్డు సృష్టించాయి. డ్వాక్రా, మెప్మా సంఘాలు నాకు ఎప్పుడూ ప్రత్యేకమే. రాష్ట్రంలో కోటీ 13 లక్షలమంది డ్వాక్రా మహిళలు రూ. 26 వేల కోట్ల నిధిని, రూ. 5,200 కోట్ల కార్పస్ ఫండ్‌ను ఏర్పాటు చేసుకోవడం గొప్ప విషయం. 2024-25లో డ్వాక్రాసంఘాలు రూ. 46,590 కోట్ల బ్యాంకు రుణాలు తీసుకున్నారు. సరస్ మేళాల ద్వారా సంప్రదాయ హస్తకళలు, హ్యాండ్లూమ్స్, స్థానిక ఆహార ఉత్పత్తులకు బ్రాండింగ్ తీసుకు >>2

# వన్యప్రాణి సంరక్షణకే 'హనుమాన్'

**విజయవాడ,మార్చి3,ప్రభాతవార్తప్రతినిధి:**వన్యప్రాణుల వల్ల పంటనష్టం, ప్రాణనష్టం జరగకుండా చూస్తామని ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ చేసారు. వన్య ప్రాణాలు ద్వారా నష్టం ఘటనలు జరిగిన వెంటనే స్పందించి సహాయం చేసేలా చర్యలు చేపడతామన్నారు. బాధితులకు పరిహారం అందించడం హనుమాన్ ఫౌండేషన్ చూస్తుందన్నారు.ప్రపంచ వన్యప్రాణుల కార్యక్రమంలో ఆయన ముఖ్యఅతిధిగా పాల్గొన్నారు. పూర్తి అధునాతన సాంకేతికతతో రూపొందించిన 100కు పైగా హనుమాన్ వాహనాలను పవన్ కళ్యాణ్ జెండా ఊపి ప్రారంభించారు. హనుమాన్ డిజిటల్ యాప్, అధునాతన సాంకేతికతతో అటవీశాఖ ఆధ్వర్యంలో అభివృద్ధి చేసిన జి.పి.ఎస్. ట్రాకింగ్ సిస్టంను ప్రారం భించారు. అంతకు ముందు అటవీశాఖకు సంబంధించి వివిధ విభాగాల్లో అత్యుత్తమ పనితీరు కనబర్చిన సిబ్బంది, సేవలు అందిస్తున్న ఎన్జీవోలకు పవన్ కళ్యాణ్ చేతుల మీదుగా ప్రశంసా పత్రాలు అందజేశారు. హనుమాన్ ఫౌండేషన్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో ఏర్పాటు చేసిన ప్రత్యేక గ్యాలరీలను పవన్ కళ్యాణ్ ఆసక్తిగా తిలకించారు.అందులో 19 ర్యాపిడ్ రిలీఫ్ రెస్పాన్స్ వాహనాలు ఉన్నాయి. వన్యప్రాణులు గాయ పడిన సందర్భాల్లో వాటిని తరలించేందుకు వీలుగా పూర్తి స్థాయి సౌకర్యాలతో వీటిని సిద్ధంచేశారు. వీటితోపాటు స్పాట్‌లో చికిత్స అందించేందుకు వీలుగా ఆంబులెన్స్‌లు, కాంపా వాహనాలు ఉన్నాయి. మొదట ర్యాపిడ్ రిలీఫ్ రెస్పాన్స్ వాహనాలు, హనుమాన్ ఆంబులెన్స్ లను పరిశీలించి సౌకర్యాలను అడిగి తెలుసుకున్నారు. ఆంధ్రప్రదేశ్ అటవీ శాఖ పరిధిలో సంచరించే వన్యప్రాణులు వివరాలు, సంరక్షణకు తీసుకుంటున్న చర్యలు, రెస్క్యూ ఆపరేషన్స్ లో వినియోగించే కిట్లు, జనావాసాల్లోకి వచ్చిన పులులు లాంటి వన్య మృగాలను బంధించే బోన్లు, అటవీశాఖ పరిధిలో పెరిగే ఔషదాల మొక్కలు, ఉత్పత్తుల వివరాలను అధికారులు, ఎన్జీవోలు గ్యాలరీల రూ పంలో పవన్ కళ్యాణ్‌కి వివరించారు. ఈస్ట్రన్ ఘాట్స్ లో సంచరించే కింగ్ కోబ్రా తదితర పాముల వివరాలు తెలియజేస్తూ ఇచ్చిన ప్రజంటేషన్ ఆకట్టుకుంది. >>2



మంగళవారం 'హనుమాన్' ప్రాజెక్ట్ యాప్ కార్యక్రమంలో జ్యోతి ప్రజ్వలన చేస్తున్న పవన్ కల్యాణ్

- రాష్ట్ర అటవీ చరిత్రలో ఈ ప్రాజెక్ట్ కీలక అడుగు
- ఏనుగుల వల్ల నష్టం జరగకుండా చర్యలు
- అటవీ సరిహద్దు గ్రామాల్లో అలర్ట్
- డి.సిఎం పవన్ కల్యాణ్

# గల్ఫ్ నుంచి తీసుకొస్తున్నాం



- తెలుగువారిని రక్షించేందుకు చర్యలు
- నిత్యం అందుబాటులో ఎపిఎన్ఆర్‌టి
- మంత్రి కొండపల్లి శ్రీనివాస్

**విజయవాడ,మార్చి3,ప్రభాతవార్తప్రతినిధి:** ఇజ్రాయిల్ - ఇరాన్ దేశాల యుద్ధ తీవ్రత కారణంగా గల్ఫ్ దేశాల్లో ఉన్న తెలుగు వారి రక్షించుకోవడం, వారిని క్షేమంగా చూసుకునేందుకు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఆధ్వర్యంలోని ఏపీఎన్నార్టీఎస్ పూర్తి స్థాయిలో చర్యలు చేపడుతున్నట్లు రాష్ట్ర ఎన్.ఆర్.ఐ సాధికారిత వ్యవహారాలశాఖ మంత్రి శ్రీ కొండపల్లి శ్రీనివాస్ తెలిపారు. ఏపీఎన్నార్టీ కోఆర్డినేటర్లతో ఏపీ ఎన్నార్టీ నిర్వహించిన జూమ్ కాల్ లో మంత్రి కొండపల్లి శ్రీనివాస్ పాల్గొని పలు సూచనలుచేసారు. ఈ సందర్భంగా అక్కడి తెలుగు వారు పడుతున్న ఇబ్బందులు స్వయంగా అడిగి తెలుసుకున్నారు. ఏయే దేశంలో ఏ విధమైన పరిస్థితులు ఉన్నాయనే దానిపై >>2

## కల్తీ పాలు ఘటన మరొకరి మృతి

**ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా బ్యూరో మార్చి3 ప్రభాతవార్త:** రాజమహేంద్రవరంలో జరిగిన పాలు కల్తీ ఘటనలో కిమ్స్ హాస్పిటల్ లో చికిత్స పొందుతున్న జి.సూర్యారావు (81) మంగళవారం చికిత్స పొందుతు మృతి చెందినట్లు జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి కె వెంకటేశ్వర రావు పత్రిక ప్రకటనలో తెలిపారు. కల్తీపాలు ఘటనలో ఇప్పటి వరకు 7గురు మృతి చెందగా, 13మంది వివిధ ఆసుపత్రుల్లో చికిత్స పొందుతున్నట్లు తెలిపారు. చికిత్స పొందుతున్న వారి ఆరోగ్య పరిస్థితి నిరంతరం పర్యవేక్షణలో ఉండగా, అవసరమైన అన్ని వైద్య చర్యలు కొనసాగుతున్నాయన్నారు. కిమ్స్ అస్పత్రిలో 6గురు, డెల్టా అస్పత్రిలో3, రైన్ బోలో 3 రవి చైతన్య హాస్పిటల్ లో ఒకరు చికిత్స పొందుతున్నట్లు తెలిపారు.

## వాసుదేవ రెడ్డికి పోలీసు కస్టడీ

**విజయవాడ,మార్చి3,ప్రభాతవార్తప్రతినిధి:** ఏపీ లిక్కరు స్కామ్‌లో కీలక నిందితునిగా ఉన్న వాసుదేవరెడ్డికి పోలీసుల కస్టడీకి న్యాయస్థానం అనుమతించింది. ఇటీవలే లిక్కర్ స్కామ్‌లో నిందితునిగా ఉన్న వాసుదేవరెడ్డి సిట్ పోలీసులుఅరెస్ట్ చేసారు.ఆయన స్కామ్ కీలకసూత్రదారిగా ఉన్నందున ఆయనను కనీసం వారంతగ్గకుండా కస్టడీకి ఇవ్వాలని సిట్ విజయవాడ ఏసీబీ కోర్టును కోరింది. ఈ అంశంపై విచారించిన తరువాత వాసుదేవరెడ్డిని రెండురోజుల పాటు పోలీస్ కస్టడీకి ఏసీబీ కోర్టు ఆదేశాలు జారీ చేసింది. ఈనెల 5,6 తేదీల్లో వాసుదేవరెడ్డి(ఏ2)ని సిట్ ప్రశ్నించనున్నది.

# కల్తీ ఎంత! నెయ్యి ఎంత?

**తిరుమల,మార్చి 3ప్రభాతవార్తప్రతినిధి:** దేశవ్యాప్తంగా శ్రీవారి భక్తుల మనోభావాలు దెబ్బతీసిన,సంచలనం రేకెత్తించిన తిరుమల కల్తీనెయ్యి బాగోతంలో మూడవ దశలో సమగ్ర విచారణకు ఏకసభ్యకమిటీ విశ్రాంత ఐఎఎస్ అధికారి సిఎస్ దినేశ్‌కుమార్ రంగంలోకి దిగారు. మంగళవారం ఉదయం ఆయన తిరుపతిలోని ఎస్వీ విశ్రాంతి భవనం చేరుకుని ప్రత్యేక గదిలో కార్యాచరణ మొదలుపెట్టారు. తిరుమలలడ్డూలకు కల్తీనెయ్యి వాడారనే విషయంలో ఇప్పటికే సిబిఐ సిట్ అధికారులు అందించిన నివేదికల ఆధారంగా టిటిడి వద్ద ఉన్న రికార్డులను తెప్పించుకుని క్షుణ్ణంగా పరిశీలన చేశారు. 2019-2024 మధ్య కాలంలో అప్పటి వైసిపి ప్రభుత్వ హయాంలోని వైసిపి బోర్డు పెద్దలు శ్రీవారి లడ్డూల తయారీకి అవసరమైన స్వచ్ఛమైన ఆవునెయ్యి సరఫరా కోసం టెండర్లు పిలవడం, ఆ టెండర్లలో ఎక్కడెక్కడ నుండి ఏఏ డెయిరీ సంస్థలు పాల్గొన్నాయి, ఏజెన్సీలు టెండర్లు వేయడం, అర్హత ఏ మేరకు ఉంది,ఆ తరువాత ఎలా టెండర్లు పరిశీలన చేసి నెయ్యి సరఫరాకు అనుమతించారు,దీనివెనుక టిటిడి పెద్దలు కలగజేసుకుని మద్దతు ఎంతవరకు ఉందనే రికార్డులు పరిశీలన చేయడం జరిగింది. దినేశ్‌కుమార్‌కు అవసరమైన సమాచారం అందించడానికి, సహాయసహకారాలకు టిటిడికి చెందిన ఎఇఒ ప్రాపర్టీస్‌సెల్ ఎన్.రవిని కేటాయించారు. ఇంకా విశ్రాంత అటవీఅధికారి మునీంద్ర, విశ్రాంత అధికారి శివకుమార్ ,ఆర్టీజిఎస్ డిప్యూటీ సిఇఒ మాదురి ఆ కమిటీలోకి ఈ వారంలో రానున్నారు. తొలిరోజు మంగళవారం ఉదయం ఎస్వీ విశ్రాంతిభవనంలోనే దినేశ్‌కుమార్ నెయ్యి టెండర్ల రికార్డులు, వివరాలు పరిశీలన చేయడం విశేషం. ఆయన లోతుగా అధ్యయనం చేసి సమగ్ర సమాచారంతో నెయ్యిలో కల్తీ జరగడానికి ప్రధాన కారణాలు, టెండర్లు ఎలా దక్కించుకుని,ఆ తరువాత నిబంధనలు ఉల్లంఘించి సరఫరాచేశారు, నెయ్యి ట్యాంకర్లను తనిఖీ చేసి నాణ్యత పరీక్షించకుండానే వినియోగించిన విధానం వంటి అంశాలను ఇప్పుడు పరిగణనలోనికి తీసుకుని విచారణ సాగించనున్నారు. గతంలో సిట్ అధికారులు చేపట్టిన దర్యాప్తుకు భిన్నంగా సమగ్ర సమాచారంతో అన్నివిధాలా లోతుగా అధ్యయనం చేస్తూ విచారణకు పిలవాల్సిన వ్యక్తులు,నిందితుల జాబితా సిద్ధంచేసుకున్న తరువాత కార్యాచరణ మొదలుపెడతారు. 45రోజుల్లో ఈ విచారణ చేపట్టి నివేదికలను ప్రభుత్వానికి అందించాల్సి ఉంది.

**కార్యాచరణ రెండు రోజుల్లో మొదలు:** తిరుమల లడ్డూలకు 2020-24 >>2



తిరుమల శ్రీవారి దర్శనానంతరం వెలుపలకు వస్తున్న విశ్రాంత సిఎస్ దినేశ్‌కుమార్

- తొలిరోజు రికార్డులు పరిశీలించిన దినేశ్‌కుమార్
- నేటి నుంచి పూర్తిస్థాయిలో ఏకసభ్య కమిటీ విచారణ

## వేట్లపాలెం ఘటనపై విచారణ కమిటీ

ఈగల్ ఐజి రవికృష్ణ నేతృత్వం

**విజయవాడ,మార్చి3,ప్రభాతవార్తప్రతినిధి:**వేట్లపాలెంలో బాణసంచా తయారీ కేంద్రంలో పేలుడు సంభవించి 24 మంది మరణించారు. ఈ ఘటనపై ప్రభుత్వం విచారణ కమిటీని ఏర్పాటు చేసింది. మున్సిపల్ పరిపాలన శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ సురేష్‌కుమార్, ఈగల్ ఐజీ రవికృష్ణ నేతృత్వంలో కమిటీని ప్రభుత్వం నియమించింది. ఈ మేరకు మంగళవారం ఆదేశాలు జారీ చేసింది. ప్రమాద ఘటనకు బాధ్యులను గుర్తించాలని జారీ చేసిన ఆదేశాల్లో స్పష్టం చేసింది. నెల రోజుల్లో నివేదిక అందజేయాలని కమిటీని ఆదేశించింది. కాకినాడ జిల్లా సామర్లకోట మండలం వేట్లపాలెంలోని బాణాసంచా తయారీ కేంద్రంలో టపాసులు తయారుచేస్తుండగా ఆదివారం (ఫిబ్రవరి 28వ తేదీ) పేలుడు సంభవించింది. దీంతో పెద్దఎత్తున >>2





మంగళవారం న్యూఢిల్లీలో రైల్వేమంత్రి అశ్విని వైష్ణవ్‌తో భేటీ అయిన కేంద్రమంత్రి రామ్మోహన్‌నాయుడు

శ్రీకాకుళం నుంచి సికిందరాబాద్,

# తిరుపతికి కొత్త రైళ్లు!

- రైల్వేమంత్రి అశ్విని వైష్ణవ్‌తో చర్చించిన కేంద్రమంత్రి రామ్మోహన్ నాయుడు
- ఎపికి చెందిన పలు కీలక ప్రాజెక్టులపై సమీక్ష
- శ్రీకాకుళం జిల్లాలో మౌలిక సౌకర్యాలు పెంచాలని సూచన

**శ్రీకాకుళం, మార్చి 3 ప్రభాతవార్త:** సౌత్ కోస్ట్ రైల్వే జోన్ పనులు మరింత వేగవంతం చెయ్యాలని రైల్వే శాఖ మంత్రి అశ్విని వైష్ణవ్ ను కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు కోరారు. శ్రీకాకుళం జిల్లాలో పలు కీలక ప్రాజెక్టులతో పాటు ఆంధ్రప్రదేశ్ లో వివిధ సర్వీసులకు సంబంధించి ఈ సందర్భంగా కీలకంగా చర్చించారు. మంగళవారం న్యూఢిల్లీలోని రైల్ భవన్‌ను సందర్శించిన రామ్మోహన్ నాయుడు రైల్వేశాఖ మంత్రి అశ్విని వైష్ణవ్‌తో కలసి రైల్వే ఆపరేషన్ కంట్రోల్ రూమ్ ఆపరేషన్‌ను పరిశీలించారు. అనంతరం ఆంధ్రప్రదేశ్‌కు చెందిన కీలక ప్రాజెక్టుల పురోగతికి సంబంధించి ఈ భేటీలో కీలక చర్చ జరిగింది. విశాఖపట్నం కేంద్రంగా సౌత్ కోస్ట్ రైల్వే జోన్ ఆపరేషనల్ పనులను మరింత వేగవంతం చెయ్యాలని ఈ సందర్భంగా అశ్విని వైష్ణవ్‌ను రామ్మోహన్ నాయుడు కోరారు. ప్రస్తుత స్థితిని కూడా అశ్విని వైష్ణవ్ వివరించారు. అదేవిధంగా శ్రీకాకుళం జిల్లాకు సంబంధించి కూడా పలు రైళ్లకు, రైల్వే స్టేషన్లకు సంబంధించి కీలక చర్చలు జరిగాయి. శ్రీకాకుళం నుండి విజయనగరం మీదుగా సికింద్రాబాద్ చేరే విధంగా నూతన సర్వీసును ఏర్పాటు చెయ్యాలని ప్రధానంగా >>2

04-3Pg2exHNWMJQE 2_04-3Pg2exHNWMJQE.qxd 03/Mar/26 11:57 PM Page 1





ఇరాన్‌లో ధ్వంసమైన భవనాలు



మంటలను ఆర్పుతున్న సిబ్బంది



మంగళవారం న్యూఢిల్లీలోని రైల్ భవన్‌లో ఆపరేషన్ విభాగాన్ని ఆశాఖ మంత్రితో కలిసి పరిశీలిస్తున్న కేంద్రమంత్రి రామ్మోహన్ నాయుడు

# హోరా హోరీ

>> బుర్జ్‌ఖలీఫ్ వంటి అత్యున్నత స్థాయి కట్టడాల తోపాటు అతిపెద్ద ఆయిల్ రిఫైనరీ ఫ్యాక్టరీ ఆరామ్‌కోపైనా దాడులు చేయడంతో మొత్తం చమురుశుద్ధిని నిలిపివేయడంతో ఇపుడు ప్రపంచ దేశాలకు చమురుసరఫరాకు ఆటంకాలు ఏర్పడ్డాయి. మరోవైపు ఇజ్రాయల్ ఇటు ఇరాన్‌పై దాడులుచేయడంతోపాటు లెబనాన్‌పై దాడులు ఉధృతంచేసింది. సుమారు 70 కేంద్రాలు లక్ష్యంగా మంగళ వారం కూడా దాడులుచేసింది. బీరూట్ శివార్లలోని హారెట్‌హ్రీక్‌ప్రాంతంపై దాడిచేసింది. పాలస్తీనా ఇస్లామిక్ జీహాద్‌గ్రూపులు ఇజ్రాయెల్‌పై దాడులు ముమ్మరం చేయడంతో లెబనాన్ రాజధాని బీరుట్ టార్గెట్‌గా ఇజ్రాయెల్ దాడులుచేసింది. ఈ దాడుల్లో లెబనాన్ విభాగం పిఐజె లెబనాన్ కమాండర్ అబూ హంజా రామిని ఖతంచేసినట్లు ఇజ్రాయెల్ మొసాద్‌ప్రకటించింది. అలాగే హెజ్బొల్లా అల్‌మనార్ టివి సంస్థపైనా ఇజ్రాయెల్ క్షిపణి దాడులుచేసింది. భనాలు పూర్తిగా ధ్వంసం అయ్యాయి. కాగా దాడుల్లో ఇరాన్‌లో ఇప్పటివరకూ 787 మంది చనిపోయారు. వీరిలో 176 మందిచ ఇన్నారులున్నట్లు ప్రకటించింది. మరోవైపు అమెరికా సైనికులు ఆరుగురు మరణించారు. ఖతార్‌సౌదీల్లో జరుపుతున్న ఇరాన్‌దాడుల్లో క్షిపణులను ఆదేశాలే కూల్చివేసినట్లుప్రకటించాయి. ఇదిలా ఉంటే మూడుదేశాల్లోను ఆయుధ సంపద కరిగిపోతోంది.కొత్త సామగ్రికి అమెరికా ఆర్డర్లు ఇచ్చింది. లఖీడ్‌మార్టిన్ వంటి సంస్థలు యుద్ధ విమానాలు డ్రోన్లు సరఫరాచేస్తున్నట్లు తెలిసిందే. అలాగే యుద్ధంపైరోజుకు ఏడువేల కోట్లు ఖర్చవుతున్నట్లు అమెరికా సెంట్‌కామ్ అంచనావేసింది.

**ఇరాన్ అధ్యక్షభవనంపై దాడి**

ఇదిలా ంటే టెహ్రాన్‌లోని ఇరాన్ అధ్యక్షభవనంపై ఇజ్రాయెల్ బాంబుల వర్షంకురిపించింది. అత్యంత శక్తివంతమైన భద్రత ఉండే నాయకత్వ సముదాయంపై ఐడిఎఫ్ దళాలు భీకరదాడులు చేసాయి. ఇరాన్ అధ్యక్షభవనం, సుప్రీం నేషనల్ సెక్యూరిటీకౌన్సిల్‌భవనాలు ధ్వంసం అయ్యాయి. 100 ఫైటర్‌జెట్‌లను వినియోగించి 250కి పైగా బాంబులను జారవిడిచామని ఐడిఎఫ్ వెల్లడించింది. ఇరాన్ అణుకార్యక్రమాలు, ఇజ్రాయెల్‌పై వ్యూహాలు ఇక్కడే అమలవుతాయని అందుకే ఇరాన్‌కమాండ్ అండ్ కంట్రోల్ వ్యవస్థను దెబ్బతీయడమే లక్ష్యంగా ఈ దాడులుచేసినట్లుప్రకటించింది. ఇకపై ఇరాన్‌లో అధ్యక్షభవనాలు ఉండవని ప్రకటించింది. ప్రెసిడెన్షియల్ కార్యాలయ కాంప్లెక్స్, ఇరాన్ సుప్రీం భద్రతా మండలిభవనాలతోపాటు ఇతర ప్రముఖుల భవనాలే లక్ష్యంగా ఈ దాడులు చేసామని, ఉగ్రవాద దేశంలో ఇక మతఛాందసవాదానికి తావుండకూడదని ఇజ్రాయెల్ ప్రకటించింది.

**గగనతలం మొత్తం ఖాళీ**

ఇదిలా ఉంటే యుద్ధభయాలతో పది గల్ఫ్‌దేశాల్లోని గగనతలాలను ఆదేశాలు నిషేధం ఉత్తర్వులు జారీచేసాయి. అత్యంత రద్దీగా ఉన్న ఎయిర్‌పోర్టులు దుబాయి, అబూదాబి, దోహా వంటి ఎయిర్‌పోర్టుల్లోనే విమానాలు మొత్తం నిలిచిపోయాయి. ముందురోజు 3400 విమానాలు నిలిచిపోయాయని ప్రకటించిన వైమానికదళ అదికారులు తాజాగా మంగళవారం వెయ్యికిపైగా విమానాలు రద్దుచేసినట్లు ప్రకటించారు. యుఎఇ, ఖతార్, కువైట్, ఇజ్రాయెల్, బహ్రెయిన్, ఇరాక్, జోర్డాన్ వంటి నగరాల్లో కేవలం నామమాత్రపు సర్వీసులే నడిపించారు. ఎతిహాద్, ఖతార్ వంటి అంతర్జాతీయ సర్వీసులు మొత్తం నిలిపివేసారు. యూరోప్, ఆసియా, ఆఫ్రికా, అమెరికాలకువెళ్లే సర్వీసులకు వెళ్లే మార్గాలుమూసుకుపోయాయి. వేలాదిగాప్రయాణీకులు ఎయిర్‌పోర్టుల్లోనే చిక్కుకుపోయారు. ఫ్లైదుబాయి కొన్ని సర్వీసులు ప్రారంభించినా సమీప నగరాలకే పరిమితం అయ్యాయి. గల్ఫ్‌దేశాల్లో ఉన్న వారంతా సురక్షితంగా ఉండాలని, ఇజ్రాయెల్‌నుంచి బ్రిటన్‌కు చేరుకునేవిధంగా రిజిస్ట్రేషన్లుచేసుకోవాలని బ్రిటన్ పౌరవిమానయానశాఖ సూచనలు జారీచేసింది. కెనడా కూడా యుఎఇ, దుబాయి వంటి గల్ఫ్‌దేశాలనుంచి వెంటనే ఖాళీచేసి వచ్చేయాలని ట్రావెల్ అడ్వయిజరీ జారీచేసింది. ఆస్ట్రేలియా అయితే అత్యవసర పోర్టల్‌ను రపారంభించింది. మధ్యప్రాచ్యదేశాల్లో ఉన్నవారంతా ఎప్పటికప్పుడు అప్రమత్తంగా ఉండాలని ఆదేశించింది.

**చర్చలకు పిలుస్తున్నారు..ఆలశ్యం అయిపోయిందన్న: ట్రంప్:**ఇదిలా ఉంటే ఇరాన్‌లోని కొత్త నాయకత్వం చర్చలకు పిలుస్తున్నారని, అయితే ఇప్పటికే చాలా ఆలశ్యం అయిపోయిందని చెప్పానని అమెరికా అధ్యక్షుడు ట్రంప్ తన ట్రూత్‌సోషల్ మీడియాలోపోస్టుపెట్టారు. ఇరాన్ వైమానిక రక్షణ వ్యవస్థ, వాయుసే, నావికాదళం మొత్తం తుడిచిపెట్టుకుపోఆయయని, ఇరాన్ నాయక త్వాన్ని తుదముట్టించామని ఇపుడు వారు మాతో మాట్లాడాలని కోరుకుంటున్నారని, చర్చలుజరిపేందుకు ప్రయత్నించినా టూలేట్ అని సమాధానం ఇచ్చానని ట్రంప్ తన పోస్టులో వివరించారు. అయితే ఇరాన్‌మాత్రం జాతీయ శ్రేయస్సు, దేశగౌరవానికి భంగం కలిగించని రీతిలో చర్చలు జరగాలని షరతులు పెట్టి చర్చలకు తాము సిద్ధమేనని ప్రకటించింది.

అమెరికా,ఇజ్రాయెల్‌కు మద్దతిస్తాం....

ఇరాన్‌పైయుద్ధంలో అమెరికా ఇజ్రాయెల్‌కు మద్దతిస్తామని ఫ్రాన్స్,జర్మనీ, పాకిస్తాన్ దేశాలుప్రకటించాయి. ఇరాన్ గల్ఫ్‌దేశాలపై జరుపుతున్న దాడులు అంతర్జాతీయ నిబంధనలు ఉల్లంఘించడమేనని, అణ్వాయుధ తయారీని నిలిపివేసేంతవరకూ అమెరికా, ఇజ్రాయెల్‌లుచేసే పోరాటానికి తమ మద్దతు ఉంటుందని ఈ దేశాల అధ్యక్షులు ప్రకటించారు. పాక్ ప్రధాని షరీఫ్ సైతం అమెరికాకు మద్దతిచ్చారు. అలాగే జర్మనీ అయితేయుద్ధంలో పాల్గొంటామని స్పందించింది. బ్రిటన్ మాత్రం తాము యుద్ధంలోప్రత్యక్షంగా పాల్గొనలేమని ప్రకటించింది. ఇదిలా ఉంటే ఇరాన్ యుద్ధనౌకపై చేసిన దాడిలోముగ్గురు భారతీయులు మరణించారు.

# తిరుపతికి కొత్త రైళ్లు!

>> రామ్మోహన్ నాయుడు కోరారు. ఇది జిల్లాకు అత్యంత అవసరంగా మారిందని, జిల్లా కనెక్టివిటిని మరింత పెంచుతుందని సర్వీసు ఆవశ్యకతను వివరించారు. వీటితో పాటు శ్రీకాకుళం జిల్లాలో కనెక్టివిటీ మరియు రైల్వే మౌలిక సదుపాయాలను బలోపేతం చేయడంపై పలు ప్రాజెక్టులను రైల్వే శాఖా మంత్రి ఎదుట రామ్మోహన్ నాయుడు ఉంచారు. ఇందులో ప్రధానంగా శ్రీకాకుళం నుండి సికింద్రాబాద్ మరియు తిరుపతికి నేరుగా నూతన సర్వీసుల ఏర్పాటు, మందస రోడ్, పాతపట్నం, హరిశ్చంద్రపురం స్టేషన్లలో కీలక రైళ్లకు సంబంధించి హాల్టుల ఏర్పాటు, కామేశ్వరిపేట హాల్ట్ స్టేషన్ అభివృద్ధి గురించి ప్రధానంగా చర్చించారు. ఇందులో జాతీయ రహదారికి ఆనుకుని ఉన్న హరిశ్చంద్రపురం స్టేషన్‌ను లాజిస్టిక్స్ హబ్‌గా అప్‌గ్రేడ్ చేయడంపై దృష్టి సారించాలని కోరారు. తద్వారా అన్ని రకాలుగా కూడా ఉపయుక్తంగా హరిశ్చంద్రపురం స్టేషన్ మారనుందని అన్నారు. అదేవిధంగా శ్రీకాకుళం జిల్లాలో కొత్త రైల్వే ఓవర్ బ్రిడ్జిలు, రైల్వే అండర్ బ్రిడ్జిల ఏర్పాటు గురించి పలు ప్రాజెక్టులను రైల్వే మంత్రికి వివరించారు. మౌలిక వసతుల విస్తరణ గురించి కూడా భేటిలో ప్రధానంగా తీసువచ్చారు. కంట్రోల్ రూమ్ విభాగాన్ని సందర్శించే సమయంలో కొత్తవలస పలాస సెక్షన్ల మధ్య ట్రైన్ ఆపరేషన్ల వివరాలను రామ్మోహన్ నాయుడుకు రైల్వే మంత్రి అశ్విని వైష్ణవ్ మరింత విపులంగా వివరించారు. గుజరాత్‌లో నూతనంగా నిర్మితం అవుతున్న దోహలేరా గ్రీన్ ఫీల్డ్ విమానాశ్రయంకు రైల్వే లాజిస్టిక్ రవాణాను అనుసంధానం చెయ్యడం పై కూడా ఈ భేటిలో ప్రధానంగా చర్చించారు. రైల్వే తో విమానయాన లాజిస్టిక్స్ రవాణాను అనుసంధానం చెయ్యడం ప్రస్తుతం అత్యంత అవసరమని ఇరువురు మంత్రులు స్పష్టం చేశారు. ప్రధాని మోడీ వికసిత్ భారత్ లక్ష్యాలను వేగంగా చేరడం కోసం భవిష్యత్ లో విస్తరించబోయే ప్రాజెక్టులలో ఇంటిగ్రేటెడ్ ఎయిర్‌రైల్ కనెక్టివిటీపై ప్రధానంగా దృష్టి సారించాలని నిర్ణయించారు. ఈ సమావేశంలో రెండు మంత్రిత్వ శాఖల నుండి సీనియర్ అధికారులు పాల్గొన్నారు.

# గల్ఫ్‌నుంచి తీసుకొస్తున్నాం

>> అక్కడి కోఆర్డినేటర్లు వివరించారు. దుబాయ్, షార్జా, దోహా, జెడ్డా సహా పలు విమానాశ్రయాల్లో ఉన్న ప్రయాణికులను వారి వారి దేశాలకు తరలించే దిశగా ప్రభుత్వాలు చర్యలు చేపట్టినట్లు కోఆర్డినేటర్లు తెలిపారు. మీడియాలో వస్తున్న వార్తలు ఆందోళన కలిగిస్తున్నాయని, కానీ అటువంటి వార్తలను నమ్మవద్దని, మీడియా సృష్టించినంత భయంకర వాతావరణం తమ వద్ద లేదని వారు వివరించారు. బ్రహ్రెయిన్ లో కొంత ఆందోళనకర పరిస్థితులు ఉన్నాయని, దుబాయ్, కువైట్ సహా ఇతర ప్రాంతాల్లో ఆందోళన కలిగించే వాతావరణం లేదని తెలిపారు. ప్రభుత్వాలు సైరన్ లు మోగించడం, ఎప్పటికప్పుడు ప్రజలను అలెర్ట్ చేయడం చేస్తున్నాయని పేర్కొన్నారు. ఆహారం, మంచి నీరు, వసతి పరంగా ఏ ఇబ్బంది లేదని వారు తెలిపారు. ఏపీఎన్నార్టీ సహకారంతో తాము బాధితులకు అండగా ఉంటామని, రాష్ట్ర ప్రభుత్వం చేపడుతోన్న చర్యలు చాలా అద్భుతంగా ఉన్నాయని, అవగాహన కల్పించేందుకు రాష్ట్ర ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలను అభినందనీయమని కోఆర్డినేటర్లు పేర్కొన్నారు. అనంతరం మాట్లాడిన మంత్రి కొండపల్లి శ్రీనివాస్, ఊహించని పరిస్థితులతో తెలుగువారు ఇబ్బంది పడుతున్నారని, యుద్ధం కారణంగా ప్రభావితం అవుతోన్న కార్మికులు, విద్యార్థులు, ఉద్యోగులు, పర్యాటకులు అందరినీ రక్షి ంచేందుకు కేంద్ర ప్రభుత్వ సహకారంతో ఏపీఎన్నార్టీ పూర్తి స్థాయిలో పని చేస్తోందని మంత్రి పేర్కొన్నారు. ప్రతీ ఒక్కరు ఏపీఎన్నార్టీలో, ఇండియన్ ఎంబసీలో రిజిస్టర్ చేసుకోవాలని విజ్ఞప్తి చేసారు. గగనతలంలో నెలకొన్న పరిస్థితుల నేపథ్యంలో విమానాలు రద్దు అవుతున్నాయని మంత్రి శ్రీనివాస్ తెలిపారు. నిరంతరం ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడు గారు ఏపీఎన్నార్టీ, ఆర్టీజీఎస్ ద్వారా పరిస్థితిని సమీక్షిస్తున్నారని, వారి ఆదేశాలతో తెలుగు వారిని రక్షించేందుకు నిరంతరం పర్యవేక్షిస్తున్నట్లు మంత్రి కొండపల్లి వివరించారు. ఏపీఎన్నార్టీ, టీడీపీ ఎన్నారై సెల్ ఏర్పాటు చేసిన, హెల్ప్ లైన్ నంబర్లను వినియోగించుకోవాలని మంత్రి విజ్ఞప్తి చేసారు. కరోనా సమయంలో ఏ విధంగా అయితే సేవలు అందించామో, ఈ సంక్షోభ సమయంలో కూడా ఆపదలో ఉన్న వారికి సహకరించేందుకు తాము సిద్ధంగా ఉన్నట్లు కోఆర్డినేటర్లు తెలపడం అభినందనీయం అన్నారు. ఎవరికి ఏ విధమైన ఆందోళన వద్దని, పరిస్థితులు చక్కబడే వరకు ఓపికగా ఉండాలని మంత్రి కొండపల్లి శ్రీనివాస్ కోరారు. క్లిష్ట సమయంలో తెలుగు ప్రజలకు అండగా ఉన్న ప్రతీ ఒక్కరికి రాష్ట్ర ప్రభుత్వం అండగా ఉంటుందని మంత్రి పేర్కొన్నారు. బాధితులకు అండగా ఉంటున్న ఏపీ ఎన్నార్టీ అధికారులను మంత్రి ఈ సందర్భంగా అభినందించారు. ఈ జూమ్ కాల్ లో ఏపీఎన్నార్టీ అధ్యక్షులు రవి వేమూరి, ఇతర ఎన్నార్టీ అధికారులు పాల్గొన్నారు.

# తగ్గిన ప్రమాదాలు

>> రావడంతో పాటు మార్కెట్ లింకేజీ సదుపాయాన్ని కల్పిస్తున్నట్లు ముఖ్యమంత్రి తెలిపారు.మహిళలకు ఆర్థిక భరోసా కల్పించాను. రాష్ట్రంలో డ్వాక్రా సంఘాల్లో 89 లక్షలమంది, మెప్మా సంఘాల్లో 24 లక్షల మంది సభ్యులున్నారు. తీసుకున్న రుణాలు సకాలంలో చెల్లిస్తే బ్యాంకులు మరిన్ని రుణాలు ఇస్తాయని నేను చెప్పిన మాటను పొదుపు మహిళలు తూచా తప్పకుండా పాటించి ఆర్థిక ప్రగతి సాధించారు. 202425లో రూ. 46 వేల 590 కోట్ల రూపాయి బ్యాంకుల నుంచి రుణాలు తీసుకున్నారు. నేనిచ్చిన ఐటీ పిలుపుతో ఎంతోమంది దేశ విదేశాల్లో ఆర్థికంగా ఉన్నతంగా స్థిరపడ్డారు. ఇంటికో పారిశ్రామిక వేత్తను తయారు చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నాం. ఇప్పటికే 93 వేలమంది మైక్రో, ఎంఎస్ ఎంఈ ఎంట్రప్రెన్యూర్లు అయ్యారు. డ్వాక్రా మహిళలు విదేశాలు కూడా వెళ్లి ఎంతోమందికి ట్రైనింగ్ ఇచ్చారు. డ్వాక్రా సంఘాలను మరింత సమర్థవంతంగా తయారుచేసే బాధ్యత నాదని సీఎం చంద్రబాబు అన్నారు. ముఖ్యమంత్రి అంటే పెత్తందారు కాదు. ప్రజా సేవకుడు. కూటమి ప్రభుత్వం సంక్షేమం, అభివృద్ధి లక్ష్యంగా పనిచేస్తోంది. తల్లికి వందనం కింద ఏడాదికి రూ.10,090 కోట్లు 67 లక్షల మంది విద్యార్థుల తల్లుల ఖాతాలో జమ చేస్తున్నాం. ఆడబిడ్డలకు ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యం కోసం స్త్రీ శక్తి పథకం తీసుకువచ్చాం. దీపం పథకం కింద ఏడాదికి మూడు గ్యాస్ సిలిండర్ల ఉచితంగా అందిస్తున్నాం. వాట్సాప్ గవర్నెన్స్ ద్వారా పౌరుల వద్దకే ప్రభుత్వ సేవలు అందేలా చర్యలు తీసుకుంటున్నాం. సంజీవని కార్యక్రమం ద్వారా ఐదు కోట్ల ప్రజల ఆరోగ్యానికి భరోసా కల్పిస్తున్నాం. పేదరికం లేని రాష్ట్రం లక్ష్యంగా ముందుకు వెళుతున్నామని సీఎం చంద్రబాబు స్పష్టం

# శరవేగంగా భోగాపురం, విజయవాడ విమానాశ్రయాలు

## నిర్మాణ పనులపై మరోసారి సమీక్ష నిర్వహించిన కేంద్రమంత్రి రామ్మోహన్ నాయుడు

**విజయనగరం, మార్చి 3 ప్రభాతవార్త ప్రతినిధి:** రాష్ట్రంలో నిర్మితమవుతున్న విజయవాడ విమానాశ్రయ టెర్మినల్, భోగాపురం గ్రీన్ ఫీల్డ్ విమానాశ్రయాల నిర్మాణ పనులపై కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు తన కార్యాలయంలో మంగళవారం సమీక్ష నిర్వహించారు. పౌర విమానయాన మంత్రిత్వ శాఖ, ఎయిర్‌పోర్ట్స్ అథారిటీ ఆఫ్ ఇండియా, బ్యూరో ఆఫ్ సివిల్ ఏవియేషన్ సెక్యూరిటీ, డైరెక్టరేట్ జనరల్ ఆఫ్ సివిల్ ఏవియేషన్ అధికారులు, రాష్ట్ర ప్రభుత్వ ప్రతినిధులతో పాటు, ఈ రెండు ముఖ్య ప్రాజెక్టుల నిర్మాణం చేపడుతున్న సంస్థ ప్రతినిధులతో సమీక్షించారు. రెండింటి నిర్మాణ పురోగతిని ఈ సందర్భంగా నిర్మాణం చేపడుతున్న సంస్థల ప్రతినిధులు రామ్మోహన్ నాయుడుకు వివరించారు. భోగాపురం ఇప్పటికే 97 శాతం నిర్మాణ పనులు పూర్తి కాగా రోడ్డు కనెక్టివిటి, ఇతర వసతుల నిర్మాణాలకు సంబంధించి పనులు మాత్రమే పూర్తి కావలిసి ఉన్నట్టు కేంద్ర మంత్రికి వివరించారు. అదేవిధంగా విజయవాడ నూతన టెర్మినల్ పనులను కొత్త కాంట్రాక్టర్ కు బదలాయిస్తూ.. ఆ సంస్థ ప్రతినిధులతో నిర్మాణ దశకు సంబంధించి పలు కీలక సూచనలు చేశారు.గతంలో అనేక దఫాలుగా భోగాపురం, విజయవాడ టెర్మినల్ నిర్మాణ ప్రాంతాలను క్షేత్ర స్థాయిలో పరిశీలించిన రామ్మోహన్ నాయుడు.. ఈ సమీక్ష సందర్భంగా కీలక అంశాలను ప్రస్తావిస్తూ.. అధికారుల నుండి వివరణ తీసుకున్నారు. ఎయిర్ లైన్ భాగస్వామ్యులు కూడా ఈ చర్చల్లో పాల్గొన్నారు. భవిష్యత్ లో విస్తరించబోతున్న సర్వీసు వివరాలను సైతం చర్చల్లో ప్రస్తావనకు వచ్చాయి. ఈ రెండు విమానాశ్రాయాల నుండి దేశంలోని వివిధ ప్రాంతాలకు ఏర్పాటు చెయ్యాల్సిన సర్వీసుల వివరాలు, వాటి సమయాలు ఇందులో ప్రధానంగా చర్చకు వచ్చాయి. ఆంధ్రప్రదేశ్ అభివృద్ధి దిశను మార్చబోతున్న ఈ రెండు ప్రాజెక్టులు పూర్తి చేసిన తరువాత.. రాష్ట్ర ప్రజల కనెక్టివిటి మరింత పెరగబోతోందని రామ్మోహన్ నాయుడు ఆనందం వ్యక్తం చేశారు. అంతర్జాతీయ స్థాయి సంస్థలు ఆంధ్రప్రదేశ్ లో వచ్చి పెట్టుబడులు పెడుతున్న వేళ.. ఈ విమానాశ్రయాలు సైతం.. అభివృద్ధి వేగం పెంచేలా కీలక భూమిక పోషించనున్నాయని స్పష్టం చేశారు.

# జనసేన ఎమ్మెల్యే అరవ శ్రీధర్ వ్యవహారంలో హైకోర్టును ఆశ్రయించిన హర్షవీణ

**విజయవాడ,మార్చి3,ప్రభాతవార్తప్రతినిధి:** జనసేన ఎమ్మెల్యే లైంగిక వేధింపుల వ్యవహారం హైకోర్టుకు చేరింది.ఈ కేసులో ఎమ్మెల్యే అరవ శ్రీధర్‌పై లైంగిక వేధింపులకు పాల్పడ్డారనే ఆరోపణలు చేసిన బాధితురాలు హర్షవీణ తాజాగా హైకోర్టును ఆశ్రయించారు.ఇప్పటికే ఆయనపై పోలీసు కేసు నమోదైంది.ఈ పరిణామాల నడుమ ఆయనను జనసేన పార్టీ వివరణ కోరింది. ఈ వ్యవహారంలో పార్టీ నియమించిన కమిటీ ఎదుట ఆయన తన సంజాయిషీ ఇచ్చారు.అప్పటికే పార్టీ ఆయనను క్రియాశీలక కార్యక్రమాలకు దూరంగా పెట్టింది. బాధితురాలు ఈ విషయంలో రాజకీయ కోణంలేదని స్పష్టం చేసింది.వ్యవహారం వ్యక్తిగతమైందిగా వెల్లడించింది. తాజాగా ఆమె హైకోర్టు ఆశ్రయించింది.

# కల్తీ ఎంత! నెయ్యి ఎంత?

>> మధ్యకాలంలో 68.17 లక్షల కిలోలు రసాయనాలు కల్తీచేసిన నెయ్యి సరఫరా చేశారనేది సిట్ నివేదిక. దీనివెనుక టిటిడి మార్కెటింగ్, కొనుగోళ్ళ కమిటీ, పోటు విభాగంతోబాటు తిరుచానూరు మార్కెట్ కమిటీ ఉద్యోగులు, కొనుగోళ్ళ కమిటీ,పూర్వ టిటిడి ఇఒ,అదనపు ఇఒలు కీలకంగా మారారు. ఇంకా గత బోర్డు పెద్దలు కూడా ఈ పాపంలో భాగస్వాములనేది తేల్చిన అంశం. మరింత లోతైన దర్యాప్తుకు నియమితులైన దినేశ్‌కుమార్ కమిటీ రానున్న రోజుల్లో కల్తీనెయ్యి కేసు విచారణకు సుప్రీమ్ అనేది తేలిపోయింది. కల్తీనెయ్యిలో అవినీతి నిగ్గు తేల్చేందుకు ,తెరవెనుక సహకరించిన కీలక సూత్రదారులు ఎవరనేది వెల్లడించడానికి కూడా వెనుకడుగువేయరనే చర్చ మొదలైంది. ఎవరెవరి పాత్ర కీలకం, టెండర్ నిబంధనలు మార్చిందెవరు, దీనివెనుక ఎంత మొత్తంలో ఎవరెవరి నుండి ఎవరికి ఆర్థికంగా లబ్ధిపొందారనేది పూర్తి ఆధారాలతో ఈ కమిటీ తేల్చిన తరువాతే అసలు దోషులు ఎవరనేది వెలుగుచూడనుంది. లడ్డూప్రసాదాల కల్తీనెయ్యి వాడకంపై పాత్రధారులను 36మందిని గుర్తించిన సిట్, ఇందులో 11మంది టిటిడి అధికారులే కావడం ప్రధానం. మరీ కొందరు అధికారులు కూడా ఉన్నారని తేల్చింది. ఆ అధికారులను ,గతంలో పాత్రధారులైన మరికొంతమంది అధికారులను విచారణకు పిలచి సమాచారం రాబట్టనున్నారు. ఈ కేసులో ప్రధానసూత్రధారి ,టిటిడి ఎఫ్‌ఎసి ఎఒ ఓ.బాలాజీ పాత్ర కూడా ఉందని సిట్ అందించిన నివేదిక. ఆయన ఇప్పటికే దీర్ఘకాలిక సెలవుపెట్టేసి వెళ్ళిపోయారు.టిటిడి మార్కెటింగ్ గిడ్డంగులు తనిఖీ చేసి మళ్ళీ దర్యాప్తు చేయనున్నారనేది స్పష్టమవుతోంది.కాగా మంగళవారం ఉదయం తిరుమలకు చేరుకున్న ఏకసభ్యకమిటీ విశ్రాంత సిఎస్ దినేశ్‌కుమార్ ఉదయం విఐపి బ్రేక్‌లో శ్రీవారిని దర్శించుకున్నారు. ఆలయ అధికారులు స్వాగతం పలికి స్వామివారి దర్శనం చేయించారు.

**వారం - వర్జ్యం**

04-03-2026, బుధవారం
శ్రీ విశ్వావసు నామ సంవత్సరం,
ఫాల్గుణమాసం, ఉత్తరాయణం
శిశిర ఋతువు, కృష్ణపక్షం, శతభిషం కార్తె
కృ.పాడ్యమి సా.4.53
పూర్వఫల్గుణి ఉ.7.39
వర్జ్యం : మ.3.03-4.42
దు.ఉ.11.57-మ.12.44
రాహుకాలం - మ.12.00-1.30

**వార్తాఫలం**

**మేషం :** జీవితభాగస్వామి సహాయం అందుకుంటారు. అకౌంట్స్ విషయంలో ప్రత్యేక శ్రద్ధ తీసుకోవలసి ఉంటుంది.

**వృషభం:** పక్షపాత ధోరణీతో వ్యవహరించారన్న నిందలు ప్రచారంలో ఉంటాయి. పెట్టుబడులకు తగిన లాభాలు పొందుతారు.

**మిథునం:**కుటుంబంలో శుభకార్యాలు జరుగుతాయి. స్థిరాస్తి వివాదాలు తీరి ఊరట చెందుతారు. ప్రముఖుల కలయిక.

**కర్కాటకం:**నూతన పరిశ్రమలు వ్యాపారాలు ప్రారంభిస్తారు. బంధువుల నుండి శుభవార్తలు అందుకుంటారు.

**సింహం:** ఉద్యోగులకు పదోన్నతుల సూచన, ఎంత సాధించినా ఇంకా సాధించాలనే తృప్తిలోని ధోరణి అప్రశాంతతకు గురిచేస్తుంది.

**కన్య:**పారిశ్రామిక పెట్టుబడుల విషయమై చర్చలు ఊపందుకుంటాయి. ఖర్చులు అధికంగా ఉంటాయి. నూతన విద్యావకాశం.

**తుల:**సామరస్యమైన చర్చలు సాగించి అపోహలను దూరం చేసుకుంటారు. స్పెక్యులేషన్‌కు దూరంగా ఉండండి.

**వృశ్చికం:** వ్యాపార సంబంధమైన కాగితాలు, డాక్యుమెంట్స్ మొదలైనవి చేతికందుతాయి. పాత ఋణాలు తీరుస్తారు. వస్త్రలాభం.

**ధనుస్సు:** మాటలను కటువుగా ఉపయో గించే వైఖరి ఆలోచించకుండా వెంటనే సమాధానం చెప్పడం వలన కొన్ని చేదు అనుభవాలు ఏర్పడతాయి.

**మకరం:** శుభకార్యాలు నిర్వహించటానికి అదృష్టం తోడవుతుంది. వాహనం కొనుగోలు యత్నాలు దాదాపుగా ఫలిస్తాయి.

**కుంభం:** కార్యాలయంలో మీ పనితీరును మరింతగా మెరుగుపర్చుకోగలుగుతారు. విదేశీ పర్యటనలు.శుభవార్తలు అందుకొంటారు.

**మీనం :**వ్యాపారస్తులకు సానుకూల ఫలితాలు గోచరిస్తున్నాయి. కొత్త వింత ఆలోచనలతో మీ మనస్సు వత్తిడికి లోనవుతుంది.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్

# వన్యప్రాణి సంరక్షణకే 'హనుమాన్'

>> అనంతరం జరిగిన సభను జ్యోతి ప్రజ్వలనతో డీసీం ప్రారంభించారు. ఈ సందర్భంగా పవన్ మాట్లాడుతూ రాష్ట్ర అటవీశాఖ చరిత్రలో ఇదో కీలక అడుగు అని అన్నారు. పర్యావరణ, జంతు ప్రేమికులకు శుభాకాంక్షలు తెలిపారు.రాష్ట్రంలో 19 అత్యవసర సహాయ బృందాలు సిద్ధం చేశాం. 7చోట్ల అత్యవసర చికిత్స, పునరావాస కేంద్రాలు ఏర్పాటు చేశాం. అటవీశాఖ ఏర్పాటు చేసిన ప్రదర్శన తిలకించిన ఆయన వన్యప్రాణులను కాపాడేందుకు హనుమాన్ ఫౌండేషన్ ప్రాజెక్టు ప్రారంభించారు. ఇందులో భాగంగా అటవీశాఖకు వాహనాలు, అంబులెన్సులు అందించారు. వన్యప్రాణుల దాడుల బాధితులకు రూ.4 కోట్ల పరిహారం చెల్లించామన్నారు. మార్కెట్ విలువ ఆధారంగా పంటనష్ట పరిహారం ఇస్తున్నాం. కర్ణాటక నుంచి కుంకీ ఏనుగులు తెచ్చి అడవి ఏనుగులను కట్టడి చేశాం. రాష్ట్రంలో వన్యప్రాణి సంరక్షణ బాధ్యతగా చేపట్టాం. హనుమాన్ ప్రాజెక్టులో స్వచ్ఛంద సంస్థలనూ భాగస్వాములు చేస్తామన్నారు.వన్యప్రాణులు, మనుషుల మధ్య సంఘర్షణ తగ్గించేందుకే ఈ ప్రాజెక్టు చేపట్టినట్లు ఆయన పేర్కొన్నారు. వన్యప్రాణుల నుంచి మనుషులను రక్షించేందుకు చర్యలు చేపడతామని, ఏనుగుల వల్ల పంటలకు నష్టం జరగకుండా చూస్తామన్నారు. ఏజెన్సీ ప్రాంతాలు, చిత్తూరు జిల్లాలో ఏనుగుల సమస్య పరిష్కరించామన్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని మోడల్ రాష్ట్రంగా తీర్చిదిద్దడంలో భాగంగా తీసుకొచ్చిన ఈ హనుమాన్ ప్రాజెక్ట్ కోసం పూర్తి సాంకేతికతతో కూడిన 100 వాహనాలలో 93 ర్యాపిడ్ రెస్పాన్స్ అండ్ రెస్క్యూ వాహనాలు కాగా, మరో 7 వాహనాలు వన్యప్రాణుల సంరక్షణతో పాటు వాటికి అవసరమైన వైద్య సహాయాన్ని అందించేందుకు అవసరమైన అంబులెన్స్‌లు ఉన్నాయి. వీటికి అనుసంధానంగా విశాఖపట్నం, రాజమహేంద్రవరం, తిరుపతి, బైర్లుటిల్లో నాలుగు వైల్డ్ లైఫ్ రెస్క్యూ అండ్ ట్రీట్మెంట్ సెంటర్లు, 19 ర్యాపిడ్ రెస్పాన్స్ బృందాలు సిద్ధంగా ఉంచాం. ప్రతి వాహనంలో అటవీ రేంజ్ ఆఫీసర్, జంతు వైద్య సిబ్బంది, ట్రైబల్ హెల్పర్స్ (గిరిజన), పారా వెటరేనియన్స్ తో కూడిన పూర్తి స్థాయి వ్యవస్థ ఉంటుంది.

**గ్రామ స్థాయిలో వన్య జీవి రక్షక్ (వజ్ర)లను తయారు చేస్తున్నాం**

గ్రామ స్థాయిలో వన్య జీవి రక్షక్ (వజ్ర)లను అటవీ శాఖ ఆధ్వర్యంలో తయారు చేస్తున్నాం. వీరికి రెస్క్యూ కిట్లు అందిస్తున్నాం. గ్రామ స్థాయిలో పాములు, ఇతర జంతువుల నుంచి ఎదురయ్యే సమస్యలను గ్రామ స్థాయిలోనే పరిష్కరించే విధంగా వారికి శిక్షణ ఇచ్చాం. అటవీ సరిహద్దు గ్రామాల్లో అలర్ట్ వ్యవస్థ ఏర్పాటు చేశామన్న పవన్ వాటికి అండగా ఉన్న స్వచ్ఛంద సంస్థలకు అభినందనలు తెలిపారు. పవన్ కల్యాణ్ సూచనల మేరకు హనుమాన్ ఫౌండేషన్ ప్రాజెక్టు రూపొందించినట్లు అటవీశాఖ అధికారులు తెలిపారు. హనుమాన్ ప్రాజెక్టు కోసం ప్రత్యేకమైన యాప్ తయారుచేశామన్నారు. జంతు సంరక్షణ, పునరావాసం కోసం ప్రత్యేక వాహనాలు అందిస్తున్నామన్నారు. ఏనుగుల వల్ల పంటనష్టం జరిగితే ఇచ్చే పరిహారం భారీగా పెంచినట్లు అటవీశాఖ తెలిపింది. పంటనష్టం జరిగిన 24 గంటల్లో పరిహారం అందేలా చర్యలు చేపట్టినట్లు వివరించింది. పవన్ సూచన మేరకు గజ ప్రజ, సర్ప మిత్ర కార్యక్రమాలు చేపట్టామన్నారు. ఏఐ సాయంతో వన్యప్రాణులను అడవుల్లోకి పంపించే చర్యలు తీసుకున్నామన్నారు. వన్యప్రాణులు, మనుషుల మధ్య పరస్పర సంఘర్షణ నివారణకే ప్రాజెక్టు రూపొందించినట్లు వివరించారు.

# వేట్లపాలెం ఘటనపై విచారణ కమిటీ

>> మంటలు ఎగిసిపడ్డాయి. ఈ మంటల్లో చిక్కుకుని 23 మంది కార్మికులు సజీవ దహనమయ్యారు. పలువురు తీవ్రంగా గాయపడ్డారు. ఈ పేలుడుధాటికి మృతదేహాలు.. స్థానిక పంట పొలాల్లోకి ఎగిరి పడ్డాయి. మరో వైపు ఈ పేలుడులో తీవ్రంగా గాయపడిన లోవరాజు అనే వ్యక్తి ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మంగళవారం మృతి చెందాడు. దీంతో మృతుల సంఖ్య 24కి చేరింది. ఈ ఘటనలో గాయపడిన పలువురి పరిస్థితి విషమంగా ఉన్నట్లు సమాచారం. ఈ ప్రమాదం జరిగిన సమయంలో టపాసుల కేంద్రంలో 70మంది ఉన్నట్లు తెలుస్తోంది. ఈ ఘటనలో మరణించిన వారికి ప్రభుత్వం నష్టపరిహారం ప్రకటించింది. అలాగే గాయపడిన వారికి సైతం నగదును పరిహారంగా అందజేయనున్నట్లు వెల్లడించింది.

## ఇరాన్ అధ్యక్ష కార్యాలయంపై దాడి.. ఇజ్రాయెల్ డిఫెన్స్ ఫోర్స్ వెల్లడి

**టెహ్రాన్, మార్చి 3:** ఇరాన్ రాజధాని నగరం టెహ్రాన్‌పై ఇజ్రాయెల్ దాడులను ఉధృతం చేసింది. సోమవారం రాత్రి పక్కా ఇంటెలిజెన్స్ సమాచారంతో టెహ్రాన్ నడిబొడ్డున ఉన్న పలు కీలక ప్రాంగణాలపై దాడులు జరిపామని, అధ్యక్ష కార్యాలయం, సుప్రీం నేషనల్ సెక్యూరిటీ కౌన్సిల్ భవనంపై బాంబులు జారవిడిచామని ఇజ్రాయెల్ డిఫెన్స్ ఫోర్స్ (ఐడిఎఫ్) తెలిపింది. ఇదే ఏరిపాయాలోని ఇరాన్ మిలటరీ అధికారులకు శిక్షణ ఇచ్చే సంస్థపైన, ఇతర మౌలిక సదుపాయాలపైన కూడా దాడి చేసినట్టు చెప్పింది. తమ సుప్రీం లీడర్ అయతుల్లా అలీ ఖమేనీతో పాటు పలువురు సైనిక ఉన్నతాధికారులను కోల్పోవడంతో ఇరాన్ సైతం ప్రతీకార దాడులు కొనసాగిస్తోంది. ఇజ్రాయెల్‌తో పాటు మధ్యప్రాచ్యంలోని అమెరికా సైనిక స్థావరాలపై క్షిపణులు, డ్రోన్‌లతో దాడులు చేస్తోంది. రియాద్‌లోని అమెరికా రాయబార కార్యాలయాన్ని ఇరాన్ డ్రోన్ ఒకటి మంగళవారంనాడు ఢీకొంది. దీంతో మంటలు చెలరేగాయి. అయితే స్వల్పనష్టమే జరిగినట్టు సౌదీ అరేబియా తెలిపింది. కువైట్‌లోని అమెరికా ఎంబసీని కూడా ఇరాన్ డ్రోన్ ఢీకొనడంతో తాత్కాలికంగా ఎంబసీని మూసివేశారు. ఇరాన్ దాడులపై అమెరికా ఇజ్రాయెల్‌లు మంగళవారంనాడు మరోసారి హెచ్చరికలు చేశాయి. సుదీర్ఘమైన దాడులకు తాము సిద్ధమని, తొలుత నాలుగు, ఐదు వారాలు అనుకున్నప్పటికీ అంతకంటే ఎక్కువ రోజులు కొనసాగించే సత్తా కూడా తమకుందని చెప్పారు.

04-03Pg3exHMNWJQEP 3_04-03Pg3exHMNWJQEP.qxd 03/Mar/26 11:32 PM Page 1



### సిఎం చంద్రబాబు, మంత్రి లోకేశ్

## హోలీ పండుగ శుభాకాంక్షలు

**విజయవాడ,మార్చి3,ప్రభాతవార్తప్రతినిధి:** ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, మంత్రి నారా లోకేశ్ ప్రజలకు హోలీ పండుగ శుభాకాంక్షలు చెప్పారు. ఈ మేరకు మంగళవారం ఎక్స్ వేదిక పోస్టులు పెట్టారు. ముఖ్యమంత్రి చంద్రబాబు తన పోస్టులో.. "హోలీ పర్వదినం సందర్భంగా అందరికి శుభాకాంక్షలు. చెడు పై మంచి గెలుపునకు సూచికగా "కామ దహనం"తో ప్రారంభమయ్యే హోలీ పండుగ మనందరి జీవితాల్లో కొత్త రంగులు అద్దుతుంది. హోలీ పండుగ సందర్భంగా బంధుమిత్రులతో, సాటివారితో ఆనందం పంచుకుని అందరూ సుఖసంతోషాలతో ఉండాలని మనస్ఫూర్తిగా ఆకాంక్షి స్తున్నాను. హోలీ పండుగ సందర్భంగా అందరికి మరొక్కమారు శుభాకాంక్షలు తెలుపుతున్నాన్న అని పేర్కొన్నారు. మంత్రి నారా లోకేశ్ తన పోస్టులో.. వసంత రుతువుకు స్వాగతం పలికే రంగుల సంబరం హోలీ. చెడుపై గెలిచిన మంచికి సంకేతం హోలీ. సమత, మమతలకు చిహ్నంగా, పేదా పెద్ద తారతమ్యాలు లేకుండా, కులమత భేదాలు చూడకుండా రంగుల్లో అంతా కలిసిపోయి ఆనందాలను పంచుకునే హోలీ పండుగ సందర్భంగా శుభాకాంక్షలు అని పేర్కొన్నారు.

## అమరావతిలో రైతులు, కూలీల పిల్లల కోసం ప్రత్యేకంగా స్కూల్ ఏర్పాటు

**విజయవాడ,మార్చి3,ప్రభాతవార్తప్రతినిధి:** అమరావతి రైతుల ఆధ్వర్యంలో నిర్వహించే డీఏవీ పాఠశాలలో ఈ ఏడాది నుంచి అడ్మిషన్లు ప్రారంభిస్తున్నామని కార్యదర్శి బాలమురళీకృష్ణ చెప్పారు. ఈ పాఠశాలలో రాజధానిలోని అన్ని గ్రామాల రైతులు, రైతు కూలీల పిల్లలకు మొదట ప్రాధాన్యం కల్పిస్తామని వెల్లడించారు. తుళ్లూరులో ఏర్పాటు చేయబోయే ఈ పాఠశాలలోని వసతులపై 29 గ్రామాల్లోని ఐక్య కార్యచరణ సమితి నాయకులకు వెల్లడించారు. ఒకటో తరగతి నుంచి 5వ తరగతి వరకు నిర్వహించే పాఠశాలలో ముందు రాజధాని రైతుల పిల్లలకు ప్రవేశాలు కల్పిస్తామని ఆ తర్వాత సీట్లు మిగిలితే ఇతరులకు కేటాయిస్తామని స్పష్టం చేశారు. డీఏవీ పాఠశాల ఆధ్వర్యంలో నెక్కల్లులో 3 ఎకరాలలో నూతన భవనాలు నిర్మిస్తున్నామని అప్పటివరకు తుళ్లూరులో తాత్కాలికంగా తరగతులు ఏర్పాటు చేస్తున్నట్లు బాలకృష్ణ తెలిపారు. రైతులు, రైతు కూలీల పిల్లల కోసం మంచి విద్యను అందు బాటులో ఉన్న ఫీజులతో అందించాలనే ఉద్దేశంతో ఈ పాఠశాలను ప్రారంభించామన్నారు. ఈ సంవత్సరం స్కూల్ ఫీజులు నర్సరీ, ఎల్ కేజీ, యూకేజీకి రూ.30,000 ప్రైమరీ తరగతులలో ఒకటో తరగతి నుంచి మూడో తరగతి వరకు రూ.35,000, 4, 5 తరగతులకు రూ.40,000 వరకు నిర్ణయించడం జరిగిందన్నారు. ఏ అంతర్జాతీయ స్కూల్లు ఇంత తక్కువ ఫీజుతో పాఠశాలలను నడపలేవన్నారు. 2018లోనే పాఠశాల ఏర్పాటుపై తమిళనాడులోని దయానంద్ ఆంగ్లో వేదిక్ డీఏవీ పాఠశాలలతో చర్చలు జరిపామని అది ఇప్పుడు కార్యరూపం దాల్చిందని స్పష్టం చేశారు. అమరావతిలో రైతులు, రైతు కూలీల పిల్లల కోసం ఏర్పాటు చేసిన ఈ స్కూల్ రూ.20 కోట్ల ప్రాజెక్టని కార్యదర్శి అన్నారు. దీనికోసం రైతులు చందాలు వేసుకొని కట్టడానికి సిద్ధమయ్యామని చెప్పారు. ఇప్పటికే రూ.10 కోట్ల వరకు చందాలు వచ్చాయని, మరో రూ.10 కోట్లతో కంట్రక్షన్ జరుగుతుందని అన్నారు. పాఠశాలను కట్టి ఏవీ వారికి అప్పగిస్తామని, నాణ్యతతో కూడిన విద్యను పిల్లలకు అందిస్తారని ఆయన చెప్పారు. అందులో ఎలాంటి రాజీ ఉండదనని అన్నారు.

## సిఐడి అదుపులో కట్టా ప్రణయ్ ప్రకాష్

### లిక్కర్ స్కాం కేసు

**విజయవాడ,మార్చి3,ప్రభాతవార్తప్రతినిధి:** ఆంధ్రప్రదేశ్‌లో సంచలనం సృష్టించిన మద్యం కుంభకోణం కేసులో ప్రధాన సూత్రధారుల్లో ఒకరిగా అనుమానిస్తున్న కట్టా ప్రణయ్ ప్రకాశ్‌ను నేపాల్ సరిహద్దుల్లోని సోనౌలీ చెక్‌పోస్ట్ వద్ద సిట్ అధికారులు అదుపులోకి తీసుకున్నారు. ఈ విషయాన్ని సిట్ అధికారులు ధృవీకరించారు. అతన్ని విజయవాడ తీసుకుని వస్తున్నట్లు తెలిపారు. వైసీపీ ప్రభుత్వ హయాంలో జరిగిన ఈ స్కామ్‌లో ప్రణయ్ ప్రకాశ్ ఏ52 నిందితుడిగా ఉన్నారు. లుక్ అవుట్ నోటీసులు జారీ కావడంతో తప్పించుకునేందుకు ప్రయత్నిస్తున్న అతడిని పక్కా సమాచారంతో పోలీసులుపట్టుకున్నారు. స్థానిక మహారాజ్ గంజ్ కోర్టులో హాజరుపరిచి ట్రాన్సిట్ వారెంట్‌పై విజయవాడకు తరలిస్తున్నారు. కట్టా ప్రణయ్ ప్రకాశ్ అరెస్టుతో ఈ కుంభకోణంలోని మనీ లాండరింగ్ కోణంపై మరిన్ని ఆధారాలు లభించే అవకాశం కనిపిస్తోంది. గత ప్రభుత్వ హయాంలో మద్యం అమ్మకాల ద్వారా వచ్చిన అక్రమ సొమ్మును భద్రపరచడం, రవాణా చేయడంలో ప్రణయ్ కీలక పాత్ర పోషించినట్లు సిట్ ఇప్పటికే గుర్తించింది. ప్రణయ్ అరెస్టుతో ఈ కేసులో ఇప్పటివరకు అరెస్టయిన వారి సంఖ్య 17కు చేరింది. ఇటీవలే ఏపీ బెవరేజెస్ కార్పొరేషన్ మాజీ ఎండీ వాసుదేవరెడ్డి (ఏ2), ముప్పిడి అవినాశ్ రెడ్డి (ఏ7) వంటి కీలక వ్యక్తులను ఇటీవల సిట్ అరెస్ట్ చేసారు. నిందితుడు ప్రణయ్‌ను విజయవాడకు తీసుకువచ్చిన తర్వాత కస్టడీలోకి తీసుకుని విచారిస్తే, ఈ స్కామ్ వెనుక ఉన్న మరికొందరు పెద్దల పేర్లు, విదేశాలకు తరలిన నిధుల వివరాలు బయటకు వచ్చే అవకాశం ఉందని అధికారులు అభిప్రాయపడుతున్నారు.



విజయవాడ మీడియా సమావేశంలో సిపిఎం పొలిట్‌బ్యూరో సభ్యుడు బి.వి.రాఘవులు, సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వి.శ్రీనివాసరావు

## అలీన విధానానికి మోడీ తూట్లు పొడుస్తున్నారు

### సిపిఎం పొలిట్‌బ్యూరో సభ్యుడు బి.వి.రాఘవులు

### ఇరాన్‌పై దాడిని తీవ్రంగా ఖండిస్తున్నాం

**విజయవాడ,మార్చి3,ప్రభాతవార్తప్రతినిధి:** ఇరాన్‌పై అమెరికా, ఇజ్రాయిల్ దుర్మార్గంగా జరుపుతున్న దాడిని కేంద్రంలో భాగస్వామిగా ఉన్న టిడిపి, జనసేన కూటమి, ప్రతిపక్ష వైసిపి ఖండించాలని సిపిఎం పొలిట్‌బ్యూరో సభ్యులు బి.వి.రాఘవులు కోరారు. మంగళవారం విజయవాడ బాలోత్సవ భవన్లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో బి.వి.రాఘవులు, సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వి.శ్రీనివాసరావు మాట్లాడారు. ఇరాన్‌పై అమెరికా, ఇజ్రాయిల్ కూటమి దాడిని సిపిఎంగా తీవ్రంగా ఖండిస్తున్నదని అన్నారు. అధికారంలో భాగస్వామిగా ఉన్న టిడిపి, కేంద్రంపై ఒత్తిడి చేయకుండా ఏమీ పట్టనట్లు వ్యవహరిస్తోందని విమర్శించారు. అన్ని విధాలా మద్దతు ఇస్తున్న ప్రతిపక్ష వైసిపి కూడా దీనిపై స్పందించ లేదన్నారు. ప్రధాని మోడీ ఇజ్రాయిల్ నాయకత్వంతో మాట్లాడి వచ్చిన తరువాతే ఇరాన్‌పై దాడి జరిగిందని, దాడి గురించి ముందే మోడీకి తెలిసి ఉండాలని అన్నారు. బలమైన నిఘా వ్యవస్థ ఉందని చెబుతున్న కేంద్రం దీన్ని ఎందుకు పసిగట్టలేకపోయిందో చెప్పాలన్నారు. లేక దాడి విషయం ముందే తెలిసి ఇజ్రాయిల్ ప్రధానిని కలిశారా? అదైనా బయట పెట్టాలన్నారు. ఇరాన్ అన్ని సందర్భాల్లోనూ భారత దేశానికి మంచి మిత్రుడిగా ఉందని, అయినా ఆ దేశ అధినాయకుడిని చంపేస్తే స్పందించకుండా యుఏఈలో అమెరికా ఎయిర్‌బేస్‌ను ధ్వంసం చేశారనే అంశంపై మాత్రమే స్పందించడం అన్యాయమని తెలిపారు. ఇరాన్‌పై దాడితో ప్రపంచ ఆర్థిక పరిస్థితి ముఖ్యంగా ఇండియా పరిస్థితి దెబ్బతినే అవకాశం ఉందని తెలిపారు. ఈ నేపథ్యంలో ఇరాన్‌పై దాడిని నిలిపేయాలని అన్ని దేశాలూ డిమాండు చేయాలని అన్నారు. ఇరాన్‌తో చర్చలు జరుగుతున్నాయని, సఫలమవుతున్నాయని అనుకున్న సమయంలోనే అమెరికా, ఇజ్రాయిల్ దాడి చేసి చర్చలకు విఘాతం కలిగించాయని అన్నారు. అప్రజాస్వామికంగా స్కూళ్లపై దాడిచేసి విద్యార్థులను చంపేసిందని తెలిపారు. తమపై దాడి చేస్తారనే ఉద్దేశంతోనే తాము దాడిచేశామని ట్రంప్ చెబుతున్న మాటలు అబద్ధాలని, ఇరాన్ అటువంటి ఆలోచనలు చేయడం లేదని పెంటగాన్ నివేదిక తెలిపినా దాడి చేశారని తెలిపారు. అయితే మోడీ దెబ్బతినిపోతున్న ఇరాన్ తరుపున కాకుండా దాడి చేస్తున్న దేశం తరుపున మిత్రులు, శత్రువులకు తేడా తెలియకుండా వ్యవహరించారని అన్నారు. ఈ విషయంలో అమెరికా వ్యూహంలో మోడీ భాగస్వామ్యం అయ్యారని, ఇజ్రాయిల్ తరుపున స్పందించి దేశ ప్రతిష్టను దిగజార్చారని తెలిపారు. ఇరాన్‌లో శుద్ధి కేంద్రాలను ధ్వంసం చేశామని గతంలోనే చెప్పిన అమెరికా అదే సాకుతో ఇప్పుడు దాడిచేయడం అమానుషం అన్నారు.

**మార్చి 24న ఢిల్లీలో నిరసన**

కేంద్రం తీసుకొస్తున్న ప్రజావ్యతిరేక విధానాలపై మార్చి 24వ తేదీన సిపిఎం ఆధ్వర్యాన ఢిల్లీలో ప్రదర్శన, బహిరంగ సభ నిర్వహించనున్నామని రాఘవులు తెలిపారు. ప్రజల జీవన ప్రమాణాలు దెబ్బతీసే విధంగా చట్టాలు అమలు చేస్తోందని, వాటిని ఉపసంహరించుకోవాలని డిమాండు చేస్తున్నామని అన్నారు. జీరాంజీ కొత్త చట్టాన్ని తీసుకురావడం వల్ల పేదలు ఉపాధి కోల్పోయారని, దీన్ని ఉపసంహరించాలనేది ప్రధాన డిమాండని పేర్కొన్నారు. నాలుగు లేబర్‌కోడ్‌లు వెనక్కు తీసుకోవాలని, విద్యుత్ సవరణ చట్టాన్ని, న్యూక్లియర్ లయబిలిటీ బిల్లునూ తీసుకువచ్చారని, వాటిని రద్దు చేయాలని సిపిఎం డిమాండు చేస్తోందని పేర్కొన్నారు. ఇవి కాకుండా విదేశీ విత్తన కంపెనీల కోసం సీడ్‌బిల్లును తీసుకువస్తుందని అన్నారు. మరోవైపు అమెరికా 18 శాతం ట్యాక్సు విధించిందని తెలిపారు.

# చంద్రగ్రహణంతో ఆలయాలు మూసివేత

## నేడు తిరిగి నిత్యదర్శనాలు, అర్జిత సేవలు

**విజయవాడ,మార్చి3,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రంలోని ఆలయాల తలుపులను చంద్రగ్రహణం కారణంగా మంగళవారం మూసివేశారు. కడప జిల్లా ఒంటిమిట్ట కోదండరామలయాన్ని తెల్లవారుజామున ప్రత్యేక పూజల తర్వాత మూసివేశారు. చంద్రగ్రహణం వీడిన అనంతరం సాయంత్రం 7 గంటల 30 నిమిషాల తర్వాత ఆలయాలను తెరిచి, సంప్రోక్షణ, పుణ్యహావాచన కార్యక్రమాలు నిర్వహించారు. కృష్ణాజిల్లా మోపిదేవి శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర స్వామి వారి ఆలయం మూసివేశారు. గ్రహణం సందర్భంగా దేవస్థానంలో ఆగమ శాస్త్ర నియమాల ప్రకారం ఉదయం 6 గంటల నుంచి వేద పండితులు, ఆలయ అధికారులు ఆలయ ద్వారాలు తాత్కాలికంగా మూసివేశారు. గ్రహణం తరువాత రేపు ఉదయం 6 గంటలకు స్వామివారి సంప్రోక్షణ అనంతరం దర్శనం నిత్య పూజా కార్యక్రమాలు యధావిధిగా కొనసాగుతాయని ఆలయ అధికారులు తెలిపారు. విజయవాడ ఇంద్రకీలాద్రి దుర్గగుడిని అధికారులు మూసివేశారు. ఆలయంలో అమ్మవారికి నివేదన అనంతరం ప్రధానాలయంతో పాటు ఉపాలయాలకు ఆలయ అర్చకులు, సిబ్బంది తాళాలు వేశారు. ఆలయ పాలకమండలి ఛైర్మన్ బొర్రా రాధాకృష్ణ గాంధీ, ఈవో శీనానాయక్, దుర్గగుడి స్థానాచార్యులు విష్ణుభొట్ల శివప్రసాదశర్మ సమక్షంలో కవాట బంధనం చేశారు. బుధవారం తెల్లవారుజామున మూడు గంటలకు గ్రహణ మోక్షకాలం అనంతరం ఆలయ ద్వారాలను తెరిచి దేవతామూర్తులకు స్నపనాభిషేకాలు నిర్వహిస్తారు. ఆ తర్వాతే భక్తులను దర్శనానికి అనుమతిస్తారు. తిరుమల వేంకటేశ్వరుని ఆలయాన్ని టీటీడీ అధికారులు ఉదయం 9 గంటలకు మూసివేశారు. గర్భాలయంతో పాటు మహాద్వారం తలుపులకు తాళాలు వేశారు. తిరుమల అన్నవితరణ కేంద్రాల్లో ప్రసాదాల తయారీ కూడా నిలిపేశారు. భక్తులకు ఇబ్బంది లేకుండా 40 వేల పులిహోర పొట్లాలు పంపిణీ చేశారు. సాయంత్రం 6 గంటల 47 నిమిషాలకు చంద్రగ్రహణం ముగిశాక ఆలయంలో శుద్ధి, పుణ్యాహవచనం కార్యక్రమం నిర్వహించి తర్వాత దర్శనాలకు అనుమతిస్తారు. తిరిగి రేపు సర్వదర్శన టోకెన్ల జారీని ప్రారంభిస్తామని టీటీడీ అదనపు ఈవో వెంకయ్య చౌదరి వెల్లడించారు. ఇవాళ బ్రేక్ దర్శనాలకు సిఫార్సు లేఖల స్వీకరణ, ఆర్జిత సేవల టికెట్ల జారీని టీటీడీ రద్దు చేసింది. తిరుపతిలో సర్వ దర్శన టోకెన్ల జారీని ఇప్పటికే ఆపేసింది. తిరిగి రేపు సర్వదర్శన టోకెన్ల జారీని ప్రారంభించనుంది. కాణిపాక వరసిద్ధి వినాయక స్వామి ఆలయాన్ని అధికారులు మూసివేశారు. ఆర్జిత సేవలు రద్దు చేశారు. గ్రహణం అనంతరం రాత్రి 7 గంటలకు గుడి తలుపులు తెరిచి ఆలయ శుద్ధి, గ్రహణ శాంతి, అభిషేకం చేస్తారు. ఆ తర్వాత భక్తులను యథావిధిగా దర్శనానికి అనుమతిస్తారు.

ఎన్టీఆర్ జిల్లా పెనుగంచిప్రోలులోని శ్రీ తిరుపతమ్మ అమ్మవారి దేవాలయాన్ని చంద్రగ్రహణం కారణంగా మూసివేశారు. ఈరోజు ఉదయం 7 గంటల 30 నిమిషాలకు ఆలయం కవాట బంధనం చేశారు. రేపు ఉదయం 5 గంటల 30 నిమిషాలకు గోపూజ అనంతరం భక్తులను ఆలయంలో అనుమతించనున్నారు. చంద్రగ్రహణంతో నంద్యాల జిల్లా మహానంది ఆలయాన్ని మూసివేశారు. తిరిగి ఇవాళ సాయంత్రం 7 గంటలకు ఆలయాన్ని తెరువనున్నారు.

చంద్రగ్రహణం సందర్భంగా నేడు విశాఖలోని సింహాద్రి అప్పన్న ఆలయాన్ని ఉదయం 8 గంటల నుంచి ఆలయం మూసి వేశారు. గ్రహణం సందర్భంగా స్వామి సన్నిధిలో జరిగే అన్ని ఆర్జిత సేవలు రద్దు చేశారు.

# అవయవ దానంలో రాష్ట్రానికి ఆరో స్థానం

### రాష్ట్రంలో గడిచిన 2 నెలల్లో 64 మందికి కొత్త జీవితం

### గతంతో పోల్చుకుంటే ఈ యేడాది పెరుగుతున్న స్పందన: మంత్రి సత్యకుమార్ యాదవ్

**విజయవాడ, మార్చి3,ప్రభాతవార్తప్రతినిధి:** అవయవ దానంలో రాష్ట్రానికి ఆరో స్థానం లభించిందని ఏపీ వైద్య,ఆరోగ్యశాఖా మంత్రి సత్యకుమార్ యాదవ్ తెలిపారు. జీవన్ ధాన్ కార్యకలాపాలపై ఆయన వైద్యాధికారులతో,ఇతర సిబ్బంది సమీక్షను నిర్వహించారు..ఈ సందర్భంగా మాటాడుతూ . నేషనల్ ఆర్గాన్ అండ్ టిష్యూ ట్రాన్స్ ప్లాంటేషన్ ఆర్గనైజేషన్ ( కేంద్ర ప్రభుత్వ ఆరోగ్య కుటుంబ సంక్షేమ శాఖ అపెక్స్ బాడీ ) రాష్ట్రాల వారీగా అవయవ ద్నాన జాబితా 2025ను ప్రకటించిందని మంత్రి తెలిపారు. రాష్ట్ర విభజన తరువాత 2015లో ఏర్పాటు అయిన జీవన్ దాన్ ద్వారా రాష్ట్రవ్యాప్తంగా విస్తృత అవగాహన కార్యక్రమాలు నిర్వహించి ప్రజల్లో చైతన్యం తెస్తుందన్నారు.వైద్య ఆరోగ్య, జీవన్ దాన్ ట్రస్ట్ అధికారులతో సమీక్ష జరిపారు. అవయవాల మార్పిడి శస్త్ర చికిత్సలు జరిగే ఆసుపత్రుల సంఖ్య మూడు నుంచి తొమ్మిదికి పెరిగిందన్నారు ఈ జాబితాలో వైజాగ్ కేజీహెచ్, విమ్స్, గుంటూరు జి జి హెచ్, కర్నూలు జిజి హెచ్, తిరుపతి స్విమ్స్, మంగళగిరి ఎయిమ్స్, పద్మావతి చిల్డ్రన్స్ హార్ట్ సెంటర్‌తిరుపతి, కిడ్నీ రీసెర్చ్ సెంటర్ అండ్ సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ పలాస, జి జి హెచ్ విజయవాడ ఉన్నాయని అధికారులు మంత్రికి తెలిపారు. అలాగే కాకినాడ, శ్రీకాకుళం, విజయనగరం, ఒంగోలు, అనంతపురం, వైయస్సార్ కడప, తిరుపతి ఆసుపత్రుల్లో బ్రెయిన్ డెడ్ కేసుల నుంచి అవయవాల తొలగింపు, ఇతర ఆసుపత్రులకు తరలించేందుకు అవసరమైన అనుమతులు ఇచ్చామని జీవన ట్రస్ట్ కోఆర్డినేటర్ రాంబాబు మంత్రికి వివరించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ప్రభుత్వ ఆసుపత్రుల్లో అవయవాల మార్పిడి శస్త్ర చికిత్సలు పెరిగేలా చూడాలని, పురోగతి కనిపించాలని అధికారులను ఆదేశించారు. విశాఖలోని కేజీహెచ్, విమ్స్, గుంటూరు ప్రభుత్వ ఆసుపత్రి, కర్నూలు ప్రభు త్వాసుపత్రి ద్వారా ఇప్పటి వరకు బ్రెయిన్ డెడ్ అయిన వ్యక్తులు నుంచి ఎనిమిది కిడ్నీలు, ఒక లివర్ మార్పిడి చేయగా రక్తసంబంధుకుల నుంచి 87 కిడ్నీ మార్పిడి శస్త్ర చికిత్సలు చేసినట్లు అధికారులు వివరించారు. తాజాగా విజయవాడ శివారులోని ఒక ప్రైవేట్ ఆస్పత్రిలో బ్రెయిన్ డెడ్ అయిన వ్యక్తి నుంచి గుండెను స్వీకరించి గుండె మార్పిడి విజయవంతంగా పూర్తి చేశారు. రాష్ట్రవ్యాప్తంగా ఈ ఏడాది రెండు నెలల కాలంలో 18 మంది బ్రెయిన్ డెడ్ అయిన వ్యక్తుల నుంచి 64 అవయవాలు స్వీకరించి 64 మంది జీవితాల్లో వెలుగులు నింపారన్నారు.. ఇది గడిచిన రెండు సంవత్సరాలతో పోల్చుకుంటే గణనీయంగా అవయవ దాన కేసులు పెరుగుతున్నాయి అనటానికి నిదర్శనం అన్నారు. గత ఏడాది మొదటి రెండు నెలల్లో 12 మంది బ్రెయిన్ డెడ్ అయిన వ్యక్తుల నుంచి 31 అవయవ దాన మార్పిడి జరిగితే, 2024లో 10 మంది బ్రెయిన్ డెడ్ వ్యక్తులు నుంచి సహకరించిన 30 అవయవాల మార్పిడి జరిగాయన్నారు. ఈ ఏడాది మరింతగా విస్తృత అవగాహన కార్యక్రమాలు నిర్వహించి బ్రెయిన్ డెడ్ అయిన వ్యక్తుల నుంచి అవయవాలు స్వీకరించి అవయవాలు కోసం ఎదురుచూస్తున్న బాధితులకు భరోసా కల్పించాలని జీవన్ దాన్ సమన్వ యకర్తలకు, స్వచ్ఛంద సేవా సంస్థలకు మంత్రి సూచించారు.

# అంతర్జాతీయ క్రికెట్ బెట్టింగ్ రాకెట్ గుట్టురట్టు

### - నెల్లూరులో పోలీసుల మెగా ఆపరేషన్ - రూ.1.64 కోట్ల నగదు ఫ్రీజ్ - రూ.53 లక్షల నగదు స్వాధీనం

**నెల్లూరు క్రైమ్, మార్చి 3, ప్రభాతవార్త:** ఒక మోసం కేసు దర్యాప్తు చేపట్టిన నెల్లూరు బాలాజీ నగర్ పోలీసులు క్రమంగా మోసం వెనక దాగిన అంతర్జాతీయ క్రికెట్ బెట్టింగ్ రాకెట్ ను చేదించారు. శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లాలో అంతర్జాతీయ స్థాయిలో నడుస్తున్న ఆన్‌లైన్ క్రికెట్ బెట్టింగ్ రాకెట్‌ను బాలాజీనగర్ పోలీసులు ఛేదించారు. ఈ సంఘటనకు సంబంధించిన వివరాలను మంగళవారం నగరంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో నెల్లూరు టౌన్ అదనపు ఎస్పీ దీక్ష వివరించారు. ఆమె తెలిపిన సమాచారం మేరకు నగరానికి చెందిన ఓ వ్యక్తిని అధిక లాభాలు వస్తాయని నమ్మబలికి పెట్టుబడి పేరుతో మాయమాటలు చెప్పి సుమారు రూ.53 లక్షలు వసూలు చేసినట్లు బాలాజీనగర్ పోలీసులకు ఫిర్యాదు అందింది. డబ్బు తిరిగి ఇవ్వకుండా బెదిరింపులకు పాల్పడినట్లు బాధితుడు పోలీసులకు వివరించారు. జిల్లా ఎస్పీ అజిత వేజెండ్ల ఆదేశాల మేరకు టౌన్ ఏఎస్పీ దీక్ష పర్యవేక్షణలో బాలాజీనగర్ పోలీస్ స్టేషన్ సీఐ సాంబశివరావు ఆధ్వర్యంలో ప్రత్యేక బృందాలు ఏర్పడి దర్యాప్తు చేపట్టాయి. మోసానికి పాల్పడిన వ్యక్తులు అంతర్జాతీయ స్థాయిలో బెట్టింగ్ కార్యకలాపాలు నిర్వహిస్తున్నట్లు పోలీసులు గుర్తించారు. ఈ సంఘటనకు సంబంధించి బుచ్చిరెడ్డిపాలెంకు చెందిన వేణు, వెంకటరమణ అనే ఇద్దరు నిందితులను ఇప్పటికే అరెస్టు చేసిన పోలీసులు, ఈ బెట్టింగ్ రాకెట్ నిర్వహిస్తున్న కీలక వ్యక్తులపై నిఘా పెట్టారు. బుచ్చిరెడ్డిపాలెం ప్రాంతానికే చెందిన పొడపాటి మహేష్ బాబు సాఫ్ట్వేర్ ఇంజనీర్‌గా పనిచేస్తూ జల్సాలకు



అలవాటు పడి ఆదాయం సరిపోక బెట్టింగ్ బాట పట్టాడు. విదేశాల్లో ఉన్న వ్యక్తులతో సంప్రదింపులు జరుపుతూ 30 శాతం షేర్‌తో యాప్ నిర్వహణ చేపట్టినట్లు పోలీసులు గుర్తించారు. మరికొందరికి 15 శాతం వాటా ఇస్తూ క్రికెట్ బెట్టింగ్ నిర్వహిస్తున్నట్లు వెల్లడైంది. ఆర్ 777.యుఎస్ లింక్ ద్వారా రాధే ఎక్స్చేంజి యాప్ (ఆర్777) పేరుతో నిర్వహిస్తున్న ఆన్‌లైన్ బెట్టింగ్ వ్యవహారాన్ని పోలీసులు బయట పెట్టారు. మహేష్ బాబు సహకరిస్తున్న ప్రకాశం జిల్లా కందుకూరుకు చెందిన పొడపాటి హరికృష్ణను అదుపులోకి తీసుకున్నారు. వారి వద్ద నుండి రూ. 34,65,800 నగదు, 13 సెల్ ఫోన్లు, ఒక ల్యాప్‌టాప్ రెండు కత్తులు, మనీ కౌంటింగ్ మెషిన్ స్వాధీనం చేసుకున్నారు. అదేవిధంగా నిందితుల బ్యాంకు ఖాతాల్లో ఉన్న సుమారు రూ.1,64,74,600ను ఫ్రీజ్ చేశారు. పరారీలో ఉన్న మరికొందరి కోసం గాలింపు కొనసాగుతున్నట్లు ఏ.ఎస్.పి తెలిపారు.

# తిరుమల సమాచారం

## గ్రహణంతో ఉదయం ఆలయం మూసివేత, రాత్రి పునఃప్రారంభం

### - యధావిధిగా భక్తులకు సర్వదర్శనాలు

**తిరుమల,మార్చి 3ప్రభాతవార్తప్రతినిధి:** పాక్షిక చంద్ర గ్రహణం కారణంగా మంగళవారం ఉదయం తిరుమల శ్రీవారి ఆలయాన్ని మూసివేసిన అధికారులు ,గ్రహణం వీడటంతో రాత్రి 7.30గంటలకు ఆలయాన్ని తెరచి శుద్ధిచేసి భక్తులను దర్శనానికి అనుమతించారు.మంగళవారం ఉదయం 9 గంటలకు ఆలయాన్ని టిటిడి అదనపు ఇఒ చిరుమామిళ్ళ



వెంకయ్యచౌదరి ఆధ్వర్యంలో తిరుపతి జిల్లా ఎస్పీ లంకెల సుబ్బరాయుడు, సివిఎస్ఒ కెవి మురళీకృష్ణ, ఆలయ డిప్యూటీ ఇఒ లోకనాథం, ఆలయ పేష్కార్ రామకృష్ణ, ఆలయ అర్చకులు అత్యంత భద్రతతో ఆలయంలోపల తొలుత బంగారువాకిలి ద్వారాలు, వరుసగా వెండివాకిలి ద్వారాలు, చివరగా మహద్వారం తలుపులు మూసివేశారు. ఆలయం మూసివేసే అర్ధగంట ముందువరకు వైకుంఠమ్ కంపార్టుమెంట్ క్యూలైన్‌ల లో ఉన్న ప్రతి భక్తుడికి దర్శనం చేయించారు. ఆలయ మూత సమయంలో తరిగొండ వెంగమాంబ అన్న ప్రసాద కేంద్రం, లడ్డూ విక్రయ కేంద్రాలు కూడా మూసి వేశారు. అనంతరం భక్తులకు మధ్యాహ్నం వరకు తిరుమలలోని అన్ని చోట్లా పులిహోర ప్యాకెట్లు అందుబాటులో ఉంచి పంపిణీ చేశారు. రాత్రి గ్రహణం వీడటంతో 7.30గంటలకు ఆలయ శుద్ధి, పుణ్యాహావచనం చేసి భక్తులను క్యూలైన్లలోకి అనుమతించారు. ఉదయం వరకు 13వేలమంది భక్తులకు దర్శనం చేయించారు.

## సకల ఏర్పాట్లతో కుమారధార తీర్థ ముక్కోటి

### - మధ్యాహ్నం వరకే అనుమతించిన టిటిడి

**తిరుమల, మార్చి 3ప్రభాతవార్తప్రతినిధి:** మాఘమాసం పౌర్ణమివేళ మంగళవారం ఉదయం కుమారధారతీర్థముక్కోటి వేడుకలు అత్యంత భద్రత నడుమప్రశాంతంగా ముగిశాయి. ఈ కుమారధారతీర్థానికి ఉద యం 5గంటల నుండి భక్తులను మధ్యాహ్నం 12గంటల వరకే అనుమతించిన అధికారులు సకల ఏర్పాట్లు చేశారు. పాపవినాశనం వరకు పూర్తిగా ఆర్టీసి బస్సుల్లోనే యాత్రికులను చేరవేశారు. అక్కడ నుండి అటవీమార్గంలో యాత్రికులను అనుమతించి అక్కడ పవిత్ర



స్నానాలు చేసుకునేలా చక్కటి ఏర్పాట్లు చేశారు. మార్గమధ్యంలో యాత్రికులకు తాగునీరు, అన్నప్రసాదాలు అందించారు. టిటిడి అదనపు ఇఒ చిరుమామిళ్ళ వెంకయ్యచౌదరి స్వయం పర్యవేక్షణలో పోలీసులు, విజిలెన్స్,అటవీశాఖ చక్కటి ఏర్పాట్లు చేసి చిన్నపాటి అసౌకర్యం కలగకుండా చూశారు. కాగా తిరుమల పవిత్ర పుష్కరిణిలో నేటి నుండి భక్తులను స్నానాలకు అనుమతిస్తారు.

## తిరుపతిలో ప్రధాని మోడీ సోదరుడు ప్రహ్లాద్‌మోడీ

**తిరుపతి,మార్చి 3ప్రభాతవార్తప్రతినిధి:** తిరుపతి జిల్లా పర్యటనలో భాగంగా మంగళవారం ఉదయం ప్రధాని నరేంద్ర మోదీ సోదరుడు ప్రహ్లాద్ మోదీ తిరుపతికి విచ్చేశారు. తిరుచానూరు సమీపంలోని ఓ హోటల్ వద్దకు చేరుకున్న ఆయనకు తిరుపతి బిజెపి నాయకులు ఘన స్వాగతం పలికారు. కూటమి నాయకులు బిజెపి రాష్ట్ర మాజీ



కార్యవర్గ సభ్యుడు గుండాల గోపినాథ్‌రెడ్డి, లోక ప్రభాకర్ నాయుడు ,పార్థసారథి, శ్రీనివాసులు, సింగంశెట్టి సుబ్బరామయ్య ,తిరుత్తని వేణుగోపాల్, నాగరాజు తదితరులు పుష్పగుచ్చాలతో స్వాగతం పలికి దుశ్శాలువతో ఘనంగా సత్కరించారు.

## భారీ అగ్నిప్రమాదం - 400 కూలర్లు దగ్ధం

**కర్నూలు అర్బన్ మార్చి 3 ప్రభాతవార్త :** కర్నూలు పట్టణంలోని బాలాజీ నగర్ ప్రాంతంలో మంగళవారం భారీ అగ్నిప్రమాదం చోటు చేసుకుంది. బాలాజీ నగర్‌లోని కూలర్ల తయారీ కేంద్రం-గోదాంలో అకస్మాత్తుగా మంటలు చెలరేగి భారీ నష్టం



సంభవించింది. గోదాంలో నిల్వ ఉంచిన ప్లాస్టిక్ సామగ్రి కారణంగా మంటలు వేగంగా వ్యాపించాయి. ప్రాథమిక సమాచారం ప్రకారం, అక్కడ పని చేసే సిబ్బంది వంట కోసం తీసుకొచ్చిన రెండు గ్యాస్ సిలిండర్లు పేలడంతో మంటలు మొదలైనట్లు తెలుస్తోంది. సిలిండర్లు పేలిన ప్రభావంతో గోదాంలో ఉన్న కూలర్లు ఒక్కసారిగా అగ్నికి ఆహుతయ్యాయి. ఈ ఘటనలో దాదాపు 400 కూలర్లు పూర్తిగా దగ్ధమయ్యాయని తెలుస్తుంది. భారీగా పొగలు అలముకోవడంతో స్థానికులు భయభ్రాంతులకు గురయ్యారు. సమాచారం అందుకున్న అగ్నిమాపక సిబ్బంది వెంటనే ఘటనాస్థలికి చేరుకుని మంటలను అదుపులోకి తెచ్చారు. సమయానికి స్పందించడంతో అగ్ని మరింత విస్తరించకుండా నివారించగలిగారు. ఈ ప్రమాదంలో సుమారు రూ. 10 లక్షల నుంచి రూ. 15 లక్షల వరకు ఆస్తి నష్టం వాటిల్లినట్లు ప్రాథమిక అంచనాలు ఉన్నాయి. ఘటనపై పూర్తి వివరాలు ఇంకా తెలియాల్సి ఉంది. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

# తిరుపతి జనాభాగణన 2027ప్రక్రియ ప్రతిష్టాత్మకం

### - డిజిటల్ విధానంలోనే ఇళ్లు లెక్కింపు

**తిరుపతి,మార్చి 3ప్రభాతవార్తప్రతినిధి:** జనాభాగణన 2027ప్రక్రియ తిరుపతి జిల్లాలో ప్రతిష్టాత్మకంగా తీసుకుని నిర్వహించడం జరగాలని తిరుపతి కలెక్టర్ వెంకటేశ్వర్ సూచించారు. ఈ ప్రక్రియ ప్రస్తుతం డిజిటల్ విధానంలోనే తొలుత ఇల్లు లెక్కింపు, ఆ తరువాత జనాభా లెక్కింపు చేయాలన్నారు. మొదటి విడతలో చేప



ట్టే ఈ ప్రక్రియలో పాల్గొనే అధికారులు, సిబ్బందికి శిక్షణా తరగతులు మంగళవారం శ్రీవేంకటేశ్వర విశ్వవిద్యాలయంలోని ప్రకాశంభవన్‌లో ప్రారంభమయ్యాయి. జిల్లా కలెక్టర్ డాక్టర్ వెంకటేశ్వర్ మాట్లాడుతూ దేశ వ్యాప్తంగా నిర్వహించనున్న జనాభాగణన 2027 కార్యక్రమం దాదాపు 15 సంవత్సరాల అనంతరం నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ ప్రక్రియ గతం కంటే భిన్నంగా పూర్తి డిజిటల్ విధానంలో నిర్వహించడం జరుగుతుందని, ఇందుకు జనాభాగణన, పర్యవేక్షణ నిర్వహణను రూపొందించిందన్నారు. ఈ ప్రక్రియను ప్రతిష్టాత్మకంగా నిర్వహించవలసి ఉంటుందని. అధికారులు తమ విధిని నిబద్ధత తో నిర్వహించాలన్నారు. జిల్లా స్థాయిలో జిల్లా కలెక్టర్ ప్రధాన సెన్సెస్ అధికారిగా వ్యవహరిస్తారని, సంయుక్త కలెక్టర్ అదనపు సెన్సెస్ అధికారిగా, డి ఆర్ ఒ జిల్లా సెన్సెస్ అధికారిగా ఉంటారన్నారు. కార్పొరేషన్ స్థాయిలో కమిషనర్ ప్రధాన సెన్సెస్ అధికారిగా వ్యహరిస్తారన్నారు. మండల స్థాయిలో పర్యవేక్షకులు,ఎన్యూమరేటర్లు ఉంటారన్నారు. ఈ ప్రక్రియలో పాల్గొంటున్న సిబ్బంది ఎప్పటికప్పుడు తమ పై అధికారుల సూచనలను పాటించాలని సూచించారు. మెటీరియల్ చదివి పూర్తి అవగాహనతో ఎన్యూమరేటర్లకు వివరించాలన్నారు.

వార్త

వినడంలో మనిషి తొందర పడాలి. కాని మాట్లాడటంలో తొందర పడకూడదు. అపార్థం చేసుకోవడంలో అసలు త్వరపడకూడదు.

-జేమ్స్ జ్యాడిత్

## బరిలోకి డ్రాగన్?

అమెరికా పోసిన ఆజ్యంతో ఇప్పటికే మధ్య ప్రాచ్యం మండిపోతోంది. ఇరాన్ సార్వభౌమత్వాన్ని కాపాడతామంటూ చైనా ఎప్పుడైతే రంగంలోకి దిగిందో ప్రపంచ దేశాల్లో మూడో ప్రపంచ యుద్ధ ఛాయలు కనపడుతున్నాయి. ఇదే సమయంలో అమెరికా అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్ మరో 24 గంటల్లో ఇరాన్‌పై భీకర దాడుల్ని చేసేందుకు సిద్ధమౌతున్నట్లు ఆఘమేఘాల మీద ప్రకటించేశారు. తాము ఇరాన్‌లోని చెత్తను తొలగిస్తాం. నిన్ననే ఇరాన్, అమెరికాల మధ్య యుద్ధం మరో నాలుగైదు వారాలు తప్పదని ట్రంప్ ముందే హెచ్చరించారు. ఆ వెనువెంటనే యుద్ధ తీవ్రత ఎలా ఉంటుందో కూడా చెప్పనే చెప్పారు.ఎనిమిది అరబ్ దేశాలు ఇరాన్ దాడులతో విలవిల్లాడుతున్నాయి. ఇరాన్ అమెరికాతో 'రాజీ' చర్చల కోసం ఏవిధంగానూ ప్రయత్నించడం లేదు. అమెరికా మాత్రం చర్చలకు అవకాశాలున్నట్లు చెప్పుకోవడంలో లౌక్యం కనపడుతోంది. సౌదీలోని అతిపెద్ద చమురు శుద్ధి కేంద్రం ఆరామ్‌కో చమురు రిఫైనరీపై ఇరాన్ దాడి చేయడంతో చమురు సరఫరా ఆగిపోయింది. ఇరాన్ తన హోర్ముజ్ జలసంధిని మూసివేస్తే ప్రపంచ దేశాలకు అందే చమురు సరఫరా ఆపివేయగల శక్తివంతమైన దేశమని, ఆ జలసంధి ఇరాన్ ఆధీనంలో ఉన్నందున దానిని మూసివేస్తే దాదాపు 20 దేశాలకు ఆ మార్గం గుండా చమురు నౌకలను పంపడానికి ఆటంకమేర్పడ్డుందని ముందుగానే అంచనా వేశారు. అంతటి సమస్య వస్తుందని తెలిసినా ట్రంప్ ఎంతో దూకుడుగా ఇరాన్‌పై యుద్ధతంత్రం మొదలెట్టారు. తాజాగా చైనా నోరు విప్పడంతో ఈ యుద్ధం కీలకమైన మలుపు దారిలో ఉన్నట్లు అర్థమౌతోంది. ఒకవేళ ఇరాన్‌లో రహస్యంగా కొనసాగుతున్న న్యూక్లియర్ రియాక్టర్ ఏ మాత్రం లీక్ అయినా, ఇరాన్, పరిసర ప్రాంతాల్లో ఉన్న దేశాలకు కూడా ముప్పు ముంచుకొస్తుందన్న అవగాహన ఇటు ఇరాన్‌కు అటు అమెరికాకు కూడా అవగాహనఉంది. కానీ ఎందుకో ఇరాన్ కూడా తమ దాడుల తీవ్రత పెంచింది. హోర్ముజ్ జలసంధిలో మార్షల్ ఐలాండ్స్ జెండాతో ప్రయాణిస్తున్న ఎంకెడి వ్యోమ్ చమురు ట్యాంకర్ నౌకపై పలావ్ జెండాతో ప్రయాణిస్తున్న స్కైలెట్‌చమురు ట్యాంకర్‌పై డ్రోన్ దాడులు జరిగాయి. బహ్రెయిన్ పోర్టులో ఆగి ఉన్న అమెరికాకు చెందిన స్టెనా ఇంపరేటివ్ చమురు నౌక పైనా డ్రోన్ దాడులు జరిగి మంటలు చెలరేగాయి. ఇరాన్ ప్రతీకార దాడుల్లో ప్రధానంగా అమెరికా తదితర దేశాల చమురు నౌకలు దెబ్బతింటే ఆయా దేశాలు ఇక చమురు దొరికినట్లే. ఇంత క్రితమే గత నెల మూడవ వారంలో హార్మోజ్‌లో ముందుగానే యుద్ధమేఘాలు అలుముకున్నాయి. ఒకవైపు అమెరికా యుద్ధనౌకల మోహరింపు. మరోవైపు ఇరాన్, రష్యా యుద్ధ నౌకలు సంయుక్త నావికాదళ విన్యాసాల కవ్వింపుతో ఉద్రిక్త పరిస్థితులు ఏర్పడ్డాయి. పశ్చిమాసియాలో యుద్ధ జ్వాలలు మింటికెగయడంతో భారత్ దేశంతో సహా ఎన్నో దేశాల్లో నిత్యావసర వస్తువుల ధరలు, పప్పు ధాన్యాలు, నూనెల ధరలపై విపరీతమైన ప్రభావం పడుతోంది. ఇప్పటికే దక్షిణ కొరియా, జపాన్, చైనా స్టాక్ మార్కెట్‌లు అతలాకుతలమయ్యాయి. ఈక్విటీ మార్కెట్‌లో మదుపరులు ఆసక్తిగా పెట్టుబడులు పెట్టే ఆస్కారమున్న బిఎస్ఇ లిస్టెడ్ కంపెనీలమొత్తం మార్కెట్ విలువ బాగా పడిపోయింది. తాజా పరిస్థితుల రీత్యా యుద్ధ సంకేతాలు విస్తరించి ఆయా దేశాలు ఏదో ఒ పక్కకు చేరిపోవడం ఒక్కటే ప్రత్యామ్నాయంగా ఉన్నందున యుద్ధం మరికొంతకాలం తమ ప్రతాపాలను చూపిస్తుంది.యుద్ధం ఆగినా యుద్ధకాలపు ప్రభావాలు అంతత్వరగా ఉపసంహరణ జరుగదు. ఆ తర్వాత కూడా మార్కెట్లు కోలుకోవడానికి, పెరిగిన ధరలు తగ్గడానికి మరెంతో కాలం పడుతుంది.హోల్‌సేల్ మార్కెట్‌లోనే కాదు, రిటైల్ మార్కెట్‌లో పప్పుధాన్యాలు,చమురు ధరలు బాగా పెరిగిపోవడంతో సామాన్యులకు అందని ద్రాక్షలుగా మారాయి. ఇరాన్ తమ సామీప్య సముద్ర జలాల్లో నిలిపి ఉంచిన అమెరికా యూఎస్ఎస్ లింకన్ విమాన వాహక యుద్ధ నౌకపై కూడా ఇరాన్ దాడి చేసింది. ఇరువైపులా భీకర యుద్ధమే సాగుతోంది. ఎవరూ తగ్గేటట్లు లేరు. నతాంజ్ అణు కేంద్రంపై ఇజ్రాయెల్, అమెరికా దాడి చేసాయి. ఈ దాడిలో ఏమరుపాటున ఆ అణుకేంద్రం నుంచి వెలువడే అణుధార్మికత ప్రమాదకరమే. అరబ్ దేశాల్లో ఉన్న లక్షలాది భారతీయుల కోసంవారిని స్వస్థలాలకు తరలించడానికి కేంద్ర ప్రభుత్వం చేసిన ఏర్పాట్లతో తొలివిడత కొందరు స్వదేశం చేరారు. ప్రస్తుతం గగనతల ప్రయాణంపై నిషేధమున్న రీత్యా యుద్ధం ఆగితే తప్ప మిగిలిన వారు ఇండియాకు రాలేరన్నఅనుమానం వ్యక్తమవుతోంది.ప్రస్తుత యుద్ధ ప్రభావితమైన దేశాల్లోదాదాపు కోటిమంది భారతీయులుంటారని అంచనా.ఇరాన్‌లో 10వేల మంది భారతీయ విద్యార్థులు, ఇజ్రాయెల్‌లో 20వేలమంది విద్యార్థులు ఉన్నట్లు కేంద్రంవద్ద నమోదైన అంకెలసమాచారం. వీరంతా యుద్ధం ముగిసే వరకూ అక్కడే ఉండిపోవాల్సి వస్తుందన్న భయం వారి కుటుంబ సభ్యుల్లో ఉంది. గత మూడురోజుల్లో 1117విదేశీ విమాన సర్వీసులరద్దు చేసింది.సందట్లో సడేమియా అన్నట్లు ఇరాన్‌ను భూకంప తీవ్రత 'గెరాష్' భూకంప కేంద్రంగా చుట్టుముట్టింది.ఎలాగైనా ఇరాన్‌ను లొంగదీసుకోవాలని అమెరికా అధినేత ట్రంప్ ప్రయత్నిస్తున్న తరుణంలో చైనా ఇరాన్‌తో చేయికల్పడం ఎలాంటి పరిస్థితులకు దారితీస్తుందోనని సర్వత్రా భయాందోళనలు వ్యక్తమవుతున్నాయి. కాలమే పరిష్కారం చూసి విశ్వమానక సౌభ్రాతృత్వం దిశగా అడుగులు వేస్తుంది.

మెదడుకు మంచీ, చెడు తెలీదు. అన్ని రకాల ఆలోచనల్ని అది ఇస్తుంది. అందులోంచి ఎంచుకొనే విజ్ఞత నీది.



బైరన్

వారసత్వంగా సంక్రమించినదానికంటే స్వయం కృషి ద్వారా సాధించుకొన్నదే మిన్న.



దావిన్సి

# ప్రజావాక్కు



### పెద్దన్న యుద్ధోన్మాదం

పశ్చిమాసియాని నేరుగా అమెరికాయుద్ధరంగంగా మార్చి వెయ్యడం ఖండనీయం. ఇజ్రాయెల్‌తో కలిసి, ఇరాన్‌పై దాడులు జరిపి ఆదేశపు సుప్రీం అయితుల్లా ఖమేనీ సహా పదుల సంఖ్యలో ఉన్నతాధికారుల్ని, మాజీదేశ అధ్యక్షుడిని, వందలాది పౌరుల్ని పొట్టనపెట్టుకోవడం,ఆవాసాల్ని ధ్వంసం చెయ్యడం అమెరికా దుందుడుకు వైఖరికి నిదర్శనం.దౌత్యపరమైన చర్చలు జరుగుతుండ గానే, ప్రమాదకర స్థాయి కవ్వింపులేవీ కనబడకుండానే ఒక సార్వభౌమ దేశంపై దాడులు చెయ్యడాన్ని ప్రపంచదేశాలు ఖండించాల్సిందే. అంతర్జాతీయ న్యాయ సూత్రాలకు, నాగరిక విధానాలకు ఈ చర్యలు పూర్తి వ్యతిరేకం. ట్రంప్ అధ్యక్షపదవిలోకి రాకముందు, వచ్చాక ఒకటే చెప్తూ ఉన్నారు. అమెరికాపై యుద్ధాన్ని ప్రోత్సహించదు.

- డా. డి .వి.జి.శంకరరావు, విజయనగరం

### నైతిక విలువలను కాపాడాలి

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఆరవ తరగతి నుండి ఎనిమిదవ తరగతి వరకు పాఠ్యపుస్తకాలు వచ్చేవిద్యా సంవత్సరంలో మారనున్నాయని పత్రికల్లో ప్రకటనలు వస్తున్నాయి. పాఠ్యాంశాలు ఆర్ఎస్ఎస్, బిజెపి భావజాలాలకు అనుకూలంగా ఉండేలా ఉంటాయని వదంతులు వినిపిస్తూ ఉన్నాయి. ఇలాంటి నేపథ్యంలో భారత ప్రధాని నరేంద్ర మోడీ భారతదేశంలో ప్రభుత్వం నడిపే ప్రతి పాఠశాలలో భగవద్గీతను ఒక పాఠ్యాంశంగా ప్రవేశపెట్టాలని అనుకుంటున్నట్టుగా వదంతులు సోషల్ మీడియాలో చెక్కర్లు కొడుతూ ఉన్నాయి. నైతిక విలువలు అనైతిక లక్షణాలు కలిగిన పాలకులు చెప్పకూడదు పసివాళ్ళపై ఆ ప్రభావం చాలా ఎక్కువగా ఉంటుంది.

- వీరగంట భాస్కర్ రావు, బొబ్బిలి

### ఆలోచించాల్సిందే..

పొగాకు వినియోగం కేవలం వ్యక్తిగత అలవాటు కాదు, అది కుటుంబాలను ఛిన్నాభిన్నం చేస్తూ దేశఆర్థిక వ్యవస్థను,ప్రజారోగ్యాన్నిదెబ్బతీస్తున్న తీవ్రసామాజిక సంక్షోభం. క్యాన్సర్, గుండె, శ్వాసకోశ వ్యాధులకు ప్రధాన కారణమైన పొగాకు వల్ల ప్రతి ఏటా లక్షలాది మంది ప్రాణాలు కోల్పోతున్నారు. పొగాకు పరిశ్రమ ద్వారా వచ్చే ప్రభుత్వ ఆదాయంకంటే, దానివల్ల కలిగే అనారోగ్యానికి చేసే వైద్య వ్యయం, మానవ వనరుల నష్టం చాలా రెట్లు అధికం.

- కె.రామారావు, నల్గొండ

### నిధుల కొరత

నేటి ఆధునిక కాలంలో ఒక దేశాభివృద్ధి ఆ దేశ విశ్వవిద్యాలయాలు చేపట్టే పరిశోధనలపైనే ఆధారపడి ఉంటుంది. విజ్ఞాన ఆధారిత సమాజంలో ఆవిష్కరణలు ఆర్థిక వృద్ధికి చోదకశక్తులు. అమెరికా, బ్రిటన్ వంటి అభివృద్ధి చెందిన దేశాలలో విశ్వవిద్యాలయాలు కేవలంబోధనా కేంద్రాలుగామాత్రమే కాకుండా, అత్యాధునిక పరిశోధనా వేదికలుగా వర్ధిల్లుతున్నాయి. అమెరికా తన మొత్తం దేశీయ ఉత్పత్తిలో 3శాతం కంటే ఎక్కువ నిధులను పరిశోధనల కోసం వెచ్చిస్తూ, పరిశ్రమలతో బలమైన అనుసంధానాన్ని కలిగి ఉంది. భారతదేశ పరిస్థితిని గమనిస్తే, మన దేశం పరిశోధనల కోసం తన దేశీయ ఉత్పత్తిలో కేవలం 0.7 శాతం వరకు మాత్రమే ఖర్చు చేస్తోంది. ఐఐటీలు వంటి కొన్ని సంస్థలు అంతర్జాతీయ స్థాయిలో రాణిస్తున్నప్పటికీ, మెజారిటీ రాష్ట్ర స్థాయి విశ్వవిద్యాలయాల్లో నిధుల కొరత, పాతబడిన ప్రయోగశాలలు పరిశోధకులను నిరుత్సాహపరుస్తున్నాయి.

- సి.హెచ్.ప్రతాప్, శ్రీకాకుళం

### ఉద్యోగాల కోత

ఇప్పటి వరకు ఇంజనీరింగ్ విద్య చదివిన వారందరూ అధిక జీతాలకు ఆశపడి సాఫ్ట్‌వేర్ ఉద్యోగాలకు ఎగబడి దేశ విదేశాలలో ఉద్యోగాలు సంపాదించుకున్నారు. ఇంకా ఎంతో మంది ఎదురు చూస్తున్నారు.ఏటా లక్షలాదిమంది దేశవ్యాప్తంగా ఇంజినీర్లు పుట్టుకువస్తున్నారు. వీరందరికి ఉద్యోగాలు దొరకక ప్రయివేటు సంస్థలలోను చిన్నదో పెద్దదో ఎంతో కొంత జీతానికి పని చేస్తున్నారు.పెద్దపెద్ద సాఫ్ట్‌వేర్ కంపెనీల ఈమధ్య తమ సీనియర్ ఉద్యోగులను వేలసంఖ్యలో తొలగిస్తున్నారు. తక్కువ జీతంలో కొత్తవారిని తీసుకుంటున్నారు. దాదాపు మధ్య వయసునకుచేరినవీరికి మరల ఉద్యోగాలుదొరకడం బహు దుర్లభం.

- ఎం. నాగరాజు, కరీంనగర్‌జిల్లా

### నిర్లక్ష్యం వద్దు

రోడ్డు భద్రతపై ఏటా మొదటి నెలలో జాతీయ రోడ్డు భద్రతా మాసోత్సవాలు నిర్వహిస్తున్నా,ఫలితాలవిషయానికి వచ్చేసరికి లక్ష్యం నీరు గారిపోతుంది. పట్టణం, పల్లె అనే తేడా లేకుండా అంతర్గత రహదారుల్లోప్రమాదాలు సంభవిస్తున్నాయని గణాంకాలు చెబుతున్నాయి. వాహనదారుల అతివేగం, నిర్లక్ష్యమే ఇందుకు ప్రధాన కారణాలు. వాహనదారులు అతివేగం మానుకోవాలి. నిర్లక్ష్యం వదిలించుకోవాలి.

- మా.శ్రీ.రాజు, పాల్వంచ

మనవి ఎడిట్ పేజీకి..

ఆర్థిక, సామాజిక, రాజకీయ విశ్లేషణాత్మక రచనలు పంపగోరు రచయితలు మాకు పంపే వ్యాసాలు ఇతర పత్రికలకు కూడా పంపడం సరైన విధానం కాదు. సహకరిస్తారని ఆశిస్తాం. -ఎడిటర్

(e-mail: editpage@vaartha.com)

# సమగ్ర విద్యతోనే సమసమాజ నిర్మాణం!

**మొత్తం మీద విద్యా రంగంలో జరుగుతున్న ఈ మార్పులు సమీప భవిష్యత్తులో దేశ యువతకు మరింత బలమైన భవిష్యత్తును అందించనున్నాయి. విద్యార్థులు నైపుణ్యవంతులుగా, విలువలను పాటించే పౌరులుగా, కొత్త ఆలోచనలతో ముందుకు సాగేందుకు ఈ సంస్కరణలు మేలు చేస్తాయని నిపుణులు అభిప్రాయపడు తున్నారు. కాబట్టి నేటి తరానికి సరైన విద్య అంటే కేవలం పుస్తకాలు కాదు, మంచి విలువలు, జీవిత నైపుణ్యాలు, సృజ నాత్మకత, సమస్య పరిష్కరణ, ఆధునిక జ్ఞానం ఇవన్నీ కలగలిపిన బహుముఖ విద్య సమగ్ర విద్యను ప్రతి విద్యా సంస్థలో అమలు చేసినప్పుడే మన దేశం నిజమైన అర్థంలో విజ్ఞానభారతంగా వెలుగొందుతుంది.**

సొప్పరి నరేందర్

విద్య అనేది మనిషి జీవితాన్ని మార్చే జ్ఞాన ప్రక్రియ. అది కేవలం పాఠశాలల్లో, కళాశాలలో పుస్తకాలు చదవడం మాత్రమే కాదు, మనస్సును, ఆలోచనలను, ప్రవర్తనను, వ్యక్తిత్వాన్ని తీర్చిదిద్దే అతి పెద్ద జీవన పద్ధతి.విద్య అనేది మనిషిని లోపల నుంచి మార్చే మహోన్నత మార్గం. నైపుణ్యంతో ముందుకు నడిపిస్తుంది,నీతి విలువలతో సరైన మార్గం చూపిస్తుంది. నవచైతన్యంతో ప్రపంచాన్ని మార్చే ధైర్యం ఇస్తుంది. ఈ మూడు లక్షణాలు కలిసినప్పుడే వ్యక్తి సంపూర్ణంగా ఎదుగుతాడు. సమాజం అభివృద్ధి చెందుతుంది, దేశం ముందుకు సాగుతుంది. విద్య అనేది వ్యక్తి వ్యక్తిత్వాన్ని తీర్చిదిద్దే శక్తివంతమైన సాధనం. ఇది కేవలం పుస్తకాల జ్ఞానం లేదా పరీక్షల మార్కుల వరకే పరిమితంకాదు. నిజమైన విద్య అంటే మనిషి ఆలోచనా విధానాన్ని మార్చే శక్తి, జీవితాన్ని సార్థకం చేసే మార్గదర్శకం. నేటి వేగవంతమైన ప్రపంచంలో నైపుణ్యాలు, నీతి,నవ చైతన్యం వంటి మూడు ముఖ్యాంశాలు ప్రతి ఒక్కరికి అత్యంత అవసరమైనవి.ఇవన్నీ కలిగినప్పుడు మాత్రమే వ్యక్తి సంపూర్ణ వికాసం సాధ్యమవుతుంది. ఈ పరిపూర్ణతను అందించే మార్గమే సమగ్ర విద్య. నైపుణ్యం ఆధునిక ప్రపంచానికి పునాది, ప్రపంచం మారుతోంది. జ్ఞానం కంటే నైపుణ్యాలే నేటి ఉద్యోగ విపణిలో ముఖ్యం అవుతున్నాయి. కంప్యూటర్ నైపుణ్యాలు, కమ్యూనికేషన్ స్కిల్స్, టీమ్ వర్క్, సమస్య పరిష్కరణ, నాయకత్వ లక్షణాలు వంటి అనేక నైపుణ్యాలు వ్యక్తిని విజయవంతుడిగా నిలబెట్టే మెట్లు. సాంప్రదాయ విద్యలో నైపుణ్యాల మీద పెద్దగా దృష్టి ఉండలేదు. కానీ పుస్తకాల్ని కంఠస్థం చేసే విద్యతో ఉద్యోగాలు కూడా రాకపోవడం, ఆత్మవిశ్వాసం తగ్గిపోవడం వంటి సమస్యలు ఏర్పడ్డాయి.కాబట్టే విద్యావ్యవస్థ నైపుణ్యాల పెంపువైపు మళ్లాలి. పాఠశాలస్థాయి నుండే ప్రాజెక్టు ఆధారిత అభ్యాసం, ప్రయోగాలు, ప్రాక్టికల్ శిక్షణ, డిజిటల్ లిటరసీ వంటి అంశాలను బలపరచాలి. నైపుణ్యం ఉన్న విద్యార్థి ప్రపంచంలోఎక్కడైనా అవకాశాలను సృష్టించగలడు.నీతి వ్యక్తిత్వ వికాసానికి నిత్యావసరం, నైపుణ్యాలు ఉన్నప్పటికీ విలువలు లేకపోతే వ్యక్తి సమాజానికి హానికరుడు అయిపోతాడు. నీతి అనే విలువ మనిషిని లోపలి నుంచి మార్చుతుంది. నిజాయితీ, దేశభక్తి, బాధ్యతా భారతం, పరస్పర గౌరవం, కరుణ, సేవాభావం ఇవన్నీ నీతి ద్వారా వచ్చే అంశాలు. ప్రస్తుత కాలంలో విలువలు తగ్గిపోతున్నాయని మనం ప్రతిరోజూ చూస్తున్నాం. సాంకేతికత పెరుగుతున్న కొద్దీ మానవత్వం తగ్గిపోకుండా చూసుకోవడం కూడా విద్యా వ్యవస్థ బాధ్యతే. విలువల పాఠాలు, కథలు, సమాజ సేవా కార్యక్రమాలు, పర్యావరణ పరిరక్షణపై అవగాహన, గురుశిష్య సంబంధాల పట్ల గౌరవం ఇవన్నీ విద్యార్థుల్లో నీతిని పెంపొందించగల అంశాలు.

మంచి విలువలతో ఉన్న విద్యార్థి భవిష్యత్తులో మంచి పౌరుడిగా మారతాడు. నవచైతన్యం అభివృద్ధికి కొత్తదారి, భవిష్యత్తు నవ చైతన్యాన్ని కోరుతోంది. కొత్త ఆలోచనలు, కొత్త ప్రయోగాలు, కొత్త పరిష్కారాలే ప్రపంచాన్ని ముందుకు నడిపిస్తున్నాయి. విద్యార్థుల్లో సృజనాత్మక ఆలోచనను ప్రోత్సహించడం అనేది సమగ్ర విద్యలో కీలక అంశం. కేవలం పాఠాలు నేర్పించడం సరిపోదు. ఆ పాఠాలపై సందేహాలు అడగడం, కొత్త ప్రయోగాలు చేయడం, వైఫల్యం భయపడకుండా ముందుకు సాగడంవంటి ధైర్యం విద్యార్థికి ఉండాలి.ల్యాబ్‌లు,ఇన్నోవేషన్ క్లబ్‌లు,సైన్స్ ఫెయిర్‌లు, స్టార్టప్



ఆలోచనలకు ప్రోత్సాహం ఇవన్నీ నవ చైతన్యాన్ని పెంపొందించే మార్గాలు. నవ చైతన్యంతో ఉన్న విద్యార్థి ఉద్యోగం కోసం వెతకడు, ఉద్యోగాలను సృష్టించే సామర్థ్యం కలిగి ఉంటాడు. సాంకేతిక రంగం నుంచి వ్యవసాయం వరకు ప్రతిచోటా ఈ సృజనాత్మక ఆలోచనకు అవసరం పెరిగింది. సమగ్ర విద్య అనేది విద్యార్థిని ఒకే కోణంలో కాకుండాపలు కోణాలలో ఎదగనిచ్చే ప్రక్రియ. అందులో విద్యా జ్ఞానం, సృజనాత్మకత, నైతికత, సామాజిక బాధ్యత, శారీరక ఆరోగ్యం, భావోద్వేగ పరిపక్వత అన్నీ సమపాళ్లలో ఉండాలి. పుస్తకాల జ్ఞానంతోపాటు జీవితానికి అవసరమైన విలువలను నేర్పడం, నైపుణ్యాలను పెంపొందించడం, సమస్యలను సృజనాత్మకంగా పరిష్కరించే ఆలోచనను పోషించడంఇవన్నీ సమగ్ర విద్యా లక్ష్యాలు. సమాజంలో మార్పులు వేగంగా జరుగుతున్న ఈ యుగంలో సమగ్ర విద్య అనేది చాలా కీలకం. ఎందుకంటే ఇది వ్యక్తిని జ్ఞానం కలిగినవాడిగా, నైపుణ్యం ఉన్నవాడిగా, విలువలు పాటించే పౌరుడిగా, సృజనాత్మక ఆలోచకుడిగా మారుస్తుంది. దేశ అభివృద్ధికి ఇలాంటి పౌరులే అవసరం. పాఠశాలల నుండి ఉన్నత విద్యా సంస్థల వరకు సమగ్ర విద్యను అమలు చేయడం వల్ల ఆరోగ్యవంతమైన, ఆత్మవిశ్వాసంతో నిండిన, బాధ్యత గల, ఆవిష్కరణాత్మక యువత పెరిగి దేశాన్ని ముందుకు నడిపించగలుగుతుంది. విద్య అనేది వ్యక్తిని మాత్రమే కాకుండా, సమాజాన్ని, దేశాన్ని కూడా మార్చగల మహాశక్తి. నైపుణ్యం, నీతి, నవ చైతన్యం ఈ మూడు అంశాలు ఏ ఒక్కరి జీవితాన్నైనా సార్థకంగా మార్చగలవు. కానీ ఇవన్నీ ఒకే చోట పొందాలంటే సమగ్ర విద్య తప్పనిసరి. దేశవ్యాప్తంగా విద్యావ్యవస్థలో మార్పులు వేగం పుంజుకుంటున్నాయి. నూతన యుగ అవసరాలకు అనుగుణంగా పాఠశాలల నుండి ఉన్నత విద్యవరకు సమగ్ర విద్య, నైపుణ్యాభివృద్ధి, డిజిటల్ అభ్యాసం వంటి అంశాలు ప్రముఖ స్థానం సంపాదిస్తున్నాయి. విద్యా నిపుణుల అభిప్రాయం ప్రకారం, విద్య అంటే కేవలం పుస్తకాలకే పరిమితం కాకుండా,విద్యార్థి వ్యక్తిత్వాన్ని అన్నికోణాల్లో అభివృద్ధి చేసే సమగ్ర ప్రక్రియ కావాలని సూచిస్తున్నారు. ఇటీవలి సంవత్సరాల్లో ప్రభుత్వం అమలు చేస్తున్న విద్యావిధానాల్లో కూడా ఈ మార్పులు స్పష్టంగా కనిపిస్తున్నాయి. పాఠశాలల్లో కొత్త కార్యక్రమాలు, నైపుణ్య ఆధారిత కోర్సులు,సాంకేతిక పరికరాల వినియోగం పెరగడంతో విద్యార్థుల అభ్యాస పద్ధతుల్లో గణనీయమైన మార్పులు చోటు చేసుకున్నాయి. ప్రాజెక్టు ఆధారిత అభ్యాసం, కమ్యూనికేషన్ స్కిల్స్, జీవన నైపుణ్యాలు, విలువల విద్య వంటి అంశాలను తరగతులలోకి తీసుకువస్తూ పాఠశాలలు విద్యార్థులను భవిష్యత్తు వైపు తీర్చిదిద్దుతున్నాయి. విద్యా నిపుణులు చెబుతున్నదేమిటంటే, నేటితరం ఉద్యోగాలకే కాదు, జీవితానికి సిద్ధంఅవ్వాలి. అందుకోసం నైపుణ్యం, నీతి, సృజనాత్మకత కలిసి నడిచే విద్య అవసరం అని. విద్యార్థుల్లో సృజనాత్మక ఆలోచనను పెంపొందించే ఆవిష్కరణ క్లబ్‌లు, ల్యాబ్‌లు, సైన్స్‌ఫెయిర్లు కూడా విద్యా సంస్థల్లో ప్రాధాన్యం పొందుతున్నాయి. డిజిటల్ విద్యాభ్యాసం గ్రామీణ ప్రాంతాల్లో కూడా పెద్దఎత్తున విస్తరిస్తుండటం మరో ముఖ్య పరిణామంగా భావిస్తున్నారు. ఆన్‌లైన్ క్లాసులు, స్మార్ట్ క్లాస్‌రూమ్‌లు,డిజిటల్ లైబ్రరీలు విద్యను మరింత చేరువ చేస్తున్నాయి. మొత్తం మీద విద్యా రంగంలో జరుగుతున్న ఈ మార్పులు సమీప భవిష్యత్తులో దేశ యువతకు మరింత బలమైన భవిష్యత్తును అందించనున్నాయి. విద్యార్థులు నైపుణ్యవంతులుగా, విలువలను పాటించే పౌరులుగా, కొత్త ఆలోచనలతో ముందుకు సాగేందుకు ఈ సంస్కరణలు మేలు చేస్తాయని నిపుణులు అభిప్రాయపడుతున్నారు. కాబట్టి నేటి తరానికి సరైన విద్య అంటే కేవలం పుస్తకాలు కాదు, మంచి విలువలు,జీవిత నైపుణ్యాలు,సృజనాత్మకత, సమస్య పరిష్కరణ, ఆధునిక జ్ఞానం ఇవన్నీ కలగలిపిన బహుముఖ విద్య సమగ్ర విద్యను ప్రతి విద్యా సంస్థలో అమలు చేసినప్పుడే మన దేశం నిజమైన అర్థంలో విజ్ఞానభారతంగా వెలుగొందుతుంది. •

# కల్తీ నియంత్రణకు పర్యవేక్షణ అవసరం

చిలగాని జనార్ధన్

ప్రజారోగ్యాన్ని గాలికొదిలేశాయి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు. ఫలితంగా కల్తీ పదార్థాలు మార్కెట్‌లో విచ్చలవిడిగా పుట్టుకొస్తున్నాయి. దీంతో ప్రజలు అనారోగ్యాల భారినపడుతున్నారు. దేశ వ్యాప్తంగా ఫుడ్ సేఫ్టీ అధికారులు సేకరించిన ప్రతీ వంద శాంపిల్స్‌లో 20కి పైగా కల్తీకి గురైనట్లు నివేదికలు చెబుతున్నాయి.2021-24 మధ్య కాలంలో పార్లమెంటుకు నివేదించిన ఆహార కల్తీలే ఇందుకునిదర్శనం. దేశవ్యాప్తంగా ఆయా రాష్ట్రాల్లో భారీగా ఆహార పదార్థాలు, సరుకుల కల్తీలు జరుగుతోన్నా నియంత్రణకు తీసుకున్న చర్యలు నామమాత్రమే. ఇటీవల కేంద్ర ప్రభుత్వం ప్రవేశ పెట్టిన బడ్జెట్‌లోనూ వైద్య ఆరోగ్య శాఖకు అత్తెసరు నిధులే కేటాయించిన విషయం తెలిసిందే. బడ్జెట్‌లో రెండు శాతమే కేటాయించినా ఇందులో ప్రజారోగ్యశాఖ పరిధిలో ఫుడ్ సేఫ్టీ విభాగం ఊసే లేకుండా పోయింది. ఆహార కల్తీ నిర్ధారణకు ల్యాబ్‌ల విస్తరణ, సిబ్బంది నియామకం లేనట్లేనని తేలింది. ఏపీలో తిరుపతి లడ్డు, పాల కల్తీ దుమారం రేపుతున్న విషయం తెలిసిందే. గతంలో హైదరాబాద్‌లో మోమోస్ మయోనైజ్‌తినడం వల్ల మృతి చెందిన సంఘటనలున్నాయి. తెలంగాణాలోనూ రోజూ ఎక్కడో చోట ఆహారకల్తీలతో అనారోగ్య పాలౌతున్నారు. తరచూ విద్యాసంస్థల్లోని స్టూడెంట్స్ ఫుడ్ పాయిజన్‌కు గురై ఆసుపత్రి పాలౌతున్నారు. మార్కెట్‌లో రోజు తినే వస్తువులు,పదార్థాలు కల్తీయా, నాసిరకమా అనేది తెలియడం లేదు. ఎక్కువగా కల్తీ పదార్థాలు తయారు చేస్తున్నట్లు స్పష్టమౌతుంది. పసుపు, కారం, దనియాలు, పప్పులు,నూనెలు ఇలా నిత్యవసర సరుకులతో పాటు ఇతర వస్తువుల్లో కల్తీ జరుగుతున్నట్లు ఫుడ్‌సేఫ్టీ అధికారుల పరీక్షల్లో స్పష్టమౌతుంది. అరటి పండ్లలో ఇథోపాన్ పెస్టిసైడ్, ఆపిల్‌పై ప్యారాపిన్, సపోట, దానిమ్మ, సంత్ర వీటిల్లో కార్బైడ్ అవశేషాలుంటున్నాయి. అంతేకాకుండా విచ్చలవిడిగా కలర్స్ వినియోగిస్తున్నారు. దీనివల్ల క్యాన్సర్‌తో పాటు లివర్ సంబంధిత వ్యాధులు కబలిస్తున్నాయి. ఇక ఫాస్ట్‌ఫుడ్ సెంటర్లలో వినియోగించే ఆయిల్, కలర్స్, ముడి పదార్థాల గురించి చెప్పనవసరం లేదు. తెలంగాణలో ఫుడ్ సేఫ్టీ స్టాండర్డ్‌ను గుర్తించే ఒకేల్యాబ్ ఉంది. ప్రతీరోజు కొన్ని మాత్రమే టెస్ట్ చేసేందుకు వీలుంది. రాష్ట్రంలోని 33 జిల్లాలకు వందలోపు ఫుడ్‌సేఫ్టీ అధికారులు,సిబ్బంది మాత్రమే ఉన్నారు. సుమారు కోటిన్నర జనాభా గల హైదరాబాద్‌లో 32 సర్కిళ్లలో ఉన్న అరకొర సిబ్బంది వల్ల తనిఖీలు ఏమాత్రం చేయవచ్చోఅర్థం చేసుకోవచ్చు. రాష్ట్రానికి ఆరు ఎఫ్ఎస్ఎస్ఐ ల్యాబ్‌లు, మరో ఆరు మొబైల్ ల్యాబ్‌లు మంజూరు చేయా లని కేంద్రానికి తెలంగాణ ప్రభుత్వం విజ్ఞప్తి చేసినప్పటికీ ఫలితం లేకుండాపోయింది. దీనివల్ల తనిఖీలు,శాంపిల్స్ సేకరణ పరిమితంగా చేస్తున్నట్లు తెలుస్తుంది. దుకాణాలు, ఆహార ఉత్పత్తి సంస్థల రిజిస్ట్రేషన్, లైసెన్సుల జారీ ఇలాఅన్నీ ఇక్కడ చిదంబర రహస్యాలే.ఫుడ్ సేఫ్టీ ఆఫీసుల నిర్వహణపై ప్రజల్లో అవగాహన లేకుండా పోయింది.అతి కొద్దిమందికి అవగాహన ఉన్నవారు ఆఫీసుకు వెళ్లినా అక్కడ తాళాలే దర్శనమిస్తాయి. ఎఫ్ఎస్‌వోలు, సిబ్బంది ఎవరూఅందుబాటులో ఉండరు. ఉన్నతాధికారులు పర్యవేక్షించక పోవడం, ఆహారకల్తీ నిరోధక విభాగం అస్తవ్యస్తానికి కారణంగా చెప్పవచ్చు. ఆహార పదార్థాల తయారీదారులు, హోటళ్ల యజమానులు, ఇతర దుకాణాదారులు దరఖాస్తులను జీఎఫ్ఐ పరిశీలించి రిజిస్ట్రేషన్, లైసెన్సులు జారీ చేయాల్సి ఉంది. ఆయా దరఖాస్తులను ఆన్‌లైన్లో నమోదు చేశాక, క్షేత్రస్థాయిలో ఫుడ్ ఇన్స్‌పెక్టర్ పరిశీలించి, అర్హతలున్నట్లు నిర్ధారించాకే, కొన్ని షరుతుల మేరకు వారికి లైసె న్సులు జారీచేయాలి. కాని ఇలాచేయడం లేదనే ఆరోపణలు అనేకం ఉన్నాయి. ఫుడ్ లైసెన్స్‌ల జారీ, తనిఖీలపై ఫుడ్‌సేఫ్టీ అధికారులు చూసీ చూడనట్లు వ్యవహరిస్తున్నారు. ఫుడ్‌సేఫ్టీ సిబ్బందిపై రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ ఉన్నతాధికారులు, జిల్లా కలెక్టర్ పర్యవేక్షణ లేకుండా పోయింది. •

# రాయలసీమ 'జల రాజకీయ' సీమ

డాక్టర్ ఎనుగొండ నాగరాజ నాయుడు

తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అసెంబ్లీ వేదికగా రాయలసీమ ఎత్తిపోతల పథకాన్ని నేనే నిలుపుదల చేయించానని చెప్పడం చూస్తుంటే మరొకసారి రాయలసీమ జల రాజకీయ సీమగా మారింది.రాయలసీమకు గుండెకాయలాంటి ఎత్తిపోతల పథకంపై నీలి నీడలు కమ్ముకున్నాయి. సీమ ప్రాజెక్టులు పూర్తయ్యే పరిస్థితి లేదు. రాయలసీమ ఎత్తిపోతల పథకాన్ని పక్కదారి పట్టించేందుకు పాలకులు ముచ్చుమర్రి పేరును తెరపైకి తెస్తున్నారు. రాయలసీమ ఎత్తిపోతల పథకాన్ని యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేస్తే తప్ప సీమ ఎడారి కాకుండా ఉంటుంది. బచావత్ ట్రిబ్యునల్ ద్వారా హక్కు దక్కిన కృష్ణా జలాలను సమర్థవంతంగా రాయలసీమ వాసులు వినియోగించలేకపోయారు.శ్రీశైలంలో 777 అడుగుల నుంచే ఎడమగట్టు కేంద్రంలో విద్యుదుత్పత్తి చేస్తూ, దిగువకు 4 టీఎంసీలను తరలిస్తూ శ్రీశైలం ప్రాజెక్టును ఖాళీచేస్తుండటం వల్ల ఆంధ్రరాష్ట్ర నీళ్ల వాటా ఉన్నప్పటికీ పోతిరెడ్డిపాడు హెడ్ రెగ్యులేటర్కు నీటిని సరఫరా చేయలేని దుస్థితి. శ్రీశైలం నుంచి 798 అడుగుల నుంచే రోజుకు 2 టీఎంసీలు తరలించేలా పాలమూరు రంగారెడ్డి, కల్వకుర్తి సామర్థ్యాన్ని పెంచి రోజుకు 0.45 టీఎంసీలు తరలించేలా తెలంగాణ సర్కార్ చర్యలు చేపట్టింది.జూరాల, శ్రీశైలం ప్రాజెక్టుల నుంచి రోజుకు 7.95 టీఎంసీలు తెలంగాణ వాడుకుంటున్నది. శ్రీశైలం ప్రాజెక్టులో 841 అడుగుల వద్ద మాత్రమే పోతిరెడ్డిపాడు హెడ్ రెగ్యులేటర్ను అమర్చారు. ప్రాజెక్టులో నీటి మట్టం 841అడుగులు ఉంటే 2 వేల క్యూసెక్కులు 854అడుగులు ఉంటే 7 వేల క్యూసెక్కులను మాత్రమే పోతిరెడ్డిపాడు ద్వారా తరలించే అవకాశం ఉంటుంది. 881అడుగుల స్థాయిలో నీటిమట్టం ఉన్న రోజుల్లో మాత్రమే ప్రస్తుత డిజైన్ ప్రకారం పోతిరెడ్డిపాడు ద్వారా 44వేల క్యూసెక్కులు తరలించడానికి ఆస్కారం ఉంటుంది. ఆల్మట్టి, నారాయణపూర్ డ్యామ్ల నుంచి దిగువకు లక్ష క్యూసెక్కులు విడుదల చేసినా జూరాల, శ్రీశైలం నుంచి వచ్చిన నీటిని వచ్చినట్టుగా తెలంగాణకు తరలిస్తుండటంతో శ్రీశైలంలో నీటి మట్టం పెరగడం లేదు. దాంతో పోతిరెడ్డిపాడు హెడ్ రెగ్యులేటర్పై ఆధారపడిన ఎస్సార్బీసీ, తెలుగు గంగ, గాలేరు నగరి ప్రాజెక్టులకు 101 టీఎంసీల కేటాయింపులు ఉన్నా సరే, ఆ ప్రాజెక్టుల కింద ఉన్న 10.33 లక్షల ఎకరాల ఆయకట్టుకు నీళ్లందించలేని దుఃస్థితి నెలకొంది. ఇక సుంకేశుల బ్యారేజీ జలవిస్తరణ ప్రాంతంలో తుమ్మిళ్ల ఎత్తిపోతలను తెలంగాణ సర్కార్ చేపట్టితే కేసీ కెనాల్ ఆయకట్టు రైతులకు భారీనష్టంతప్పదు. ఇక చరిత్రలోకిపోతే చెప్పేవాళ్లను బట్టి చరిత్ర చాలా మారుతుంది.రాయలసీమకు సాగు, త్రాగునీళ్ల లేకపోవడానికి చాలా కారణాలు చెప్పుకోవచ్చు. ఎన్ని కారణాలు చెప్పినా ముఖ్యమంత్రులు అంతా మీ వాళ్లే కదబ్బా అంటారు. వందేళ్ళ పైబడిన సమస్య ఇది.ఇది నీళ్ల చరిత్ర కాదు కన్నీళ్ల చరిత్ర. 1905లో బ్రిటిష్ ఇంజనీర్ సర్ మెకంజీ సాగునీటి ప్రాజెక్టుల ప్రణాళిక అమలు జరిగి ఉంటే కృష్ణ, తుంగభద్ర, పెన్నా, నదులు, సంగమంతో మొత్తం 30 లక్షల ఎకరాలకు సీమలో నీరు అంది ఉండేది. కానీ ఈ పథకం అమలు కాలేదు. డిసెంబర్ 1937లో



శ్రీబాగ్ ఒప్పందం ప్రకారం నీటిపారుదల సమస్యలు ఎప్పుడు ఉత్పన్నమైనా ముందుగా రాయలసీమ జిల్లాలకు ప్రాధాన్యత ఇవ్వాలని ముఖ్యంగా తుంగభద్ర,కృష్ణ,పెన్నా, నదుల అనుసంధానంతో పెద్ద ప్రాజెక్టులు కట్టాలని తీర్మానం చేశారు. దీనిని పాలకులు పట్టించుకున్న పాపాన పోలేదు. 1951లో ఉమ్మడి మద్రాస్ రాష్ట్రం రూపొందించిన కృష్ణా పెన్నార్ ప్రాజెక్టుకు ప్లానింగ్ కమిషన్ అనుమతి కూడా లభించింది. ఈ ప్రాజెక్టు పూర్తయి ఉంటే, రాయలసీమ సస్యశ్యామలమై ఉండేది. కృష్ణా నీరు 100 టిఎంసీలు సీమకు లభించి ఉండేది. దీనిని అడ్డుకొని నాగార్జునసాగర్ డ్యామ్ నిర్మించారు. చుక్క నీరు కూడా సీమకు లేదు. ఇది నదీ జలాల సమస్య,వీటిని టిఎంసిలలో కొలుస్తారు. ఒకటి ఎంసి 100 కోట్ల ఘనపు అడుగులు. పదివేల ఎకరాలకు సాగుకు సరిపోతుంది. సీమకు వంద టిఎంసిలు సరిపోతాయి. కృష్ణానదిలో అన్ని నీళ్ల సీమకు కావాలని వాటా గురించి అడిగేవాళ్ళు ఉండాలి. అలాగే ఇచ్చేవాళ్ళు కూడా ఉండాలి. గోదావరి అడవుల్లో ప్రవహిస్తే, కృష్ణా నదిమైదాన ప్రాంతంలో ప్రవహిస్తుంది. అందుకే కృష్ణా నీటి అవసరం అందరికీ ఎక్కువే. అందుకోసమే ఈ గొడవలు. నికర జలాలని, మిగులు జలాలని లెక్కలు కుదరవు. వంద సంవత్సరాలలో 75ఏళ్లు తప్పనిసరిగా నదిలోఎంత నీరు ఉంటుందో ఆ నీటిని నికర జలాలని, అంతకన్నా ఎక్కువ నీరు ఉంటే మిగులు జలాలని అంటాము. రాయలసీమలో పెన్నా నది అనేది మాత్రమే ఉంది. అది కూడా నిస్సారమైన నది. కడప జిల్లా మొత్తం పెన్నా బేసిన్లోనే ఉంది. అనంతపురం ప్రధానంగా పెన్నా బేసిన్‌లోనూ, పాక్షికంగా కృష్ణానది బేసిన్‌లోనూ ఉంది. కర్నూల్ కాస్త ఎక్కువగా. కృష్ణాబేసిన్లో ఉన్నా,ఎక్కువ భాగం పెన్నా బేసిన్‌లోనే ఉంది.ఇక చిత్తూరు జిల్లాలో ప్రధానంగా ఉన్నది పెన్నా ఉపనదులే, తుంగభద్ర ప్రాజెక్ట్ పెద్దదిగా కట్టి సీమకు ఉపయోగపడే విధంగా చేయలేక పోయాం. అది మరుగుజ్జుగా మారింది.కర్నూలు కడప కాలువను 1861 నుంచి 1871 మధ్యకాలంలో నిర్మించారు. ఇది అస్థిర జల ఆధారమని అందరికి తెలుసు. ఇక ఈ కేసీ కెనాల్ వలన రాయలసీమ నీటి కొరత తీరదు.కరువు ప్రాంతాలను కాపాడుకునేందుకు, సీమ సాగు తాగునీటి అవసరాలకు ఎత్తిపోతల పథకమే శరణ్యం. అయితే తెలంగాణ వారు శ్రీశైలంలో 796 అడుగుల నుంచి రోజుకు నాలుగు టిఎంసిలను, పాలమూరు దిండి కల్వకుర్తి ఎస్ఎల్బీసినుంచి 800 అడుగుల నుంచి రోజుకి 2.0 తరలిస్తుండడం వల్ల నీటిమట్టం తగ్గిపోతుంది. సాగునీరు రాకపోతే రాయలసీమ ఎడారే అవుతుంది. ఇది రాయలసీమ పరిస్థితి. ఇక్కడ ఒక్క ప్రాజెక్టు కూడా మన పాలకులు కట్టిన పాపానపోలేదు.అనుకున్న ప్రాజెక్టులు పూర్తి చేయలేదు. సీమకు ఏకైక ఆధారం కృష్ణా జలాలు. తెలంగాణ వాళ్ల మిగులు జలాలు మావి అంటున్నారు. రాయలసీమ వాళ్లకు మిగులుజలాలపై హక్కు లేదంటున్నారు.రాయలసీమలో నిర్మిస్తున్న ప్రాజెక్టులన్నీ కృష్ణానది మిగులు జలాలపై ఆధారపడినవే. ఇవి కట్టకపోతే ఇక్కడ తాగునీరు సాగునీరు లభించదు. ఇక్కడ భూగర్భ జలాలు, వర్షపాతం తక్కువ, కృష్ణా జలాల పంపిణీకి సంబంధించి గతంలో పలు ఒప్పందాలున్నప్పటికీ రాష్ట్రవిభజన తర్వాత 2015లో కుదిరిన ఒప్పందాన్ని బట్టి రాయలసీమకు 144.70టీఎంసీలు, తెలంగాణకు 298.96 టీఎంసీలు, కోస్తాకు 367.34 టిఎంసిల వాటాను కేటాయించగాదానిని ఉల్లంఘించి తెలంగాణ ప్రభుత్వం ప్రాజెక్టులు చేపట్టింది. శ్రీశైలం ప్రాజెక్టులో 881అడుగుల పైగా నీరుంటేనే పోతిరెడ్డిపాడు నుంచి సీమకు రావాల్సిన 44 వేల క్యూసెక్కుల నీరు తీసుకోవడం సాధ్యమవుతుంది. •

గుంటూరు వార్త

## హోలీ వేడుకలలో విషాదం
# బాలుని మృతి

**నరసరావుపేట క్రైమ్, మార్చి 3 ప్రభాతవార్త :** నరసరావుపేట మండలం బసికాపురంలో హులీ వేడుకల్లో విషాదం చోటు చేసుకుంది. వేడుకల్లో భాగంగా ఈతకు వెళ్లిన ఇంటర్ విద్యార్థి దురదృష్టవశాత్తు కనుమూశారు. స్థానికులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి.హులీ వేడుకల సందర్భంగా నీటిగుంటలో ఈతకి దిగిన నలుగురు స్నేహితులు నీటి



కుంటలో దిగారు.కాసేపటి తర్వాత ఒడ్డుకు చేరుకున్న ముగ్గురు స్నేహితులు ఒడ్డుకు వచ్చారు. వారిలో 16 సంవత్సరాలు వయసు ఉన్న గోపి కనిపించలేదు. దీంతో వారు గ్రామాలలోకి వెళ్లి సమాచారం ఇచ్చారు. గ్రామస్తులు అక్కడికి చేరుకొని నీటిగుంటలో మునిగిన ఇంటర్ సెకండ్ ఇయర్ విద్యార్థి గోపి (16) ని బయటికి తీశారు. అప్పటికే గోపి మృతి చెందారు.నీటిగుంట వద్ద ఎనిమిది గంటలు గాలించిన తర్వాత గోపి మృతదేహం ఆచూకీ లభించింది. పండుగ రోజు కావడంతో విద్యార్థులు సరదాగా ఈతకు వెళ్లినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. ఈత సరదా గోపి ప్రాణం తీసిందని కుటుంబ సభ్యులు విలపించారు.విద్యార్థి గల్లంతు అవడంతో గ్రామంలో విషాదఛాయలు.

## బాణాసంచా దుకాణాలు,గోదాములపై పోలీసుల ఆకస్మిక తనిఖీలు

**గుంటూరు క్రైమ్,మార్చి3,ప్రభాతవార్త:** గుంటూరు జిల్లా పరిధిలోని అన్ని పోలీస్ స్టేషన్ల అధికారులు సిఐ, ఎస్.ఐ తమ తమ పరిధిలో ఉన్న బాణాసంచా దుకాణాలు, నిల్వ గోదాములు,రిటైల్ అవుట్‌లెట్లలో మంగళవారం ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు.జిల్లా ఎస్పీ వకుల్ జిందాల్ ఆదేశాల మేరకు జిల్లా అధికారులు బాణసంచా దుకాణాల తనిఖీలలో అగ్ని భద్రతా ప్రమాణాలు, చట్టబద్ధ అనుమతులు, నిల్వ పరిమితులు,భద్రతా ఏర్పాట్లను సవివరంగా పరిశీలించారు. అగ్ని ప్రమాద నివారణకు అవసరమైన చర్యలను కచ్చితంగా అమలు చేయాలని, నిబంధనలు ఉల్లంఘించినట్లయితే సంబంధిత చట్టాల ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని యజమానులను హెచ్చరించారు. అలాగే అగ్ని ప్రమాదాల నివారణపై వ్యాపారులకు అవగాహన కల్పించారు. చెల్లుబాటు అయ్యే లైసెన్స్,సంబంధిత శాఖల అనుమతులు కలిగి ఉండాలని తెలిపారు. అగ్నిమాపకశాఖ అనుమతి తప్పనిసరని,సరిపడిన సంఖ్యలో ఫైర్ ఎక్స్టింగ్విషర్లు ఏర్పాటు చేసి, వాటిని సక్రమంగా నిర్వహించాలని పేర్కొన్నారు. ఇసుక బస్తాలు, నీటి డ్రమ్‌లు వంటి అత్యవసర అగ్నిమాపక సామగ్రి సిద్ధంగా ఉంచాలని,గరిష్ట నిల్వ పరిమితిని మించకుండా మాత్రమే పటాకులు నిల్వ చేయాలన్నారు.విద్యుత్ వైరింగ్ ప్రమాణాలకు అనుగుణంగా ఉండాలి; ఓవర్‌లోడింగ్ నివారించాలని,ధూమపానం పూర్తిగా నిషేధం బోర్డులు స్పష్టంగా ప్రదర్శిం చాలి. అత్యవసర బయటకు వెళ్లే మార్గాలు ఏర్పాటు చేసి, అవి ఎల్లప్పుడూ ఖాళీగా ఉంచాలని తెలిపారు.సీసీ కెమెరాలు ఏర్పాటు చేసి పర్యవేక్షణ చేయాలన్నారు.సిబ్బందికి అగ్ని ప్రమాద సమయంలో తీసుకోవాల్సిన చర్యలపై శిక్షణ ఇవ్వాలని తెలిపారు. నివాస ప్రాంతాల్లో, బానసంచ నిల్వ చేయరాదని, ప్రభుత్వ మార్గ దర్శకాల ప్రకారం మాత్రమే నిల్వ చేయాలని పేర్కొన్నారు.అగ్ని ప్రమాదం సంభవించిన వెంటనే 101/112 నంబర్‌కు సమాచారం ఇవ్వాలన్నారు.ప్రజల ప్రాణ, ఆస్తి భద్రత దృష్ట్యా అన్ని బాణాసంచా వ్యాపారులు అగ్ని భద్రతా నిబంధనలు కచ్చితంగా పాటించాలని గుంటూరు జిల్లా పోలీసులు విజ్ఞప్తి చేశారు.

## చంద్ర గ్రహణం... రోటిలో రోకలి..



**మంగళగిరి మార్చి 3, ప్రభాతవార్త :** చంద్ర గ్రహణం ఏర్పడినప్పుడు అనాదిగా రోటిలో, ఇత్తడి పల్లెములలో రోకలి నిలబెట్టే ఆచారం చూస్తూ ఉంటాం... అయితే మంగళవారం చంద్ర గ్రహణం కావడంతో పెదవడ్లపూడిలో టీడీపీ నాయకులు పాతూరి శ్రీనివాసరావు తన ఇంటి ఆవరణలోని రోటిలో గ్రహణ సమయంలో రోకలి నిలబెట్టారు. దీంతో రోకలి ఏ ఆధారం లేకుండా నిలబడటంతో గ్రామంలోని పలువురు ప్రజలు ఆసక్తిగా తిలకించారు.



## వైభవంగా మంగళగిరి శ్రీ లక్ష్మీ నరసింహస్వామి వారి కళ్యాణ మహోత్సవం

**-సతీసమేతంగా పాల్గొన్న విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్**
**-స్వామివారికి పట్టు వస్త్రాలు సమర్పించిన మంత్రి నారా లోకేష్, బ్రాహ్మణి దంపతులు**

**మంగళగిరి, మార్చి 3, ప్రభాతవార్త,:** మంగళగిరిలో శ్రీ లక్ష్మీ నరసింహస్వామి వారి బ్రహ్మోత్సవాలు అత్యంత వైభవంగా జరుగుతున్నాయి. వార్షిక బ్రహ్మోత్సవాల్లో





భాగంగా సోమవారం రాత్రి 12 గం.లకు దేవస్థానం ఉత్సవ ప్రాంగణంలో నిర్వహించిన శ్రీవారి కళ్యాణ మహోత్సవంలో విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్, బ్రాహ్మణి దంపతులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా శ్రీ లక్ష్మీ నరసింహస్వామి వారికి ప్రభుత్వం తరపున నారా లోకేష్ దంపతులు పట్టు వస్త్రాలు సమర్పించారు. అనంతరం వేద మంత్రోచ్చారణలు, మంగళవాయిద్యాల మధ్య స్వామి వారి కళ్యాణాన్ని తిలకించి ప్రత్యేక ఆశీర్వచనాలు పొందారు. అంతకు ముందు దేవాలయ ప్రాంగణానికి చేరుకున్న విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్, నారా బ్రాహ్మణి దంపతులకు ఆలయ అధికారులు, ధర్మకర్తల మండలి సభ్యులు, స్థానిక నాయకులు ఘనస్వాగతం పలికారు. స్వామి వారి దివ్య కళ్యాణాన్ని తిలకించేందుకు భక్తులు పెద్దఎత్తున తరలివచ్చారు. ఈ కార్యక్రమంలో పద్మశాలీ వెల్ఫేర్ అండ్ డెవలప్ మెంట్ కార్పోరేషన్ ఛైర్మన్ నందం అబద్దయ్య, ఏపీఎంఎస్ ఐడీసీ ఛైర్మన్ చిల్లపల్లి శ్రీనివాసరావు, టీటీడీ బోర్డు సభ్యురాలు తమ్మిశెట్టి జానకీదేవి తదితరులు పాల్గొన్నారు.

## మహిళల సమస్యల పరిష్కారానికి కృషి
### -ఎమ్మెల్యే గళ్ళా మాధవి

**గుంటూరు, మర్చి 3,ప్రభాతవార్త :** గుంటూరు పశ్చిమ నియోజకవర్గం టీడీపీ కార్యాలయంలో మంగళవారం ప్రత్యేక మహిళా గ్రీవెన్స్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి నియోజకవర్గం నలుమూలల నుండి మహిళలు పెద్ద ఎత్తున హాజరై తమ సమస్యలను ఎమ్మెల్యే శ్రీమతి గళ్ళా మాధవికి వినిపించారు. ముఖ్యంగా ఇళ్ల స్థలాల కేటాయింపులు, టిడ్కో ఇళ్ల పంపిణీ మరియు నిర్మాణ సమస్యలు, అలాగే తమ నివాస ప్రాంతాల్లో జరుగుతున్న దొంగతనాలపై పోలీసులు నిరక్ష్యంగా వ్యవహరిస్తున్నారని మహిళలు ఆవేదన వ్యక్తం చేశారు. ఈ అంశాలపై సమగ్రంగా వివరించిన వినతిపత్రాలను



ఎమ్మెల్యేకు అందజేశారు.ఈ సందర్భంగా ప్రతి సమస్యను విన్న ఎమ్మెల్యే గళ్ళా మాధవి వెంటనే సంబంధిత అధికారులతో ఫోన్ ద్వారా మాట్లాడి, అర్హులైన వారికి న్యాయం జరిగేలా తక్షణ చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. మహిళల భద్రత, గృహ సమస్యల పరిష్కారం మరియు సంక్షేమ కార్యక్రమాల అమలులో ఎలాంటి నిరక్ష్యం సహించబోమని స్పష్టం చేశారు. మహిళల సమస్యల పరిష్కారం తన ప్రాధాన్యాల్లో ఒకటని ఎమ్మెల్యే గళ్ళా మాధవి పేర్కొన్నారు. మహిళలు ధైర్యంగా ముందుకు వచ్చి తమ సమస్యలను తెలియజేయాలని, పార్టీ కార్యాలయం ఎల్లప్పుడూ వారికి అందుబాటులో ఉంటుందని ఎమ్మెల్యే గళ్ళా మాధవి తెలిపారు.

## ఇది కూటమి పాలన
## అనారోగ్యానికి భయపడాల్సిన అవసరం లేదు

**గుంటూరు, మర్చి 3,ప్రభాతవార్త :** ముఖ్యమంత్రివర్యులు నారా చంద్రబాబునాయుడు గారి ఆధ్వర్యంలో కూటమి ప్రభుత్వంలో ఏ

**రూ.40 లక్షల విలువైన సీఎంఆర్ఎఫ్ చెక్కులను పంపిణీ చేసిన గుంటూరు తూర్పు ఎమ్మెల్యేగుంటూరు,**

ఒక్కరూ అనారోగ్యానికి భయపడే పరిస్థితి లేదని చెప్పడానికి గర్వపడుతున్నాం. గుంటూరు తూర్పు నియోజకవర్గానికి సంబంధించిన ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా రూ.40 లక్షల విలువైన చెక్కులను లబ్ధిదారులకు స్థానిక మా కార్యాలయంలో పంపిణీ చేశాం. కేవలం 18 నెలల కాలంలో గుంటూరు తూర్పు నియోజకవర్గంలో సీఎం సహాయనిధి ద్వారా రూ.9. 67 కోట్ల విలువైన చెక్కులను అందించాం. ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడు గారి ఆధ్వర్యంలో పేద ప్రజల ఆరోగ్యానికి భరోసా కల్పిస్తున్నాం. పేదలకు వైద్యం అందలేదనే



పరిస్థితి రాకుండా పటిష్ట చర్యలు తీసుకున్నాం రాష్ట్రంలో విద్య వైద్య రంగాలకు పెద్దపీట వేస్తూనే సంక్షేమం , అభివృద్ధిని పరుగులు పెట్టిస్తున్నామని చెప్పడానికి సంతోషిస్తున్నాం. రాష్ట్రంలో గూగుల్ వంటి పెద్ద సంస్థలు పెట్టుబడులు పెట్టడం ద్వారా నిరుద్యోగ యువత భవితకు బంగారు బాటలు వేస్తున్నాం.

# అంగరంగ వైభవంగా రథోత్సవం

**గుంటూరు కల్చరల్,మార్చి 3,ప్రభాతవార్త :** స్థానిక బృందావన్ గార్డెన్స్‌లోని గుంటూరు తిరుమలగా ప్రసిద్ధిగాంచిన శ్రీపద్మావతి గోదా సమేత శ్రీ వేంకటేశ్వరస్వామి వారి 27వ వార్షిక బ్రహ్మోత్సవాల్లో భాగంగా నిత్యపూజలు,శ్రీవేంకటేశ్వర సహస్రనామ హోమం,భారతీ ధార్మిక విజ్ఞాన పరిషత్ అధ్యక్షులు బొల్లేపల్లి సత్యనారాయణ,లలితాంబ దంపతుల ఆధ్వర్యంలో తిరుప్పావై అమృతవర్షిణి డాక్టర్ కోగంటి వెంకట రంగనాయకి గోష్టి బృందం మరియు 400కు పైగా సువాసినులతో విష్ణుసహస్ర నామపారాయణ,లలితా సహస్రనామ పారాయణ ,లక్ష్మీ అష్టోత్తర పారాయణ చేయించి పుష్పాలతో సత్కరించారు.చండీహోమం అనంతరం పూజల్లో పాల్గొన్న సువాసినులకు, భక్తులకు అన్న సంతర్పణ మరియు బొల్లేపల్లి సత్యనారాయణ, లలితాంబ దంపతులు సువాసినులకు చీరలు పంపిణీ చేశారు.శ్రీదేవి, భూదేవి సమేత శ్రీవేంకటేశ్వరస్వామి వార్ల అపూర్వ రథోత్సవం మేళతాళాలతో అత్యంత వైభవంగా జరిగింది.ఆధ్యాత్మిక సభా కార్యక్రమాల్లో విరూపాక్ష విద్యారణ్య హంపి పీఠాధిపతులు విద్యారణ్య బారతీస్వామి,శృంగేరి విరూపాక్ష పీఠం,పరశివానంద భారతిస్వామి, తపోవనం నులకపేట,మాత శివచైతన్యానంద



స్వామిని, నిర్వికల్పానందస్వామి పాల్గొని అనుగ్రహభాషణం చేశారు.ప్రముఖ సాహితీవేత్త డాక్టర్ డి.ఎన్.దీక్షితులు,ముప్పవరపు సింహాచలశాస్త్రి ఉపన్యా సించారు.అతిథులు భాష్యం విద్యాసంస్థలు భాష్యం రామకృష్ణ,మాజీమంత్రి డొక్కా మాణిక్యవరప్రసాద్, విశ్రాంత హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ డాక్టర్ కె.జి.శంకర్,పూర్వ ప్రొఫెసర్ లాల్‌బహదూర్ శాస్త్రి అకాడమీ ముస్సోరీ,డాక్టర్ ఆరేటి కృష్ణకుమారి,డిఎస్పీ సిఐడి గోలి లక్ష్మయ్య,ఆలయ కమిటీ అధ్యక్షులు సిహెచ్ మస్తానయ్య,ప్రధాన కార్యదర్శి బొర్రా ఉమామహేశ్వరరావు,ఉపాధ్యక్షులు లంక విజయబాబు, సూర్యదేవర వెంకటేశ్వరరావు,సహాయ కార్యదర్శి ఊటుకూరి నాగేశ్వరరావు,కన్నెగంటి బుచ్చయ్యచౌదరి,పుట్టగుంట ప్రభాకరరావు,తదితరులు కార్యక్రమాలను పర్యవేక్షించి అతిథులు సత్కారం నిర్వహించారు.

# నల్లనయ్యకు స్వర్ణకాంతులు ఎక్కడ..?

**దేవాలయ పునః నిర్మాణానికి దేవాదాయ శాఖ ప్రతిపాదనలు ఏవి ?**

**-ఏళ్ళు గడుస్తున్నా నిర్మాణానికి నాంది పలకనేలేదు..**

**-దేవాలయానికి స్వర్ణకాంతులు ఏర్పాటు అన్న ఇస్కాన్..**

**నేటికి విద్యుత్ వెలుగు నింపని వైనం..**

**యడ్లపాడు, మార్చి 3, ప్రభాతవార్త :** చరిత్ర ప్రసిద్ధి కలిగిన నవనీత మెన్నముద్ద వేణుగోపాల స్వామి రాజధాని ప్రాంతము గుంటూరు సమీపంలోని యడ్లపాడు మండల పరిధిలోని చెంఘీస్ఖాన్‌పేట గ్రామంలో నెలకొని ఉన్నారు. నాడు చిలకలూరిపేట జమిందార్ స్వామివారికి అనేక భూములు సమకూర్చారు. ఇంతేకాకుండా స్వామివారి సేవకులకు కూడా వంశపారంపర్యంగా ఉండేవిధంగా భూములు అనాడే కేటాయించారు. అయితే ఇంతలో అంతర్జాతీయ సంస్థ ఇస్కాన్ స్వామివారిని దర్శించుకోవటం ఇక్కడ స్వామివారికి స్వర్ణ మందిరం నిర్మించుతాము అంటూ రావటం అప్పటి నుండి రోజులు గడుస్తున్నా కదలని వైనం అసలు వివరాలలోకి వెళితే ఏమైందో పరిశీలిద్దాం

**నవనీత బాలకృష్ణస్వామి చారిత్రిక చరిత్ర :**

పురాణ ప్రసిద్ధి నొంది యున్న దేవాలయాల యందు స్వామిని సేవించుట సర్వశుభ దాయకము అని, రాజులచే లేక భక్తులచే నిర్మించబడ్డ దేవాలయాలు, స్వామిని సేవించిన కలుగు ఫలము విశేషముగా ఉంటుందని పురాణగాధలు తెలుపుతున్నాయి. మండల పరిధిలోని నేడు కోట గ్రామముగా పిలవబడుతున్న ప్రదేశము నాడు అనగారెడ్డి రాజుల అనంతరం కొండవీటిని ఆక్రమించి పాలించిన వోంఢ్రరాజుల ఆధీనంలో ఉన్న పధానకోట లోపలిభాగమని, నాడున్న కొండవీటి పాలకులు వీరభద్ర గజపతి విజయనగర సామ్రాజ్యమునకు శత్రువులలో గజపతులు ఒకరు, రెండవ వారు బహమని సుల్తానులు. విజయనగర సామ్రాజ్య పాలకులైన శ్రీకృష్ణదేవరాయులు ఒకనాడు కవి పండితులతో సమావేశం ఏర్పాటు చేసినప్పుడు అందులో ఒక కవిసార్వభౌముడు బాలకృష్ణుని స్వరూపము కన్నులకు కట్టినట్లుగా వర్ణించెను.





ఆరోజు రాత్రి కృష్ణదేవరాయలకు బాలకృష్ణమూర్తి స్వప్నమందు సాక్షాత్కరించినట్లు అనంతరం ఆస్థాన శిల్పులను పిలిపించి తన స్వప్నమునందు కనిపించిన బాలకృష్ణ రూపమును వారికి వివరించి శాస్త్రసమ్మతముగా దేవాలయం నిర్మించవలసినదిగా ఆజ్ఞాపించెను. శిల్పులు శిలాన్వేషణకై అనేక ప్రాంతాలనుతిరుగుచూ ఉదయగిరి ప్రాంతానికి చేరి శిలాన్వేషణ చేయుచుండగా వారికి స్వయంవ్యక్తమైన నవనీత బాలకృష్ణ విగ్రహము లభించింది. వెంటనే శిల్పులు రాయలు వారికి వార్తను చేరవేయగా ఆయన స్వయంగా అక్కడకు వెళ్ళి నవనీత బాలకృష్ణస్వామి విగ్రహమును చూచి పులకించి, అనంతరం ఆవిగ్రహమును తన రాజధానియైన హంపి విజయనగరమునకు తరలించుకు వెళ్ళెను. స్వామిస్వప్న సాక్షాత్కారము, తదనంతరము బాలకృష్ణస్వామి విగ్రహము లభించడం తనకు శుభప్రధమని తలంచిన రాయలు వెంటనే ఈ విగ్రహమును కొండవీడు కోటలో ప్రతిష్ఠింప సంకల్పించి కొండవీటి దుర్గాధిపతియైన తిరుమల రాయలకు వర్తమానం పంపెను. వెంటనే తిరుమలరాయలు గోపీనాథ ఆలయమును నిర్మించి బాలకృష్ణస్వామి విగ్రహాన్ని ప్రతిష్ఠించెను. ఆనాడు దేవాలయ కోటలో మహారాజులు, మహారాణులు భక్తిశ్రద్ధలతో పూజలు నిర్వహించి ఆలయమును మహోన్నతస్థితిలో విరాజిల్లింపజేసారు. ఆనాడు శ్రీకృష్ణరాయలకు బాలకృష్ణమూర్తి స్వప్నంలో సాక్షాత్కరించిందే ఈనాడు సింగిస్కాన్‌పేటలో ఉన్న నవనీత బాలకృష్ణస్వామి విగ్రహం.

**29-01-2012 :** జనవరి 29 శ్రీ వెన్నముద్దల వేణుగోపాల స్వామివారి దేవాలయాన్ని దేవాదాయ శాఖాధికారుల పట్టించుకోవటం లేదని దేవాలయ కమిటి మెంబర్ చాతురాజుపల్లి చెన్నమ్మ తన అవేదన వ్యక్తంచేసారు. 10

## చంద్రగ్రహణంతో మూతబడిన ఆలయాలు

**పెదనందిపాడు మార్చి 3, (ప్రభాతవార్త)** జిల్లాలో చరిత్ర ప్రాశస్తం కలిగిన. నాగులపాడు లోని శ్రీ శృంగేరి శారదా పీఠ పాలిత శ్రీ వల్లి దేవసేన సమేత శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర స్వామి (స్వయంభు)ఆలయం మంగళవారం కేతుగ్రస్త సంపూర్ణ చంద్రగ్రహణం సందర్భంగా ఉదయం ఎనిమిది గంటల నుండి మూసి వేయడం జరిగినది తిరిగి బుధవారం ఉదయం నాలుగు గంటలకు సంప్రోక్షణ అనంతరం భక్తులకు స్వామి వారు దర్శనమివ్వడం జరుగుతుందని. ఆలయ ప్రధాన అర్చకులు కంచి బొట్ల శ్రీనివాస శర్మ. పాటిబండ్ల త్రినాధ శర్మలు. ఆలయ పాలకవర్గ సభ్యులు తెలిపారు. ఇదే విధంగా ఈ ప్రాంతంలోని ప్రాముఖ్యత గల అన్ని దేవాలయాలు మూసి వేయడం జరిగింది.



## 12వ పిఆర్సి కమిషన్‌ను నియమించి 30శాతం ఐఆర్ వెంటనే ప్రకటించాలి
### -ఏపీటీఎఫ్ 1938 డిమాండ్

**గుంటూరు విద్య మార్చి 3, ప్రభాతవార్త:** ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారమే లక్ష్యంగా ఆంధ్రప్రదేశ్ టీచర్స్ ఫెడరేషన్ 1938 రాష్ట్రవ్యాప్త ఉద్యమ కార్యాచరణలో భాగంగా గుంటూరు జిల్లా కలెక్టరేట్ ఎదుట నిరసన ధర్నా జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి కె. నరసింహారావు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ఏర్పడి రెండు సంవత్సరాలు పూర్తవుతున్న గత ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలు ఏ ఒక్కటి పరిష్కారం కావడం లేదు. గత ప్రభుత్వ రివర్స్ పి ఆర్ సి తో నష్టపోయి కూటమి ప్రభుత్వం పై ఎన్నో ఆశలు పెట్టుకున్నా ఉద్యోగ ఉపాధ్యాయులకు నూతన ప్రభుత్వం కూడా మొండి చేయి చూపుతుంది. 12 పి ఆర్ సి విషయంలో ఇప్పటికే 30 నెలలు నష్టపోతున్న ఉపాధ్యాయ ఉద్యోగులు కనీసం కమిటీ కూడా నోచుకోకపోవడం బాధాకరమన్నారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా విచ్చేసిన గుంటూరు జిల్లా జేఏసీ చైర్మన్ గంటసాల శ్రీనివాసరావు మాట్లాడుతూ గత ఎన్నికల హామీలు మరో ఎన్నికల వరకు కాలయాపన చేస్తాము అంటే కుదరదని మరో బి ఆర్ టి ఎస్ ఉద్యమం పునరావృతం అవుతుందని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు జి వేళాంగిణి రాజు మాట్లాడుతూ ఫ్రెండ్లీ ప్రభుత్వముగా చెప్పుకుంటూ నే విద్యారంగ సమస్యలను కూటమి ప్రభుత్వం గాలికొదిలేసిందన్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర కార్యదర్శి మేకల సుబ్బారావు మాట్లాడుతూ ప్రతిపక్షంలో ఉన్నప్పుడు ఇచ్చిన హామీలు అధికారంలోకి వచ్చిన తర్వాత పాలకులు మరిచిపోవడం పరిపాటిగా మారిందని ప్రభుత్వం ఏదైనా నష్టపోతున్నది ఉద్యోగ ఉపాధ్యాయులేనని ఉపాధ్యాయులను సంఘటితం చేయడం ద్వారా ఉద్యమాలు రూపకల్పన చేయడం ద్వారా ఉపాధ్యాయ




విద్యారంగ సమస్యలు పరిష్కరించు కోవాలన్నారు. ఏపీటీఎఫ్ సీనియర్ నాయకులు ఏ వి రామారావు మాట్లాడుతూ రాష్ట్ర ఉన్నతాధికారులు చర్యలు బోధ నేతల కార్యక్రమాలు విద్యా వ్యవస్థను తిరుగమనం వైపు తీసుకొని పోతున్నాయని విద్యలో బోధనేతర కార్యక్రమాల ప్రభావాన్ని తగ్గించాలని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా జిల్లాలోని అన్ని మండలాల నుంచి పెద్ద ఎత్తున తరలివచ్చిన ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు అనేక డిమాండ్లతో నినాదాలతో హోరెత్తించారు..డిమాండ్ల తక్షణ పరిష్కారానికి ఉపాధ్యాయ సంఘాలతో చర్చించాలి పరిష్కారాలు చూపించాలి లేనిపక్షంలో ఉద్యమ కార్యాచరణను తీవ్రతరం చేస్తామని నిరసన ధర్నా పిలుపునిచ్చింది ఈ కార్యక్రమంలో జిల్లా గౌరవ అధ్యక్షులు వి. సూర్యం,జిల్లా సహా అధ్యక్షులు ఓ నాగార్జున, జిల్లా అదనపు కార్యదర్శి సాయన్న, జిల్లా ఉపాధ్యక్షులు ఆనంగి శ్రీనివాస్, జిల్లా కార్యదర్శి జిఎస్ఎస్ ప్రసాద్, నగర నాయకులు వై మనోజ్ కుమార్, ఎన్. మీనాక్షి , మరియు వివిధ మండలాల ఏపీటీఎఫ్ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు మరియు శ్రేణులు పాల్గొన్నారు.

## ఆల్ ఇండియా బంజారా సేవా సంఘం ఆధ్వర్యంలో అంబరాన్నంటిన

# హోలీ సంబరాలు

**-దేశ,రాష్ట్ర నలుమూలల నుంచి 10 వేల మంది హాజరు**

**-సామాజిక,విద్య,రాజకీయ రంగాల్లో మెరుగ్గా రాణించాలని నేతల పిలుపు**

**గుంటూరు,మార్చి3,ప్రభాతవార్త:** ఆల్ ఇండియా బంజారా సేవా సంఘం గుంటూరు జిల్లా కమిటీ ఆధ్వర్యంలో గుంటూరు హౌసింగ్ బోర్డ్ కాలనీ ముస్నంగి స్కూల్ గ్రౌండ్ హోలీ పండుగ ఉత్సవాలు అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ వేడుకల్లో ఐఏఎస్,ఐపీఎస్,ఐఎఫ్ఎస్‌కు చెందిన ఉన్నతాధికారులతో వివిధ రంగాల్లో పని చేస్తున్న ఉద్యోగస్తులు సుమారు 10వేల మంది బంజారాలు జాతి ప్రజలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆల్ ఇండియా బంజారా సేవా సంఘం రాష్ట్ర అధ్యక్షులు బానోత్ చక్రినాయక్ మాట్లాడుతూ భారతదేశానికి స్వాతంత్రం వచ్చి దాదాపు 78 ఏళ్ళు





గడుస్తున్నా బంజారాల స్థితిగతుల్లో మాత్రం మార్పు రాలేదని సరైన రాజకీయ ప్రాధాన్యత లేకపోవటమే ఇందుకు కారణమన్నారు. రాష్ట్రజనాభాలో 15 లక్షలు బంజారాలు ఉన్నప్పటికీ ఒక్క ఎమ్మెల్యే గాని ఒక ఎంపీ గాని ఒక ఎమ్మెల్సీ కూడా లేరన్నారు. బంజారా ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలు ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్ళేందుకు ఆల్ ఇండియా బంజారా సేవా సంఘం కృషి చేస్తుందన్నారు. త్వరలో రాష్ట్ర కమిటీ తరుపున ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు,డిప్యూటీ చీఫ్ మినిస్టర్,పంచాయతీరాజ్ శాఖమంత్రి పవన్ కళ్యాణ్,ప్రభుత్వ పెద్దలను కలవనున్నట్లు తెలిపారు. ఐక్యమత్యంతో సామాజిక,విద్య,రాజకీయ రంగాల్లో బంజారాలు రాణించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో స్టేట్ ప్రెసిడెంట్ బానోత్ చక్రి నాయక్,స్టేట్ జనరల్ సెక్రెటరీ జాటోత్ రాంబాబు,స్టేట్ యువజన ప్రెసిడెంట్ విష్ణుమూర్తి చౌహాన్‌నాయక్,రాష్ట్ర కోఆర్డినేటర్ డాక్టర్ లక్ష్మా నాయక్,డాక్టర్ బాలాజీ నాయక్, సేవాఘడ్ ధర్మాధికారి,మహారాజ్,నేషనల్ వైస్ ప్రెసిడెంట్ రవీంద్రనాయక్,దేవదాయ శాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ డాక్టర్ హరి జవహర్‌లాల్, ఆయిల్ ఫెడ్ ఎండి బాలాజీ నాయక్,ట్రాన్స్‌పోర్ట్ డిపార్ట్మెంట్ జాయింట్ కమిషనర్ వి.శివరాంప్రసాద్, రాష్ట్ర ఉపాధ్యక్షులు ఆంజనేయులు నాయక్,డాక్టర్ దొరస్వామినాయక్,వర్కింగ్ ప్రెసిడెంట్ లాల్యా నాయక్,స్టేట్ జాయింట్ సెక్రెటరీ శ్రీనివాస్‌నాయక్,మంత్రునాయక్,ఎన్టీఆర్ జిల్లా అధ్యక్షులు జటావత్ బాలాజీ నాయక్,ఎన్టీఆర్ జిల్లా ఉపాధ్యక్షులు డాక్టర్ జ్యోతిలాల్,పల్నాడు జిల్లా ప్రెసిడెంట్ రవినాయక్,పల్నాడు జిల్లా కార్యదర్శి రమేష్ నాయక్, శ్రీ సత్యసాయి జిల్లా యూత్ వర్కింగ్ ప్రెసిడెంట్ బాలాజీ నాయక్,ఎస్కె యూనివర్సిటీ యూత్ వింగ్ ప్రెసిడెంట్ దివాకర్ నాయక్,ఎస్కె యూనివర్సిటీ జాయింట్ సెక్రెటరీ రాజేష్ నాయక్,గుంటూరు జిల్లా అధ్యక్షులు మూడవత్ కోటేశ్వరరావు,గుంటూరు జిల్లా ప్రెసిడెంట్ నాగాంజనేయనాయక్,గుంటూరు జిల్లా సెక్రెటరీ కిషన్‌నాయక్,జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ బాలునాయక్,దేశ,రాష్ట్ర నలుమూలల నుంచి వేల మంది బంజారాల ప్రజలు,యువ నాయకులు,విద్యార్థులు పాల్గొన్నారు.

## మ్యాక్సీ కేర్ సాయి తిరుమల సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ లో అత్యుత్తమ వైద్య సేవలు



**నరసరావుపేట టౌన్ మార్చి 3 ప్రభాతవార్త :** పల్నాడు జిల్లా కేంద్రమైన నరసరావుపేట పట్టణంలో మ్యాక్సీ కేర్ సాయి తిరుమల సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ అత్యుత్తమ వైద్య సేవలు అందిస్తుందని ఛైర్మన్ డాక్టర్ యనమదల వెంకట్రామయ్య తెలిపారు. మంగళవారం స్థానిక వైద్యశాలలో విలేకరులతో మాట్లాడారు.పల్నాడు వైద్య రంగంలో అతి తక్కువ ఖర్చుతో నాణ్యమైన అత్యుత్తమ వైద్య సేవలను అందించడమే లక్ష్యంగా వైద్యశాల స్థాపించి,నిర్వహిస్తున్నామని తెలిపారు. ఎన్టీఆర్ ఆరోగ్య వైద్య సేవలతో పాటు ఈహెచ్ఎస్ ద్వారా ఉచిత ఆపరేషన్లు అన్ని వైద్య విభాగాలలో చేస్తున్నట్లు తెలియజేశారు. అదేవిధంగా అన్ని ప్రముఖ ఇన్సూరెన్స్ ద్వారా క్యాష్ లెస్ వైద్య సేవలను అందుబాటులోకి తీసుకురావడం జరిగింది అన్నారు. ముఖ్యంగా డాక్టర్ మన్నే గౌతమ్ సారథ్యంలో గ్యాస్ట్రో ఎంట్రాలజీ, డాక్టర్ ఎస్ లక్ష్మీ మానస (న్యూరాలజీ ), డాక్టర్ యనమదల శ్రీ హర్ష (ఆర్థోపెడిక్స్ ), డాక్టర్ ఎనమదల శివ ప్రదీప్ (జనరల్ సర్జరీ ), డాక్టర్ యనమదుల శ్వేత (గైనకాలజీ), డాక్టర్ నాగోతు రంజిత్ కుమార్ (జనరల్ మెడిసిన్ లో), డాక్టర్ ఎం శంకర్ (క్రిటికల్ కేర్) ఉత్తమ సేవలు అందిస్తున్నారని తెలియజేశారు. ఎన్నో క్రిటికల్ కేసులను తమ హాస్పటల్లో విజయవంతంగా నిర్వహించడం సంతోషంగా ఉందన్నారు. 24 గంటల పాటు అంబులెన్స్ సౌకర్యం,అత్యవసర కేసులు చూడడం, సిబ్బంది రోగులకు సంబంధించి ప్రత్యేక కుటుంబ సభ్యులు మాదిరిగా వ్యక్తిగత ఆరోగ్య సేవలను అందిస్తారన్నారని ఛైర్మన్ డాక్టర్ యనమదల వెంకట్రామయ్య తెలియజేశారు.

## జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికి చలో విజయవాడ

**తెనాలి టౌన్, మార్చి3,(ప్రభాతవార్త):** రాష్ట్ర వ్యాప్తంగా వర్కింగ్ జర్నలిస్టులు ఎదుర్కొంటున్న పలు సమస్యల పరిష్కారానికై మార్చి 4న విజయవాడలో "చలో విజయవాడ" కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు ఆంధ్రప్రదేశ్ వర్కింగ్ జర్నలిస్టు ఫెడరేషన్ (ఏపీడబ్ల్యూజేఎఫ్) గుంటూరు



జిల్లా, తెనాలి నియోజకవర్గ కమిటీ ప్రకటించింది.ఈ సందర్భంగా తెనాలి లోని ఎన్జీఓ కళ్యాణ మండపంలో సోమవారం నిర్వహించిన జర్నలిస్టుల సమావేశంలో చలో విజయవాడ పోస్టర్‌ను ఆవిష్కరించారు.ఈ కార్యక్రమంలో ఏపీడబ్ల్యూజేఎఫ్ జిల్లా అధ్యక్షులు పి.సాయి కుమార్, తెనాలి నియోజకవర్గ అధ్యక్షుడు అంబటి శ్యామ్ సాగర్ లు మాట్లాడుతూ, జర్నలిస్టులకు సంబంధించిన సుమారు 14 ప్రధాన డిమాండ్ల సాధన కోసం చలో విజయవాడ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు చెప్పారు.ప్రభుత్వాలు మారుతున్నప్పటికీ జర్నలిస్టుల ఇంటి కల నెరవేరలేదని,ఇళ్ల స్థలాలు, కేటాయింపులో నిర్లక్ష్యం కొనసాగుతోందని ఆవేదన వ్యక్తం చేశారు.జర్నలిస్టుల హెల్త్ ఇన్సూరెన్స్ పథకాన్ని పూర్తిస్థాయిలో అమలు చేయాలని,ప్రమాద భీమా పథకాన్ని పునరుద్ధరించాలని, ఇతర రాష్ట్రాల్లో అమలులో ఉన్న విధంగా పెన్షన్ పథకం ప్రవేశపెట్టాలని డిమాండ్ చేశారు.మీడియా హక్కుల పరిరక్షణకు ప్రత్యేక మీడియా కమిషన్ ఏర్పాటు చేయాలని, కార్పొరేట్ సంస్థల ద్వారా జర్నలిస్టులకు ఉచిత విద్య, వైద్యం అందించే విధంగా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని కోరారు.సమాజం కోసం నిరంతరం శ్రమిస్తున్న జర్నలిస్టుల పట్ల ప్రభుత్వం సానుకూలంగా స్పందించి వారి కుటుంబాల భద్రత,సంక్షేమం కోసం స్పష్టమైన నిర్ణయాలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఇప్పటికే దశల వారీగా ముఖ్యమంత్రి సహా పలువురు ప్రముఖులకు వినతిపత్రాలు అందజేశామని,ప్రభుత్వం ఏర్పడి రెండేళ్ల పూర్తవుతున్న ఈ తరుణంలో మరోసారి సమస్యలను ప్రభుత్వ దృష్టికి తీసుకువెళ్లేందుకు చలో విజయవాడ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని తెలిపారు.మార్చి 4న ఉదయం విజయవాడలో శాంతియుత ర్యాలీ నిర్వహించి,అనంతరం తుమ్మలపల్లి కళాక్షేత్రంలో జరగనున్న సభకు రాష్ట్ర సమాచార,పౌరసంబంధాల శాఖ మంత్రి కొలుసు పార్థసారధి మరియు కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ ను ఆహ్వానించినట్లు తెలిపారు.మంత్రుల సమక్షంలో జర్నలిస్టుల సమస్యలను వివరించి పరిష్కారం కోరనున్నట్లు పేర్కొన్నారు.తెనాలి నియోజకవర్గానికి చెందిన జర్నలిస్టులు అందరూ కార్యక్రమంలో పెద్దసంఖ్యలో పాల్గొని ఐక్యతను చాటాలని కమిటీ పిలుపునిచ్చింది.ఈ సమావేశంలో ఫెడరేషన్ రాష్ట్ర సభ్యులు కనపర్తి రత్నాకర్,కార్యదర్శి అచ్యుత సాంబశివరావు,ఎపిబిజెఎ అధ్యక్షులు బి.సువర్ణబాబు, శేషం ప్రదీప్,సభ్యులు చల్లా రవి,వేముల రాజేష్,జి. తిరపతరావు,ఎన్ జె. శామ్యూల్,తెనాలి సభ్యులు గురిందపల్లి ప్రభాకరరావు, మాలేపాటి తిరుమలేశ్వరరావు, విష్ణుమొలకల లక్ష్మణరావు, శ్రీరాం సుభాష్,అత్తోట సంజయ్,మోతుకూరు నాగ మల్లేశ్వరరావు,జవంగుల వెంకట సిద్ధార్థ,కోడూరు నాగరాజు,తుమ్మల ప్రశాంత రాజు,యు.ప్రసన్న తదితరులు పాల్గొన్నారు.

## మాదకద్రవ్యాల నిర్మూలనే లక్ష్యంగా కార్డెన్ సెర్చ్ ఆపరేషన్

**తెనాలి టౌన్, మార్చి3,(ప్రభాతవార్త):** గుంటూరు జిల్లా తెనాలి 3టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలోని సి.ఎం కాలనీలో సోమవారం విస్తృత స్థాయిలో కార్డన్ అండ్ సెర్చ్ ఆపరేషన్ నిర్వహించబడింది.జిల్లా ఎస్పీ వకుల్ జిందాల్ ఆదేశాల మేరకు, తెనాలి డీఎస్పీ జనార్ధనరావు ఆధ్వర్యంలో ఈ ప్రత్యేక




తనిఖీలు చేపట్టారు.ఈ సందర్భంగా కాలనీలోకి ప్రవేశించే మరియు బయటకు వెళ్లే మార్గాలను పూర్తిగా మూసివేసి, అనుమానాస్పద వ్యక్తులు, వాహనాలు మరియు గృహాలను క్షుణ్ణంగా తనిఖీ చేశారు. ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం వినియోగిస్తూ డ్రోన్ కెమెరాల ద్వారా పై నుంచి నిఘా ఏర్పాటు చేసి ఆ ప్రాంతాన్ని జల్లెడ పట్టారు.తనిఖీల్లో సరైన పత్రాలు లేని 5 ఆటోలు, 60 ద్విచక్ర వాహనాలను స్వాధీనం చేసుకుని తదుపరి చర్యల కోసం స్టేషన్‌కు తరలించారు. అనుమానిత వ్యక్తుల వివరాలు సేకరించి, క్రిమినల్ రికార్డులను పరిశీలించారు.డీఎస్పీ జనార్ధనరావు మాట్లాడుతూ,జిల్లా ఎస్పీ తలపెట్టిన "సంకల్పం" కార్యక్రమం ద్వారా మాదకద్రవ్యాల నిర్మూలన, నేరాల నియంత్రణ మరియు యువతలో చెడు వ్యసనాల నివారణపై ప్రత్యేక అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ముఖ్యంగా యువత పార్టీలు పేరుతో మత్తు పదార్థాలకు బానిసలవుతున్నారనే సమాచారంతో ఈ ప్రత్యేక దాడులు నిర్వహించినట్లు చెప్పారు.సి.ఎం కాలనీలో అనుమానిత వ్యక్తుల సంచారం గమనించినా, మత్తు పదార్థాల వినియోగంపై సమాచారం తెలిసినా వెంటనే పోలీసులకు తెలియ జేయాలని ప్రజలను కోరారు. తల్లిదండ్రులు తమ పిల్లల నడవడికపై ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు.కార్డన్ అండ్ సెర్చ్ ఆపరేషన్ ఉద్దేశ్యం,నేరస్థుల గుర్తింపు మరియు అరెస్టు,మాదకద్రవ్యాల వినియోగం నియంత్రణ,అక్రమ ఆయుధాలు,నిషేధిత వస్తువుల స్వాధీనం, అనుమానాస్పద కార్యకలాపాల నిరోధం,ప్రజల్లో భద్రతాభావం పెంపు,డ్రగ్స్ రహిత ప్రాంతంగా తెనాలిని తీర్చిదిద్దడమే మా లక్ష్యం. ప్రజల సహకారం ఉంటేనే నేరాలను పూర్తిగా నియంత్రించగలుగుతాం" అని డీఎస్పీ పేర్కొన్నారు.అనంతరం స్థానికులతో కలిసి "సంకల్పం ప్రతిజ్ఞ" చేయించి, మాదకద్రవ్యాల వినియోగాన్ని నిరోధించేందుకు అందరూ కలిసికట్టుగా కృషి చేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో తెనాలి పట్టణ పోలీస్ స్టేషన్ల సి.ఐలు ఎస్. సాంబశివరావు,వి. మల్లికార్జునరావు,షేక్ నాయబ్ రసూల్ మరియు ఎస్సైలు, సిబ్బంది పాల్గొన్నారు.

## చిరస్మరణీయులు కీ.శే డా॥తాడిబోయిన వెంకటేశ్వరరావు

**తెనాలి టౌన్ మార్చి3(ప్రభాతవార్త):** తెనాలి పట్టణానికి చెందిన ప్రముఖ వైద్యులు, కీర్తిశేషులు డాక్టర్ తాడిబోయిన వెంకటేశ్వరరావు 10వ వర్ధంతి సందర్భంగా, మంగళవారం రూరల్ గ్రామం కట్టెవరం గ్రామ శివారులో వారి సొంత వ్యవసాయ క్షేత్రంలో డాక్టర్ వెంకటేశ్వరరావు వర్ధంతి వేడుకలను,వారి అభిమానులు, బంధుమిత్రులు, స్నేహితుల మధ్య సమక్షంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నిర్వహించిన సంస్మరణ సభలో కీర్తిశేషులు డాక్టర్ తాడిబోయిన వెంకటేశ్వరరావు సతీమణి మాజీ మున్సిపల్ ఛైర్మన్, ప్రముఖ వైద్యులు డాక్టర్ తాడిబోయిన మస్తానమ్మ, అలాగే డాక్టర్ వెంకటేశ్వరరావు బావమరుదులు రాజ్యసభ సభ్యులు



బీద మస్తాన్ రావు, శాసనమండలి సభ్యులు బీద రవిచంద్ర, ఇతర రాజకీయ ప్రముఖులు,పలువురు వైద్యులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా,డాక్టర్ వెంకటేశ్వరరావు సమాధి వద్ద పుష్పాంజలి ఘటించారు.రాజ్యసభ సభ్యులు బీద మస్తాన్ రావు మాట్లాడుతూ, మా బావగారైన డాక్టర్ తాడిబోయిన వెంకటేశ్వరరావు కి తన స్వగ్రామం కట్టవరం అన్న అక్కడి మిత్రులందరికీ అభిమానం ఆప్యాయత చూపించేవారని వ్యక్తిగా వైద్యునిగా గొప్ప పేరు ప్రఖ్యాతులు సంపాదించుకొని ప్రజలందరి మనసులో చిరస్మరణీయులుగా నిలిచారని చివరివరకు కాంగ్రెస్ పార్టీలోనే కొనసాగి కాంగ్రెస్ వాదిగా కొనసాగా రన్నారు.ఎంఎల్సి బీద రవిచంద్ర మాట్లాడుతూ, డాక్టర్ వెంకటేశ్వరరావు తనకు బంధుత్వం కన్నా వ్యక్తిగతంగానే అనుబంధం అన్నారు.ఈ కార్యక్రమంలో, దివంగత డాక్టర్ తాడిబోయిన వెంకటేశ్వర రావు కుమారులు కోడళ్ళు,డా.అవినాష్‌అనూష,డా.అఖిలేష్‌అనూష,డా.అభిలాష్‌సౌజన్య మరియు వివిధ రాజకీయ నాయకులు, ప్రముఖులు,ప్రముఖ వైద్యులు,పెద్దఎత్తున అభిమానులు పాల్గొన్నారు.

## అక్రమ ఇసుక రవాణా ట్రాక్టర్ల సీజ్

**కొల్లిపర, మార్చి 3, ప్రభాతవార్త:** మ ండలంలోని కొల్లిపర,కొత్త బొమ్మువానిపాలెం,మున్నంగి ఇసుక రీచ్‌లను ఎస్ఐ ఎన్‌సి ప్రసాద్ తనిఖీ చేశారు.వీఆర్‌వోలకు ప్రభుత్వ పనులకు ఇసుక తోలుకునే ప్రతి ట్రాక్టర్‌కు తహశీల్దార్ ఇచ్చే



టోకెన్ మీద తేదీ,సమయం నమోదు చేయాల్సి ఉంటుందన్నారు.ట్రాక్టర్ డ్రైవర్లు విధిగా లైసెన్స్ కలిగి ఉండాలని ఆయన చెప్పారు.ప్రతి ట్రాక్టర్‌లో ఇసుక లోడింగ్ పూర్తయ్యాక పట్టా కప్పి కట్టుకునే విధంగా ఏర్పాట్లు చేసుకోవాలన్నారు.ఇసుక అక్రమ రవాణా చేస్తే చర్యలు తీసుకుంటామని చెప్పారు.చిలుమూరు నుంచి తెనాలికి ఇసుక అక్రమంగా తరలిస్తున్న రెండు ట్రాక్టర్లను చక్రాయపాలెం వద్ద అదుపులోకి తీసుకుని కేసులు నమోదు చేసినట్లు ఎస్ఐ ఎన్‌సి ప్రసాద్ వెల్లడించారు.ట్రాక్టర్లను సీజ్ చేశామన్నారు.ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## అంగన్‌వాడీల అక్రమ అరెస్టులకు నిరసనగా రాస్తారోకో

**వేమూరు మార్చి 3, (ప్రభాతవార్త) :** అంగన్‌వాడీల సమస్యలు పరిష్కరించాలంటూ మంగళవారం వేమూరు రైల్వే గేట్ సెంటర్‌లో సిఐటియు ఆధ్వర్యంలో అంగన్‌వాడీలు రాస్తారోకో నిర్వహించి నిరసన తెలిపారు. ఈ సందర్భంగా భారీగా ట్రాఫిక్ జామ్ అయ్యింది. సీఐటియూ జిల్లా కార్యదర్శి పి.మనోజ్, అమృతలూరు ప్రాజెక్టు అంగన్‌వాడీ యూనియన్ గౌరవాధ్యక్షులు బి.అగస్టీన్‌లు మాట్లాడుతూ అంగన్‌వాడీ మహిళలపై ప్రభుత్వ దమన కాండను ప్రజలందరూ ఖండించాలని, ఎన్నికల ముందు అంగన్‌వాడీల పోరాట శిబిరాలకు వచ్చి ఇచ్చిన హామీలు మర్చిపోయిన కూటమి నేతలు. వేతనాలు పెంచాలని శాంతియుతంగా ధర్నా చేసి అర్ధరాత్రి నిద్రిస్తున్న అంగన్‌వాడీల శిబిరం కరెంటు కట్ చేసి సంఘ విద్రోహ శక్తులను అరెస్టు చేసినట్టుగా దిడి చేయటమేనా మంచి ప్రభుత్వం అంటే అని సీఐటియూ నాయకులు ప్రశ్నించారు. అంగన్‌వాడీ మహిళలపై ప్రభుత్వ దమన కాండను ప్రజలందరూ ఖండించాలని, ఎన్నికల ముందు అంగన్‌వాడీల పోరాట శిబిరాలకు వచ్చి ఇచ్చిన హామీలు మర్చిపోయిన కూటమి నేతలు అంగన్‌వాడీ కార్యకర్తలకు ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను నెరవేర్చాలని డిమాండ్ చేశారు. వేతనాలు



పెంచకుండా, సంక్షేమ పథకాలు అమలు చేయకుండా ఎలా బ్రతుకుతున్నారన్నారు. వెంటనే రాష్ట్ర ప్రభుత్వం యూనియన్‌లను చర్చలకు పిలిచి అంగన్‌వాడీల సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సీఐటియూ నాయకులు బొనిగల సుబ్బారావు, అంగన్‌వాడీ యూనియన్ నాయకులు పద్మ, నీరజ, పద్మావతి, గృహలక్ష్మీ, సుజాత, నాగేంద్రమ్మ సూర్యలక్ష్మీ, సౌభాగ్యలక్ష్మీ, తదితరులు పాల్గొన్నారు.

## కనీస వేతనాలు అమలు చేయాలని

# అంగన్‌వాడీల నిరసన

**పెదనందిపాడు,మార్చి3(,ప్రభాతవార్త) :** అంగన్వాడీల న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలని సోమవారం విజయవాడలో శాంతియుతంగా ధర్నా చేస్తున్న అంగన్వాడి నాయకుల అక్రమ అరెస్టులకు నిరసనగా,




పెదనందిపాడులో సిఐటియు ఆధ్వర్యంలో అంగన్వాడి యూనియన్ నాయకులు, కార్యకర్తలు, వివిధ ప్రజా సంఘాల ఆధ్వర్యంలో నిరసన ర్యాలీ నిర్వహించారు. తొలుత పెదనందిపాడు లోని తేళ్ల నారాయణ విజ్ఞాన కేంద్రం వద్దనుండి పాత బస్టాండ్ సెంటర్ వరకు ర్యాలీ నిర్వహించారు, అనంతరం ప్రభుత్వ వైఖరికి నిరసనగా అంబేద్కర్ విగ్రహానికి సమస్యలతో కూడిన వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా అంగన్వాడీ యూనియన్ మండల అధ్యక్ష, కార్యదర్శులు పి శివ పార్వతి, వి ధనలక్ష్మి, సిఐటియు మండల నాయకులు దొప్పలపూడి రమేష్ బాబు లు మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అంగన్వాడీల సమస్యల పట్ల నిర్లక్ష్యం వహిస్తున్నాయని తెలిపారు. ఐసిడిఎస్ ప్రారంభించి 50 సంవత్సరాలు పూర్తయిన ఈనాటికీ అంగన్వాడీలను కార్మికులుగా గుర్తించలేదని, కనీస వేతనాలు, పిఎఫ్, ఈఎస్ఐ, పెన్షన్ వంటి సౌకర్యాలు అమలు చేయలేదని తెలిపారు. గత ప్రభుత్వంలో అంగన్వాడీల సమస్యలు పరిష్కరించాలని 42 రోజులపాటు చారిత్రాత్మక సమ్మె నిర్వహించడం జరిగిందని, ఈ సందర్భంగా కూటమి నాయకులు తాము అధికారంలోకి వస్తే వెంటనే సమస్యలను పరిష్కరిస్తామని హామీ ఇచ్చారని . అధికారంలోకి వచ్చి రెండు సంవత్సరాలు గడిచిన కూటమి ప్రభుత్వం హామీలను నెరవేర్చలేదని. హామీల అమలకు రాష్ట్రవ్యాప్త అంగన్వాడి సంఘాల పిలుపు మేరకు విజయవాడలో శాంతియుతంగా ధర్నా నిర్వహిస్తున్న అంగన్వాడి నాయకులు, కార్యకర్తలను అక్రమంగా అరెస్టు చేయటం సమంజసం కాదన్నారు. వెంటనే వారిని విడుదల చేయాలని కోరారు. అంగన్వాడీలకు కనీస వేతనాలు 26,000 రూపాయలు ఇవ్వాలని, ప్రభుత్వ సంక్షేమ పథకాలు అమలు చేయాలని, ప్రీ స్కూల్ బలోపేతం చేయాలని, మెనూ చార్జీలు పెంచాలని, గ్రాడ్యుటి అమలు చేయాలని, వేతనంతో కూడిన మెడికల్ లీవ్ ఇవ్వాలనే తదితర డిమాండ్లను వెంటనే పరిష్కరించాలని, లేని పక్షంలో ఆందోళనలు ఉధృతం చేస్తామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో అంగన్వాడి యూనియన్ నాయకులు ఉదయలక్ష్మి, పి రమాదేవి, వై బేబీ, సామ్రాజ్యం, మేరీ ఉడ్, శ్రీలక్ష్మి, పుష్పలత, రైతు సంఘం నాయకులు కొత్త వెంకటశివరావు,నల్లమోతు రాజేంద్ర, పెన్షనర్స్ యూనియన్ నాయకులు జంపని రామారావు, మధ్యాహ్న భోజనం సంఘం నాయకులు షేక్ షమీ, పి భువనేశ్వరి, అంగన్వాడి యూనియన్ నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## అంగన్‌వాడీలకు కనీస వేతనం రూ.26 వేలు ఇవ్వాలి

**-సీఐటీయూ మండల కార్యదర్శి కోటా చంద్రశేఖర్**

**కొల్లిపర,మార్చి 3, ప్రభాతవార్త:** పెరుగుతున్న నిత్యావసర ధరలకు అనుకూలంగా అంగన్‌వాడీలకు కనీస వేతనం రూ.26 వేలు ఇవ్వాలని సీఐటీయూ మండల కార్యదర్శి కోటా చంద్రశేఖర్ డిమాండ్ చేసారు.మంగళవారం మండల కేంద్రం కొల్లిపరలో అంగన్‌వాడీలను అక్రమంగా అరెస్ట్ చేయటం పట్ల




సీఐటీయూ నాయకులు,అంగన్‌వాడీలు ర్యాలీ నిర్వహించారు.ఈ సందర్భంగా చంద్రశేఖర్ మాట్లాడుతూ అక్రమంగా అరెస్ట్‌ల చేసిన అంగన్‌వాడీలను విడుదల చేయాలని..ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాల న్నారు.కార్యక్రమంలో సీఐటీయూ,అంగన్‌వాడీ నాయకులు జీ.నిర్మలాజ్యోతి, ఎం.సీతమ్మ, సిహెచ్.నిర్మల,కె.లలితకుమారి తదితరులు పాల్గొన్నారు.

## నిర్ణీత సమయంలో ఇంటి పన్నులు చెల్లించాలి

**-ఎంపీడీవో విజయలక్ష్మీ**

**కొల్లిపర,మార్చి 3, ప్రభాతవార్త:** ఇంటి పన్నులను గ్రామస్తులు నిర్ణీత సమయంలో చెల్లించే విధంగా చూడటంతో పాటు ఆన్‌లైన్ ద్వారా ఇంటి పన్ను



ఏవిధంగా చెల్లించాలో వారికి అవగాహన కలిగించాలని ఎంపీడీవో విజయలక్ష్మీ అన్నారు.మంగళవారం మండల కేంద్రం కొల్లిపరలో ఎంపీడీవో పంచాయతీ సిబ్బందితో కలసి ఇంటి పన్ను వసూలు పై ప్రత్యేక డ్రైవ్ నిర్వహించారు.ఈ సందర్భంగా విజయలక్ష్మీ మాట్లాడుతూ మార్చి 10 వ తేదీలోపు ఇంటి పన్ను చెల్లించకపోతే 5 శాతం నుండి 20 శాతం వరకు జరిమాన పడే అవకాశం ఉందని చెప్పారు.కావున గ్రామస్తులు ఇంటి పన్ను చెల్లించే విషయంలో పంచాయతీ సిబ్బందికి సహకరిస్తూ నిర్ణీత వ్యవధిలో చెల్లించాలన్నారు. కార్యక్రమంలో డిప్యూటి ఎంపీడీవో భార్గవ్,పంచాయతీ కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

## మెరుగైన విద్యను బోధించాలి

**కొల్లిపర, మార్చి 3, ప్రభాతవార్త:** విద్యార్థుల భవిష్యత్‌ను దృష్టిలో ఉంచుకుని మెరుగైన విద్యను బోధిం చాలని ఎంఇవో ఝాన్సీలత అన్నారు .మండలంలోని కొల్లిపర, తూములూరు గ్రామాలలోని ప్రాథమిక పాఠశాలలను ఆమె తనిఖీ చేశారు. విద్యార్థుల హాజరు రిజిస్టర్,ఇతర రికార్డులను,మధ్యాహ్న భోజన పథకం తీరుతెన్నులను పరిశీలిం చారు. పాఠ్యాంశాల బోధనపై ఉపాధ్యాయులకు తగిన సూచనలు,



సలహాలిచ్చారు.ఈ సందర్భంగా ఝాన్సీలత మాట్లాడుతూ విద్యార్థులకు క్రమ శిక్షణతో కూడిన విద్యను అందించాలన్నారు.విద్యార్థుల ప్రగతిని తల్లిదండ్రులతో చర్చించాలని ఆమె సూచించారు.పాఠశాలల్లో పారిశుద్ధ్యంపై ప్రత్యేక దృష్టి కేంద్రీకరించాలని ఎంఇవో ఝాన్సీలత ఆదేశించారు.

## పెదవడ్లపూడిలో సౌందర్యలహరి పారాయణం

**మంగళగిరి, మార్చి 3, ప్రభాతవార్త :** పెదవడ్లపూడి శ్రీ గంగా భ్రమరాంబా సమేత మల్లేశ్వర స్వామి వారి దేవస్థానంలో మహాశివరాత్రి పండుగ అనంతరం సోమవారం స్వామివారి 16 రోజుల పండుగ పూజలు ఘనంగా నిర్వహించారు. ఉదయం స్వామివార్లకు గణపతి పూజ, మహాన్యాస పూర్వక రుద్రాభిషేకం, అమ్మవారికి కుంకుమార్చనలు, రాత్రి ద్వాదశ ప్రదక్షిణలు, పుష్పయాగోత్సవం పూజలు



నిర్వహించారు. స్థానిక భగవాన్ శ్రీ సత్య షిరిడి సాయిబాబా మందిరం ప్రతినిధి పాతూరి సుధారాణి ఆధ్వర్యంలో ఆలయంలో సామూహిక సౌందర్యలహరి, శివానందలహరి, లలితా సహస్రనామాయణం, నిర్వహించారు పూజారి నాగలింగం వెంకటసుబ్రహ్మణ్యం పూజలు నిర్వహించారు. అనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.

## ఆచార్య నాగార్జున యూనివర్సిటీ జాతీయ సదస్సులో నిర్మల విద్యార్థులు

**మంగళగిరి, మార్చి 3, ప్రభాతవార్త:** ఆచార్య నాగార్జున విశ్వ విద్యాలయంలో ఫిబ్రవరి 27, 28 తేదీల్లో రాష్ట్రీయ ఉచ్చతర్ శిక్షా అభియాన్ 2.0 వారిచే స్పాన్సర్ చేయబడిన, "ఆర్టిఫీషియల్ ఇంటెలిజెన్స్ మెషిన్ లెర్నింగ్ ఇన్ ఫార్మాస్యూటికల్ సైన్స్" అనే అంశం పై రెండు



రోజుల జాతీయ సదస్సు నిర్వహించడం జరిగింది. ఈ సదస్సులో యూనివర్సిటీ విద్యార్థులతో పాటు అనేక ఫార్మసీ కళాశాలల విద్యార్థులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.ఈ సదస్సులో విద్యార్థులందరికీ "పోస్టర్ ప్రెజెంటేషన్" పోటీలు నిర్వహించగా, నిర్మల ఫార్మసీ కళాశాలలో బి. ఫార్మసీ సెకండ్ ఇయర్ చదువుతున్న విద్యార్థులు టి. లక్ష్మీ నారాయణ, టి. జశ్వంత్ తృతీయ బహుమతి గెలుపొంది, తమ ప్రతిభను కనబరిచారు.ఈ సందర్భంగా కళాశాల సెక్రటరీ, కరస్పాండెంట్ సిస్టర్ జి. నిర్మల జ్యోతి మాట్లాడుతూ, విద్యార్థులందరూ ఉత్సాహంగా సదస్సుల్లో పాల్గొని , విజయాలు సాధించాలని సూచించారు. నిర్మల ఫార్మసీ కళాశాల ప్రిన్సిపాల్ డా.బి. పాముల రెడ్డి బహుమతి పొందిన, సదస్సులో పాల్గొన్న విద్యార్థులందరికీ శుభాకాంక్షలు తెలియజేశారు.విద్యార్థులకు మార్గదర్శకం చేసిన డా. యు. స్పందన, డా.పి. లక్ష్మయ్య అధ్యాపకులకు అభినందనలు తెలియజేశారు. కళాశాల సిబ్బంది టి. లక్ష్మీ నారాయణ, టి. జశ్వంత్ లకు అభినందనలు తెలియజేశారు.

## కెఎల్‌యు సురభి జాతీయ యువజన సాంస్కృతికోత్సవం-2026

**తాడేపల్లి,మార్చి 3,ప్రభాతవార్త :** కెఎల్ డీమ్డ్ యూనివర్సిటీలో సురభి 2026 సాంస్కృతిక ఉత్సవ వేడుకలు ఘనంగా ప్రారంభమయ్యాయి.దేశంలోని వివిధ రాష్ట్రాల నుండి వివిధ కళాశాలల విద్యార్థులు పెద్దఎత్తున పాల్గొని కార్యక్రమాలను విజయవంతం చేశారు.సుమారు 15వేలకు పైగా విద్యార్థులు పాల్గొన్నారని సురభి 2026 కన్వీనర్ పి.సాయి విజయ్ తెలిపారు.ఆటపాటలతో పాటు మాక్ పార్లమెంట్ లాంటి పలు రకాల పోటీలు నిర్వహించి,అత్యంత ప్రతిభ కనబరిచిన వారికి బహుమతులు అందజేస్తామన్నారు.కళలకు పుట్టిల్లు ఆంధ్రప్రదేశ్,అమరావతి అని చాటి చెప్పే విధంగా జరిగే ఈ యువజన సాంస్కృతికోత్సవానికి కెఎల్‌యు వేదిక కావడం విశేషంగా మారిందన్నారు.చిన్న కథ రచన,వక్తృత్వ పోటీ (వ్యాస రచన) వంటి పోటీల్లో విద్యార్థులు పాల్గొని తమ సృజనాత్మకత,భావవ్యక్తీకరణ నైపుణ్యాలతో జ్యూరీ సభ్యులను ఆకట్టుకున్నారు.మొత్తం నాలుగు పోటీల్లో ప్రతి పోటీకి ప్రథమ,ద్వితీయ,తృతీయ బహుమతులను ఎంపిక చేశారు.వివిధ రాష్ట్రాల నుండి పాల్గొన్న విద్యార్థులు ఉత్సాహం,ప్రతిభ,సృజనాత్మకత సురభి 2026 ప్రారంభ వేడుకలు అత్యంత విజయవంతంగా నిలిపాయని ఆయన పేర్కొన్నారు.కార్యక్రమంలో విసి డాక్టర్ జి.పార్థసారధివర్మ,ప్రొఫెసర్ విసి డాక్టర్ ఎవిఎస్ ప్రసాద్,డాక్టర్ ఎన్.వెంకట్‌రామ్,డాక్టర్ కె.రాజశేఖరరావు,రిజిస్ట్రార్ డాక్టర్ కె.సుబ్బారావు,విద్యార్థి సంక్షేమ విభాగం ఇన్‌చార్జ్ డీన్,సురభి 2026 ఛైర్మన్ డాక్టర్ కెఆర్ఎస్ ప్రసాద్,కన్వీనర్ పి.సాయి విజయ్ తదితరులు పాల్గొన్నారు.

## మాదిగలకు ఉన్నత పదవులు ఇవ్వాలి: చిలకా

**ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం, మార్చి3, ప్రభాతవార్త:** ఏఎన్‌యు ఉన్నత పదవులలో మాదిగలకు అవకాశం కల్పించాలని ఎంఎస్ఎఫ్ మాజీ అధ్యక్షుడు చిలకా వెంకయ్య కోరారు. సోమవారం వర్సిటీలోని బాబూ జగ్జీవన్ రాం విగ్రహం వద్ద ఎస్సీ వర్గీకరణ కోసం ప్రాణాలు కోల్పోయిన అమరులకు సంతాప కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా చిలకా వెంకయ్య మాట్లాడుతూ ఎన్నో ఏళ్ళుగా ఎస్సీ వర్గీకరణ కోసం పోరాడుతూ అశువులు బాసిన వారి త్యాగాలు మరువలేమన్నారు. వారి త్యాగఫలమే నేడు ఎస్సీ వర్గీకరణకు దారి తీశాయని పేర్కొన్నారు. వారికి ఘన నివాళులు అర్పిస్తున్నట్లు పేర్కొన్నారు. రాష్ట్రంలో ఎస్సీ వర్గీకరణ అమలు చేస్తున్న ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకు కృతజ్ఞతలు తెలియజేశారు. ఆయన చొరవతో నేడు మాదిగలు సంతోషంగా ఉన్నారని పేర్కొన్నారు. నాగార్జున యూనివర్సిటీలో ప్రధాన పదవులైన వీసి, రెక్టర్, రిజిస్ట్రార్‌లలో ఒకటి మాదిగ సామాజిక వర్గానికి కేటాయించాలని కోరారు. అలాగే బ్రాహ్మణులకు కూడా ఒక పదవి ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ సందర్భంలో కె.నవీన్, చిలకా ప్రవీణ్, కె.భార్గవ్, ఎం.అశోక్ తదితరులు పాల్గొన్నారు.

# అంగన్ వాడీ వర్కర్లను అడ్డుకున్న పోలీసులు

**యడ్లపాడు, మార్చి 3, ప్రభాతవార్త :** అంగన్‌వాడీ సంఘాల చలో విజయవాడ పిలుపునందుకుని మంగళవారం విజయవాడ తరలి వెళుతున్న అంగన్ వాడీ వర్కర్లు, హెల్పర్లను పోలీసులు



అడ్డుకున్నారు. జాతీయ రహదారిపై వివిధ ప్రాంతాల నుండి విజయవాడ తరలి వెళుతున్న వారిని సుమారు 16మందిని గుర్తించి పోలీసులు అదుపులోకి తీసుకొని స్టేషన్‌కు తరలించి అనంతరం కొంత సమయం గడచిన తదుపరి వారిని వదిపెట్టారు. అంగన్ వాడీ వర్కర్లతో ట్రైనీ డిఎస్పీ జయకృష్ణ వారితో మాట్లాడి వారిని శాంతిపజేసారు.

# ఏడుకొండలును పరామర్శించిన ఎమ్మెల్యే యరపతినేని



**గురజాల, మార్చి 3, ప్రభాతవార్త :** వైసీపీ మూకల దాడిల తీవ్ర గాయాలపాలైన గుంటూరులోని సంజీవి ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న మండలంలోని తేలుకుట్ల సీనియర్ టీడీపీ నేత బత్తుల ఏడుకొండలును మంగళవారం గురజాల శాసనసభ్యుడు యరపతినేని శ్రీనివాసరావు పరామర్శించారు. ఏడుకొండలు ఆరోగ్య పరిస్థితిని తెలుసుకొని ధైర్యం చెప్పారు. కుటుంబసభ్యులను పరామర్శించి భరోసానిచ్చారు.

# పల్నాడు జిల్లా వార్త



# ప్రజల సమస్యల పరిష్కారమే ధ్యేయం

## ఎమ్మెల్యే చదలవాడ

**నరసరావుపేట, మార్చి 3, ప్రభాతవార్త :** నరసరావుపేట శాసనసభ్యులు డాక్టర్ చదలవాడ అరవింద బాబు గారు ఈరోజు తన కార్యాలయం నందు నిర్వహించిన ప్రజా దర్బార్‌లో పాల్గొని, నియోజకవర్గ నలుమూలల నుండి వచ్చిన ప్రజల వినతులను స్వీకరించారు. మాజీ మున్సిపల్



చైర్మన్ గుప్తా కార్యక్రమంలో ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద్ బాబు తో పాటు పాల్గొన్నారు. కార్యాలయానికి వచ్చిన ప్రతి ఒక్కరినీ వ్యక్తిగతంగా పలకరించి, వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. పింఛన్లు, రేషన్ కార్డులు, భూ సమస్యలు మరియు మౌలిక వసతులపై వచ్చిన ఫిర్యాదులను పరిశీలించి, సంబంధిత అధికారులతో ఫోన్ ద్వారా మాట్లాడి తక్షణమే పరిష్కరించాలని ఆదేశించారు. అనారోగ్య సమస్యలతో బాధపడుతున్న నిరుపేదలకు మెరుగైన వైద్యం అందేలా చూడాలని ఆరోగ్య శాఖాధికారులకు సూచించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గారు మాట్లాడుతూ "ప్రజల కష్టాలను స్వయంగా తెలుసుకుని వాటిని పరిష్కరించడమే మా కూటమి ప్రభుత్వ లక్ష్యం. నియోజకవర్గ ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటాను. ఏ ఒక్కరూ సమస్యలతో ఇబ్బంది పడకూడదన్నదే నా సంకల్పం" అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద్ బాబు తో పాటు కూటమి నాయకులు, కార్యకర్తలు మరియు పెద్ద సంఖ్యలో ప్రజలు పాల్గొన్నారు.

# త్రికోటేశ్వరస్వామి దేవాలయం మూసివేత



నరసరావుపేట, మార్చి 3 ప్రభాతవార్త : ఈ నెల 3న చంద్రగ్రహణం కారణంగా కోటప్పకొండ లోని శ్రీ త్రికోటేశ్వర స్వామి వారి ఆలయాన్ని మంగళవారం మూసివేశారు. అర్చకులు లక్ష్మీ నారాయణ శర్మ వివరాలు తెలిపారు. చంద్రగ్రహణం మంగళవారం మధ్యాహ్నం నుంచి ప్రారంభమైందన్నారు .దీని కారణంగా ఆలయ ద్వారాలను ఉదయం 6 గంటల నుంచి బుధవారం ఉదయం 8 గంటల వరకు మూసి వేసామని తెలిపారు. గ్రహణం ముగిసిన తర్వాత శుద్ధి కార్యక్రమాలు నిర్వహిస్తామని పేర్కొన్నారు. త్రికోటేశ్వర స్వామి సాధారణ దర్శనాలు పునఃప్రారంభిస్తామని అర్చకులు వెల్లడించారు. భక్తులు ఈ విషయాన్ని గమనించి స్వామి వారి దర్శనంలో ఏర్పడిన తాత్కాలిక విరామం కు ఆలయ అధికారులకు సహకరించాలన్నారు

# సీఎం చంద్రబాబు చిత్రపటానికి పాలాభిషేకం

**రొంపిచర్ల, మార్చి 3 ప్రభాతవార్త :** ప్రపంచ విభిన్న ప్రతిభావంతుల దినోత్సవం సందర్భంగా మంగళవారం పల్నాడు జిల్లా తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో విభిన్న ప్రతిభావంతులు ఘనంగా నిర్వహించారు. ఇంద్రధనస్సు పథకం ద్వారా రాష్ట్రంలోని విభిన్న ప్రతిభావంతులకు ఏపీఎస్ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణ సదుపాయం కల్పిస్తూ జారీ చేసిన జీవోను స్వాగతిస్తూ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర గ్రంథాలయ పరిషత్ ఛైర్మన్ గోనుగుంట్ల కోటేశ్వరరావు ఆధ్వర్యంలో కృతజ్ఞతగా రాష్ట్ర సీఎం నారా చంద్రబాబు నాయుడు చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. విభిన్న ప్రతిభావంతుల సంక్షేమానికి ప్రభుత్వం తీసుకుంటున్న నిర్ణయాలు అభినందనీయమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పల్నాడు జిల్లా విభిన్న ప్రతిభావంతుల సంఘం అధ్యక్షులు వేముల బాలరాజు, అధికార ప్రతినిధులు షేక్. అల్లా నబి, సయ్యద్. సుభాని, టీడీపీ విభిన్న ప్రతిభావంతుల రాష్ట్ర కోశాధికారి కొల్లిశెట్టి వెంకటేశ్వరరావు, టీడీపి నరసరావుపేట నియోజకవర్గ అధ్యక్షులు ఏనుగంటి వెంకట కృష్ణారావు, మల్లెల కోటేశ్వరరావు, కానాల గంగయ్య, ఎలమా సాంబశివరావు, రమణయ్య, రామకృష్ణ, వేణు గోపాలచారి తదితరులు పాల్గొన్నారు.

# మై టిడిపి యాప్ పై పల్నాడు జిల్లా నేతల సమీక్ష

**నరసరావుపేట,మార్చి 3, ప్రభాతవార్త :** పల్నాడు జిల్లా తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో మంగళవారం తెలుగు యువత మరియు ఐటీడీపీ ప్రెసిడెంట్లతో కీలక సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో పల్నాడు జిల్లా పార్టీ అధ్యక్షులు షేక్ జానీ సైదా, నరసరావుపేట శాసనసభ్యులు



డాక్టర్ చదలవాడ అరవింద బాబు గారు పాల్గొన్నారు., ఖిమై టిడిపిఖి (మై టీడీపీ ) యాప్ వినియోగంపై శ్రేణులకు దిశానిర్దేశం చేశారు. ఈ సందర్భంగా నేతలు మాట్లాడుతూ ఆధునిక రాజకీయాల్లో సాంకేతికత కీలకమని, పార్టీ కేడర్‌ను క్షేత్రస్థాయి నుంచి అనుసంధానించడానికి ఈ యాప్ ఒక వంతెనలా పనిచేస్తుందని పేర్కొన్నారు. ప్రతి కార్యకర్త మరియు నాయకుడు ఖిమై టిడిపిఖి యాప్ లో భాగస్వాములు కావాలని, పార్టీ చేపడుతున్న సేవా కార్యక్రమాలను మరియు ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలను డిజిటల్ మాధ్య మాల ద్వారా ప్రజల్లోకి బలంగా తీసుకెళ్లాలని పిలుపునిచ్చారు. ముఖ్యంగా తెలుగు యువత మరియు ఐ టీడీపీ విభాగాలు సమన్వయంతో పనిచేస్తూ, సోషల్ మీడియా వేదికగా పార్టీ గళాన్ని వినిపించాలని సూచించారు. గ్రామ స్థాయి నుండి పార్టీ బలోపేతానికి, కార్యకర్తల సంక్షేమానికి ఈ యాప్ ఎంతో దోహదపడుతుందని వారు స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో పల్నాడు జిల్లా ఐటీడీపీ ప్రతినిధులు, తెలుగు యువత నాయకులు మరియు పార్టీ ముఖ్య కార్యకర్తలు పాల్గొన్నారు.

# పురాతన కుంటలను పరిరక్షించుకోవాలి

## ప్రభుత్వ సలహాదారు అంకారావు

**కారంపూడి, మార్చి 3, ప్రభాతవార్త:** అతి పురాతన కుంటలను పరిరక్షించి అభివృద్ధి చేస్తే కొన్ని లక్షల వన్య ప్రాణులను, కోట్ల వృక్షాలను మనం కాపాడిన వారమవుతామని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ సలహాదారు కె.అంకారావు అన్నారు. కారంపూడికి చెందిన అంకారావు మీడియాతో మాట్లాడుతూ కొన్ని వందల సంవత్సరాలుగా నల్లమల అడవిలో ఎన్నో లక్షల మూగ ప్రాణులు, ప్రాణకోటి దాహం తీరుస్తూ, ఎన్నో వృక్షాలకు జలజీవం పోస్తున్న కుంటలను పరిరక్షించి అభివృద్ధి చేస్తే పర్యావరణ పరిస్థితులు మెరుగుపడతాయన్నారు. నల్లమల అడవి పల్నాడు జిలాన్ల పిడుగురాళ్ల మండలం గుత్తికొండ మొదలుకొని కారంపూడి మంత్రాలమ్మ కనుమలు మీదుగా ఆరు జిల్లాలు పల్నాడు, ప్రకాశం, కడప, కర్నూలు, మహబూబ్‌నగర్, నల్గొండ జిల్లాలలో



విస్తరించి ఉంది. ఈ మొత్తం అడవిలో ఎన్నో పేర్లతో ఉప అడవులు ఉన్నాయి. ఈ డవుల్లో అతిపురాతన సహజసిద్ధంగా ఏర్పడిన కుంటలు ఉన్నాయి. ఈ కుంటలు కొన్ని కనుమరుగైన స్థితిలో ఉన్నాయి. వాటిని పునరుద్ధరించి అందుబాటులోకి తెస్తే వన్యప్రాణులకు దాహార్తిని తీర్చడంతోపాటు పర్యావరణ సమతుల్యతను కాపాడిన వారమవుతామన్నారు. ఈ వేసవిలో ప్రభుత్వం తగిన చర్యలు చేపట్టి కుంటల పరిరక్షణ చేపట్టాలని ఆయన కోరారు.

# సాంకేతికతతోనే వ్యవసాయం లాభసాటి : ఎమ్మెల్యే జూలకంటి

**వెల్దుర్తి, మార్చి 3, ప్రభాతవార్త:** సాంప్రదాయ పద్ధతులకు సాంకేతిక యాంత్రీకరణను జోడించినప్పుడే వ్యవసాయం లాభసాటిగా మారుతుందని మాచర్ల ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి పేర్కొన్నారు. మంగళవారం వెల్దుర్తిలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో నియోజక వర్గస్థాయి వ్యవసాయ అధికారులతో ఆయన సమీక్ష సమావేశం నిర్వహించారు.



ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ అధికారులు క్షేత్రస్థాయిలో రైతులకు నిరంతరం అందుబాటులో ఉండాలని సూచించారు. ముఖ్యంగా ప్రభుత్వం అందించే సబ్సిడీ పరికరాలు, బ్యాటరీ పవర్ స్ప్రేయర్లు, టార్పాలిన్ పట్టలు వంటి పథకాల సమాచారాన్ని ఎప్పటికప్పుడు రైతులకు చేరవేయాలన్నారు. రసాయనిక ఎరువుల వాడకం తగ్గించి, ప్రకృతి వ్యవసాయం వైపు రైతులను మళ్లించేలా అవగాహన కల్పించాలన్నారు. భూసారాన్ని కాపాడుకునేందుకు పంట మార్పిడి విధానంపై రైతులకు స్పష్టమైన అవగాహన కల్పించాలన్నారు. ప్రభుత్వం అందించే వ్యవసాయ పనిముట్లను అర్హులైన రైతులకు అందేలా చూడాలని స్పష్టం చేశారు. ఈ సవేశంలో వ్యవసాయ శాఖ ఏడీ జగదీశ్వరరెడ్డి, మాచర్ల ఏవో పాపకుమారి, రెంటచింతల ఏఓ లక్ష్మారెడ్డి, వెల్దుర్తి ఏఓ బాలాజీ గంగాధర్, ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

# డా.లక్ష్మయ్య ఐఏఎస్ అకాడమీ ఆధ్వర్యంలో ఉచిత సివిల్ శిక్షణ

**వినుకొండ,మార్చి3,ప్రభాతవార్త:** పేద,వెనుకబడిన వర్గాలకు చెందిన యువతను సివిల్ సర్వెంట్లుగా తీర్చిదిద్దడమే లక్ష్యంగా వెంకటపతి విద్యా దీవెన కార్యక్రమం ద్వారా ఉచిత శిక్షణ అందిస్తున్నట్లు ఆంధ్రప్రదేశ్ స్టేట్ వెటర్నరీ కౌన్సిల్ చైర్మన్,డాక్టర్ లక్ష్మయ్య గ్రూప్ ఆఫ్ ఇన్సిట్యూషన్స్ చైర్మన్ డా. పి.వి. లక్ష్మయ్య తెలిపారు. మంగళవారం వినుకొండ ప్రెస్ క్లబ్‌లో నిర్వహించిన



విలేకరుల సమావేశంలో పారా అసోసియేషన్ ఫర్ రూరల్ డెవలప్‌మెంట్ (పార్డ్) ప్రతినిధులు భాగవతుల రవికుమార్,చెన్ను రమేష్,ముసిరిక వెంకటరెడ్డిలతో కలిసి ఆయన వివరాలను వెల్లడించారు. డా.లక్ష్మయ్య ఐఏఎస్ అకాడమీ,సీవీఆర్ అకాడమీ,పార్డ్,ఎన్జీవోల సంయుక్త ఆధ్వర్యంలో ఈ శిక్షణ నిర్వహించడం జరుగుతుందన్నారు. శిక్షణ కాలం మూడు సంవత్సరాల పాటు పూర్తి ఉచితంగా బోర్డింగ్,లాడ్జింగ్ (వసతి), కోచింగ్‌తో పాటు మెటీరియల్ కూడా అందించబడుతుందని పేర్కొన్నారు. మొత్తం సీట్లు 200 (100 మంది బాలురు,100 మంది బాలికలు) ముఖ్యమైన తేదీలు వేదికలు వివరాలు బాలికలు (విజయవాడ కేంద్రం) బాలురు (వినుకొండ కేంద్రం) దరఖాస్తుకు చివరి తేదీ మార్చి 10,మార్చి 31,ప్రవేశ పరీక్ష తేదీ మార్చి



15,ఏప్రిల్ 5,తరగతుల ప్రారంభం మార్చి 23,ఏప్రిల్ 22, శిక్షణా కేంద్రం సిబిఆర్ ఎడ్యుకేషన్ సిటీ కేతనకొండ,పిపిఆర్ ఎడ్యుకేషన్ సిటీ, వినుకొండ ప్రత్యేకత విద్యార్థులు తమకు నచ్చిన ఆప్షనల్ సబ్జెక్టును ఎంచుకోవచ్చు ముఖ్యంగా ఆంత్రపాలజీ సబ్జెక్టులో డా.లక్ష్మయ్య స్వయంగా ప్రత్యేక మార్గదర్శకత్వం వహిస్తారు.రిజిస్ట్రేషన్ విధానం ఆసక్తి గల అభ్యర్థులు తమ వివరాలను నమోదు చేసుకోవడానికి 7842054669 నంబర్‌కు మెసేజ్ చేయడం లేదా నేరుగా సంప్రదించాలి. ఈ సందర్భంగా సామాజిక బాధ్యతతో ముందుకు వచ్చిన సిబిఆర్ ప్రసాద్,లక్ష్మయ్య స్టడీ సర్కిల్ బృందాన్ని ప్రతినిధులు అభినందించారు. ఆర్థిక స్థోమత లేక కార్పొరేట్ కోచింగ్ సెంటర్లకు వెళ్లలేని ప్రతిభావంతులైన విద్యార్థులు ఈ సువర్ణావకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని వారు కోరారు.

# అంబేద్కర్ ఆశయ సాధన మండల అధ్యక్షురాలిగా ఉషారాణి

రొంపిచర్ల,మార్చి 3 ప్రభాతవార్త :: అంబేద్కర్ ఆశయ సాధన సమితి మండల మహిళ అధ్యక్షురాలుగా అంబటి ఉషారాణి నియమితుయ్యారు. వివరాలను మంగళవారం అంబేద్కర్ ఆశయ సాధన సమితి వ్యవస్థాపక అధ్యక్షులు కాల్వ రవి తెలియజేశారు. నరసరావుపేట మండలానికి అంబేద్కర్ ఆశయ సాధన సమితి మహిళా అధ్యక్షురాలిగా ఉషారాణి నియామకం జరిగిందన్నా రు. అంబేద్కర్ చిత్రపటాన్ని భారత కరెన్సీ నోట్లు పై ముద్రించాలని ఏకైక లక్ష్యంతో గత 16 సంవత్సరాల నుండి పోరాటం చేస్తున్నామన్నారు. మరో ఉద్యమానికి



నాంది పలుకుతూ నూతన కమిటీలను నియమిస్తున్నట్లు కాల్వ రవి తెలిపారు. దాంట్లో భాగంగా నే అంబటి ఉష రాణికి బాధ్యతలు అప్పగించామన్నారు. రాష్ట్ర స్థాయి నుంచి గ్రామ స్థాయి వరకు అన్ని కమిటీలను త్వరలో ప్రకటిస్తామని కాల్వ రవి తెలిపారు. ఈ ఉద్యమంలో అంబేద్కర్ గారి నిజమైన అభిమానులు వారసులు పాల్గొనవచ్చు అని కాల్వ రవి తెలిపారు.

# నేడు మున్సిపల్ కౌన్సిల్ సమావేశం

**మాచర్ల, మార్చి 3, ప్రభాతవార్త:** మాచర్ల పురపాలక సంఘ కౌన్సిల్ సాధారణ సమావేశం బుధవారం ఉదయం 11 గంటలకు నిర్వహించనున్నట్లు కమిషనర్ వేణుబాబు తెలిపారు. ఛైర్మన్ మదార్‌సాహెబ్ అధ్యక్షతన జరిగే ఈ సమావేశానికి ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి హాజరవుతారని పేర్కొన్నారు. కౌన్సిల్ సభ్యులు, మీడియా ప్రతినిధులు సమావేశానికి హాజరు కావాలని కమిషనర్ కోరారు.

# డా॥ సాంబేలు శాంతిబాయికి ఘనసత్కారం

**మాచర్ల, మార్చి 3 ప్రభాతవార్త:** మహిళా దినోత్సవ వారోత్సవాల సందర్భంగా విజయవాడ బాలోత్సవ భవన్‌లో విశ్వసాహితా కళావేదిక ఛైర్మన్ కొల్లి రమావతి ఆధ్వర్యంలో 32 శాఖల నుంచి విశిష్ట సేవలందిస్తున్న మహిళా మూర్తులను ఎంపిక చేసి ఘనంగా సత్కరించారు. మాచర్లకు చెందిన డాక్టర్ సాంబేలు శాంతిబాయి ఆత్మీయ అతిథిగా ఆహ్వానం అందుకున్నారు. మూడుసార్లు గిన్నిస్ వరల్డ్ రికార్డు అందుకున్న గజల్ శ్రీనివాస్, ఆంధ్రప్రదేశ్ నాటకరంగ సంస్థ ఛైర్మన్ గుమ్మడి గోపాలకృష్ణ, ఐఏఎస్



ఇంతియాజ్, విజయవాడ మేయర్ భాగ్యలక్ష్మి, కవులు పూర్ణచంద్, నారాయణరావు, రంగశెట్టి రమేష్ తదితరుల చేతుల మీదుగా ఆమెను సత్కరించారు. శాంతిబాయి వరల్డ్ వెల్ బీయింగ్ ఫౌండేషన్ ద్వారా విద్య, సాహిత్య, పర్యావరణ, సేవ, కళారంగాల్లో చేసిన కృషికి ఈ సత్కారం అందుకున్నారు.

# డాక్టరేట్ అందుకున్న ఏఎమ్‌రెడ్డి కళాశాల అధ్యాపకురాలు ఉమామహేశ్వరి

**నరసరావుపేట టౌన్ మార్చి 3 ప్రభాతవార్త :** :పెట్లూరివారిపలెం గ్రామంలోని ఏఎం.రెడ్డి స్మారక ఫార్మసీ కళాశాల అధ్యాపకురాలు కే. ఉమామహేశ్వరికి డాక్టరేట్ పొందారు. డాక్టర్ రమేష్ బాబు బోడ్ల మరియు ప్రొఫెసర్ షరథ వాక్డే సమక్షంలో మైక్రోబియల్ బయో ట్రాన్స్ఫర్మేషన్ ఆఫ్ టెట్రాసైక్లిన్ ఇన్ ది ప్రెసెంట్ స్టాఫ్ వేరియస్ బ్యాక్టీరియా, ఫంగై అండ్ ఇన్ మొబలైసేడ్ మైక్రోబ్స్ అండ్ క్యారెక్టరైజేషన్ ఆఫ్ ట్రాన్స్ఫార్మర్ ప్రొడక్ట్స్ అనే అంశంపై చేసిన పరిశోధనలకు ఢిల్లీ ఇనిస్టిట్యూట్ ఆఫ్ ఫార్మసిటికల్ సైన్సెస్ అండ్ రీసెర్చ్ యూనివర్సిటీ తరుపున ఉమామహేశ్వరికి పీహెచ్డీ అందుకున్నట్లు కళాశాల కార్యదర్శి డాక్టర్ అట్లూరి శాంతి శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. పరిశోధనల పట్ల ఎంతో పట్టుదలతో మరియు అకుంఠత దీక్షతో ఎంతో ప్రతిష్టాత్మకమైన విశ్వవిద్యాలయం నుండి పిహెచ్డి సాధించడం



ఎంతో గర్వకారణం అన్నారు. ఈ సందర్భంగా ఉమామహేశ్వరని శాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ రీసెర్చ్ ప్రయాణంలో తనకు పూర్తి సహాయ సహకారాలు అందించిన కళాశాల యాజమాన్యానికి, తోటి అధ్యాపక బృందానికి, కుటుంబ సభ్యులకు ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ పి భార్గవ్ భూషణ్ రావు, అకాడమిక్ డీన్ డాక్టర్ ఏ. పావని విభాగాధిపతులు, అధ్యాపక అధ్యాపకేతర సిబ్బంది పాల్గొన్నారు.

# పోషణ అభియాన్ స్టాప్ జిల్లా కోఆర్డినేటర్ పోస్టుకు దరఖాస్తుల ఆహ్వానం

**నరసరావుపేట టౌన్, మార్చి 3, ప్రభాతవార్త ::** జిల్లా మహిళా మరియు శిశు సంక్షేమ సాధికారత కార్యాలయం పరిధిలోని పోషణ అభియాన్ స్టాప్ జిల్లా కోఆర్డినేటర్ (1)పోస్టుకు దరఖాస్తులుఆహ్వానిస్తున్నట్లు ఆ శాఖ పీ.డి ఉమాదేవి తెలిపారు. సోమవారం మాట్లాడుతూ నిబంధనల మేరకు కాంట్రాక్టు పద్ధతిలో ఖాళీగా ఉన్న జిల్లా కోఆర్డినేటర్ పోస్టును భర్తీ చేస్తామన్నారు. ఆసక్తి, అర్హత గల అభ్యర్థులు డిస్టిక్ వెబ్సైట్( హెచ్ టి టి పిపి పల్నాడు. ఏపీ. జిఓవి. ఇన్ )నుండి దరఖాస్తులు డౌన్లోడ్ చేసుకోవాలన్నారు. టర్మ్ ఆఫ్ రిఫరెన్స్ ప్రకారం పూర్తి చేసి అన్ని ధ్రువపత్రాల నకళ్ళు జత చేసి ఈనెల 12వ తేదీ లోపు శిశు సంక్షేమ మరియు సాధికారత అధికారి కార్యాలయంలో అందజేయాలని పిడి ఉమాదేవి సూచించారు.

# మెప్మా స్కామ్ ఏ-5 ముద్దాయి అరెస్టు

**నరసరావుపేట క్రైమ్, మార్చి 3 ప్రభాతవార్త :** పల్నాడు జిల్లా మెప్మా కార్యాలయంలోని కొందరు అధికారులు నకిలీ డ్వాక్రా గ్రూపులను సృష్టించి కోట్ల రూపాయల కుంభకోణానికి పాల్పడినట్లు పల్నాడు జిల్లా అర్బన్ సమాఖ్య అధ్యక్షురాలు అఖిల గత నెల 18న ఫిర్యాదు చేశారన్నారు. మెప్మా అధికారులుఅర్హత లేని డ్వాక్రా సంఘాలకు రూ. 9 కోట్ల రూపాయల మేర రుణాలు మంజూరు చేయడంలో ప్రధాన భూమిక పోషించారని ఫిర్యాదు చేశారన్నారు. వారిలో ఐదుగురిపై ఎఫ్ఐఆర్ నమోదు చేశామని తెలిపారు. విచారణలో భాగంగా రెండు రోజుల క్రితం కేసులో ఏ5 ముద్దాయి గుడికందుల భూదేవిని కర్నూలులో అరెస్ట్ చేసి సోమవారం కోర్టులో హాజరుపరచగా ఆమెను ఈనెల 13 వరకు కోర్టు రిమాండ్ విధించినట్లు తెలిపారు. కుంభకోణంలో మిగిలిన ముద్దాయిలను కూడా విచారణ చేపట్టి త్వరలోనే అరెస్ట్ చేస్తామని పేర్కొన్నారు.



# పబ్లిక్ ప్రాసిక్యూటర్స్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శిగా పి. పి జీవీఎస్ ప్రసాద్



**నరసరావుపేట,మార్చి 3 ప్రభాతవార్త :**ఏలూరులోని ఆంధ్రప్రదేశ్ టెన్యూర్ పబ్లిక్ ప్రాసిక్యూటర్స్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడిగా గుంటూరు జిల్లా కోర్టు పిపి చుక్కపల్లి రమేష్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. స్థానిక కోర్టు ప్రాంగణంలోని బార్ అసోసియేషన్ హాలులో ఆదివారం ఏపీ టెన్యూర్ పబ్లిక్ ప్రాసిక్యూటర్స్ సమావేశం నిర్వహించారు. సుమారు 95 మంది ఈ సమావేశంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అసోసియేషన్ ప్రధాన కార్యదర్శిగా పల్నాడు జిల్లా అడిషనల్ పిపి జివిఎస్ ప్రసాద్. గౌరవ అధ్యక్షుడిగా తాడేపల్లిగూడెం 9వ అదనపు జిల్లా అడిషనల్ పిపి కుసులూరి శివరామకృష్ణ. కోశాధికారిగా ఏలూరు ఫ్యామిలీ కోర్టు 7వ అడిషనల్ పిపి రాజశేఖర్. ఆర్గనైజింగ్ ఏలూరు జిల్లా కోర్టు పిపి అంబుల వెంకటనారాయణ. మహిళా రిప్రెజెంటిటివ్ విజయవాడ 13వ అదనపు పిపి సిహెచ్ గీత పూర్ణిమాలతో పాటు పలువురు కమిటీ సభ్యులను ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు నిర్వాహకులు తెలియజేశారు.

# మంత్రి పెమ్మసానిని కలిసిన వడ్డెర కార్పొరేషన్ డైరెక్టర్

**మాచర్ల, మార్చి 3, ప్రభాతవార్త:** గుంటూరును అభివృద్ధి పథంలో నడిపిస్తున్న టీడీపీ నాయకులు, కేంద్ర మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్‌ను ఆంధ్రప్రదేశ్ వడ్డెర సంక్షేమ కార్పొరేషన్ డైరెక్టర్, మాచర్ల పట్టణ



టీడీపీ అధ్యక్షులు కొమెర దుర్గారావు మంగళవారం కలిశారు. వడ్డెర సంక్షేమానికి కృషి చేయాలని ఆయన కోరారు. కార్యక్రమంలో ఆయన వెంట టీడీపీ నాయకులు, కార్యకర్తలు ఉన్నారు.

# సిఐటియు, సిపిఎం నాయకులు, అంగన్వాడీ కార్యకర్తలు అరెస్టు

**రొంపిచర్ల, మార్చి 3, ప్రభాతవార్త :** సమ్మె కాలపు ఒప్పందాలను అమలు చేయాలంటూ మంగళవారం మండల కేంద్రమైన రొంపిచర్లలో శాంతియుతంగా ఆందోళన చేస్తున్న అంగన్వాడీ కార్యకర్తలను పోలీసులు అరెస్ట్ చేశారు.అదే విధంగా వీరికి సంఘీభావం తెలుపుతూ ఆందోళనలో పాల్గొన్న సిపియం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఏపూరి గోపాలరావు,డి.శివకుమారి,సిలార్ మసూద్,సిఐటియు మండల కన్వీనర్ సరికొండ వెంకటేశ్వరరాజు లను అరెస్ట్ చేసి పోలీస్ స్టేషన్ కు తరలించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ఎన్నికలకు ముందు అంగన్వాడీ కార్యకర్తలకు సమ్మె కాలపు ఒప్పందాలను అమలు చేస్తామని హామీ ఇచ్చిందని అన్నారు.కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి రెండు సంవత్సరాల కావస్తున్నా ఇప్పటికీ తమకు ఇచ్చిన సమ్మె కాలపు ఒప్పందాలను అమలు చేయలేదని అన్నారు.శాంతియుతంగా ఆందోళన చేస్తున్న తమను అరెస్ట్ చేయడం దారుణమని అన్నారు.తమ హక్కులను సాధించేంత వరకు ఉద్యమిస్తామని అన్నారు.అనంతరం వారిని వ్యక్తిగత పూచీకత్తు పై విడుదల చేశారు.ఈ కార్యక్రమంలో నరసరావుపేట ప్రాజెక్ట్ కార్యదర్శి నిర్మల, అంగన్వాడీ యూనియన్ నాయకులు మాధవి,సాయికుమారి,శోభ,లుదియా, లక్ష్మీ,ఆదిలక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.

## వైభవంగా బేతపూడమ్మ అమ్మవారి తిరునాళ్ళ



**రేపల్లె, మార్చి 3, ప్రభాతవార్త:** మండలంలోని బేతపూడి పంచాయతీలో మహిమాన్వితమైన శ్రీ బేతపూడమ్మ అమ్మవారి తిరునాళ్ళ మహోత్సవం అత్యంత వైభవోపేతంగా జరిగింది. అమ్మవారికి సుప్రభాత సేవ,అభిషేక మహోత్సవాలు నిర్వహించారు.అమ్మవారికి పట్టు వస్త్రాలు,పుష్పాలంకరణతో శాస్త్రోక్తంగా పూజలు జరిపారు.అమ్మవారికి భక్తులు సారెను సమర్పించి భక్తిని చాటుకున్నారు. బేతపూడమ్మ తల్లికి గాజులు,పసుపు, కుంకుమ,పండ్లు, చీరలు,నైవేద్యం సమర్పించి భక్తులు మొక్కుబడులు తీర్చుకున్నారు. ప్రభల ఊరేగింపు భక్తులను విశేషంగా ఆకట్టుకుంది.మహాదేవి అంశలే గ్రామ దేవతలని విశ్వసించే భక్తులు అనాదిగా ఆరాధించడం విశేషం.మహిమలు చూపడంతో భక్తులు విశేషంగా గ్రామ దేవతలను పూజిస్తు న్నారు.ఈ తిరునాళ్ళలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# బాపట్ల జిల్లా వార్త



## ప్రజాసమస్యల పరిష్కార వేదికకు 5అర్జీలు

**రేపల్లె, మార్చి 3, ప్రభాతవార్త:** పట్టణంలోని రెవెన్యూ డివిజన్ కార్యాలయంలో ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమాన్ని ఆర్డీవో గ్లోరియా నిర్వహించారు.పరిష్కారం కోసం 5 అర్జీలు అందాయి.నగరం మండలంలోని అల్లపర్రుకు చెందిన కాగిత బుల్లయ్య తనకు సంబంధం లేనప్పటికీ ఇన్‌కమ్ టాక్స్ చెల్లించాలని చూపుతున్నందున సమస్యను పరిష్కరించాలని అర్జీ అందజేశారు.కొల్లూరు మండలంలోని పోతార్లంకకు చెందిన యార్లగడ్డ హేమచంద్రబాబు తన భూమిని ఆన్‌లైన్‌లో నమోదు చేయించాలని అర్జీ సమర్పించారు.రేపల్లె మండలంలోని బేతపూడికి చెందిన చీకటి బుల్లికోటయ్య సింగుపాలెంలో తనకు చెందిన భూమి ఆన్‌లైన్‌లో నమోదైనందున పట్టాదారు పాసుపుస్తకం మంజూరు చేయించాలని కోరుతూ అర్జీ అందజేశారు.రేపల్లె పురపాలక సంఘానికి చెందిన దామర్ల శ్రీనివాసరావు అరవపల్లి గ్రామంలో ఉన్న తన భూమికి కొలతలు వేయించి హద్దులు నిర్ధారించాలని అర్జీ సమర్పించారు.రేపల్లె పురపాలక సంఘంలోని తన ఇంటి స్థలం ఆక్రమణకు గురైనందున స్థలాన్ని కొలతలు వేయించి హద్దులు చూపించాలని అర్జీ అందజేశారు.సమస్యలను పరిశీలించి పరిష్కరిస్తామని ఆర్డీవో గ్లోరియా స్పష్టం చేశారు.

# రైతు సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

## ఎమ్మెల్యే వేగేశన



**బాపట్ల. మార్చి 3, ప్రభాతవార్త:** భూ రికార్డుల ప్రక్షాళనలో భాగంగా రీసర్వే ప్రక్రియను పూర్తి చేసి, రైతులకు పూర్తిస్థాయి భూ హక్కులు కల్పించడమే ప్రభుత్వ లక్ష్యమని బాపట్ల శాసనసభ్యులు వేగేశన నరేంద్ర వర్మ రాజు అన్నారు .మంగళవారం బాపట్ల మండలం జిళ్ళెళ్ళమూడి గ్రామంలో రీసర్వే అనంతరం సిద్ధం చేసిన, రాజముద్రతో కూడిన నూతన పట్టాదారు పాస్ పుస్తకాలను ఆయన రైతులకు పంపిణీ చేశారు.

**రైతులకు భరోసా.. వివాదాలకు చరమగీతం**

ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో ఎమ్మెల్యే నరేంద్ర వర్మ రాజు మాట్లాడుతూ గతంలో భూ రికార్డుల విషయంలో రైతులు ఎదుర్కొన్న అవస్థలను దృష్టిలో ఉంచుకుని, ప్రస్తుత ప్రభుత్వం అత్యాధునిక సాంకేతికతతో రీ సర్వేను ప్రతిష్టాత్మకంగా పూర్తి చేసింద న్నారు. రాజముద్రతో కూడిన ఈ పాస్ పుస్తకాలు అత్యంత ప్రామాణికమైనవనీ అన్నారు, రైతులకు పూర్తి భద్రతను ఇస్తాయని తెలిపారు. ఈ నూతన పుస్తకాల ద్వారా బ్యాంకు రుణాలు, ప్రభుత్వ పథకాలు పొందడం సులభతరమవు తుందన్నారు. సరిహద్దు వివాదాలకు తావులేకుండా సర్వే నిర్వహించామని, రైతులు కోర్టుల చుట్టూ తిరిగే పరిస్థితి ఉండకూడదన్నదే తమ సంకల్పమన్నారు. చిన్న చిన్న సమస్యలు ఉన్నా క్షేత్రస్థాయిలోనే పరిష్కరించాలని రెవెన్యూ యంత్రాంగాన్ని ఆదేశించామన్నారు. రెవెన్యూ అధికారులు నిరంతరం రైతులకు అందుబాటులో ఉండాలని ఆయన తెలిపారు.

**హర్షం వ్యక్తం చేసిన రైతాంగం**

దశాబ్దాలుగా తమ భూముల విషయంలో ఉన్న అనిశ్చితికి తెరపడిందని జిళ్ళెళ్ళమూడి గ్రామ రైతులు ఆనందం వ్యక్తం చేశారు. నేరుగా ఎమ్మెల్యే గ్రామానికి వచ్చి పాస్ పుస్తకాలు అందజేయడంపై కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఆర్డీఓ గ్లోరియా, తహసీల్దార్ సలీమా, నియోజకవర్గ పరిశీలకులు బొంతు శివసాంబిరెడ్డి, జనసేన నాయకులు నామన వెంకట శివన్నారాయణ, మండల పార్టీ అధ్యక్షుడు ముక్కామల సాంబశివరావు, గ్రామ అధ్యక్షుడు గండికోట పోతురాజు, ప్రధాన కార్యదర్శి ఖగ్గా నాగరాజు, స్థానిక ప్రజా ప్రతినిధులు, తెలుగుదేశం పార్టీ నేతలు మరియు పెద్ద సంఖ్యలో రైతులు పాల్గొన్నారు.

# కూటమి పాలనలో అంగన్‌వాడీల అరెస్టు అమానుషం

**రేపల్లె,మార్చి 3, ప్రభాతవార్త:** అంగన్‌వాడీల వేతనం పెంచమంటే ప్రభుత్వం అరెస్ట్ చేయడం అమానుషమని బాపట్ల జిల్లా సీఐటీయూ కోశాధికారి సిహెచ్.మణిలాల్ అన్నారు.వైసీపీ ప్రభుత్వం బాటలోనే కూటమి ప్రభుత్వం అరెస్టులు చేయించడం,మాటతప్పడం సిగ్గు చేటంటూ మంగళవారం రేపల్లె బస్టాండ్ వద్ద నల్లరిబ్బన్లతో రాస్తారోకో నిర్వహించారు.ఈ సందర్భంగా మణిలాల్ మాట్లాడుతూ అంగన్‌వాడీలు విజయవాడ ధర్నా చౌక్ వద్ద ధర్నా చేపట్టగా మంగళవారం తెల్లవారుజామున 4 గంటలకు అరెస్ట్ చేసి ఏలూరు..గుంటూరు వైపు బస్సులలో ఎక్కించి భయభ్రాంతులకు గురి చేయడం విచారకరమన్నారు.స్థానిక సంస్థలు ఎన్నికలు ప్రచారం కోసం అంగన్‌వాడీల కుటుంబాల వద్దకు రావలసిన పరిస్థితి ఉంటుందని కూటమి ప్రభుత్వం గుర్తు పెట్టుకోవాలని మణిలాల్ హితవు పలికారు.రేపల్లె సిఐటీయూ కార్యాలయం వద్ద నుండి నల్ల రిబ్బన్లతో ప్రదర్శన నిర్వహించి రేపల్లె బస్టాండు సెంటరు వద్ద రోడ్డుపై బైఠాయించి రాస్తా రోకో నిర్వహించారు.అధిక సంఖ్యలో రేపల్లె నియోజకవర్గ పరిధిలోని అంగన్‌వాడీ వర్కర్లు ..హెల్పర్లు పాల్గొన్నారు.కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ అంగన్‌వాడీ వర్కర్స్. హెల్పర్స్..యూనియన్ రేపల్లె ప్రాజెక్టు అధ్యక్షురాలు కె,రత్నకుమారి,పల్లపట్ల ప్రాజెక్టు అధ్యక్షురాలు వై.మేరీమణి.నాయకులు ఎన్.కృష్ణకుమారి ,జ్యోతి,సంతోష్‌కుమారి.బేబిరాణి తదితరులు పాల్గొన్నారు.



## ఆర్డీవో కార్యాలయం ఎదుట అంగన్‌వాడీల నిరసన

**రేపల్లె,మార్చి 3 ప్రభాతవార్త:** ప్రభుత్వం నిర్వహించిన అంగన్‌వాడీ కార్యకర్తల అరెస్టులను ఖండిస్తూ మంగళవారం ఏఐటీయూసి అనుబంధ అంగన్‌వాడీ వర్కర్స్,హెల్పర్స్ అసోషియేషన్ ఆధ్వర్యంలో రేపల్లెలోని ఆర్‌డివో కార్యాలయం ఎదుట నిరసన తెలిపారు.ప్రభుత్వం అన్యాయంగా అరెస్టులు చేసి కార్మికుల హక్కులను అణగదొక్కుతుందని ఆగ్రహం వ్యక్తం చేసారు.ఈ సందర్భంగా ఎఐటియూసి అంగన్‌వాడీ వర్కర్స్,.హెల్పర్స్ అసోషియేషన్ బాపట్ల జిల్లా సభ్యురాలు సింగం వాణిశ్రీ మాట్లాడుతూ అంగన్‌వాడీ కార్యకర్తలు తమ న్యాయమైన డిమాండ్ల సాధన కోసం శాంతియుతంగా పోరాటం చేస్తున్న సమయంలో అరెస్ట్ చేయటం ప్రజాస్వామ్య విరుద్ధమని విమర్శించారు. అరెస్ట్ అయిన వారిని వెంటనే విడుదల చేయాలని,సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం చర్చలకు రావాలని ఆమె డిమాండ్ చేసారు.పరిష్కరించకపోతే ఉద్యమాన్ని మరింత ఉధృతం చేస్తామని ఆమె హెచ్చరించారు.ఈ నిరసనలో ఎఐటీయూసి రేపల్లె నియోజకవర్గ నాయకులు కోనా శ్రీను,ఎఐటీయూసి బాపట్ల జిల్లా కౌన్సిల్ సభ్యులు టి,బిక్షాలు,పర్విన్‌బేగం,రమాదేవి తదితరులు పాల్గొన్నారు.



## 6న సరస్వతీ పూజా మహోత్సవం

**భట్టిప్రోలు (రేపల్లె) మార్చి 3 ప్రభాతవార్త:** మండలంలోని కోనేటిపురంలో ఈ నెల 6 వ తేదీ సరస్వతీ పూజా మహోత్సవం జరుగుతుందని అమ్మసేన ఆంధ్ర విభాగం ప్రతినిధులు వి.నత్యన్నారాయణమూర్తి,పి.నుధాకర్‌లు మంగళవారం తెలిపారు.జ్ఞాన సముపార్జన మేధా సంపత్తి కోసం విద్యార్థులకు బీజాక్షరాలు రాసే కార్యక్రమంలో శ్రీవైష్ణవి పీఠాధిపతి అమ్మ వైష్ణవి రామకృష్ణ పాల్గొంటారని పేర్కొన్నారు.ఉదయం 9 గంటలకు అమ్మ వైష్ణవి ధామంలో జరిగే కార్యక్రమాన్ని విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని ప్రతినిధులు కోరారు.

# మహిళా సాధికారతలో భాగంగా పోలీసుశాఖ రక్త దానం

**బాపట్ల. మార్చి 3, ప్రభాతవార్త:** అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలను పురస్కరించుకుని జిల్లా పోలీస్ యంత్రాంగం సేవా పథంలో దూసుకుపోతోంది. మహిళా సాధికారత వారోత్సవాల్లో భాగంగా జిల్లా ఎస్పీ బి.ఉమామహేశ్వర్ ఆదేశాల మేరకు మంగళవారం చీరాల పట్టణంలోని సెయింట్ మార్క్స్ కమ్యూనిటీ హాల్‌లో భారీ రక్తదాన శిబిరం, ఉచిత మెడికల్



క్యాంప్‌ను నిర్వహించారు. ఈ సందర్భంగా పోలీసులు కేవలం శాంతిభద్రతల పరిరక్షణకే పరిమితం కాకుండా, సామాజిక బాధ్యతలోనూ తమకు సాటిలేరని నిరూపించుకున్నారు.రక్తదాన ఆవశ్యకతను చాటిచెబుతూ చీరాల డీఎస్పీ ఎండి. మోయిన్ స్వయంగా రక్తదానం చేసి సిబ్బందిలో నూతనోత్సాహాన్ని నింపారు. ఆయనతో పాటు వన్ టౌన్ సీఐ, ఎస్సైలు, పోలీస్ సిబ్బందితో పాటు స్థానిక యువత, ఆటో డ్రైవర్లు పెద్ద ఎత్తున ఈ శిబిరానికి తరలివచ్చారు. మొత్తం 50 మంది స్వచ్ఛందంగా రక్తదానం చేయడం విశేషం. సేకరించిన రక్తాన్ని అత్యవసర సమయాల్లో గర్భిణులు, శస్త్రచికిత్స పొందే మహిళల కోసం వినియోగించనున్నట్లు అధికారులు తెలిపారు.రక్తదాన శిబిరంతో పాటు ఎస్.సి. హాస్టల్ విద్యార్థినులు, మహిళా పోలీస్ సిబ్బంది కోసం ప్రత్యేక మెడికల్ క్యాంప్ నిర్వహించారు. నిపుణులైన వైద్యులు హాజరై వారికి వైద్య పరీక్షలు నిర్వహించి, ఉచితంగా మందులను పంపిణీ చేశారు.రక్తదానం చేసిన డీఎస్పీ మోయిన్ మరియు సిబ్బందిని జిల్లా ఎస్పీ అభినందించారు. మన దేశంలో రక్త నిల్వల కొరత ఉందని, ప్రతి ఒక్కరూ సామాజిక బాధ్యతగా రక్తదానం చేసి మరొకరి ప్రాణాన్ని కాపాడాలని ఆయన పిలుపునిచ్చారు. ముఖ్యంగా కాన్పుల సమయంలో మహిళలకు రక్తం ఎంతో ప్రాణాధారమని గుర్తుచేశారు.ఈ కార్యక్రమంలో చీరాల వన్ టౌన్ సీఐ ఎస్.సుబ్బారావు, ఎస్సైలు రాజ్యలక్ష్మి, వెంకటేశ్వరరెడ్డి, ట్రాఫిక్ ఎస్సై పవన్ కుమార్, శక్తి టీమ్ సభ్యుడు సుబ్బారావు, వైద్య బృందం మరియు ఇతర పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## ఆనందోత్సాహాలతో హోలీ

**నిజాంపట్నం, మార్చి 3, ప్రభాతవార్త ః** హోలీ పండుగను మండలంలోని ప్రజలు ముఖ్యంగా యువత, విద్యార్థులు, చిన్నారులు మంగళవారం ఆనందోత్సాహలతో జరుపుకున్నారు. ఒకరిపై మరొకరు రంగుల జల్లుకుంటూ ఆనందంగా హోలీ పండుగ జరుపుకున్నారు. ఒకరికొకరు శుభాకాంక్షలు తెలియజేసుకునా న్నరు. మండలంలోని నిజాంపట్నం, కూచినపూడి, అడవులదీవి తదితర గ్రామాలలోని యువత కేరింతలతో హోలీ జరుపుకున్నారు. చిన్నారులు, విద్యార్థులు రంగునీటితో నింపిన బాటిళ్ళతో ఒకరిపై ఒకరు చల్లుకుంటూ వీధుల వెంట తిరుగుతూ సహ విద్యార్థులను రంగులతో ముంచెత్తారు. పురవీధులు రంగు నీటితో తడిసిపోయాయి.

# పేదవానికి సంజీవని ముఖ్యమంత్రి సహాయ నిధి

**-27 మంది లబ్ధిదారులకు రూ. 15.69 లక్షల చెక్కుల పంపిణీ**

**-బాధితులకు భరోసా కల్పించిన ఎమ్మెల్యే వేగేశన నరేంద్ర వర్మ రాజు**

**బాపట్ల,మార్చి3, ప్రభాతవార్త:** ఆపదలో ఉన్న పేదలకు ముఖ్యమంత్రి సహాయ నిధిఒక వరమని, బాధితులకు మెరుగైన వైద్యం అందేలా ప్రభుత్వం అండగా నిలుస్తుందని బాపట్ల ఎమ్మెల్యే వేగేశన నరేంద్ర వర్మ రాజు తెలిపారు. మంగళవారం బాపట్ల పట్టణంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో నియోజకవర్గంలోని వివిధ మండలాలకు చెందిన 27 మంది లబ్ధిదారులకు మంజూరైన రూ. 15,69,538 విలువ గల చెక్కులను ఆయన స్వయంగా అందజేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే ప్రతి లబ్ధిదారునితో వ్యక్తిగతంగా మాట్లాడి వారి ఆరోగ్య పరిస్థితిని మరియు అందుతున్న వైద్య సేవల గురించి ఆరా తీశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నిరుపేదల ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ వహిస్తున్నారని కొనియాడారు. ఆసుపత్రి ఖర్చుల భారంతో కుంగిపోతున్న కుటుంబాలను ఆదుకోవడమే లక్ష్యంగా ఈ నిధులు మంజూరు చేస్తున్నట్లు తెలిపారు. బాపట్ల నియోజకవర్గంలో ఏ ఒక్క పేదవాడు వైద్యం కోసం ఇబ్బంది పడకూడదన్నదే తన సంకల్పమని ఎమ్మెల్యే స్పష్టం చేశారు. ముఖ్యమంత్రి గారు ప్రజల కష్టాలను ఆలకించి తక్షణమే స్పందిస్తున్నారన్నారు. ఎటువంటి మధ్యవర్తుల ప్రమేయం లేకుండా, పారదర్శకంగా అర్హులైన ప్రతి ఒక్కరికీ న్యాయం జరిగేలా ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందిఅని వివరించారు. నియోజకవర్గ ప్రజలకు ఏ కష్టం వచ్చినా తానూ, ప్రభుత్వం అండగా ఉంటామని ఈ సందర్భంగా ఆయన భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పలువురు నాయకులు, కార్యకర్తలు మరియు




లబ్ధిదారులు పాల్గొన్నారు

## ఎంజిఎన్ఆర్ఇజిఎస్ పథకం ఇక నుంచి విబిజి రాంజీగా మార్పు

**నిజాంపట్నం, మార్చి 3, ప్రభాతవార్తః** పనిలేని సమయంలో పేదలకు ఉపాధి కల్పిస్తున్న ఎంజిఎన్ఆర్ఇజిఎస్ పథకం పేరును విబిజి రాంజీగా మారుస్తూ కేంద్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసిందని ఎంపిడిఓ నాగలక్ష్మీ తెలిపారు. స్థానిక ఎంపిడిఓ కార్యాలయంలో ఆమె మాట్లాడుతూ వికసిత్ భారత్ గ్యారంటీ ఫర్ రోజ్‌గార్ అండ్ అజీవిక మిషన్(విబిజి రాంజీ)గా మార్చారన్నారు. గతంలో 100 రోజుల పని కల్పించాల్సి ఉందని నేడు దానిని 125 రోజులకు పెంచారన్నారు. చేయగలిగిన పనులు ఉండి పని కోరితే పని కల్పించలేకపోతే నిరుద్యోగ భృతి కల్పిస్తారన్నారు. ఇప్పటి వరకు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు 90ః10 భరిస్తే, ఇకనుంచి 60ః40 భరిస్తారన్నారు. గ్రామ పంచాయితీ ప్రణాళికద్వారా అమలు జరుగుతాయని, ఒంటరిమహిళలు, దివ్యాంగులు, 60సంవత్సరాలపైబడినవారు వివిధ కేటగిరీల ప్రజలకు ఈ పథకంలో పని చేసుకునేందుకు చట్టంలో కొత్తగా అవకాశం కల్పించారని తెలియజేశారు. అర్హులైన గ్రామీణప్రాంత ప్రజలు ఈ చట్టాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఏపిఎం జయచంద్రకుమార్, టిఎలు జాఫర్, మురళి తదితరులు పాల్గొన్నారు.



## వాసవీ క్లబ్ మైత్రి కపుల్స్, వాసవీ క్లబ్ వనితల కార్యవర్గం

రేపల్లె, మార్చి 3, ప్రభాతవార్త:పట్టణంలోని శ్రీ వాసవీ ఆర్యవైశ్య కళ్యాణ మండపంలో వాసవీ క్లబ్ మైత్రి కపుల్స్,వాసవీ క్లబ్ వనితల నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు.రేపల్లె పట్టణానికి చెందిన వాసవీ క్లబ్ వనిత అధ్యక్షురాలిగా కె.నాగలీల,కార్యదర్శిగాసి.వెంకట పద్మావతి, కోశాధికారిగా ఎన్.మోహిని శివసాయి,వాసవీ క్లబ్



మైత్రీ కపుల్స్ అధ్యక్షునిగా కె.ఎల్.కోటేశ్వరరావు, శివలీల,కార్యదర్శిగా బి.హరినాథబాబు, లక్ష్మీతాయారు ,కోశాధికారిగా ఎన్.ఆదిశేషు కృష్ణమూర్తి,రాజ్యలక్ష్మిలు ప్రమాణ స్వీకారం చేశారు.ఈ సందర్భంగా మహిళలకు పోటీలు నిర్వహించి విజేతలుగా నిలిచిన వారికి ప్రోత్సాహక బహుమతులు అందజేశారు.ఈ కార్యక్రమంలో వాసవీ క్లబ్స్ ఇంటర్నేషనల్ ఎగ్జిక్యూటివ్ ఉపాధ్యక్షురాలు కె.కళ్యాణి,వాసవీ క్లబ్స్ ఇంటర్నేషనల్ జిల్లా గవర్నర్ ఎన్. నాగ భూషణరావు,క్యాబినెట్ కార్యదర్శి వెంకటేష్,వైస్ గవర్నర్‌లు ఎన్.సత్యప్రసాద్, ఎ.నాగమురళి, డిపిఆర్‌వో వైపిఎస్ సత్యనారాయణ,ఆర్యవైశ్య నాయకులు ఎంబిఎల్ నారాయణమూర్తి, ఎం.పద్మజ,కె.హారిక,బి.కిషోర్,వై.రాజేష్,కె.గౌరీశంకర్,ఎం.సుబ్బారావు,పి.గాయత్రి,జి.పాండురంగ ప్రసాద్,ఎ.శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

## అగ్రిగోల్డ్ బాధితుల సమస్యల పరిష్కారానికి డిమాండ్

రేపల్లె, మార్చి 3, ప్రభాతవార్త:ప్రజాస్వామ్య వ్యవస్థలో పాలకులు మారినా అగ్రిగోల్డ్ బాధితుల సమస్యలు పరిష్కారానికి నోచుకోవడంలేదని అగ్రిగోల్డ్ కస్టమర్స్ ఏజెంట్స్ వెల్ఫేర్ అసోసియేషన్ రేపల్లె ఏరియా కన్వీనర్ గొట్టుముక్కల బాలాజీ ఆందోళన వ్యక్తం చేశారు.రేపల్లె సిపిఐ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ గడచిన 11 సంవత్సరాలుగా అగ్రిగోల్డ్ బాధితులు సమస్యలతో సతమతమవుతున్నారని చెప్పారు.ఈ నెల 4వ తేదీ విజయవాడలోని ధర్నా చౌక్‌లో జరిగే రిలే,నిరాహార దీక్షలలో ఉమ్మడి గుంటూరు జిల్లా అగ్రిగోల్డ్ బాధితులు పాల్గొనాలని పిలుపునిచ్చారు.అగ్రిగోల్డ్ బాధితుల సమస్యలను పరిష్కరించేందుకు ప్రభుత్వం ప్రత్యేక ఫాస్ట్ ట్రాక్ కోర్టును ఏర్పాటు చేయాలని ఆయన డిమాండ్ చేశారు.అగ్రిగోల్డ్ యాజమాన్యం వారి కుటుంబాల పేరిట వారి బినామీల పేరుతో ఉన్న వేల కోట్ల రూపాయల ఆస్తులను తక్షణమే స్వాధీనం చేసుకుని వేలం పాటల ద్వారా అమ్మకాలు నిర్వహించి డిపాజిట్‌దారులకు చెల్లింపులు జరపాలని బాలాజీ కోరారు.ఈ సమావేశంలో అగ్రిగోల్డ్ కస్టమర్స్ ఏజెంట్స్ వెల్ఫేర్ అసోసియేషన్ రేపల్లె ఏరియా నాయకులు చిలకాల శ్రీనివాసరావు, దుర్గాప్రసాద్,షేక్ మొహిద్దీన్,పువ్వాడ శ్రీనివాసరావు,ఆలపాటి సాంబశివరావు,ఎ ం.నాగాంజనేయ కుమార్, నందిపాటి శ్రీనివాసరావు, ఎన్. రామచంద్రుడు. ఆలా నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.




# భక్తులలో భగవంతుని ఆరాధన ప్రశంసనీయం

## వేమూరు ఎమ్మెల్యే ఆనందబాబు

**భట్టి ప్రోలు(రేపల్లె), మార్చి 3, ప్రభాతవార్త:** ప్రజలు భక్తిమార్గంలో ముందుకుసాగుతూ భగవంతుడిని ఆరాధించడం ప్రశంసనీయమని వేమూరు శాసనసభ్యుడు నక్కా ఆనందబాబు అన్నారు.భట్టి ప్రోలులోని శ్రీ భ్రమరాంబ సమేత





మల్లేశ్వర స్వామి దేవాలయాన్ని సందర్శించి పూజా కార్యక్రమాలలో పాల్గొన్నారు.రథోత్సవ కార్యక్రమాన్ని పర్యవేక్షించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఆనందబాబు మాట్లాడుతూ చారిత్రాత్మకమైన శ్రీ భ్రమరాంబ సమేత మల్లేశ్వరస్వామి దేవాలయంలో ఏటా బ్రహ్మోత్సవాలు నిర్వహించడం అభినందనీయ మన్నారు.ప్రత్యేక పూజలు,హోమాలు వైభవోపేతంగా జరిగాయి. అంగరంగ వైభవంగా స్వామివారి కళ్యాణోత్సవం జరిగింది.శ్రీ భ్రమ రాంబ సమేత శ్రీ మల్లేశ్వరస్వామి కళ్యాణోత్స వంలో జొన్నాదుల వెంకట వరప్రసాద్,పద్మజ దంపతులు పాల్గొన్నారు. ఎదురుకోల కార్యక్రమం అలరించింది.రథానికి ముందు అన్నపురాశిని పోసి హోమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి తూనుగుంట్ల సాయిబాబా,తహశీల్దార్ ఎం.శ్రీనివాసరావు, సర్పంచ్ దారా రవికిరణ్మయి,దేవస్థానం ట్రస్టీలు కొడాలి రామశాస్త్రి,కొడాలి శంకరరావు,కొడాలి లక్ష్మీకాంతారావు,దేవాదాయ శాఖ కార్యనిర్వహణాధికారి ఎం.శ్రీనివాసరావు,అర్చక స్వాములు డి.రాజేంద్రప్రసాద్,కెఎస్‌వి నాగరాజేష్, వేమూరు సిఐ పి.వీరాంజనేయులు, భట్టి ప్రోలు ఎస్ఐ ఎం.శివయ్య,భట్టి ప్రోలు,నగరం, చెరుకుపల్లి, వేమూరు,ని జాంపట్నం,అడవులదీవి పోలీస్ స్టేషన్లకు చెందిన 80 మంది పోలీసులు, చౌప్పదారులు బి.వామనేశ్వరరావు,నందం ప్రసాద్,ఆకురాతి వీరాస్వామి,వెంకటేశ్వరరావు, అద్దేపల్లి,భట్టి ప్రోలు పద్మశాలీయ బహుత్తమ సంఘం నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## పారిశుద్ధ్య సమస్య తలెత్తకుండా చూడాలి

**కొల్లిపర, మార్చి 3, ప్రభాతవార్త:** పారిశుధ్య సమస్యలు తలెత్తకుండా చూడాల్సిన బాధ్యత ఉద్యోగులపై ఉందని ఎంపిడివో విజయలక్ష్మి అన్నారు.మండలంలోని దావులూరిపాలెం, పిడపర్రు,కుంచవరం,పిడపర్తివారిపాలెం,సిరిపురం, అత్తోట,చెముడుబాడు,దంతలూరు,చివలూరు తదితర పంచాయతీల కార్యదర్శులకు పారిశుధ్య



వాహనాలను,ప్లాస్టిక్ టబ్‌లను ఎంపిడివో విజయలక్ష్మి,డిప్యూటీ ఎంపిడివో భార్గవ్‌లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా విజయలక్ష్మి మాట్లాడుతూ సక్రమంగా చెత్త వాహనాలను వినియోగించాలని సూచించారు.తడి,పొడి చెత్తను సేకరించి డంపింగ్ యార్డులకు తరలించాలని చెప్పారు.రోడ్డు పక్కన చెత్తాచెదారం వేయరాదన్నారు.ఈ కార్యక్రమంలో డిప్యూటీ ఎంపిడివో దానయ్య,గ్రామ పంచాయతీల కార్యదర్శులు పాల్గొన్నారు.

## క్రాకర్స్ గోడౌన్లలో డిఎస్పీ తనిఖీలు

రేపల్లె, మార్చి 3, ప్రభాతవార్త:టపాసులు,పేలుడు పదార్థాలు వంటి వాటిని ప్రభుత్వ అనుమతి పొందిన గోడౌన్లలోనే ఉంచాలని రేపల్లె డిఎస్పీ ఆవుల శ్రీనివాసరావు చెప్పారు. రేపల్లె,నగరం,చెరుకుపల్లి మండలాల్లోని క్రాకర్స్ గోడౌన్లను తనిఖీ చేసి భద్రతా ఏర్పాట్లను నిశితంగా పరిశీలించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అగ్నిప్రమాదాలు తలెత్తితే చర్యలు తీసుకునేందుకు ఉంచిన పరికరాల పనితీరును తనిఖీ చేసినట్లు చెప్పారు.గోదాముల నిర్వాహకులు అప్రమత్తంగా ఉండాలని డిఎస్పీ శ్రీనివాసరావు ఆదేశించారు.గోడౌన్స్ ప్రాంతంలో విధిగా ఇసుక,నీటితో నింపిన డ్రమ్ములను సిద్ధంగా ఉంచుకోవాలని ఆయన సూచించారు.విద్యుత్ సరఫరా,స్విచ్,మీటరు బోర్డుల తీరు తెన్నులను గమనిస్తుండాలని చెప్పారు.ఖచ్చితంగా పొగతాగరాదు అనే బోర్డులను ఏర్పాటు చేయాలని గోదాముల నిర్వాహకులకు తెలిపారు.నిబంధనలు పాటించకుంటే చర్యలు తీసుకుంటామని ఆయన హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో ఎస్ఐలు,పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.



## ప్రజలలో సంతోషాలను నింపే హోళీ



**రేపల్లె, మార్చి 3, ప్రభాతవార్త:** జాతి,మత,కులాలకతీతంగా జరుపుకునే హోళీ పర్వదినం సంతోషాలను దగ్గర చేస్తుందని రేపల్లె రసాలయ కళాసమితి కార్యదర్శి,విద్యావేత్త కోడె గౌరీశంకర్ చెప్పారు.మంగళవారం హోళీ పండుగను పురస్కరించుకుని స్వర్గీయ కోడె అబ్బారావు,సరోజినిదేవిల జ్ఞాపకార్థం ఆంజనేయ స్వామి దేవాలయం వద్ద నిరుపేదలకు నూతన వస్త్రాలైన పంచెలు,చీరలు,తువాళ్ళతో పాటు అల్పాహారాన్ని అందజేశారు.ఈ సందర్భంగా కోడె గౌరీశంకర్ మాట్లాడుతూ వాతావరణం వసంతాన్ని పులుముకునే అద్భుత సమయంలో వచ్చిన హోళీ పండుగ ప్రాధాన్యతను సంతరించుకుంటున్నదన్నారు.చెడుపై సాధించిన విజయానికి చిహ్నంగా హోళీ పర్వదినం నిలిచిపోయిందని ఆయన చెప్పారు.మోదుగు పూలు,పసుపు,కుంకుమ,చందనంతో కలగలసిన రంగులను చల్లుకోవడం ఆనందంగా ఉంటుందని ఆయన తెలిపారు.ప్రతి ఒక్కరూ ఆనందం ఉంటేనే ఆయుష్షు పెరుగుతుందని చెప్పారు.మానవ సేవే మాధవ సేవ అని దృక్పథంతో నిరుపేదలకు దుస్తులను పంపిణీ చేశామని ఆయన పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో మల్లెల రామచంద్రరావు,పి.శాంతారావు,ఎ.వి.కె.సాంబశివరావు,యక్కంటి రామాంజనేయులు,కె.నటరాజ్,ఎ.శ్రీనివాసరావు,కె.శివశంకరరాజు,శ్రీను,భక్తులు పాల్గొన్నారు.

## ఆనందోత్సాహాలతో హోళీ

**కొల్లిపర,మార్చి 3 ప్రభాతవార్త:** హోళీ పండుగ వేడుకలను మండలంలోని పలు గ్రామాల్లో ఉత్సాహంగా జరుపుకున్నారు.యువతీ,యువకులు రంగులు చల్లుకుంటూ చిన్నారులు.. మహిళలు, వృద్ధులు కేరింతలు కొడుతూ సందడి చేసారు. యువతీ,యువకులు రంగులు చల్లుకుంటూ ఉట్టికొట్టే కార్యక్రమంలో పాల్గొన్నారు. కొల్లిపర మార్వాడీలు,రాజస్థాన్‌కు చెందిన యువతీ, యువకులు డప్పు..విన్యాసాలతో రంగులు చల్లుకుని చిందులు వేస్తూ సందడి చేసారు.సుగాళీకాలనీల్లో హోళీ ఉత్సవాలను అత్యంత వైభవంగా నిర్వహించారు.వారసులు పుట్టిన ప్రతి ఒక్క కుటుంబం తెల్లవారు జామున హోళీ మంటలను వేసి పండుగను జరుపుకున్నారు.

# యుద్ధంతో ఆయుధ సంపద ఆవిరి



### గల్ఫ్ దేశాలపై భారీగా డ్రోన్‌లు ప్రయోగిస్తున్న ఇరాన్

### పలు బాలిస్టిక్ క్షిపణులు రెడీ

### మిస్సైల్స్‌ను భారీగా ప్రయోగిస్తున్న ఇజ్రాయెల్

**టెహ్రాన్, మార్చి 3:** ఇరాన్ సంక్షోభం మొదలయ్యి నేటికి నాలుగవ రోజే. కానీ అనూహ్య రీతిలో ఆయుధ సంపత్తి క్షీణిస్తున్నట్లు తెలుస్తోంది. పెద్దగా ఎవరి మద్దతు లేకుండానే ఇరాన్ తన డ్రోన్లతో విరుచుకుపడుతున్నది. అమెరికాఇజ్రాయెల్ దళాలు సంయుక్తంగా ఇరాన్‌ను దెబ్బతీసే ప్రయత్నం చేసినా ఈ యుద్ధం ఇప్పట్లో ఆగే రీతిలో లేనట్లు కనిపిస్తున్నది. శనివారం జరిగిన దాడికి ప్రతీకారంగా ఇరాన్ తన వద్ద ఉన్న డ్రోన్ సామర్థ్యాన్ని ప్రదర్శించింది. దాదాపు అన్ని గల్ఫ్ దేశాలపై తమ డ్రోన్లను వదలింది. అమెరికా మిత్ర దేశాల వద్ద ఉన్న పాట్రియాట్ మిస్సైళ్లు ఆ డ్రోన్లను ఎదుర్కొనే పనిలో పడ్డాయి. అయితే ఏక ధాటిగా ఆయుధాలు వాడడంవల్ల ఎవరు ముందుగా తమ ఆయుధ సంపత్తిని కోల్పోతారన్న అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. దాని ఆధారంగానే యుద్ధ ఫలితాన్ని అంచనా వేసే అవకాశాలు ఉన్నాయని డిఫెన్స్ నిపుణులు అం టున్నారు. ఇరాన్ తన షాహిద్136 డ్రోన్లను వాడుతున్నది. క్రూయిజ్ క్షిపణుల తరహాలో ఈ డ్రోన్లు టార్గెట్ వద్దకు వెళ్లి ధ్వంసం చేస్తాయి. ఈ డ్రోన్ల వల్లే పశ్చిమాసియా దేశాల్లో కొంత అలజడి నెలకొన్నది. అమెరికా తయారీకి చెందిన పాట్రి యాట్ ఎయిర్ డిఫెన్స్ క్షిపణులు చాలా వరకు ఇరాన్ షాహిద్ డ్రోన్లు, బాలిస్టిక్ క్షిపణులను అడ్డుకోగలిగాయి. సుమారు 90 శాతం వరకు పాట్రియేట్ క్షిపణులు ఇరాన్‌డ్రోన్లను చిత్తుచేసినట్లు యూఏఈ చెప్పింది. అయితే 4 మిలియన్ల డాలర్లు ఖర్చే అయ్యే పాట్రియేట్ మిస్సైల్‌తో దాదాపు 20 వేల డాలర్లకు తయారయ్యే డ్రోన్‌ను కూల్చడం ఓ పెద్ద సమస్యగా మారింది. చాలా తక్కువ ఖర్చుతో తయారైన షాహిద్ డ్రోన్లు పెద్ద పెద్ద యుద్ధాల్లో పెను సవాల్‌గా మారినట్లు డిఫెన్స్ నిపుణులు భావిస్తున్నారు. ప్రస్తుతం పోరాటం సాగుతున్న తీరు గమనిస్తే, అమెరికా.. ఇరాన్ త్వరలోనే తమ ఆయుధ నిల్వల్ని కోల్పోయే అవకాశం ఉన్నది. ప్రస్తుతం ఖతార్ వద్ద ఉన్న పాట్రియాట్ ఇంటర్‌సెప్టార్ క్షిపణుల స్టాక్స్ వేగంగా కరిగిపోతున్నాయి. గత ఏడాది ఇజ్రాయల్‌తో యుద్ధం జరిగిన తర్వాత ఇరాన్ సుమారు రెండు వేల బాలిస్టిక్ క్షిపణులను పోగు చేసుకున్నట్లు భావిస్తున్నారు. ఇక షాహిద్ డ్రోన్లు అంతకు మించిన సంఖ్యలో ఉన్నట్లు తెలుస్తోంది. ఆ డ్రోన్లను రష్యా ఉత్పత్తి చేస్తున్నది. ప్రతి రోజు కొన్ని వందల సంఖ్యలో ఆ డ్రోన్ల ఉత్పత్తి జరుగుతున్నట్లు డిఫెన్స్ నిపుణులు బెకా వేసర్ తెలిపారు. ఫైట్‌లో ఇప్పటి వరకు టెహ్రాన్ సుమారు 1200 ప్రొజెక్టైల్స్‌ను ఫైర్ చేసినట్లు అంచనా వేస్తున్నారు. దీంట్లో ఎక్కువ శాతం షాహిద్ డ్రోన్లు ఉన్నాయి. ఈ ఎత్తుగడ ద్వారా ప్రమాదకరమైన బాలిస్టిక్ క్షిపణులను ఇరాన్ తన అమ్ములపొదిలో దాచుకుంటున్నట్లు అనుమానిస్తున్నారు. అమెరికా దళాలు లాక్‌హీడ్ మార్టిన్ సంస్థకు చెందిన పాట్రియాట్ ఎయిర్ డిఫెన్స్ సిస్టమ్‌ను వాడుతున్నాయి. పీఏసీ3 మిస్సైల్స్‌ను పాట్రియాట్ ఫైర్ చేస్తుంది. ఈ క్షిపణుల ఉత్పత్తిని పెంచే ఆలోచనలో పెంటగాన్ ఉన్నట్లు తెలుస్తోంది. లాక్‌హీడ్ ప్రకారం గత ఏడాది కేవలం 600పీఏసీ3 క్షిపణులను మాత్రమే కొత్తగా నిర్మించారు. లాక్‌హీడ్ కంపెనీకి చెందిన థాడ్ అనే అడ్వాన్స్‌డ్ మిస్సైల్ సిస్టమ్‌ను సౌదీ అరేబియా, యూఈఏ ప్రస్తుతం వాడుతున్నాయి. అయితే ఈ క్షిపణు ఖరీదు కూడా ఎక్కువే. థాడ్‌లో వాడే క్షిపణి ఖర్చు సుమారు 12 మిలియన్ల డాలర్లు ఉంటుంది. ఇక్కడ కూడా తక్కువ ఖర్చుతో కూడిన డ్రోన్‌ను కూల్చేందుకు ఎక్కువ ఖర్చు ఉన్న క్షిపణి వాడాల్సి వస్తున్నది. ఇజ్రాయల్ డిఫెన్స్ కంపెనీ రఫేల్ అడ్వాన్స్‌డ్ డిఫెన్స్ సిస్టమ్ తయారు చేసిన ఐరన్ బీమ్ లేజర్ వ్యవస్థను ఐడీఎఫ్ ఇంకా ఈవార్‌లో వాడలేదు. ఒకవేళ ఇరాన్ దాడులు ఇలాగే కొనసాగితే, అప్పుడు పీఏసీ3 క్షిపణుల స్టాక్ వేగంగా పడిపోయే ప్రమాదం ఉన్నది.ఎవరు ఎన్ని ఆయుధాలు సమకూర్చుకోగలిగితే, వార్ అన్ని రోజులు కొనసాగే అవకాశాలు ఉన్నట్లు నిపుణులు అంచనా వేస్తున్నారు.

## యూట్యూబ్‌లో ప్రధాని మోడీకి 30 మిలియన్ల ఫాలోయర్లు

### మరో రికార్డు సాధించిన భారత్ ప్రధాని




**న్యూఢిల్లీ, మార్చి 3:** ప్రధానమంత్రి నరేంద్ర మోదీ సోషల్ మీడియాలో తన ఆధిపత్యాన్ని మరోసారి నిరూపించుకున్నారు. వీడియో షేరింగ్ ప్లాట్‌ఫామ్ యూట్యూబ్‌లో ఆయన చానెల్ 3 కోట్ల సబ్‌స్క్రైబర్ల మైలురాయిని దాటింది. దీంతో ప్రపంచంలోని ప్రస్తుత, మాజీ దేశాధినేతల్లో యూట్యూబ్‌లో అత్యధిక సబ్‌స్క్రైబర్లు కలిగిన నేతగా ఆయన తన స్థానాన్ని మరింత పదిలం చేసుకున్నారు. ఈ ఘనతతో డిజిటల్ కమ్యూనికేషన్‌లో మోదీకి ఉన్న పట్టు స్పష్టమవుతోంది. ప్రపంచవ్యాప్తంగా ఇతర నేతలతో పోలిస్తే మోదీ భారీ ఆధిక్యంలో ఉన్నారు. ఈ జాబితాలో రెండో స్థానంలో ఉన్న బ్రెజిల్ మాజీ అధ్యక్షుడు జైర్ బోల్సోనారోకు కేవలం 66 లక్షల మంది సబ్‌స్క్రైబర్లు మాత్రమే ఉన్నారు. ఇది మోదీ సబ్‌స్క్రైబర్ల సంఖ్యలో దాదాపు నాలుగో వంతు మాత్రమే. ఇక అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్‌తో పోలిస్తే ప్రధాని మోదీకి ఏకంగా ఏడు రెట్లు ఎక్కువ మంది సబ్‌స్క్రైబర్లు ఉండటం గమనార్హం. దేశీయంగా చూస్తే, కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీ యూట్యూబ్ చానెల్ కన్నా మోదీ చానెల్‌కు సుమారు మూడు రెట్లు ఎక్కువ మంది సబ్‌స్క్రైబర్లు ఉన్నారు. ఆమ్ ఆద్మీ పార్టీ, భారత జాతీయ కాంగ్రెస్ పార్టీల అధికారిక చానెళ్ల కన్నా కూడా మోదీ వ్యక్తిగత చానెల్ సబ్‌స్క్రైబర్లు నాలుగు రెట్లు అధికంగా ఉన్నారు. కొన్ని రోజుల క్రితమే (ఫిబ్రవరి 26న) ప్రధాని మోదీ ఇన్‌స్టాగ్రామ్‌లో 10 కోట్ల (100 మిలియన్ల) ఫాలోవర్ల మార్క్‌ను అధిగమించారు. ఈ ఘనత సాధించిన తొలి ప్రపంచ నేతగా ఆయన రికార్డు సృష్టించారు. 2014లో ఇన్‌స్టాగ్రామ్‌లో చేరిన మోదీ, గత దశాబ్ద కాలంలో ప్రపంచనేతల్లో అత్యంత చురుకైన, విస్తృతమైన ఫాలోయింగ్ ఉన్న ఖాతాను నిర్మించుకున్నారు. ఈ ప్లాట్‌ఫామ్‌లో రెండో స్థానంలో ఉన్న డొనాల్డ్ ట్రంప్‌కు 43.2 మిలియన్ల ఫాలోవర్లు ఉండగా, మోదీకి ఆయన కన్నా రెట్టింపు ఫాలోవర్లు ఉన్నారు. ఇండోనేషియా అధ్యక్షుడు ప్రబోవో సుబియాంటో (15 మిలియన్లు), బ్రెజిల్ అధ్యక్షుడు లూలా (14.4 మిలియన్లు), టర్కీ అధ్యక్షుడు ఎర్డోగాన్ (11.6 మిలియన్లు) తర్వాతి స్థానాల్లో ఉన్నారు. ఇతర సోషల్‌మీడియా వేదికలైన ఎక్స్ (ట్విట్టర్) లో ప్రధానిమోదీకి 10.63కోట్ల మంది, ఫేస్ బుక్‌లో 5.4కోట్లమంది ఫాలోయర్లుఉన్నారు. ఈ గణాంకాలు ప్రపంచవ్యాప్తంగా, ముఖ్యంగా యువతలో ప్రధాని మోదీకి ఉన్న విస్తృతమైన ఆదరణను, బలమైన సంబంధాలను తెలియ జేస్తున్నాయి,

## పాక్‌పై యుద్ధానికి భారత్ సన్నాహాలు!



**ఇస్లామాబాద్, మార్చి 3:** భారత్ తమపై మరో యుద్ధానికి సన్నాహాలు చేస్తోందని పాకిస్థాన్ అధ్యక్షుడు ఆసిఫ్ అలీ జర్దారీ సంచలన ఆరోపణలు చేశారు. సరిహద్దుల్లో భారత సైనిక కదలికలు భారీగా పెరిగాయని, ఈ పరిణామాలు ప్రాంతీయ శాంతికి తీవ్ర విఘాతం కలిగిస్తాయని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. పార్లమెంట్ ఉభయ సభల సంయుక్త సమావేశంలో జర్దారీ ప్రసంగించారు. సింధు నదీ జలాల ఒప్పందం నుంచి భారత్ ఏకపక్షంగా వైదొలగడాన్ని జర్దారీ తీవ్రంగా తప్పుబట్టారు. దీన్ని ఆయన జల ఉగ్రవాదం (హైడ్రో టెర్రరిజం)గా అభివర్ణించారు. భారత్ నీటిని ఒక ఆయుధంగా మార్చి, పాకిస్థాన్ వ్యవసాయ రంగాన్ని దెబ్బతీయాలని చూస్తోంది. ఇది అంతర్జాతీయ చట్టాలను ఉల్లంఘించడమేనని ఆయన ఆరోపించారు. కశ్మీర్ సమస్యకు పరిష్కారం లభించనంత వరకు దక్షిణాసియాలో శాంతి ఒక కలగానే మిగిలిపోతుందని జర్దారీ పునరుద్ఘాటించారు. యుద్ధ క్షేత్రం నుంచి వైదొలగి, చర్చల వేదికపైకి రావాలని భారత్‌కు ఆయన విజ్ఞప్తి చేశారు. ఇదే సమయంలో, అఫ్ఘనిస్థాన్‌లోని తాలిబన్ ప్రభుత్వానికి కూడా జర్దారీ హెచ్చరికలు జారీ చేశారు. పాక్‌పై దాడులకు పాల్పడుతున్న ఉగ్రవాద సంస్థలను అణచివేయాలని, లేకపోతే కఠిన చర్యలు తప్పవని స్పష్టం చేశారు. ఇప్పటికే సరిహద్దుల్లో ఘజబ్ లిల్ హక్ పేరుతో సైనిక ఆపరేషన్ కొనసాగుతున్న విషయాన్ని గుర్తుచేశారు. పాకిస్థాన్ ఆరోపణలను భారత్ మొదటి నుంచీ ఖండిస్తోంది. సీమాంతర ఉగ్రవాదం ఆగే వరకు ఎలాంటి చర్చలకు ఆస్కారం లేదని భారత్ తేల్చిచెప్పింది. గతేడాది పహల్గామ్‌లో జరిగిన ఉగ్రదాడి తర్వాత భారత్ తన వైఖరిని మరింత కఠినతరం చేసింది. ఉగ్రవాదాన్ని అరికట్టే వ్యూహాత్మక ఒత్తిడిలో భాగంగానే సింధు జలాల ఒప్పందంపై భారత్ నిర్ణయం తీసుకుందని విశ్లేషకులు భావిస్తున్నారు.

## భద్రతా మండలి సమావేశానికి అధ్యక్షత వహించిన మెలనియా ట్రంప్



**న్యూయార్కు, మార్చి 3:** అమెరికా ప్రథమ మహిళ మెలానియా ట్రంప్ అరుదైన ఘనత సాధించి చరిత్ర సృష్టించారు. ఐక్యరాజ్యసమితి భద్రతా మండలి సమావేశానికి అధ్యక్షత వహించిన తొలి అమెరికా అధ్యక్షుడి భార్యగా ఆమె నిలిచారు. ముందురోజు జరిగిన ఈ సమావేశానికి ఆమె అధ్యక్షత వహించగా, మండలిలోని 15 సభ్య దేశాల శాశ్వత ప్రతినిధులు వరుసలో నిలబడి ఆమెకు స్వాగతం పలికారు. సాధారణంగా దేశాధినేతలకు కూడా లభించని ఈ గౌరవం ఆమెకు దక్కింది. ఈ సందర్భంగా మెలానియా మాట్లాడుతూ సరికొత్త ఆలోచనను ప్రపంచం ముందుంచారు. ఒకే ఒక్క డిజిటల్ దేశం ఏర్పాటు అనివార్యమా అని ప్రశ్నించారు. బ్లాక్‌చెయిన్ టెక్నాలజీతో డిజిటల్ కరెన్సీ, చెల్లింపుల వ్యవస్థలు, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్‌కు చెందిన విస్తృత సమాచారం ఇప్పటికే మీడియా, ఆర్థిక మార్కెట్లలో విప్లవాత్మక మార్పులు తెస్తున్నాయి. కాబట్టి ఈ ఆలోచన మరీ అసాధ్యమేమీ కాదు. మనం ఇప్పుడు సరిహద్దుల్లేని టెక్నాలజీ యుగంలో ఉన్నామని ఆమె వివరించారు. పిల్లలు, టెక్నాలజీ, సంఘర్షణలో విద్య అనే అంశంపై జరిగిన ఈ సమావేశం చాలా ప్రశాంత వాతావరణంలో సాగింది. సాధారణంగా భద్రతా మండలిలో కనిపించే వాగ్వాదాలు, ఆరోపణలకు బదులు సభ్య దేశాలు మర్యాదపూర్వకంగా వ్యవహరించాయి. అమెరికాతో తరచూ విభేదించే రష్యా శాశ్వత ప్రతినిధి వాసిలీ నెబెంజియా సైతం, ఇంత ముఖ్యమైన అంశంపై సమావేశం ఏర్పాటు చేసినందుకు మీకు కృతజ్ఞతలని మెలానియాను ఉద్దేశించి అన్నారు. ఈ సమావేశంలో కొన్ని భిన్నాభిప్రాయాలు కూడా వ్యక్తమయ్యాయి. ఆన్‌లైన్‌లో పిల్లలను రక్షించేందుకు తమ దేశం తీసుకుంటున్న చర్యలను ఫ్రాన్స్ ప్రతినిధి జెరోమ్ బోనఫాంట్ వివరించారు. డొనాల్డ్ ట్రంప్ ప్రభుత్వం ఈ చట్టాలను అమెరికా కంపెనీలకు వ్యతిరేకంగా ఉన్న సెన్సార్‌షిప్‌గా విమర్శించడం గమనార్హం. మరోవైపు ఉక్రెయిన్ నుంచి 20వేల మంది పిల్లలను రష్యాకిడ్నాప్ చేసిందన్న ఆరోపణలను నెబెంజియా ఖండించారు. అది రష్యాకు వ్యతిరేకంగా జరుగుతున్న దుష్ప్రచారమని ఆయన కొట్టిపారేశారు. గతంలో బిల్ క్లింటన్ భార్య హిల్లరీ క్లింటన్ కూడా భద్రతా మండలి సమావేశాలకు అధ్యక్షత వహించారు. అయితే, ప్రథమ మహిళగా కాకుండా, విదేశాంగ మంత్రి హోదాలో ఆ బాధ్యతలు నిర్వర్తించారు. కానీ, ఒక దేశాధినేత భార్యగా ఈ బాధ్యతను స్వీకరించడం మెలానియాతోనే మొదలైంది.




## ఇండో-నేపాల్ బోర్డర్ మూసివేత

**ఖాట్మండు, మార్చి 3:** నేపాల్‌లో జరగనున్న పార్లమెంట్ ఎన్నికల దృష్ట్యా భద్రతా చర్యలలో భాగంగా భారత్‌నేపాల్ సరిహద్దును 72 గంటల పాటు మూసివేశారు. సోమవారం అర్ధరాత్రి నుంచి ఈ నిబంధనలు అమల్లోకి వచ్చాయని, గురువారం అర్ధరాత్రి వరకు కొనసాగుతాయని నేపాల్ అధికారులు వెల్లడించారు. ఎన్నికల సమయంలో అవాంఛనీయ శక్తులు దేశంలోకి ప్రవేశించకుండా నిరోధించేందుకు ఈ నిర్ణయం తీసుకున్నారు. భారత్ లేదా నేపాల్‌లో ఎన్నికలు జరిగినప్పుడు సరిహద్దు పాయింట్లను మూసివేయడం ఇరు దేశాల మధ్య ఒక సంప్రదాయంగా వస్తోంది. ఈసారి కూడా ఇంటిగ్రేటెడ్ సెక్యూరిటీ ప్లాన్ 2025లో భాగంగా సరిహద్దును మూసివేయాలని నిర్ణయించినట్టు నేపాల్ సాయుధ పోలీసు దళం (ఏపీఎఫ్) అధికార ప్రతినిధి, డీఐజీ విష్ణు ప్రసాద్ భట్ట తెలిపారు. నిత్యావసర వస్తువుల రవాణా, సరిహద్దు ప్రాంతాల్లో చిక్కుకున్న విదేశీయులకు మాత్రం మినహాయింపు ఉంటుందని ఆయన స్పష్టం చేశారు. నేపాల్ పార్లమెంటులోని 275 స్థానాలకు గురువారం ఎన్నికలు జరగనున్నాయి. గతేడాది సెప్టెంబర్‌లో మాజీ ప్రధాని కేపీ శర్మ ఓలీ ప్రభుత్వం జెన్ జడ్ ఉద్యమం కారణంగా కూలిపోయింది. అనంతరం ఆరు నెలల్లో ఎన్నికలు నిర్వహించే లక్ష్యంతో సుశీల కార్కి నేతృత్వంలో తాత్కాలిక ప్రభుత్వం ఏర్పడింది. ఎన్నికల నేపథ్యంలో సరిహద్దు జిల్లాల్లో విదేశీ నంబర్ ప్లేట్లు ఉన్న వాహనాలపై కూడా నిషేధం విధించారు. అనుమానిత వ్యక్తులు, గ్రూపులు దేశంలోకి చొరబడకుండా నిరోధించేందుకు భారత సశస్త్ర సీమా బల్ (ఎస్ఎస్‌బి)తో కలిసి సమన్వయం చేసుకుంటున్నామని డీఐజీ విష్ణు ప్రసాద్ భట్ట వివరించారు.జెన్ జడ్ ఉద్యమ సమయంలో లూటీకి గురైన ఆయుధాలు ఇంకా లభ్యం కాకపోవడంతో మరింత అప్రమత్తంగా ఉన్నామని ఆయన పేర్కొన్నారు.



## కేంద్ర మాజీ మంత్రి కెపి ఉన్నికృష్ణన్ కన్నుమూత

**కోజికోడ్, మార్చి 3:** భారత రాజకీయాల్లో తనదైన ముద్ర వేసిన సీనియర్ కాంగ్రెస్ నాయకుడు, మాజీ కేంద్ర మంత్రి కేపీ ఉన్నికృష్ణన్ (89) కన్నుమూశారు. గత కొంతకాలంగా వయోభారంతో కూడిన అనారోగ్య సమస్యలతో బాధపడుతున్న ఆయన, కేరళలోని కోజికోడ్ ప్రైవేటు ఆసుపత్రిలో చికిత్స పొందుతూ ఈ ఉదయం తుదిశ్వాస విడిచారు. 1936లో స్వాతంత్ర్య సమరయోధుల కుటుంబంలో జన్మించిన ఉన్నికృష్ణన్, విద్యార్థి దశలోనే రాజకీయాల్లోకి వచ్చి అప్రతిహత విజయాలను అందుకున్నారు. కేరళ రాజకీయ చరిత్రలో వటకర లోక్‌సభ నియోజకవర్గం నుండి 1971 నుండి 1996 వరకు వరుసగా ఆరుసార్లు ఎంపీగా ఎన్నికై రికార్డు సృష్టించారు. ఆయన మృతి పట్ల కేరళ ముఖ్యమంత్రి పినరయి విజయన్ సహా పలువురు జాతీయ స్థాయి నాయకులు తీవ్ర సంతాపం వ్యక్తం చేశారు. ఉన్నికృష్ణన్ పేరు వినగానే భారతీయులకు గుర్తొచ్చేది 1990 నాటి గల్ఫ్ యుద్ధ కాలపు సాహసోపేత చర్య. అప్పట్లో వీపీ సింగ్ ప్రభుత్వంలో ఉపరితల రవాణా, కమ్యూనికేషన్ల శాఖ మంత్రిగా ఉన్న ఆయన, కువైట్‌లో చిక్కుకుపోయిన లక్షన్నర మంది భారతీయులనురక్షించడంలో కీలక పాత్ర పోషించారు. ప్రాణాలకు తెగించి, అప్పటి ఇరాక్ అధ్యక్షుడు సద్దాం హుస్సేన్ ఉన్న అత్యంత రహస్య ప్రాంతానికి వెళ్లి, ఆయనతో చర్చలు జరిపి భారతీయుల తరలింపును సుసాధ్యం చేశారు. కేవలం రాజకీయ నాయకుడిగానే కాకుండా,పార్లమెంటరీ కమిటీల్లో ఆయన అందించిన సేవలు చిరస్మరణీయం. ఆయనకు భార్య అమృత, ఇద్దరు కుమార్తెలు ఉన్నారు.

## మధ్యప్రాచ్యంలో ఉద్రిక్తతలపై ప్రధాని మౌనం వీడాలి: రాహుల్ గాంధీ



**న్యూఢిల్లీ, మార్చి 3:** ఇరాన్ సుప్రీం లీడర్ ఆయతుల్లా అలీ ఖమేనీ హత్యపై ప్రధానమంత్రి నరేంద్ర మోడీ మౌనాన్ని లోక్‌సభలో ప్రతిపక్ష నాయకుడు రాహుల్ గాంధీ ప్రశ్నించారు. భారతదేశం "నైతికంగా స్పష్టంగా" ఉండాలని అన్నారు. ఓ దేశాధినేత హత్యకు మద్దతు ఇస్తున్నారా లేదా అనే దానిపై మోడీ "మాట్లాడాలి" అని రాహుల్ గాంధీ అన్నారు. మౌనం "ప్రపంచంలో భారతదేశం స్థానం తగ్గుతుంది" అని అభిప్రాయపడ్డారు. "భారతదేశం నైతికంగా స్పష్టంగా ఉండాలి. అంతర్జాతీయ చట్టం, మానవ జీవితాల రక్షణలో మనం స్పష్టంగా మాట్లాడే ధైర్యం కలిగి ఉండాలి. మన విదేశాంగ విధానం సార్వభౌమత్వం, వివాదాల శాంతియుత పరిష్కారంలో పాతుకుపోయింది. అది స్థిరంగా ఉండాలి" అని రాహుల్ గాంధీ ఒక ప్రకటనలో తెలిపారు.

# ప్రపంచమే మన మార్కెట్

### నాణ్యతలో రాజీపడొద్దు: పోస్ట్ బడ్జెట్ వెబినార్‌లో ప్రధాని మోడీ

**న్యూఢిల్లీ, మార్చి 3:** బలమైన ఆర్థిక వ్యవస్థతో భారతదేశం ప్రపంచానికి ఆశాకిరణంగా కొనసాగుతోందని ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ అన్నారు. ప్రపంచానికి ఆశాకిరణంగా భారతదేశం ఆవిర్భవిస్తున్నందున, వేగవంతమైన ఆర్థికాభివృద్ధి విక్షి త్ భారత్ దార్శనికతను సాకారం చేసుకోవడానికి మూలస్తంభంగా మారిందని అన్నారు. పోస్ట్-బడ్జెట్ వెబ్‌నార్‌లో ఆర్థిక వృద్ధిని నిలబెట్టడం, బలోపేతం చేయడం అనే అంశంపై ప్రధాని మోడీ ప్రసంగించారు. నేడు ప్రపంచం నమ్మకమైన, స్థితిస్థాపక తయారీ భాగస్వాముల కోసం వెతుకుతోందని అన్నారు. ఈ దిశలో భారతదేశం కీలక పాత్ర పోషించే అవకాశం ఉందని ఆయన అన్నారు. ప్రధాన మంత్రి మోడీ మాట్లాడుతూ, అంతర్జాతీయ వాణిజ్యంలో భారత్ సరికొత్త మైలురాళ్లను అధిగమిస్తోందని, పరిశోధన, అభివృద్ధిపై భారీగా పెట్టుబడులు పెట్టాల్సిన సమయం ఆసన్నమైందన్నారు. అధిక సామర్థ్యం గల రవాణా వ్యవస్థ అభివృద్ధి, రైల్వే లు, రహదారులు, ఓడరేవులు, విమానాశ్రయాలు, జలమార్గాల మధ్య మెరుగైన సమన్వయం, మల్టీమోడల్ కనెక్టివిటీ విస్తరణ లాజిస్టిక్ ఖర్చులను తగ్గించడానికి చాలా అవసరమని ప్రధానమంత్రి నరేంద్రమోడీ అభిప్రాయపడ్డారు.

## కేంద్రం మౌనం తటస్థత కాదు.. బాధ్యతారాహిత్యం: సోనియాగాంధీ



**న్యూఢిల్లీ, మార్చి 3:** ఇరాన్ సుప్రీం లీడర్ అయతొల్లా అలీ ఖమేనీ హత్యపై కేంద్ర ప్రభుత్వం మౌనం వహించడాన్ని కాంగ్రెస్ అగ్రనేత సోనియా గాంధీ తీవ్రంగా విమర్శించారు. ఖమేనీ మృతికి సంతాపం కూడా తెలపకపోవడం చారిత్రక మిత్రుడికి ద్రోహం చేయడమేనని సోనియా అభివర్ణించారు. ఈ క్లిష్ట సమయంలో భారత్ మౌనంగా ఉండటం తటస్థత అనిపించుకోదని, అది నైతిక బాధ్యత నుంచి తప్పుకోవడమేనని ఆమె ధ్వజమెత్తారు. ఈ మేరకు మంగళవారం ఆమె ఓ ప్రకటన విడుదల చేశారు.

## మంటల్లో పశ్చిమాసియా

## ఇద్దరు కమాండర్లను ఖతంచేసిన ఇజ్రాయెల్



**బీరూట్, మార్చి 3:** పశ్చిమాసియాలో యుద్ధం ప్రతి నిమిషం మలుపులు తిరుగుతోంది. ఇరాన్ అగ్రనేత ఖమేనీ మృతికి ప్రతీకారంగా హిజ్బుల్లా, పాలస్తీనియన్ ఇస్లామిక్ జిహాద్ (పీఐజే) గ్రూపులు ఇజ్రాయెల్‌పై దాడులు ముమ్మరం చేయడంతో, ఇజ్రాయెల్ డిఫెన్స్ ఫోర్సెస్ (ఐడీఎఫ్) లెబనాన్ రాజధాని బీరుట్‌ను లక్ష్యంగా చేసుకుని విరుచుకు పడుతున్నాయి. తెల్లవారుజామున బీరుట్ శివార్లలోని హారెట్ హ్రీక్ ప్రాంతంలో ఇజ్రాయెల్ జరిపిన దాడిలో ఇద్దరు కీలక నేతలు ప్రాణాలు కోల్పోయారు. పాలస్తీనియన్ ఇస్లామిక్ జిహాద్ (పీఐజే) సంస్థకు చెందిన లెబనాన్ విభాగం కమాండర్ అబూ హమ్జా రామిని మట్టుబెట్టినట్లు ఇజ్రాయెల్ సైన్యం ప్రకటించింది. గత కొన్నేళ్లుగా ఇజ్రాయెల్ పౌరులపై, సైన్యంపై జరిగిన వందలాది దాడులకు ఇతనే సూత్రధారి అని ఐడీఎఫ్ పేర్కొంది. బీరుట్‌లోని హిజ్బుల్లా ఇంటె లిజెన్స్ ప్రధాన కార్యాలయం లక్ష్యంగా జరిగిన మరో దాడిలో ఆ సంస్థ ఇంటెలిజెన్స్ చీఫ్ హుస్సేన్ మాక్లెడ్ కూడా హతమయ్యాడు. హిజ్బుల్లా అనుబంధ వార్తా సంస్థ అల్‌మనార్ టీవీ కార్యాలయంపై కూడా ఇజ్రాయెల్ క్షిపణి దాడులు చేసింది. దాడికి కొన్ని నిమిషాల ముందే ఇజ్రాయెల్ హెచ్చరికలు జారీ చేయడంతో భారీ ప్రాణనష్టం తప్పినప్పటికీ, భవనం పూర్తిగా ధ్వంసమైంది. లెబనాన్ నుంచి తమ దేశంపైకి వస్తున్న డ్రోన్లు, రాకెట్లకు ప్రతీకారంగానే ఈ దాడులు చేస్తున్నామని ఇజ్రాయెల్ స్పష్టం చేసింది.

## ఇరాన్ దాడులపై గల్ఫ్‌దేశాల మౌనం దేనికి?



**దుబాయి, మార్చి 3:** ఇరాన్ సుప్రీం లీడర్ అయతొల్లా అలీ ఖమేనీ మరణానంతరం పశ్చిమాసియాలో యుద్ధ మేఘాలు కమ్ముకున్నాయి. ఇరాన్ ప్రయోగిస్తున్న క్షిపణులు దుబాయ్, అబుదాబి వంటి నగరాలపై పడుతున్నప్పటికీ, సౌదీ అరేబియా, యూఏఈ వంటి శక్తిమంతమైన గల్ఫ్ దేశాలు ఎదురుదాడికి దిగకుండా మౌనం పాటిస్తున్నాయి. ఈ వ్యూహాత్మక వైఖరి వెనుక బలమైన ఆర్థిక, రాజకీయ కారణాలు ఉన్నాయని అంచనా. గల్ఫ్ దేశాలు ప్రస్తుతం తమ ఆర్థిక వ్యవస్థలను కేవలం చమురుపై ఆధారపడకుండా పర్యాటకం, వాణిజ్య కేంద్రాలుగా మార్చుకుంటున్నాయి. ఇలాంటి సమయంలో ఇరాన్‌తో పూర్తి స్థాయి యుద్ధానికి దిగితే, దశాబ్దాలుగా నిర్మించుకున్న అభివృద్ధి క్షణాల్లో కుప్పకూలుతుందని ఆందోళన చెందుతున్నాయి. ఇప్పటికే దుబాయ్ విమానాశ్రయం సమీపంలో దాడులు జరగడంతో పెట్టుబడిదారుల్లో భయాందోళనలు మొదలయ్యాయి. యుద్ధం మొదలైతే తమ చమురు క్షేత్రాలు, ఓడరేవులే ప్రధాన లక్ష్యంగా మారతాయని అరబ్ పాలకులు అంచనా వేస్తున్నారు. మరోవైపు, ముస్లిం ఉమ్మా (ఐక్యత) సెంటిమెంట్ కూడా వారిని నిలువరిస్తోంది. ఇరాన్ షియా దేశమైనప్పటికీ, అది ప్రస్తుతం ఇజ్రాయెల్, అమెరికాలను వ్యతిరేకిస్తోంది. ఈ తరుణంలో ఇరాన్‌పై దాడి చేస్తే, తాము ఇజ్రాయెల్‌కు మద్దతు ఇస్తున్నామనే సందేశం వెళ్తుందని అరబ్ దేశాలు భావిస్తున్నాయి. ఇది సొంత ప్రజల్లోనే తీవ్ర వ్యతిరేకతకు దారితీసే ప్రమాదం ఉంది. ఇరాన్ ఉచ్చులో చిక్కుకోకూడదని కూడా గల్ఫ్ దేశాలు భావిస్తున్నాయి. తమను రెచ్చగొట్టి యుద్ధంలోకి లాగడం ద్వారా అమెరికాపై ఒత్తిడి పెంచాలన్నది ఇరాన్ వ్యూహంగా అనుమానిస్తున్నాయి. అందుకే, క్షిపణి దాడులను తమ గగనతల రక్షణ వ్యవస్థలతోనే అడ్డుకుంటున్నాయి తప్ప, తిరిగి ఇరాన్ భూభాగంపై దాడులకు దిగడం లేదు. ఈ వివాదాన్ని ఇరాన్‌ఇజ్రాయెల్ అమెరికా మధ్యనే పరిమితం చేయాలన్నది వారి ఆలోచనగా కనిపిస్తోంది.

## ఇరాన్‌కు మద్దతు ప్రకటించిన చైనా



**బీజింగ్, మార్చి 3:** ఇరాన్, అమెరికా ఇజ్రాయెల్ యుద్ధంపై చైనా స్పందించింది. పశ్చిమాసియా తీవ్ర ఉద్రిక్తతలో డ్రాగన్ కంట్రీ ఇరాన్‌కు మద్దతుగా నిలిచింది. ఈ మేరకు చైనా విదేశాంగ మంత్రి వాంగ్ యి ఇరాన్ విదేశాంగ మంత్రి సయ్యద్ అబ్బాస్ అరాఘ్చీతో ఫోన్‌లో మాట్లాడారు. ఇరాన్‌పై ఇజ్రాయెల్, అమెరికా దాడులను నిలిపివేయాలని కోరుకుంటున్నామని ఆయన అన్నారు. ఇరాన్ తన సార్వభౌమత్వాన్ని, భద్రతను, ప్రాదేశిక సమగ్రతను, జాతీయ గౌరవాన్ని కాపాడుకోవడానికి మరియు దాని చట్టబద్ధమైన హక్కులు, ప్రయోజనాలను కాపాడుకోవడానికి చేస్తున్న పోరాటానికి చైనా మద్దతు ఇస్తుందని వాంగ్ యి తెలిపారు. అమెరికా, ఇజ్రాయెల్ వెంటనే ఇరాన్‌పై సైనిక చర్యలను నిలిపివేయాలని, ప్రస్తుత పరిణామాలు మరింత తీవ్రతరం కాకుండా చూడాలని ఆయన సూచించారు. మరోవైపు, ఇరాన్ దాడులను విస్తృతం చేసింది. సౌదీ అరేబియాలోని అమెరికా రాయబార కార్యాలయంపై డ్రోన్లతో దాడి చేసింది. ఇరాక్‌లోనూ పేలుళ్లు సంభవించాయి. బహ్రెయిన్‌లో సైరన్‌లు మోగాయి. ఇంకోవైపు బీరుట్‌లోని హిజ్బుల్లా స్థావరాలను లక్ష్యంగా చేసుకుని ఇజ్రాయెల్ దాడులు తీవ్రం చేసింది.

## ఇరాన్ అణ్వాయుధాలు అనుమతించబోమన్న ట్రంప్



**వాషింగ్టన్, మార్చి 3:** ఇరాన్‌పై సైనిక చర్యల దిశగా ఆలోచన చేస్తున్న తరుణంలో, అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ తన వైఖరిని మరోసారి ప్రపంచానికి స్పష్టం చేశారు. ఇరాన్‌ను అణ్వాయుధాలు కలిగి ఉండటానికి ఎట్టి పరిస్థితుల్లోనూ అనుమతించబోమని తాను దశాబ్దాలుగా చెబుతున్న మాటనూ గుర్తుచేశారు. ఈ విషయంలో ట్రంప్ మొదటి నుంచీ ఒకే వైఖరితో స్థిరంగా ఉన్నారని వైట్‌హౌస్ ప్రకటించింది. ఇందుకు నిదర్శనంగా గత 15 ఏళ్లలో ఆయన చేసిన 74 కీలక ప్రకటనల జాబితాను విడుదల చేసింది. ట్రంప్ వ్యాఖ్యల్లో భాష మారినా, ఉద్దేశం మాత్రం ఎప్పుడూ మారలేదని ఈ జాబితా స్పష్టం చేస్తోంది. ఉగ్రవాదానికి ప్రపంచంలోనే నంబర్ వన్ స్పాన్సర్‌గా ఉన్న ఇరాన్‌ను అణ్వాయుధాలు కలిగి ఉండటానికి నేను ఎప్పటికీ అనుమతించనని ట్రంప్ ఫిబ్రవరి 24, 2026న అన్నట్లు వైట్‌హౌస్ పేర్కొంది. అంతకుముందు కూడా వారికి అణ్వాయుధాలు ఉండకూడదు. మధ్యప్రాచ్యంలో శాంతికి అదే అడ్డంకి వంటి వ్యాఖ్యలు చేశారు. కొన్నిసార్లు అణ్వాయుధాలు అని క్లుప్తంగా చెప్పిన సందర్భాలూ ఉన్నాయి. ట్రంప్ అధ్యక్ష పదవిని చేపట్టక ముందు నుంచే ఈ విషయంపై స్పష్టతతో ఉన్నారు. ఇరాన్‌ను అణుశక్తిగా మారడానికి మనం అనుమతిం చలేమని 2011 నవంబర్‌లోనే ఆయన వ్యాఖ్యా నించారు. సభలు, ఇంటర్వ్యూలు, అధికారిక ప్రకటనల్లో పదజాలం మారినా, ఇరాన్ అణుబాంబును సమకూర్చుకోకూడదన్న ప్రధాన డిమాండ్ మాత్రం మారలేదని వైట్‌హౌస్ వివరించింది. యురేనియం శుద్ధి, ఆంక్షలు, తనిఖీల విషయంలో అమెరికా, ఇరాన్ మధ్య దశాబ్దాలుగా వివాదం కొనసాగుతున్న విషయం తెలిసిందే.

## యుద్ధంపై అమెరికా రోజుకు రూ.7వేల కోట్లు ఖర్చు



**వాషింగ్టన్, మార్చి 3:** మధ్యప్రాచ్యంలో నెలకొన్న ఉద్రిక్త పరిస్థితుల్లో యుద్ధ ఖర్చులపై చర్చ మొదలైంది. తొలి 24 గంటల్లోనే అమెరికా దాదాపు 779 మిలియన్ డాలర్లు అంటే భారత కరెన్సీలో సుమారు రూ.ఏడువేలకోట్లు ఖర్చు పెట్టినట్లు అం చనాలు వెలువడ్డాయి. ఈ మొత్తం సైనిక చర్యలు, విమానాలు, మిస్సైళ్ల ప్రయోగం, డ్రోన్ల వాడకాలు మొదలైన వాటికి సంబంధించిన ఖర్చు. విశ్లేషకుల అంచనా ప్రకారం, రకరకాల సామ్రాజ్య కార్యక్రమాలు, నౌకల పంపిణీ మొదలైన వాటుకు ముందే అందుబాటులో వేల కోట్లు ఖర్చు అయితే ఉన్నాయి. మిస్సైల్ ప్రయోగాలు, డ్రోన్ల వినియోగం, లాజిస్టిక్స్, ఇంధన వ్యయం వంటి అంశాలు కలిపి ఖర్చు మరింత పెరిగే అవకాశముంది. యుద్ధం అంటే కేవలం సైనిక శక్తి ప్రదర్శన మాత్రమే కాదు; అది దేశాల ఆర్థిక వ్యవస్థలతో చేసే భారీ పందెం. ఇప్పటికే ద్రవ్యోల్బణంతో ఇబ్బంది పడుతున్న ప్రజలపై పరోక్షంగా ఈ యుద్ధఖర్చుల ప్రభావం పడుతుంది. రెండుదేశాల ఖజానాలు యుద్ధం ఖర్చుకు కరిగిపోతున్నట్లు అంచనా. అందులోనూ అమెరికా అతిపెద్ద నౌక అబ్రహాం లింకన్ నిర్వహణ వ్యయం కూడా మిలియన్ డాలర్ల పరిధిలోనే ఉంది. వీటికితోడు అత్యాధునిక యుద్ధ విమానాలు ప్రయోగిస్తుండటంతో వీటి నిర్వహణ వ్యయం కూడా భారీ స్థాయిలోనే ఉంది. ఇంధన ధరలు పెరగడం, సరఫరా వ్యవస్థలో అంతరాయాలు కలగడం, ప్రపంచ వాణిజ్యంపై ప్రభావం చూపడం వంటి పరిణామాలు సాధారణ ప్రజల జీవితాన్ని మరింత కష్టతరం చేస్తాయి. ముఖ్యంగా ఆయిల్ ధరలుపెరిగితే దాని ప్రభావం అన్ని రంగాలపై పడటం అనివార్యం. ప్రతి రోజు గడిచే కొద్దీ ఖర్చు పెరుగుతూనే ఉంటుంది. చివరికి గెలుపుఓటమి కంటే పెద్దది ఆర్థిక భవిష్యత్తు. వేల కోట్ల రూపాయలు ఖర్చు అయ్యే ఈ యుద్ధం ప్రపంచానికి భద్రతను అంది స్తుందా లేక మరిన్ని సమస్యలకు దారితీస్తుందా అనే సందేహం సాధారణ ప్రజల మనసుల్లో మెదులుతోంది. యుద్ధం మంటలు ఎంత త్వరగా చల్లారుతాయో, లేక మరింత వ్యాప్తి చెందుతాయో చూడాల్సి ఉంది. ఇజ్రాయెల్‌ఇరాన్ మధ్య పెరుగుతున్న విభేదాలు తీవ్రరూపం దాల్చగా, అమెరికా కూడా ఇజ్రాయెల్‌కు మద్దతుగా రంగంలోకి దిగింది. పరస్పర ఆరోపణలు, మిస్సైల్ దాడులు, వైమానిక దళాల ప్రతిదాడులతో పరిస్థితి ఒక్కసారిగా యుద్ధ దిశగా మళ్లింది. ప్రపంచ రాజకీయాల్లో కీలకమైన ఈ ప్రాంతం మళ్లీ అగ్నికుండంలా మారడంతో అంతర్జాతీయ సమాజం ఆందోళన వ్యక్తం చేస్తోంది. యుద్ధం ప్రారంభమైన వెంటనే ఇరాన్ తన రక్షణ వ్యవస్థలను బలోపేతం చేసుకుని ప్రతిదాడులు చేస్తోంది. ఇజ్రాయెల్ కీలక సైనిక స్థావరాలను లక్ష్యంగా చేసుకున్నట్లు నివేదికలు చెబుతున్నాయి.

# నల్లనయ్యకు స్వర్ణకాంతులు ఎక్కడ ?

5వపేజీ తరువాయి

ఇస్కాన్ వారు చూసుకుంటారులే అని దేవాదాయ శాఖ అధికారులు వారే చూసుకుంటారులే అని ఇస్కాన్ వారు ఇద్దరు కలసి దేవాలయాన్ని శిధిలావస్థకు చేరుస్తున్నారని, ఎండోమెంటు అధికారులను గట్టిగా నిలదీస్తేవారు దేవాలయ భూముల మీదవచ్చే అదాయం అధికారులకు,






పూజారులకు జీతాలకు చాలటం లేదని అంటున్నార న్నారు. పండుగల సమయంలో జరిగే కార్యక్రమాలకు సైతం వారు మొండిచేయి చూపుతున్నారని, రోజురోజుకు దేవాలయం శిధిలావస్థకు చేరుతుంటే అధికారులు మాత్రము చోద్యం చూస్తున్నారని, ఇంత చరిత్ర కలిగిన దేవాలయాన్ని సుదూర ప్రాంతాల నుండి భక్తులు, పర్యాటకులు అధికంగా వస్తున్నా కనీస మౌళిక వసతులు కూడా ఏర్పాటుకు ముందుకు రాకపోవటం ఏంటిఅని అమె గతంలోనే నిలదీశారు.

**15-03-2012 :** ఇస్కాన్‌కు ప్రభుత్వం కేటాయిస్తానన్న ప్రభుత్వ భూమిలో భాగంగా ఉన్నతాధికారులు చర్చలు జరిపి కొండవీడు ప్రాంతములో 20ఎకరాల భూమిని రెవిన్యూ అధికారులు కొలతలు వేసి ఇస్కాన్‌కు నాడు అప్ప గించటం జరిగింది.

**27-10-2012 :** ఇస్కాన్ రాకతోనే కొండవీడు ప్రాంతము అబివృద్ధిచెందుతుందని, దీనికి స్థానిక గ్రామ స్తులు, ప్రజాప్రతినిధులు తమ సహకారం ఉండ లని ఇస్కాన్ దక్షిణ భారత చైర్మన్ సత్యగోపీనాథ్‌ప్రభు నాడు అన్నారు. కొండవీడు గ్రామంలో ప్రభుత్వం కేటాయించిన 21.38 ఎకరాల భూములలో ఇస్కాన్ పనులు ప్రారంభించిన సందర్భంగా వాటిని పరిశీలించుటకు నాడు కొండవీడు విచ్చేసిన సందర్భంలో ఇస్కాన్ దక్షిణ భారత చైర్మన్ సత్యగోపీనాథ్‌ప్రభు వివరిస్తూ తొలి విడతగా కొండవీడు గ్రామంలో కేటాయించిన భూములలో పనులు ప్రారంభించామన్నారు. ప్రపంచంలోనే ఎక్కడా కానరాని సుందర స్వరూపుడైన వెన్నముద్దల వేణుగోపాల స్వామి విగ్రహాన్ని దర్శించుకున్నప్పుడే ఈ ప్రాంతములో అధ్యాత్మిక కేంద్రాన్ని ఏర్పాటుచేయాలని సంకల్పించుకోవటం జరిగిందని, ఇస్కాన్ అనేక ప్రాంతాలలో దేవాలయాలను నిర్మించినా ఇక్కడి దేవాలయాన్ని ప్రపంచానికే తలమానికంగా ఉండేవిధంగా ఏర్పాటుచేయాలని నిర్ణయించుకున్న దన్నారు. దీనికి సరిపడా నిధులు సమకూర్చు కున్నామని, అయితే భూములు కేటాయింపులో ప్రభుత్వం కొంత జాప్యతతో అలస్యమైనదని, దానివలన నిధులు వెనక్కువెళ్ళాయని అన్నారు. ఇక్కడ తొలివిడతలో గోశాల నిర్మాణం అనంతరం లక్ష్మీ నరసింహస్వామి అలయం, అయుర్వేదిక్ వైద్యశాల, ధీంపార్కు, అయుర్వేద పరిశోధన విశ్వవిద్యాలయం, ఇంటర్నేషనల్ స్కూల్ వంటివి క్రమేణా రూపుదాలుస్తాయని వీటికి 100నుండి150 కోట్లరూపాయలు ఖర్చుచేయనున్నామన్నారు. అయినా నేటికి ఒక్క ఇస్కాన్ గోశాల తప్ప తీసుకున్న భూములలో పైసా పనికూడా చేయని పరిస్తితి నేడు. అయితే తదుపరి మరలా అయన 16-11-2013లో మాట్లాడుతూ శ్రీ వెన్నముద్దల వేణుగోపాల స్వామి వారి దేవాలయాన్ని స్వర్ణదేవాలయంగా నిర్మిద్దామన్న ఉద్దేశంతోనే గతంలో ప్రభుత్వాన్ని దేవాలయ ప్రాంగణ సమీపంలోని 58ఎకరాల భూమిని కేటాయించాలని కోరటం జరిగిందని, అది నేటికి భూముల కేటాయింపు ప్రభుత్వం జరపకపోవటం వల్లనే దేవాలయ నిర్మాణ పనులు జాప్యం జరుగుతుందని ఇస్కాన్ దక్షిణభారత సంస్థ అధ్యక్షులు రాంమురారి ప్రభువు అన్నారు. అయన వివరిస్తూ ఈ దేవాలయంకు ముందు అనుకున్న ప్రాంతాలలో నూతన దేవాలయాలు నిర్మించటం జరిగిందని, అవి తొందరలో ప్రారంభానికి సిద్ధమవుతున్నాయని అన్నారు. ఇస్కాన్ కోరిన భూములు అందిన వెంటనే దేవాలయ పనులు ప్రారంభించుటకు సిద్దంగా ఉన్నదని, దీనికి స్థానిక మరియు జిల్లా స్థాయి అధికారులు త్వరితగతిన పనులు వేగవంతంచేసి భూములు అప్పగిస్తారని అశిస్తున్నామని అన్నారు. తదుపరి 22-04-2015.. అంతర్జాతీయ అధ్యాత్మిక కేంద్రం రూపొందించాలనే ఇస్కాన్ ప్రాజెక్టుకు ప్రభుత్వం ముందుకు వచ్చి వారికి కావలసిన విధంగా అడుగులు వేస్తూనే ఉంది. వారు దేవాలయాన్ని స్వర్ణదేవాలయంగా తీర్చి దిద్దాలంటే సుమారు దేవాలయ పరిసర ప్రాంతము 55ఎకరాలు కావల్సి ఉందంటూ అది నుండి వెలువరుస్తూనే వస్తున్నారు. అయితే దేవాలయ పరిసర ప్రాంగణంలో ఉన్న సర్వేనెంబరు 346లోని 18.5 ఎకరాలలో ఏళ్ళతరపడి నుండి గ్రామస్తులు దేవాలయ సేవకులు గృహాలు ఏర్పాటుచేసు కొని జీవనం సాగిస్తు న్నారు. అయితే వారు కోరింది భూమి ఖాళీచేయాలంటే ప్రత్యామ్నాయ మార్గం చూపాలని, అనాడు వారి కోరికను ఇటు ప్రభుత్వం మరియు ఇస్కాన్ అంగీకారం తెలిపారు. అంతే కాకుండా నిర్వాసితులకు పక్కా భవనాలు కావాలని వారుకోరగా, ఇస్కాన్ అపార్ట్‌మెంటులు కడతామని చెప్పింది. దానికి అప్పుడు నిర్వాసితులు ఇష పడకపోవటంతో పక్కాభవనాల వైపు మొగ్గుచూపారు. వెంటనే గ్రామ సమీపంలో ఉన్న 349,331సర్వేనెంబర్లలలో ఏర్పాటుకు సిద్దంచేసారు. ఇంతలో అది చెరువుకాబట్టి అదిపనికి రాదంటూ మళ్లీ సాగదీత. ఇది ఇలా ఉంటే మిగిలిన భూమిని ప్రభుత్వం దేవాలయంకు చెందిన 33.74ఎకరాల భూమిని సాగులో ఉన్న రైతుల నుండి స్వాధీనం చేసుకొని ఇస్కాన్‌కు అప్పగించాలని ప్రయత్నించింది. అయితే ఇందులో సన్నా, చిన్నకారులు రైతులు భూములను సాగుచేసు కుంటున్నారు. అయితే వారికి ప్రత్యామ్నాయం చూపాలని వారు కోరినా పట్టించుకోకపోవటంతో అందులోని కొందరు రైతులు న్యాయస్థానంను అశ్రయించారు. న్యాయస్థానంలో 13ఎకరాలకు వాదనలు జరిగాయి. అయితే 31అగస్టు2010వ సంత్సరంలో దేవాదాయ శాఖ ప్రత్యేక జీఓ తయారు చేసి వివిధ సర్వేనెంబరులలో ఉన్న 55.62ఎకరాలను ఇస్కాన్ సంస్థకు 99సంవత్సరాల లీజ్‌కు ఇస్కాన్ సంస్థకు స్వర్ణదేవాలయ నిర్మాణానికి మరియు ఇతర నిర్మాణాల క్రింద అర్డర్ మంజూరు చేయుచూ మూడు విడతలలో అందజేస్తామని నాడు అధికారులు తెలిపారు. అయితే 33.74ఎకరాలలో ఉన్న రైతులకు భూమి మార్పిడి, 18.50ఎకరాలలో ఉన్న గృహ నిర్వాసితులకు నష్టపరిహారం అందజేయాలని వారు కోరారు. అదేవిధంగా లీజ్‌కు ఇచ్చిన 33.74ఎకరాల దేవాదాయ భూములకు ఒక ఎకరానికి ఒక లక్షరూపాయలు జమచేసి తదుపరి భూముల మార్పిడి చేసుకోవాలని జీఓలో చెప్పారన్నారు. అధికారులు ఇచ్చిన జీఓలో సర్వేనెంబర్లు ఈవిధంగా ఉన్నాయి. 261,269,353, 375,271,263,మరియు 279లో ఉన్న మొత్తం భూమి అని తెలిపారు. దీనిని ఇస్కాన్ స్వాధీనం చేసుకుంది. ఇందులో సుమారు 13ఎకరాలలో ఉన్న సాగులో ఉన్న రైతులు కోర్టుస్టే తెచ్చుకున్నారు. దానిని వదిలి మిగిలిన భూమికి చుట్టూరా ముళ్ళ కంచను నాటి గదులు కట్టి బోర్లువేసారు. అయితే ఇదిఇలా ఉంటే దేవాలయం ప్రక్కనే ఉన్న 348, 261,274,353, మరికొన్ని నెంబర్లను వెలుగులోకి తెచ్చి అభూమిని స్వాధీనంచేయా లంటూ మరలా కోరటం జరిగింది. తొలుత అడిగిన దానికి అనంతరం అడిగిన వాటికి పొంతన లేదు. ఇచ్చిన దానిని ప్రక్కన బెట్టి మరలా దేవాలయ ప్రక్కనే ఉన్న భూములపై వారు కావాలంటూ ఉన్నారు. అయితే అక్కడ ఉన్న రైతుల వాదన వేరుగా ఉంది. తదుపరి 13-9-2015లో నవ్యాంధ్రా రాజధాని నిర్మాణం గుంటూరు ప్రాంతములో నూతనంగా ఏర్పాటుకు రంగం సిద్దంచేస్తున్న తరుణంలో అదేస్థాయిలో ప్రపంచ ప్రసిద్దిగాంచిన నవనీత బాలకృష్ణునికి స్వర్ణకాంతులు నింపుటకు ఇస్కాన్ సంస్థ రంగం సిద్దంచేస్తుందని ఇస్కాన్ కొండవీడు ప్రాజెక్టు డైరెక్టర్ సత్యగోపీనాథ్ దాస్ పత్రికా ప్రకటన ఇచ్చారు. నాడు శ్రీ పోతులూరి వీరబ్రహ్మంగారు కాలజ్ఞానంలో కొండవీడు ప్రాంతములో కృష్ణ భక్తులు రానున్నారని, వారి రాకతో ఈ ప్రాంతము అంతా కృష్ణ మయంఅవుతుందని, అభివృద్ధిలో ముందుకు దూసుకెళ్ళటం జరుగుతుందని తెలిపారని అన్నారు. అయితే ఇంతటి ప్రపంచ ప్రసిద్దిగాంచిన బాలకృష్ణ స్వామి చిలకలూరిపేట నియోజకవర్గం యడ్లపాడు ప్రాంతములో ఉండటం ఇక్కడి ప్రజల, భక్తుల అదృష్టం. తొలుతు కొండవీడు ప్రాంతాన్ని 2008వ సంవత్సరంలో ఇస్కాన్ బృందం రావటం నవనీత బాలకృష్ణ స్వామిని చూసి అప్పటి నుండి స్వామికి స్వర్ణదేవాలయం నిర్మాణంచేయాలని వారు సంకల్పన కలిగిందని, అయితే అప్పటి నుండి దేవాలయ ప్రాంత భూములకు సంబంధించిన కొద్దిపాటి సమస్యల కారణంగా అలస్యంఅవుతూ వచ్చిందని, అయితే నేడు దేవాలయ పరిసర ప్రాంతములో ప్రభుత్వం 80ఎకరాల వరకు భూములను అప్పగించారని, గతంలో కొండవీడు ప్రాంతములో కొంత భూమిని ఇవ్వటంతో అక్కడ గోశాల నిర్మాణం గావించటం జరిగిందని, దేవాలయ నిర్మాణం సుమారు 20ఎకరాల విస్తీర్ణంలో ఉంటుందని, దానికి సంబందించిన అనుబంధ కట్టడాలు పరిసర ప్రాంతములోనే ఉండే విధంగా చూస్తున్నామని అన్నారు. ఈ కొండవీడు పరిసర ప్రాంతాలలో మొత్తం 500కోట్ల రూపాయలతో వివిధ ప్రాజెక్టులు ఏర్పాటుచేయటం జరుగుతుందని, దీనితో ఇక్కడ అధ్యాత్మికంగాను, పర్యాటక పరంగాను ఎంతగానో అభివృద్ధిచెందటం అస్వామి మహిమగా అయన తెలిపారు. రానున్న విజయదశమి పర్వదినాన స్వర్ణదేవాలయ భూమిపూజ మహోత్సవం కార్యక్రమానికి భారత ప్రధాని నరేంద్రమోదిని అహ్వానించటం జరిగిందని, దీనితోపాటే నవ్యాంధ్రరాజధాని శంఖుస్థాపన కార్యక్రమాలు కూడా ఉన్నాయని, రెండు ప్రపంచ స్థాయిలో చిరస్థాయిలో ఉండేవిధంగా ఇటు ప్రభుత్వం మరియు ఇస్కాన్ దృష్టిసారించిందని గతంలో తెలిపారు. కాని వారు చేపట్టిన శంఖుస్థాపనకు ప్రధాని రాకపోవటంతో జరిగింది. వారు చెప్పిన వాటికి నేడు జరుగుతున్న వాటకి పొంతనే లేదు. వారు ప్రత్యేకంగా దేవాలయం ఏర్పాటు చేసుకుంటున్నారు. 13-06-2014లో ఘన చరిత్ర కలిగిన కొండవీడు ప్రాంతాన్ని ప్రపంచ పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దటం జరుగుతుందని, కొండవీడుకు పూర్వవైభవం తీసుకు రావటంకు కృషిచేస్తానని నాటి వ్యవసాయ మరియు పశు సంవర్ధక శాఖా మాత్యులు ప్రస్తుత పౌరసరఫరాల శాఖా మాత్యులు, శాసన సభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు అన్నారు. ఇస్కాన్ ప్రప్రధమంగా ఏర్పాటు చేసిన గోశాలను అయన ప్రారంభించి అనంతరం మాట్లాడు తూ ఇస్కాన్ వచ్చిన ప్రాంతం అంతా అభివృద్ధి చెందుతుందని, నోరులేని మూగజీవాలకు వారు సుమారు 2కోట్ల రూపాయలతో గోశాల నిర్మాణం గావించారని, చెంఘీస్కాన్‌పేట ప్రాంతములో ఉన్న వెన్నముద్దల వేణుగోపాల స్వామి ఇస్కాన్‌ను మన ప్రాంతానికి రప్పించారని అన్నారు. ప్రభుత్వపరంగా అందవలసిన పత్రాల అలస్యం కారణంగా పనులు ప్రారంభించలేదని, త్వరలో అన్నీ అందేవిధంగా కృషిచేయటం జరుగుతుందన్నారు. ఈ ప్రాంతంలో వివిధ రకాల దేవాలయాలకు మరియు ఇతర సంస్థలకు మొత్తం 500కోట్ల రూపాయలు ఖర్చుచేయటం జరుగుతుందని వారు తెలిపారని, చరిత్రలోనే ఊహించని మార్పు వస్తుందని, ఇస్కాన్ వారి అధ్యాత్మిక చింతన వల్ల ప్రజలలో మానసిక ప్రశాంతత అధ్యాత్మిక చింతన పెరగటంతో సమస్యల నుండి బయటపడ తారన్నారు. ఏళ్ళు గడుస్తున్నా ఇంతవరకు వారు చెప్పింది ఏదీ ఒకటి ముందుకు సాగలేదనవచ్చు.

**నేటికి** ఇస్కాన్ ఈ ప్రాంతముకు వచ్చి ఏళ్ళుగడుస్తున్నా ఇక్కడమాత్రం వారు చెప్పిన పనులలో మరి వారు చేస్తామన్న వాటికి పొంతన లేకుండా పోయింది. స్వామివారికి స్వర్ణదేవాలయం అన్నారు. వారు మాత్రం ప్రక్కన స్వామివారి భూములలో దేవాలయ నిర్మాణం చేపట్టారు. మరి స్వామివారికి స్వర్ణదేవాలయం అంటూ అయన భూములను తీసుకున్న ఇస్కాన్ ఎందుకు మొగ్గుచూపటం లేదన్నదే ప్రధాన ప్రశ్న. దీనిపై ఇటు అధికారులుగాని, ప్రజా ప్రతినిధులు కాని ఎవరూ పట్టించుకోనే స్ధితిలో లేరనే చెప్పాలి మరి.

**నేడు** నల్లనయ్య పరిస్తితి మరీ దారుణం. వర్షం పడితే నీరు లోపల పడుతుంది, భారీ వర్షం వస్తే దేవాలయంలోకి నీరుచేరుతుంది. ఇన్ని సంవత్సరాల తరువాత దేవాదాయ శాఖ అధికారులు కమిటీ అమోదంతో ఉన్నతాధికారులకు నూతన దేవాలయ పున:నిర్మాణం చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందని ప్రతిపాదనలు పంపటం జరిగింది. అయినా నేటికి వాటికి సంబంధించిన వివరాలు రాక పోవటంతో గ్రామస్తులు నిరాశ వ్యక్తపరుస్తున్నారు. రోజు రోజుకు దేవాలయం శిధిలావస్థకు చేరటమేగాని అభివృద్ధికి నోటుచుకోవటం లేదని, ఇటు ఇస్కాన్ దేవాయలం నిర్మాణాలు అపి వేసిందని, భూములు మాత్రం వారి వద్దనే ఉన్నాయని, దీనిపై పూర్తిస్థాయిలో ప్రభుత్వం విచారణ జరిపి చర్యలు చేపట్టాలని కోరుతున్నారు.

# గ్రామాల అభివృద్ధిలో రాజీపడబోం

## ఎమ్మెల్యే ధూళిపాళ్ళ నరేంద్రకుమార్

**పొన్నూరు, మార్చి 3,ప్రభాతవార్త:** గ్రామాల అభివృద్ధిలో రాజీపడబోమని ఎమ్మెల్యే ధూళిపాళ్ళనరేంద్రకుమార్ అన్నారు. మండల పరిధిలోని మామిళ్ళపల్లి గ్రామంలో రూ.36.90లక్షల నిధులతో నూతనంగా నిర్మించిన సీసీ డ్రెయిన్లను ఆయన సోమవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన



మాట్లాడుతూ ఎన్నికల ప్రచార కార్యక్రమంలో ప్రజలు ఎన్నో సమస్యలను తమ దృష్టికి తెచ్చారని, వాటన్నింటిని ప్రాధాన్యతా క్రమంలో పరిష్కరిస్తామని మాట ఇచ్చామని,ఇచ్చిన మాట ప్రకారం అన్నింటిని పూర్తి చేస్తున్నామన్నారు. మహాత్మాగాంధీ గ్రామీణ ఉపాధిహామీ పథకం నిధులు రూ.13.45లక్షలు, 15వ ఆర్థిక సంఘం నిధులు రూ.23.45లక్షలతో గ్రామంలో సీసీ డ్రెయిన్ల నిర్మాణం పూర్తి చేయడం ఎంతో ఆనందంగా ఉన్నారు. ఈ సందర్భంగా గ్రామస్తులు ఇంకా పలు సమస్యలను ఎమ్మెల్యే దృష్టికి తెచ్చారు. వాటన్నింటికి పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ గుమ్మా చంద్రశేఖరరావు, పంచాయితీరాజ్ డిఇ శ్రీనివాసరావు, ఎఈ మదన్‌మోహన్, ఆర్‌డబ్ల్యూఎస్ ఎఈ నాగేశ్వరరావు, ఎపిఎం జోయిబాబు, జనసేన పార్టీ నాయకుడు వడ్రాణం మార్కండేయబాబు, మాదల వెంకటేశ్వరరావు, బండ్లమూడి బాబూరావు, బొర్రు రామారావు, అంబల శివరామకృష్ణ,సూరిశెట్టి రామయ్య, అల్లం శివయ్య, సూదా కాళిదాసు, దోనె రాంబాబు తదితరులున్నారు.

## ప్రతి ఒక్కరూ జన్మభూమికి సేవ చేయాలి

### -ఎమ్మెల్యే ధూళిపాళ్ళ నరేంద్రకుమార్

**పొన్నూరు, మార్చి 3,ప్రభాతవార్త:** ప్రతి ఒక్కరూ జన్మభూమికి,కన్న భూమికి, కన్న తల్లిదండ్రులకు సేవ



చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందని ఎమ్మెల్యే ధూళిపాళ్ళనరేంద్రకుమార్ అన్నారు. మండల పరిధిలోని మామిళ్ళపల్లి గ్రామానికి చెందిన ఓ ఐఎఎస్ అధికారి కొల్లూరి వీర రాఘవయ్య తాను విద్యనభ్యసించిన పాఠశాల రుణం తీర్చుకునేందుకు రూ.63లక్షల నిధులతో అదనపు తరగతి గదుల నిర్మాణానికి విరాళంగా ఇచ్చారు. సోమవారం ఎమ్మెల్యే చేతుల మీదుగా శంఖుస్థాపన చేశారు. ఎమ్మెల్యే నరేంద్రకుమార్ మాట్లాడుతూ నేటి సమాజంలో సమాజసేవను మర్చిపోతున్న తరుణంలో ఐఎఎస్ అధికారి ముందుకు వచ్చి భారీ విరాళంతో తరగతి గదుల నిర్మాణానికి ముందుకు రావడం అభినందనీయమన్నారు. ఈయన పలువురికి మార్గదర్శకమన్నారు. ప్రతి ఒక్కరూ జన్మభూమి రుణం తీర్చుకునేందుకు గ్రామానికి అవసర మైన వసతులను కల్పించేందుకు ముందుకు రావాలని నరేంద్రకుమార్ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాశాఖాధికారి కొల్లి విజయభాస్కర్, ఎంపిడిఓ చంద్రశేఖర రావు, అధికారులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## 6న దేవాలయ పునర్నిర్మాణ పనులు ప్రారంభం

చేబ్రోలు(పొన్నూరు), మార్చి 3,ప్రభాతవార్త: మండల పరిధిలోని శలపాడు గ్రామంలో వేంచేసియున్న శ్రీరామలింగేశ్వరస్వామి దేవాలయం పునర్నిర్మాణ పనులను ఈ నెల 6వ తేదీ సాయంత్రం 4.30గంటలకు ఎమ్మెల్యే ధూళిపాళ్ళ నరేంద్ర కుమార్ చేతుల మీదుగా ప్రారంభించనున్నట్లు నిర్వాహకులు తెలిపారు. ఎమ్మెల్యే ధూళిపాళ్ళ నరేంద్రకుమార్ చొరవతో ఇటీవల దేవాదాయ



శాఖ రూ.93.33లక్షల నిధులను మంజూరు చేయడం జరిగిందన్నారు. ఈ నిధులతో దేవాలయాన్ని పునర్నిర్మాణం చేసేందుకు అధికారులు శ్రీకారం చుట్టారు. ఆరవ తేదీ సాయంత్రం మంగళవాయిద్యాలు, వేదమంత్రోచ్చారణల నడుమ శాంతిహోమం, చండీ హోమం నిర్వహించడం జరుగుతుందన్నారు. 7వ తేదీ ఉదయం 5గంటలకు కళాపకర్షణ కార్యక్రమం జరగుతుందన్నారు. ఈ కార్యక్రమాల్లో గ్రామస్తులు, భక్తులు పెద్ద ఎత్తున పాల్గొని స్వామివారి తీర్ధప్రసాదాలను స్వీకరించి స్వామి కృపకు పాత్రులు కావాలని నిర్వాహకులు కోరారు.

## రంజాన్ తోఫా పంపిణీ

**పొన్నూరు, మార్చి 3,ప్రభాతవార్త:** బాబు ఫర్టిలైజర్స్,వారి బ్రదర్స్ సౌజన్యంతో ఇమామ్, మోజన్‌లకు మంగళవారం రంజాన్ తోఫా పంపిణీ చేశారు. పవిత్ర రంజాన్ మాసాన్ని పురస్కరించుకొని ఈ సేవా



కార్యక్రమాన్ని నిర్వహించినట్లు నిర్వాహకులు తెలిపారు. రంజాన్ మాసంలో సేవా కార్యక్రమాలు చేయడం అనేది ఎప్పటి నుంచో వస్తున్న సంప్రదాయమన్నారు. అందులో భాగంగా ఈ సేవా కార్యక్రమాన్ని నిర్వహించారు. ప్రతి ఒక్కరూ సంపాదించిన సొమ్ములో కొంత భాగాన్ని సేవా కార్యక్రమాలకు దైవ కార్యక్రమాలకు ఖర్చుచేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పఠాన్ ఫిరోజ్‌ఖాన్, షేక్ బాజిసాహెబ్, మగ్బుల్‌బేగ్, సిస్మాయిల్, హుషన్, ఖాదర్‌జాని, సూర్య, తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ వైఫల్యాలను ప్రజల్లోకి తీసుకెళ్ళాలి

### -మునిసిపల్ మాజీ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ బోయిన శివనాగరాజు

**పొన్నూరు, మార్చి 3,ప్రభాతవార్త:** కూటమి ప్రభుత్వ వైఫల్యాలను ప్రజల్లోకి తీసుకెళ్ళేందుకు వైఎస్సార్‌కాంగ్రెస్ పార్టీ ప్రతి కార్యకర్త నాయకుడు కృషి చేయాలని మునిసిపల్ మాజీ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ బోయిన శివనాగరాజు పిలుపునిచ్చారు. స్థానిక 19వ వార్డులో జరిగిన పార్టీ వివిధ అనుబంధ సంఘాల కమిటీల నియామకానికి సంబంధించి జరిగిన కార్యక్రమంలో బోయిన మాట్లాడారు. కూటమి ప్రభుత్వం సుపరిపాలన అందించడంలో పూర్తిగ విఫలమైందన్నారు. వైకాపా పార్టీని బలోపేతం చేసేందుకు పార్టీ అధినేత జగన్మోహనరెడ్డి అన్ని



విభాగాల అనుబంధ సంఘాలను ఏర్పాటు చేస్తున్నారని చెప్పారు. ఏర్పాటైన నూతన కమిటీ పేర్లను ఆన్‌లైన్ చేయడం, వారికి ఐడి కార్డులు ఇవ్వడం, పార్టీ కార్యక్రమాలను ఏ విధంగా ప్రజల్లోకి తీసుకెళ్ళాలనే విషయాలను దిశానిర్దేశం చేస్తారన్నారు. వార్డులో ఎన్నుకున్న నూతన కమిటీ సంఘాలకు సంబంధించిన వివరాలను ముస్లీం మైనార్టీ నియోజకవర్గ నాయకుడు షేక్ నాజర్‌కు అందజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ ముక్కాల విజయబాబు, అబ్రహం,రాజశేఖర్, షేక్ గౌస్, బండారు నాగరాజు తదితరులున్నారు.

## అమ్మవారికి అంబటి ప్రత్యేక పూజలు

**పొన్నూరు, మార్చి 3,ప్రభాతవార్త:** మండల పరిధిలోని ఆరెమండ గ్రామంలో వేంచేసియున్న శ్రీశ్రీశ్రీ ఆదిపరాశక్తి ఆరెమండ్లమ్మ అమ్మవారిని వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ సమన్వయకర్త అంబటి మురళీకృష్ణ సోమవారం దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. అమ్మవారి తిరునాళ్ళ సందర్భంగా జరుగుతున్న ఉత్స



వాల్లో పాల్గొన్న అంబటి అమ్మవారిని దర్శించుకొన్నారు. ప్రజలంతా సుఖశాంతులతో ఉండాలని అమ్మవారిని వేడుకొన్నారు. అంబటి వెంట చింతలపూడి మురళీకృష్ణ, చుండూరు వీరయ్య, బలగాని రమేష్ తదితరులున్నారు.

## మొదటి పీఠాధిపతిగా బూసి వెంకటస్వామి

**పొన్నూరు, మార్చి 3,ప్రభాతవార్త:** ఆంధ్రుల రాజధాని అమరావతి కేంద్రంగా నూతనంగా ఆవిర్భవించిన విశ్వ సాహిత్య సాంస్కృతిక విద్యా




పీఠం మొదటి పీఠాధిపతిగా డాక్టర్ బూసి వెంకటస్వామి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. సాహితీవేత్త, రచయిత రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత, పాలకొల్లు శ్రీఏఎస్ఎన్ ప్రభుత్వ కళాశాల(స్వయంప్రతిపత్తి) తెలుగు శాఖాధిపతి డాక్టర్ బూసి వెంకటస్వామికి దక్కడం అభినందనీయమని సదరన్ ప్రైవేట్ లెక్చరర్స్ టీచర్స్ ఆర్గనైజేషన్ జాతీయ అధ్యక్షుడు డాక్టర్ పయర్ల నాగయ్య అన్నారు. ఈ సందర్భంగా నాగయ్య ప్రత్యేక అభినందనలు తెలిపారు. విశ్వ సాహితీ పాఠం ద్వారా తెలుగు సాహిత్యాన్ని ప్రపంచ దేశాలకు విస్తరింపచేసే సత్తా డాక్టర్ బూసి వెంకటస్వామికి ఉందని కొనియాడారు. ఈ సందర్భంగా వెంకటస్వామిని ప్రతాపరెడ్డి తెలుగు విశ్వవిద్యాలయం పూర్వ రిజిస్ట్రార్ ఆచార్య గౌరీశంకర్, అక్షరభారతి వ్యవస్థాపకులు డాక్టర్ సంజీవరావు, పత్రికాధికపతి డాక్టర్ జివెంకటలాల్, డాక్టర్ పిట్టా శాంతి తదితరులు అభినందనలు తెలిపారు.

## భక్తులకు కనువిందు చేసిన కథలీఫల అమ్మవారి అలంకరణ

**పొన్నూరు, మార్చి 3,ప్రభాతవార్త:** మండల పరిధిలోని ఆరెమండ గ్రామంలో కొలువై ఉన్న గ్రామ దేవత శ్రీశ్రీశ్రీ ఆదిపరాశక్తి ఆరెమండ్లమ్మ అమ్మవారి 49వ వార్షిక తిరునాళ్ళ మహోత్సవం సోమవారంతో అత్యంత భక్తిశ్రద్ధలతో, కన్నుల పండువగా ముగిసింది. పరిసరప్రాంతాల ప్రజలు పెద్ద ఎత్తున అమ్మవారి దర్శించుకొని మొక్కులు తీర్చుకున్నారు. పెద్ద ఎత్తున భక్తులకు అన్న సతర్పణ కార్యక్రమం జరిగింది. అమ్మవారి మూలవిరాట్‌కు కథలీఫలాలతో అలంకరించారు. ఈ అలంకరణ చూసేందుకు భక్తులు



పోటీ పడ్డారు. ఉత్సవ మూర్తులకు అన్నపూర్ణాదేవిగా అలంకరణ చేశారు. ఉత్సవాల సందర్భంగా పెద్ద ఎత్తున విద్యుద్దీపాలతో గ్రామాన్ని అలంకరించారు. వేద హైస్కూల్ విద్యార్థులతో నిర్వహించిన వివిధ సాంస్కృతిక కార్యక్రమాలు భక్తులను విశేషంగా ఆకట్టుకున్నాయి. రూరల్ ఎస్సై వాగాల శ్రీహరి పర్యవేక్షణలో పోలీసులు బందోబస్తు నిర్వహించారు.

# అక్రమఅరెస్టులకు నిరసనగా,సిఐటీయు,అంగన్వాడీల ర్యాలీ

**తెనాలి మున్సి పాలిటీ ,మార్చి3,(ప్రభాతవార్త):** తమ సమస్యల పరిష్కారం కోసం నిరసన తెలుపుతున్న అంగన్వాడీ కార్యకర్తలు, నాయకుల పోలీసుల అక్రమ అరెస్టుల కు నిరసనగా సీఐటీయూ మరియు అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ ఆధ్వర్యంలో,పట్టణంలో భారీ ర్యాలీ




నిర్వహించారు.మార్చి 2వ తేదీన విజయవాడ ధర్నా చౌకు లో మహాధర్నా చేపట్టిన అంగన్వాడీ నాయకులను, తెల్లవారుజామున విద్యుత్ లైట్ లు ఆపి వేసి పోలీస్ లు అక్రమంగా అరెస్టు చేసి తరలించడాని నిరసిస్తూ, వారిని వెంటనే విడుదల చేయాలని కోరుతూ, మున్సిపల్ కాంప్లెక్స్ వద్ద నుంచి గాంధీచౌక్ వరకు ర్యాలీ నిర్వహించారు. వందలాది మంది కార్యకర్తలు ర్యాలీలో పాల్గొన్నారు. ప్రభుత్వ నిర్బంధ వైఖరిని ఖండిస్తూ నినాదాలు చేశారు. అరెస్ట్ అయిన నాయకులను వెంటనే విడుదల చేయాలని నినాదాలు చేశారు. ప్రజాపోరాటాలపై నిర్బంధం సాగబోదని నినాదాలు చేశారు.ఎన్నికల హామీలను అమలు చేయాలని నినాదాలు చేశారు. సీఐటీయూ వర్ధిల్లాలి అంటూ నినాదాలు చేశారు.అనంతరం ర్యాలీని ఉద్దేశించి సీఐటీయూ జిల్లా వైస్ ప్రెసిడెంట్ కే.బాబూప్రసాద్ మాట్లాడుతూ, అంగన్వాడీలకు వేతనాలు పెరిగి7యేళ్ళు గడిచిందని,అన్ని రకాల సరుకుల ధరలు,సర్వీసెస్ చార్జెస్,వైద్య ఖర్చులు, కుటుంబభారం పెరిగి జీవనం అతి కష్టంగా సాగిస్తున్నారని చెప్పారు.గత ప్రభుత్వ హయాంలో 42 రోజులు సమ్మె చేశారని తెలిపారు.అప్పటి మంత్రివర్గం వేతనాలు పెంచాలని నిర్ణయించారని, ఈ ప్రభుత్వం వచ్చి రెండు యేళ్ళు కావస్తున్నా యెటువంటి స్పందన లేనందున దశలవారీగా ఆందోళనలు చేపట్టారని తెలిపారు.నాయకులను పిలిచి చర్చలు జరపవలిసిన ప్రభుత్వం అరెస్టుకు సిద్ద పడిందని చెప్పారు.పేద కార్మికుల పట్ల ప్రభుత్వ వైఖరి స్పష్టం అయిందని తెలిపారు. పోరాటమే వారి ముందున్న కర్తవ్యం అని చెప్పారు. సీఐటీయూ వారికి అండగా ఉంటుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎవిఎన్. కుమారి,షేక్.హుస్సేన్ వలి,టి.ఎలిజబెత్ రాణి,రంగ,పుష్ప, పి.విజయలక్ష్మి,కే.జ్యోతి, ఎ.వెంకటలక్ష్మి ,షేక్.హసీనా బేగం, జీ.లావణ్య, షేక్.రజియాబేగం,బి.జయలక్ష్మి,కే.రాధిక, పి.రాజ్యలక్ష్మి,రాజకుమారి, జరీనాబేగం,పి.పావని, కే.సునీత,కే.త్రివేణి, ఎ.రమాదేవి,పి.పద్మ తదితరులు పాల్గొన్నారు.

## జాతీయ ఉగాది పురస్కారానికి ఎంపికైన డా॥ప్రజ్ఞాచారి



**తెనాలి టౌన్, మార్చి3,(ప్రభాతవార్త):** ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రం నెల్లూరు జిల్లా కోట మండలం చెందోడు గ్రామానికి చెందిన యం.వి.ఆర్ ఫౌండేషన్ పరాభవ నామ సంవత్సర ఉగాది పర్వదినాన్ని పురస్కరించుకుని వివిధ రంగాలలో విశేషకృషి చేసిన ప్రముఖులను ఉగాది పురస్కారంతో సత్కరించే కార్యక్రమంలో భాగంగా, మూడు దశాబ్దాలుగా తెలుగు భాషా సేవ చేస్తు పద్య గద్య పరిశోధన గ్రంధాలు వ్రాసిన తెనాలి మండలం కొలకలూరు గ్రామానికి చెందిన సాహితీ రత్న డా. నూతక్కి పూర్ణ ప్రజ్ఞా చారి ని జాతీయ ఉగాది పురస్కారానికి ఎంపిక చేసినట్లు ఫౌండేషన్ చైర్మన్ యం.లీలా కృష్ణమోహన్ పంపిన ఉగాది పురస్కార ధ్రువీకరణపత్రాన్ని ప్రజ్ఞాచారి అందుకున్నారు.మార్చి 15వ తేదీ ఆదివారం మండలకేంద్ర మైన కోట లోని షాది మందిర్ వేదికపై ప్రజ్ఞాచారికి జాతీయ స్థాయి ఉగాది పురస్కారం అందజేస్తామని చైర్మన్ లీలా కృష్ణ మోహన్ తెలిపారు.ఈ సందర్భంగా యం.వి.ఆర్ ఫౌండేషన్ జాతీయ స్థాయి ఉగాది పురస్కారానికి ఎంపికైన ప్రజ్ఞా చారిని గ్రామ పెద్దలు అభినందించారు.

## పట్టణ తెలుగుయువత ఆధ్వర్యంలో ఇఫ్తార్ విందు

**తెనాలి మున్సి పాలిటీ, మార్చి3,(ప్రభాతవార్త):** తెనాలి పట్టణ తెలుగుయువత అధ్యక్షులు కొల్లూరు శ్రీధర్,మిత్రబృందం ఆధ్వర్యంలో,రంజాన్ ఉపవాసదీక్షలో ఉన్న ముస్లిం సోదరులకు సోమవారం సాయంత్రం "ఇఫ్తార్ విందు" ఏర్పాటుచేశారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా విచ్చేసిన, శాసనమండలి సభ్యులు,తెనాలి నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇంచార్జి ఆలపాటి రాజేంద్రప్రసాద్,జిల్లా తెలుగుదేశం



పార్టీ అధ్యక్షులు, లిడ్ క్యాప్ చైర్మన్ పిల్లి మాణిక్యారావు,చేతులమీదుగా ప్రారంభించారు.ముందుగా ప్రత్యేక ప్రార్ధనలు నిర్వహించిన అనంతరం, ముస్లిం సోదరులకు ముందస్తుగా రంజాన్ పండుగ శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో పెద్దఎత్తున ముస్లిం సోదరులు పాల్గొన్నారు. అనంతరం ఎంఎల్సి ఆలపాటి మాట్లాడుతూ, పవిత్ర రంజాన్ మాసంలో,ఉపవాసంతో నిత్యం నమాజ్ లో వుండే ముస్లిం సోదరులకు ఇఫ్తార్ ఏర్పాటుచేసిన కొల్లూరు శ్రీధర్ ని అభినందిస్తునానన్నారు. ఈ కార్యక్రమంలో తెదేపా సీనియర్ నాయకులు శాఖమూరి చిన్నా,వంగా సాంబిరెడ్డి,ఎండి. ఖుద్దుస్, వసంతం అశోక్, అక్కిశెట్టి వెంకటేశ్వరరావు, కాకుమాను కనకరాంబాబు, జొన్నాదుల మహేష్,వేమూరి శేషగిరిరావు,పణిదపు దుర్గా, కొల్లూరు శ్రీధర్ మిత్రబృందం, పెద్దఎత్తున ముస్లింసోదరులు పాల్గొన్నారు.

## మున్సిపల్ కార్యాలయంలో గ్రీవెన్స్

**తెనాలి మున్సి పాలిటీ, మార్చి3,(ప్రభాతవార్త):** మున్సిపల్ కార్యాలయంలో ప్రజా ఫిర్యాదుల పరిష్కార కార్యక్రమం (గ్రీవెన్స్) ద్వారా నిర్వహించిన ప్రజా ఫిర్యాదుల పరిష్కార కార్యక్రమంలో మున్సిపల్ కమీషనర్ రామ అప్పలనాయుడు పాల్గొని ప్రజల నుండి అర్జీలను స్వీకరించారు.స్వీకరించిన అర్జీలను సంబంధిత విభాగాధిపతులకు తగిన చర్యలు తీసుకోవలసిందిగా పంపించారు.ఇంజనీరిన్ సెక్షన్ కి,29వ వార్డు సుల్తానాబాద్ సెయింట్ అన్స్ స్కూల్ రోడ్డు నందు గల ఆశ్రమము సమీపంలో రోడ్డు సదుపాయము మరియు డ్రైనేజీ సదుపాయము కొరకు



చేసిన వినతి.టౌన్ ప్లానింగ్ విభాగానికి,గాంధీ నగర్, అడుసుమల్లి వారి వీధిలోని రేణు రెసిడెన్సీ అపార్టుమెంటులోని కార్ పార్కింగ్ ఏరియాలో అక్రమ గదిని అనుమతులు లేకుండా నిర్మించారని దానిని తొలగించవలసినదిగా చేసిన వినతి.వచ్చిన అర్జీలను త్వరగా పరిష్కరిస్తామని కమీషనర్ హామీ ఇచ్చారు.

4-3P□g7exHMNWJQE 11_4-3P□g7exHMNWJQE.qxd 04/Mar/26 12:07 AM Page 1



## జిల్లా కలెక్టర్‌ను కలిసిన మందకృష్ణ మాదిగ



ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా బ్యూరో, మార్చి 3 ప్రభాతవార్త: మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి వ్యవస్థాపక అధ్యక్షులు మందకృష్ణ మాదిగ మంగళవారం కాకినాడ కలెక్టరేట్‌లో జిల్లా కలెక్టర్ షణ్మోహన్‌ను మర్యాదపూర్వకంగా కలిశారు. సామర్లకోట మండలం, వేట్లపాలెం బాణాసంచా తయారీ ఘటనలో 22 మంది మృతి చెందడం అత్యంత బాధాకరమని, మృతి చెందిన బాధితులకు అండగా నిలిచి ఆదుకోవాలని, ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న వారికి మెరుగైన వైద్యసేవలు అందించడంతోపాటు మృతుల కుటుంబీకులకు ఉపాధి, పింఛను సదుపాయాలు కల్పించాలని కోరుతూ ఈ సందర్భంగా కృష్ణ మాదిగ జిల్లా కలెక్టర్‌కు వినత పత్రం అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ షణ్మోహన్ మాట్లాడుతూ.. జిల్లా అధికారయంత్రం బాధిత కుటుంబాలకు అండగా నిలిచి అవసరమైన అన్ని సహాయ సహకారాలు అందించడం జరుగుతుందన్నారు. మందకృష్ణ వెంట ఎమ్మార్పీఎస్ నాయకులు ఉన్నారు.

## దెందులూరులో అపరాలు కొనుగోలు కేంద్రం

### ప్రారంభించిన ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్, జాయింట్ కలెక్టర్ అభిషేక్ గౌడ



దెందులూరు, మార్చి 3 ప్రభాతవార్త: రైతులు సమస్యలు తెలిపిన 24 గంటల్లోనే స్పందించి అపరాలు కొనుగోలు కేంద్రం ఏర్పాటుకు చర్యలు చేపట్టిన జిల్లా కలెక్టరు కె.వెట్రిసెల్వికు ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ అభినందనలు తెలిపారు. కూటమి ప్రభుత్వం అంటేనే రైతులు పక్షపాతి అని, గత ప్రభుత్వం రైతులకు ఎగ్గొట్టిన ధాన్యం బకాయిలు చెల్లింపుతో సహ గంటలు వ్యవధిలో రైతులకు ధాన్యం సొమ్ములు చెల్లించడంతో పాటు రైతులు సమగ్ర అభివృద్ధి సంక్షేమం కోసం కూటమి ప్రభుత్వం అన్ని విధాల అండగా నిలుస్తుందని ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ తెలిపారు. జిల్లాలోనే తొలి అపరాలు కొనుగోలు కేంద్రాన్ని ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్, జిల్లా జాయింట్ కలెక్టరు యం.జె. అభిషేక్ గౌడ కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టరు యం.జె.అభిషేక్ గౌడ మాట్లాడుతూ రైతులకు సంబంధించిన ఎటువంటి సమస్యలు నైనా పరిష్కరించి, వారికి అన్ని విధాలుగా సహకరించేందుకు రైతుసేవా కేంద్రాలను సమర్థవంతంగా నిర్వహిస్తున్నామని అన్నారు. రైతులు తమ సమస్యలు ఏమున్నా కూడా ప్రభుత్వ దృష్టికి తీసుకువచ్చి వాటి పరిష్కారం పొందవచ్చునని జిల్లా జాయింట్ కలెక్టరు యం.జె. అభిషేక్ గౌడ తెలిపారు.

ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ మాట్లాడుతూ గత ప్రభుత్వం పాలనలో రైతులకు ధాన్యం బకాయిలు కూడా చెల్లించకుండా ఎగ్గొట్టారని, అయితే కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత రైతులకు ధాన్యం బకాయి సొమ్ములు చెల్లించడమే కాకుండా ఈనాడు రైతులు తమ ధాన్యాన్ని అమ్మిన తర్వాత గంటలు వ్యవధిలోనే వారు బ్యాంకు ఖాతాలకు నేరుగా ధాన్యం సొమ్ములు జమ అయ్యేలాగా కూటమి ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని తెలిపారు. నిజమైన రైతు పక్షపాతి అని నిరూపించుకుందని, అదేవిధంగా అన్నదాత సుఖీభవ పథకం ద్వారా రైతులకు పెట్టుబడి సహాయాన్ని కూడా అందిస్తుందని తెలిపారు.

ఈ కొనుగోలు కేంద్రం ద్వారా పెసలు క్వింటాకి రూ.8768, మినుములు క్వింటాకి రూ.7800 చొప్పున ఏపి మార్క్ ఫెడ్ ఆధ్వర్యంలో రాష్ట్ర ప్రభుత్వం కొనుగోలు చేస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక రైతులతో పాటు దెందులూరు ఏఎంసీ చైర్ పర్సన్ గారపాటి రామసీత, సొసైటీ చైర్మన్ గారపాటి కొండయ్య చౌదరి, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి షేక్ హబీబ్ బాషా, తహశీల్దారు బత్తిన సుమతి, దెందులూరు మండల పార్టీ సెక్రటరీ నాగనబోయిన సత్యనారాయణ, సహా పలువురు ప్రజా ప్రతినిధులు, పలు సొసైటీల చైర్మన్లు, కూటమి నాయకులు, వివిధ శాఖలు అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## ఇంద్రకీలాద్రిపై కుంభాభిషేక మహోత్సవాలకు సిఎంకు ఆహ్వానం

- చంద్రగ్రహణం సందర్భంగా కవాట బంధనం
- బుధవారం ఉదయం 8గంటల నుండి దుర్గమ్మవారి దర్శనాలు ప్రారంభం



ఇంద్రకీలాద్రి, మార్చి 3, ప్రభాతవార్త : శ్రీ దుర్గా మల్లేశ్వరస్వామి వార్ల దేవస్థానం, ఇంద్రకీలాద్రిపై ఈనెల 6నుండి 8వ తేదీ వరకు జరుగబోయే కుంభాభిషేక ఉత్సవాలకు మంగళవారం ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకు, రాష్ట్ర దేవదాయ శాఖ మంత్రి ఆనం రామ నారాయణ రెడ్డికి ఆహ్వానం అందించారు. దేవదాయశాఖ కమిషనర్ కె.రామచంద్రమోహన్, చైర్మన్ బొర్రా రాధాకృష్ణ, ఇఓ వికె శీనా నాయక్, ఆలయ స్థానాచార్య వి శివప్రసాద్ శర్మ, ప్రధాన అర్చకులు ఎల్ దుర్గాప్రసాద్, వేద పండితులు, అర్చకులు సిఎంకు, మంత్రికి వేద ఆశీస్సులు అందజేసి, శ్రీ అమ్మవారి ప్రసాదం, శ్రీ అమ్మవారి చిత్రపటం అందజేశారు.

**చంద్రగ్రహణం సందర్భంగా కవాట బంధనం:** మంగళవారం మధ్యాహ్నం కేతుగ్రస్త పాక్షిక చంద్ర గ్రహణము సందర్భముగా దేవస్థాన వైదిక కమిటీ వారి సూచనల మేరకు ఆగమ శాస్త్ర ప్రకారము ఉదయం 10గంటలకు శ్రీ అమ్మవారి ప్రధానాలయం, ఇతర ఉపాలయముల కవాట బంధనము చేశారు. తిరిగి 4వ తేదీ బుధవారము ఉదయం 3గంటలకు శ్రీ అమ్మవారి ప్రధానాలయము, ఉప ఆలయముల కవాట ఉద్ఘాటన చేసి దేవతామూర్తులకు స్నపనాభిషేకములు నిర్వహించిన అనంతరం అర్చన, మహానివేదన, హారతి నిర్వర్తింప చేసిన తదుపరి ఉదయం 8గంటలకు భక్తులకు దర్శనము కల్పిస్తామని ఇఓ వికె శీనా నాయక్ తెలిపారు. బుధవారం స్నపనాభిషేకములు, అర్చనాది కార్యక్రమములు నిర్వహించు సందర్భముగా తెల్లవారుఝామున నిర్వహించు ఆర్జిత సేవలు అయిన "సుప్రభాతం, వస్త్రం సేవ, ఖడ్గమాలార్చన, నవగ్రహ శాంతి హోమం, గణపతి హోమము"లను రద్దు చేశామన్నారు. ఉదయం గం.7.30ని.లకు ప్రారంభము అగు ఆర్జిత సేవలను ఉదయం గం.8.30 ని.ల నుండి ప్రారంభిస్తామన్నారు. ఈ కవాటబంధన కార్యక్రమంలో చైర్మన్ బొర్రా రాధాకృష్ణ, ఇఓ వికె శీనా నాయక్, ప్రధాన అర్చకులు ఎల్ దుర్గాప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.



**దుర్గమ్మకు 100 గ్రాముల బంగారు కానుక:** దుర్గమ్మవారికి విజయవాడకి చెందిన దొడ్ల నారాయణరావు రూ.16,87,100 విలువైన 100 గ్రాముల స్వచ్ఛమైన బంగారు కడ్డీని మంగళవారం కానుకగా సమర్పించారు. విజయవాడకు చెందిన ఆదిత్య డెంటల్ మల్టీ స్పెషాలిటీ క్లినిక్ డా బి.రాజీవ్, ప్రశాంతి లక్ష్మి దేవి దంపతులు రు.1లక్ష నిత్యాన్నదాన పథకానికి మంగళవారం అందించారు. ఆయా దాతలకు దుర్గమ్మవారి దర్శనం ఏర్పాట్లు చేసిన అధికారులు దుర్గమ్మవారి ప్రసాదం, శేషవస్త్రం, మెమొంటోలు అందించారు. వేదపండితులు వేదాశీర్వచనాలు పలికారు.

## హత్యాయత్నం కేసులో ముద్దాయికి 7ఏళ్లు జైలు

కోవూరు (నెల్లూరు), మార్చి 3 ప్రభాతవార్త: కత్తితో ఓ వ్యక్తిని. నరికిన కేసులో ముద్దాయి గండవరపు కిష్టయ్యకు ఏడేళ్ల జైలు శిక్ష 2000 జరిమానా విధిస్తూ అసిస్టెంట్ సెషన్ జడ్జి పి.చైతన్య మంగళవారం తీర్పు చెప్పారు. కోవూరు మండలం వేగూరు పల్లిపాలెం గ్రామానికి చెందిన పూనమలి అశోక్ అదే గ్రామానికి చెందిన గండవరపు కిష్టయ్య 15.01.2022 తేదీన టెంకాయలు కోసే గొరస కత్తితో మెడ పై నరికాడు. హుటాహుటిన ఆసుపత్రికి వెళ్లి చికిత్స చేయించుకుని ఈ మేరకు బాధితుడు కోవూర్ పోలీస్ స్టేషన్ ఫిర్యాదు చేశారు. ఈ మేరకు అప్పటి ఎస్ఐ కేసు నమోదు చేసి నిందితుని కోర్టులో హాజరపరిచారు. ఈ మేరకు నిందితునిపై మోపిన నేరం కోర్టులో రుజువు కావడంతో ఏడేళ్ల జైలు శిక్ష 2000 రూపాయలు జరిమానా విధిస్తూ న్యాయమూర్తి తీర్పు చెప్పారు. ప్రాసిక్యూషన్ తరపున ఎపిపి స్టాలిన్ బాబు వాదించారు.

## విద్యార్థులకు టర్కీ తువ్వాళ్లు



విజయవాడ మార్చి 3 ప్రభాతవార్త ప్రతినిధి: రాష్ట్ర ప్రభుత్వం వసతి గృహాల్లోని విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధ చూపుతోంది. స్టేషనరీ, దుప్పట్లు, జంబుఖానాలు, నీటి సీసాలు, అందజేసి ఇబ్బందులు తీర్చింది. తాజాగా సున్నితమైన, నాణ్యమైన టర్కీ తువ్వాళ్లు పంపిణీ చేసింది. పార్వతీపురం మన్యం జిల్లాలోని ఎస్సీ వసతి గృహాల్లో ఉంటున్న 762 మంది విద్యార్థులకు వీటిని అందజేసినట్లు జిల్లా సంక్షేమ, సాధికారిత అధికారి ఎం.శ్యామల తెలిపారు. ఒక్కొక్కటి రూ.404 విలువ ఉంటుందని వివరించారు.

## డ్రైవర్లు కాదు.. వీరు మన సంస్కృతికి వారధులు

- ఏపి పర్యాటక రంగంలో సరికొత్త ప్రయోగం
- రాపిడో భాగస్వామ్యంతో "గైడ్ కమ్ డ్రైవర్" శిక్షణ






విజయవాడ, మార్చి 3 ప్రభాతవార్త ప్రతినిధి: సాధారణంగా ఆటో, క్యాబ్ ఎక్కితే గమ్యస్థానానికి చేర్చడం మాత్రమే డ్రైవర్ పని. కానీ, ఇకపై విజయవాడ వీధుల్లో మీరు ఎక్కే ఆటో లేదా క్యాబ్ డ్రైవర్ మీకు కేవలం డ్రైవర్ మాత్రమే కాదు.. మన చరిత్రను వివరించే ఒక అద్భుతమైన గైడ్ కూడా! కేవలం ప్రయాణికులను గమ్యస్థానాలకు చేర్చే డ్రైవర్లను, మన సంస్కృతిని వివరించే రాయబారులుగా మార్చడమే లక్ష్యంగా విశాఖ పార్ట్ నర్ షిప్ సమ్మిట్ వేదికగా ఆంధ్రప్రదేశ్ పర్యాటక శాఖ, ప్రముఖ రైడ్ హెయిలింగ్ సంస్థ రాపిడోతో చేతులు కలిపి చేపట్టిన డ్రైవర్‌కమ్‌గైడ్ శిక్షణ కార్యక్రమం పర్యాటక రంగంలో ఒక సరికొత్త అధ్యాయానికి శ్రీకారం చుట్టింది.

**సారథులే రాయబారులుగా:** భారతదేశంలోనే మొట్టమొదటి సారిగా ప్రయోగాత్మకంగా (పైలట్ ప్రాజెక్ట్) చేపట్టిన ఈ వినూత్న కార్యక్రమం ఫిబ్రవరి 24, 2026న విజయవాడలో ప్రారంభమైంది. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, పర్యాటక శాఖ మంత్రి కందుల దుర్గేష్, పర్యాటకశాఖ ఉన్నతాధికారులు అజయ్ జైన్, ఆమ్రపాలి కాటల నేతృత్వంలో రాపిడో సహ వ్యవస్థాపకుడు పవన్ గుంటుపల్లి తో కుదిరిన ఈ ఒప్పందం ద్వారా స్థానిక డ్రైవర్లను పర్యాటక రాయబారులుగా తీర్చిదిద్దడమే లక్ష్యంగా పెట్టుకున్నారు. రెండు రోజుల పాటు విజయవాడ ఆటోనగర్ లోని పర్యాటక శాఖ కార్యాల యంలో ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ (ప్రాజెక్ట్స్) శేషగిరిరావు, మార్కె టింగ్ చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ పద్మారాణి సీలా ఆధ్వర్యంలో జరిగిన శిక్షణలో భాగంగా పర్యాటక ప్రాంతాలపై పరిజ్ఞానం కల్పించడం, సాంకేతికతతో అనుసంధానం చేస్తూ విదేశీ పర్యాటకులతో సంభాషించడానికి భాషిణి యాప్, గూగుల్ ట్రాన్స్‌లేట్ వాడకంపై అవగాహన, పర్యాటకులను ఆకట్టుకునేలా జిజ్ఞాస ఆర్ట్‌వర్స్ సహకారంతో మన చారిత్రక కట్టడాల విశిష్టతను కథల రూపంలో (ప్రత్యేక స్టోరీ టెల్లింగ్ కోర్సు) ఆసక్తికరంగా వివరించేలా నైపుణ్యం కల్పించడం, బౌద్ధ సర్క్యూట్, అమరావతి, నాగార్జునసాగర్ వంటి ప్రాంతాల చారిత్రక నేపథ్యంపై పట్టు కల్పించడం, రాష్ట్రానికి వచ్చే పర్యాటకులతో మర్యాదగా ప్రవర్తించేలా సూచనలు, భద్రతా ప్రమాణాలు పాటించడం తదితరంశాలపై శిక్షణ అందించారు.

యాప్‌లో టూరిస్ట్ గైడ్ ఐకాన్: శిక్షణ పూర్తి చేసుకున్న 280 మంది డ్రైవర్లను (32 క్యాబ్, 248 ఆటో డ్రైవర్లు) గుర్తించడం ఇప్పుడు పర్యాటకులకు మరింత సులభం. రాపిడో యాప్‌లో ప్రత్యేకంగా 'టూరిస్ట్ గైడ్' అనే ఐకాన్‌ను అందుబాటులోకి తెచ్చారు. దీనివల్ల పర్యాటకులు సర్టిఫైడ్ గైడ్‌డ్రైవర్లను ఎంచుకుని భరోసాతో కూడిన ప్రయాణం చేయవచ్చు.

**టూరిజం అంబాసిడర్లు:** "ఇన్నాళ్లు మేము కేవలం డ్రైవర్లమే, కానీ ఇప్పుడు విజయవాడను మా కళ్లతో పర్యాటకులకు చూపించే రాయబారులుగా మారాము. ఇది మా వృత్తికి సమాజంలో గౌరవాన్ని పెంచుతుంది.

ఈ శిక్షణ ద్వారా మేము పర్యాటకులతో మరింత ప్రొఫెషనల్‌గా వ్యవహరించగలం. దేశీయ, అంతర్జాతీయ పర్యాటకులను సాదరంగా ఆహ్వానిస్తూ, విజయవాడ గొప్పతనాన్ని వారికి వివరించడానికి మేము సిద్ధంగా ఉన్నాం" అని ఎన్టీఆర్ జిల్లాకు చెందిన ఆటో డ్రైవర్ రాజు వెల్లడించారు. భారతదేశంలోనే మొట్టమొదటిసారిగా చేపట్టిన ఈ కార్యక్రమం ద్వారా డ్రైవర్లను కేవలం వాహన సారథులుగానే కాకుండా, స్థానిక పర్యాటక రాయబారులుగా తీర్చిదిద్దడం దీని లక్ష్యం.

**సమ్మిళిత స్ఫూర్తి.. మహిళా సారథి:** ఈ శిక్షణలో ఒక మహిళా ఆటో డ్రైవర్ ఉత్సాహంగా పాల్గొనడం విశేషం. పర్యాటక రంగంలో మహిళా సాధికారతకు, భద్రతకు ఇది ఒక గొప్ప సంకేతంగా నిలిచింది.

కేంద్ర పర్యాటక మంత్రిత్వ శాఖ "స్వదేశీ దర్శన్" పథకం కింద నాగార్జునసాగర్ కోసం చేపట్టిన ఛాలెంజ్ బేస్డ్ డెస్టినేషన్ డెవలప్‌మెంట్ ప్రోగ్రామ్‌లో భాగంగా ఈ ప్రాజెక్ట్ సాగుతోంది. మార్చి 6తో విజయవాడ పైలట్ ప్రాజెక్ట్ ముగియనుండగా, ఇక్కడ లభించిన అద్భుత స్పందనతో త్వరలోనే తిరుపతి, విశాఖపట్నం నగరాల్లో కూడా ఈ శిక్షణను విస్తరించేందుకు కూటమి ప్రభుత్వం సిద్ధమవుతోంది. "అతిథి దేవో భవ" అనే భారతీయ సంప్రదాయానికి సాంకేతికతను జోడించి, డ్రైవర్ల జీవితాల్లో వెలుగులు నింపుతూ పర్యాటక రంగాన్ని పరుగులు పెట్టిస్తున్న ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ కృషి అభినందనీయమని పలువురు కొనియాడుతున్నారు.



## జాతీయ డిజిటల్ పశు సంపద మిషన్ అమలుకు రాష్ట్రస్థాయి కమిటీల ఏర్పాటు

విజయవాడ, మార్చి 3 ప్రభాతవార్త ప్రతినిధి: జాతీయ డిజిటల్ పశు సంపద మిషన్‌ను రాష్ట్రంలో సమర్థంగా అమలు చేసేందుకు రాష్ట్రంలో సమర్థంగా అమలు చేసేందుకు రాష్ట్రస్థాయిలో స్టీరింగ్, అమలు కమిటీలను ఏర్పాటు చేశారు. ఈ మేరకు పశుసంవర్ధక శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి బి.రాజశేఖర్ సోమవారం ఉత్తర్వులు జారీ చేశారు. జంతువుల నమోదుతోపాటు వాటి యజమానులు, రైతుల వివరాలు, జంతువులపై లావాదేవీల రికార్డుల, కృత్రిమ గర్భధారణ, టీకాలు, ఉత్పత్తి వంటి అంశాలు సహా సమగ్ర డేటాబేస్ ఏర్పాటు చేసే లక్ష్యంతో ఎన్‌డీఎల్‌ఎంను అమలు చేస్తున్నారు. ఇందులో భాగంగా రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి చైర్మన్‌గా రాష్ట్రస్థాయి స్టీరింగ్ కమిటీని నియమించారు. సభ్య కార్యదర్శిగా పశుసంవర్ధక శాఖ డైరెక్టర్, సభ్యులుగా పశుసంవర్ధక శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి, పురపాలక పంచాయతీ రాజ్, గ్రామీణాభివృద్ధి, సహకార శాఖల కార్యదర్శులు, రాష్ట్ర పాల సమాఖ్య ఎండీ ఉంటారు. పశుసంవర్ధక శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి చైర్మన్‌గా రాష్ట్రస్థాయి అమలు కమిటీని ఏర్పాటు చేశారు. ఇందులో ఆ శాఖ డైరెక్టర్ సభ్య కార్యదర్శిగా, సభ్యులుగా పురపాలక, పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖల కమిషనర్లు, రాష్ట్ర పాల సమాఖ్య ఎండీ ఉంటారు. పశు వ్యాధుల నియంత్రణ కోసం పశు సంపద ఆరోగ్యం, వ్యాధుల నియంత్రణ పథకం కింద రూ.2.87 కోట్లు మంజూరు చేసేందుకు ప్రభుత్వం పరిపాలనా అనుమతినిస్తూ సోమవారం ఉత్తర్వులు జారీ చేసింది.



## బొబ్బిల్లంకలో దారుణం

### భార్య నరికివేత... అత్తను చంపేశాడు

సీతానగరం, మార్చి 3 ప్రభాతవార్త: సీతానగరం మండలం బొబ్బిల్లంక గ్రామంలో సోమవారం అర్ధరాత్రి ఒక వ్యక్తి తన భార్య, అత్తను కత్తితో నరికి అతి దారుణంగా హత్య చేశాడు. ఈ ఘటన స్థానికంగా కలకలం రేపింది. స్థానికులు, పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం కుటుంబ కలహాల నేపథ్యంలో చోడదాసి పండు (అలియాస్ సీతారామరాజు) తన మొదటి భార్య లత (30), అత్త గుమ్మడి లక్ష్మి ్మ (50)పై కత్తితో దాడి చేయడంతో తీవ్ర గాయాలతో రక్తపు మడుగులోనే కొట్టుమిట్టాడుతూ ప్రాణాలు కోల్పోయారు. నిందితుడు పండు, లతను ప్రేమ వివాహం చేసుకున్నాడు. వీరికి ముగ్గురు పిల్లలు ఉన్నారు. అయితే గత కొంతకాలంగా కుటుంబ కలహాలు, మనస్పర్థల కారణంగా వీరిద్దరూ విడిపోయారు. నిందితుడు పండు ప్రస్తుతం మరో మహిళతో కలిసి నివసిస్తుండగా, లత కోటికేశవరం గ్రామంలో తన చెల్లి ఇంటిదగ్గర ఉంటోంది. ఇటీవల బొబ్బిలంకలో తల్లి వద్దకు వచ్చిన నేపథ్యంలో భార్యపై అనుమానంతో ఆమె ఇంటికి వెళ్లి భార్య, అత్తను కత్తితో కిరాతకంగా నరికి చంపాడు. తీవ్ర రక్తస్రావం కావడంతో ఇద్దరూ అక్కడికక్కడే మృతి చెందారు. సమాచారం అందుకున్న వెంటనే పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. మృతదేహాలను పోస్టుమార్టం నిమిత్తం రాజమహేంద్రవరం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. అలాగే నిందితుడిపై గతంలో కూడా నేరచరిత్ర ఉన్నట్లు పోలీసులు వెల్లడించారు. ఈ ఘటనతో బొబ్బిల్లంక గ్రామంలో విషాద ఛాయలు అలముకున్నాయి.

## పశ్చిమాసియా ఘర్షణల్లో ముగ్గురు భారతీయ నావికులు మృతి

న్యూఢిల్లీ, మార్చి 3: పశ్చిమాసియా ఘర్షణలో ఇప్పటి వరకూ ముగ్గురు భారతీయ నావికులు మృతి చెందగా, ఒకరు తీవ్రంగా గాయపడినట్టు డైరెక్టర్ జనరల్ ఆఫ్ షిప్పింగ్ మంగళవారం తెలిపింది. అమెరికా, ఇజ్రాయెల్, ఇరాన్ సైనిక చర్యలు తీవ్రమవుతుండటంతో ప్రధానమైన వాణిజ్య మార్గాల్లో అంతరాయం కలుగుతోం దని పేర్కొంది. వాణిజ్య నౌకలపై నాలుగు దాడి ఘటనలు జరిగినట్టు సమాచారం ఉంది. ముగ్గురు నావికులు మృతి చెందగా, ఒక నావికుడు గాయపడ్డారు. వీరంతా విదేశీ జెండాలున్న నౌకల్లో సేవలందిస్తున్నారని డీజీఎస్ తెలిపింది. కీలక వాణిజ్య మార్గాలైన గల్ఫ్ ఆఫ్ ఒమన్, హోర్ముజ్ జల సంధి, పర్షియన్ గల్ఫ్‌లో పరిస్థితులను నిశితంగా గమని స్తున్నామని, ఆయా మార్గాల్లో భద్రతను కచ్చితంగా దృష్టిలో ఉంచుకోవాలని షిప్పింగ్ ఆపరేటర్లకు సూచనలిచ్చామని పేర్కొంది. అనుమానాస్పద కార్యక్రమాలపై వెంటనే రిపోర్ట్ చేయాలని కోరినట్టు తెలిపింది. వాణిజ్య నౌకలు, సిబ్బందిపై దాడులు పెరుగుతున్నందున ప్రమాదం ఎక్కువగా ఉన్న రూట్లను దృష్టిలో ఉంచుకుని ప్రస్తుతం 200కు పైగా నౌకలు ఆ రూట్లకు దూరంగా ఉండటం, లంగరు వేసి ఉంచడం జరుగుతోంది. ఇప్పటి వరకూ రక్షించిన సిబ్బందిని స్వదేశానికి రప్పించడానికి ఒమెన్‌లోని భారత రాయబార కార్యాలయం చర్యలు తీసుకుంటున్నట్టు షిప్పింగ్ డైరెక్టర్ జనరల్ శ్యామ్ జగన్నాథన్ తెలిపారు. పర్షియన్ గల్ఫ్ ప్రాంతంలో చిక్కుకున్న భారతీయ నావికులకు తక్షణ సాయం, భారత్ తరలింపున ప్రత్యేక ప్రతిస్పందన బృందాన్ని ఏర్పాటు చేశామని చెప్పారు. సిబ్బంది కుటుంబాలతో ఎప్పటికప్పుడు సంప్రదింపులు జరపాల్సిందిగా షిప్పింగ్ కంపెనీలకు సూచించామని వివరించారు.

## కనువిందు చేసిన బ్లడ్ మూన్

- చంద్రగ్రహణం 20 నుంచి 25 నిముషాలే
- మూతపడ్డ ఆలయాలు.. పలుచోట్ల ప్రత్యేక పూజలు



హైదరాబాద్, మార్చి 3, ప్రభాతవార్త: ఈ ఏడాది మొదటి చంద్ర గ్రహణం హోళీ పండగ రోజైన మంగళవారం ప్రపంచ వ్యాప్తంగా అనేక దేశాల్లో కనువిందు చేసింది. భారత్‌లో 20 నుంచి 25 నిమిషాలు మాత్రమే గ్రహణం విడుస్తున్న సమయంలో ఒక్కో ప్రాంతం లో ఒక్కో దశలో కనిపించింది. కాగా చంద్ర గ్రహణం పురస్కరించుకుని భారత్‌లో అనేక దేవాలయాలను ఉదయం నుంచే మూసివేశారు. రాహు, కేతువుల పూజలు జరిగే శ్రీకాళహస్తితో పాటు మరో ఐదు దేవాలయాలు మాత్రమే గ్రహ ణ సమయంలో తెరిచి వుంచారు. ఖగోళ అద్భుతంలో ఒకటిగా పిలువబడే చంద్ర గ్రహణం మరోమారు ఆవిష్కృతమయ్యింది. సూర్యుడికి, చంద్రుడికి మధ్యలో భూమి అడ్డుగా వచ్చి నపుడు ఏర్పడేది సంపూర్ణ చంద్ర గ్రహణం. ఈ గ్రహణం అమెరికా, ఆస్ట్రేలియా, న్యూజీలాండ్, అంటార్కి టికా సహా పలు దేశాలలోనే సంపూర్ణ చంద్ర గ్రహణం కనువిందు చేసింది. బ్లడ్ మూన్‌గా చంద్రుడు కనిపిస్తున్నాడు. మంగళవారం కూడా ఇలాగే జరిగింది. బ్లడ్ మూన్ సమయంలో చంద్రుడు పూర్తిగా భూమి నీడలో వుండడంతో సూర్యకాంతి నేరుగా చంద్రు డిని చేరుకోలేదు. సూర్యకాంతిలో తక్కువ తరంగ దైర్ఘ్యాల కలిగిన నీలి కాంతి సులభంగా చెల్లాచెదు రుగా వెళుతుంది. కానీ ఎరుపు, నారింజ కాంతి దీర్ఘ తరంగ దైర్ఘ్యాల మాదిరిగా భూమి దట్టమైన వాతావరణంలో చొచ్చుకుపోయి చంద్రుని ఉపరితలం చేరుకుం టుంది. ఈ నారింజ, ఎరుపు రంగులు భూమిని దా టుకుని ఆపై చంద్రుడిని చేరుకోవడం వల్ల మనకు జాబిలి రక్త వర్ణంలో కనిపిస్తుంది. ఈ కార ణంగా ఇలాంటి గ్రహణాన్ని శాస్త్రవేత్తలు బ్లడ్‌మూన్‌గా పేరు పెట్టారు. బ్లడ్ మూన్‌తో పాటు సూపర్ మూన్, బ్లూ మూన్, హార్వెస్ట్ మూన్‌లు వేరు వేరు సందర్భాలలో ఏర్పడతాయి. ఇవి చంద్ర గ్రహ ణం సందర్భంగా కాకుండా సాధారణ సమయం లో పౌర్ణమి రోజున కనువిందు చేస్తాయి. ఇక మంగళవారం నాటి చంద్ర గ్రహణం భారత కాలమానం ప్రకారం మధ్యాహ్నం 3.20 గంటల కు మొదలై రాత్రి 6.48 గంటలకు ముగిసింది. అయితే నీడ మాత్రం రాత్రి 7.53 గంటల వరకు కొనసాగింది. భారత్‌లో చంద్రోదయం ఒక్కో నగరంలో ఒక్కో సమయంలో వుండడంతో గ్రహణ వేళలు 20 నుంచి 25 నిమిషాల వరకు వుండింది. సం పూర్ణ గ్రహణం సాయంత్రం 4.34 గంటల నుంచి 5.33 గంటల వరకు వుండింది.

ఇది భారత్‌లో కనిపించ లేదు. హైదరాబాద్‌లో చంద్రోదయం సాయంత్రం 6.26 గంటలకు మొదలు కాగా ఆ సమయంలో గ్రహణం ముగింపు దశలో వుంది. హైదరా బాద్‌లో గ్రహణం 22 నిమిషాల పాటు గ్రహణం కనిపించింది. విజయవాడలో సాయంత్రం 6.14 గంటలకు చంద్రోదయం కాగా రాజమండ్రిలో 6.07 గంటలకు, నెల్లూరులో 6.18 గంటలకు గ్రహణంతోనే ఉదయించాడు. గ్రహణం సంద ర్భంగా తిరుమల తిరుపతి, శ్రీశైలం, యాదగిరి గుట్ట సహా తెలుగు రాష్ట్రాలలోని దేవాలయా లను మూసివేశారు. రాహు, కేతువుల ప్రభావం లేని శ్రీకాళహస్తితో పాటు దేశంలోని మరో ఐదు దేవాలయాలు తెరిచి వుంచారు.

## బాణా సంచా ప్రమాదంలో మరొకరు మృతి

### 23కు చేరిన మృతుల సంఖ్య

ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా బ్యూరో. మార్చి3 ప్రభాతవార్త: సామర్లకోట మండలం వేట్లపాలెం గ్రామంలో శనివారం జరిగిన ఘోర విస్ఫోటనంలో మంగళవారం మృతుల సంఖ్య 23కు చేరింది. రాష్ట్ర చరిత్రలో ఎక్కడా లేని విధంగా రోజు రోజుకు మృతుల సంఖ్య పెరుగుతూనే ఉంది. సంఘటన జరిగిన శనివారం బాణాసంచా తయారు చేసే సూర్యశ్రీ ఫైర్ వర్క్సులో 20 మంది అక్కడిక్కడే సజీవ దహనం అయిన విషయం విధితమే. ఆదివారం ఉదయం దర్శిపాటి లోవరాజు మృతి చెందగా, రాత్రి దర్శిపాటి రాజు మృతి చెందాడు. కాకినాడ ప్రభుత్వాస్పత్రిలో ఇంకా ఏడుగురు గురు చికిత్స పొందుతూ ఉండగా మంగళవారం సామర్లకోటకు చెందిన వేమగిరి లోవరాజు (35) మృతి చెందాడు. లోవరాజుకు భార్య బుజ్జి, కుమార్తె రాజీ, కుమారులు నాని, బద్రిలు ఉన్నారు. కుమార్తెకు ఇటీవల వివాహం కావడంతో ఆమె గర్భిణీగా ఉన్నట్లు స్థానికులు తెలిపారు. లోవరాజు మృతితో మృతుల సంఖ్య 23కి చేరింది. కాకినాడలో చికిత్స పొందుతున్న ఆరుగురు పరిస్థితి ఆందోళనకరంగా ఉన్నట్లు తెలిసింది. కాగా కాకినాడ ప్రైవేటు ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న వేట్లపాలెం గ్రామానికి చెందిన పచ్చిగళ్ల నూకరత్నం (58) పరిస్థితి మెరుగు పడిందని, బుధవారం ఇంటికి పంపే అవకాశం ఉన్నట్లు తహసీల్దార్ కొవ్వూరి చంద్రశేఖర రెడ్డి తెలిపారు. ప్రమాదానికి కారణమైన బాణా సంచా తయారీ షాపు వద్ద శనివారం ఏర్పాటు చేసిన పోలీసు పికెటు కొనసాగుతుంది. మంగళవారం మృతి చెందిన వేమగిరి లోవరాజు కూడా కుమ్మరవీధికి చెందిన వాడు కావడంతో కుమ్మర వీధిలో విషాదం మరింత పెరిగింది. ఇప్పటి వరకు కుమ్మరవీధికి చెందిన ఐదుగురు మృతి చెందారు. దర్శిపాటి నాని(38), ఏడిద సంపత్‌కుమార్(25) సజీవ దహనం కాగ, ముగ్గురు కాకినాడ ఆస్పత్రిలో చికిత్స పొందుతూ మృతి చెందారు. ఇప్పటికే ఆ ప్రాంతం విషాద ఛాయిలు అలుముకున్నాయి. మృతి చెందిన వారందరూ దళిత కుటుంబాలకు చెందిన మాదిగలుగా అధికారులు గుర్తించారు. మాదిగల చేతి వృత్తులు అంతరించుకు పోవడంతో వారికి తెలిసిన బాణా సంచా తయారీ వృత్తిని కొనసాగిస్తున్నారు. గతంలో సామర్లకోటలోనే పని చేసే అనేక మంది, అందుబాటులో ఉన్న బాణాసంచా తయారీ షాపులు మూసివేయడంతో వేట్లపాలెంలోని బాణా సంచా తయారీ షాపులలో పని చేస్తున్నారు. ప్రమాదం అని తెలిసినా కుటుంబాన్ని పోషించుకొవడానికి మరో మార్గం లేక పోవడంతో ఆ వృత్తిపై ఆధారపడి జీవిస్తున్నారు. ఇప్పటికైనా దళితులకు జీవనాధార వృత్తులు కల్పించాలని దళిత సంఘాల నాయకులు డిమాండ్ చేస్తున్నారు.




## ప్రేమ జంట ఆత్మహత్య

రాపూరు (నెల్లూరు), మార్చి 3 ప్రభాతవార్త: నెల్లూరు జిల్లా రాపూరు- చిట్వేలి ఘాట్ రోడ్డులో ఒక ప్రేమ జంట ఆత్మహత్య చేసుకుంది. ఇందుకు సంబందించి రాపూరు ఎస్ఐ యం.వెంకట రాజేష్ తెలిపిన వివరాలు ఇలా వున్నాయి. రాపూరు చిట్వేలి ఘాట్ రోడ్డులో చెట్టుకు ఒక యువతి, ఒక యువకుడు ఉరేసుకుని వున్నారన్న సమాచారంతో సంఘటనా స్థలానికి చేరుకుని, అక్కడ వున్న బైక్, ఫోన్ ఆధారంగా విచారణ జరిపి మృతులను గుర్తించామన్నారు. మృతుడు అలపాక ప్రసన్న(24) ముత్తుకూరు మండలం, వేటపాళెం గ్రామానికి చెందిన వాడు కాగా, మృతురాలు ఏటగిరి గాయత్రి(24) చిట్టమూరు మండలం, చింతతోపు గ్రామానికి చెందినదిగా గుర్తించామన్నారు. ఫోన్ ద్వారా వారి కుటుంబసభ్యులకు సమచారం అందించంగా వారు వచ్చి మృతులను గుర్తించారన్నారు. మృతుడు ప్రసన్న అవివాహితుడు కాగా, మృతురాలు గాయత్రికి వివాహమై ఇద్దరు పిల్లలు వున్నారన్నారు. వీరి మృతికి ప్రేమ వ్యవహారమే కారణంగా భావిస్తున్నామన్నారు. ఈ మేరకు కేసు నమెదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

04-03pg10 12 GNT_04-03pg10.qxd 03/Mar/26 11:28 PM Page 1



# ఎవరిది ఫైనల్ టికెట్?

**కివీస్ కల నెరవేరుతుందా!**

**ప్రొటీస్ జోరు కొనసాగుతుందా!**

**ఈడెన్‌లో తొలి సెమీస్ పోరు**




**న్యూజిలాండ్ జట్టు(అంచనా)**

టిమ్ సీఫర్ట్(వికెట్ కీపర్), ఫిన్ అలెన్, రచిన్ రవీంద్ర, గ్లేన్ ఫిలిప్స్, డారెల్ మిచెల్, మార్క్ ఛాంప్ మన్, మిచెల్ సాంట్నర్ (కెప్టెన్), కోల్ మెకోంచీ, మాట్ హెన్రీ, ఇష్ సోధీ, ఫర్గుసన్

**సౌతాఫ్రికా జట్టు(అంచనా)**

మార్క్రమ్(కెప్టెన్), క్వింటన్ డికాక్(వికెట్ కీపర్), ర్యాన్ రికల్టన్, డీవాల్డ్ బ్రీవిస్, డేవిడ్ మిల్లర్, ట్రిస్టన్ స్టబ్స్, జార్జ్ లిండే, కార్బిన్ బాచ్, నాట్జే, క్వేనా మఫాకా, లుంగిడి ఎంగిడి.

**కోల్‌కతా:** టీ20 ప్రపంచకప్ క్లైమాక్స్‌కు చేరుకుంది. క్రికెట్ అభిమానులు ఎప్పుడెప్పుడా అని ఎదురుచూస్తున్న సెమీస్ సమరం నేడు మొదలుకానుంది. కోల్‌కతాలోని చారిత్రక ఈడెన్ గార్డెన్స్ వేదికగా సౌతాఫ్రికా, న్యూజిలాండ్ జట్లు మొదటి సెమీఫైనల్లో తలపడనున్నాయి. ఒకవైపు చోకర్స్ ముద్ర పోగొట్టుకోవాలని సౌతాఫ్రికా, మరోవైపు ఐసీసీ టోర్నీల్లో సెమీస్ గండం దాటాలని కివీస్ పట్టుదలతో ఉన్నాయి. ప్రస్తుత టోర్నీలో సౌతాఫ్రికా ఇప్పటివరకు ఒక్క మ్యాచ్ కూడా ఓడిపోకుండా అజేయ టీమ్‌గా సెమీస్‌కు వచ్చింది.

మార్క్రమ్ సారథ్యంలోని సౌతాఫ్రికా అత్యుత్తమ ఫామ్‌లో ఉంది. మార్క్రమ్‌తో పాటు డికాక్, రికల్టన్, మిల్లర్, బ్రేవిస్, స్టబ్స్ పరుగుల వేటలో ఉన్నారు. ముఖ్యంగా వారి బౌలింగ్ విభాగం ప్రత్యర్థి బ్యాటర్లను వణికిస్తోంది.

ఈ సెమీఫైనల్ పోరులో న్యూజిలాండ్‌ను తక్కువ అంచనా వేయలేం. శాంట్నర్ నేతృత్వంలోని బ్లాక్ క్యాప్స్ జట్టులో అనుభవజ్ఞులైన ఆటగాళ్లు ఉన్నారు. ఒత్తిడిని జయించి చరిత్రను తిరగరాయడంపై దృష్టిపెట్టారు.

మరోవైపు ఈడెన్ గార్డెన్స్ పిచ్ స్పిన్నర్లకు అనుకూలిస్తుందనే వార్తల నేపథ్యంలో, ఇరు జట్ల స్పిన్ వ్యూహాలు ఎలా ఉండబోతున్నాయనేది ఆసక్తికరంగా మారింది.

**న్యూజిలాండ్ సెమీస్ జర్నీ**

సౌతాఫ్రికాకు భిన్నంగా న్యూజిలాండ్ మిశ్రమ ఫలితాలతో సెమీస్‌కు వచ్చింది. సూపర్8 తొలి మ్యాచ్ వర్షార్పణం కాగా, రెండో మ్యాచ్‌లో అతిథ్య శ్రీలంకపై 61 రన్స్‌తో ఓడించింది. తరువాతి మ్యాచ్‌లో ఇంగ్లాండ్ చేతిలో ఘోరంగా ఓడింది. నెట్‌రన్‌తో పాక్‌ను వెనక్కి నెట్టి సెమీస్‌లో ప్రవేశించింది. గ్రూప్ స్టేజ్‌లోనూ ఆడిన నాలుగు మ్యాచ్‌ల్లో మూడింటిలో నెగ్గి న్యూజిలాండ్ సెకండ్ ప్లేస్‌లో నిలిచింది.

**దక్షిణాఫ్రికా సెమీస్ జర్నీ**

సూపర్8లో డిపెండింగ్ ఛాంపియన్ టీమిండియాను 76 రన్స్‌తో సౌతాఫ్రికా ఓడించింది. ఆ తర్వాత రెండు సార్లు ఛాంపియన్ వెస్టిండీస్‌పై 9 వికెట్ల తేడాతో, చివరి మ్యాచ్‌లో సంచలనాల జింబాబ్వేపై సునాయస విజయాలతో ముందంజ వేసింది. గ్రూప్‌లో స్టేజ్‌లోనూ ప్రొటీస్‌లు అదరగొట్టారు. గ్రూప్–డిలో ఆడిన 4మ్యాచ్‌ల్లోనూ బంపర్ విజయాలందుకుంది. ఇదేగ్రూప్‌లో ఉన్న న్యూజిలాండ్‌ను 7 వికెట్లతో చిత్తుచేసింది.

**పిచ్ రిపోర్ట్**

ఈడెన్ గార్డెన్స్ పిచ్ బ్యాటింగ్ ఫ్రెండ్లీగా ఉండనుంది. ఇక్కడ తొలి ఇన్నింగ్స్ సగటు స్కోరు 182. స్పిన్నర్లు ప్రభావం చూసే అవకాశం ఉంది. ఈడెన్‌లో 44 వికెట్లు పడితే అందులో 31 వికెట్లు స్పిన్నర్ల ఖాతాలో చేరాయి. పేసర్లు బౌన్స్ రాబట్టవచ్చు. అవుట్ ఫీల్డ్‌లో బంతి వేగంగా కదులుతుంది. దీంతో ఈడెన్‌లో భారీ స్కోర్లు ఖాయం.

**వెదర్ ఫోర్‌కాస్ట్**

తొలి సెమీఫైనల్‌కు వేదికైన కోల్‌కతాలో వర్షం పడే అవకాశాలు లేవు. ఉదయం, రాత్రి కూడా పొడి, వేడీ వాతావరణం ఉంటుంది. గాలి తీవ్రత కూడా చాలా తక్కువగా ఉంది.

**హెడ్ టు హెడ్**

టీ20 ప్రపంచకప్‌లో న్యూజిలాండ్‌పై సౌతాఫ్రికా పైచేయిగా ఉంది. ఇరు జట్లు అయిదు సార్లు తలపడగా, అన్ని మ్యాచ్‌ల్లోనూ సౌతాఫ్రికానే విజయం వరించింది. ఈ టీ20 ప్రపంచకప్‌లోనూ లీగ్ స్టేజ్‌లో ఈ రెండు జట్లు తలపడగా, న్యూజిలాండ్‌పై సౌతాఫ్రికా 7 వికెట్ల తేడాతో ఘనవిజయం సాధించింది. సెమీఫైనల్లో సౌతాఫ్రికా ఫేవరేట్‌గా బరిలోకి దిగుతున్నా.. సెమీఫైనల్లో ఉండే ఒత్తిడిని అధిగమించే జట్టుకే విజయావకాశాలు ఉంటాయి.

## లక్ష్యసేన్ సంచలనం




**ఆల్ ఇంగ్లాండ్ ఛాంపియన్‌షిప్**

**బర్మింగ్హామ్:** ఆల్‌ఇంగ్లాండ్ ఛాంపియన్‌షిప్ తొలి రోజే సంచలనం నమోదైంది. భారత షట్లర్ లక్ష్యసేన్... డిపెండింగ్ ఛాంపియన్, ప్రస్తు ప్రపంచ చాంపియన్ షి యుకి(చైనా)కు షాకిచ్చాడు. తొలి రౌండ్‌లో 23–21, 19–21, 21–17తో గెలుపొంది తరువాతి రౌండ్‌కు చేరుకున్నాడు.

లక్ష్యసేన్, షి యుకి పోటాపోటీగా తలపడ్డారు. తొలి గేమ్ నుంచే లక్ష్యసేన్ ఆధిక్యం చాటాడు. కోర్టులో వేగంగా కదులుతూ చైనాషట్లర్‌కు ముచ్చెమటలు పట్టించాడు. తొలి గేమ్‌ను 23–21తో లక్ష్యసేన్ నెగ్గగా, షి యుకి రెండోగేమ్ నెగ్గి సమవుజ్జీగా నిలిచాడు. ఫలితం తేల్చే మూడో గేమ్‌లో లక్ష్యసేన్ పదునైన స్మాష్‌లు, తెలివైన ప్లేసింగ్‌లతో విజయం అందుకున్నాడు. 2022లో ఫైనల్‌కు, 2024లో సెమీస్‌కు చేరుకున్న లక్ష్యసేన్.. ఈసారి టాప్‌సీడ్‌పై గెలుపుతో ఆల్ ఇంగ్లాండ్‌ను గ్రాండ్‌గా ఆరంభించాడు.

ఇక మహిళల సింగిల్స్, మిక్స్‌డ్ డబుల్స్‌లో భారత షటర్లకు నిరాశజనక ఫలితాలు ఎదురయ్యాయి. మహిళల సింగిల్స్‌లో మాల్విక బన్సోద్ 11–21, 6–21తో అలవోకగా చైనా షట్లర్ చెన్ యుఫీ చేతిలో ఓడింది. మిక్స్‌డ్ డబుల్స్‌లో భారత జోడీ ధృవ్ కపిల, తనిషాపై 21–17, 21–19తో మలేషియా జోడీ కూడా సునాయాసంగా గెలుపొందింది.

**స్వదేశానికి చేరుకున్న పీవీ సింధూ**

దుబాయ్‌లో చిక్కుకుపోయిన భారత స్టార్ షట్లర్ పీవీ సింధూ ఎట్టకేలకు స్వదేశానికి చేరుకున్నారు. మంగళవారం బెంగళూరు విమానాశ్రయంలో దిగారు. ఆల్ ఇంగ్లాండ్ బ్యాడ్మింటన్ ఛాంపియన్‌షిప్ కోసం గతవారం ఇంగ్లాండ్ బయల్దేరిన సింధూ.. అమెరికా– ఇరాన్ ఘర్షణల కారణంగా దుబాయ్ విమానాశ్రయంలో చిక్కుకుపోయింది. స్వదేశానికి తిరిగిరావడంతో సింధూ ఆల్ ఇంగ్లాండ్ ఛాంపియన్‌షిప్‌కు దూరమైంది.

## ఫీఫా ప్రపంచకప్ : వైదొలిగిన ఇరాన్

**టెహ్రాన్:** ఫిఫా ప్రపంచకప్2026 టోర్నీ నుంచి ఇరాన్ వైదొలిగింది. అమెరికాలో మ్యాచ్‌లు ఆడాల్సి ఉన్న నేపథ్యంలో టోర్నీనే బహిష్కరించాలని నిర్ణయించింది. ఈ విషయాన్ని ఇరాన్ ఫుట్‌బాల్ సమాఖ్య అధ్యక్షుడు మెహదీ తాజ్ స్పష్టం చేశాడు. ఇలాంటి సంక్లిష్ట పరిస్థితుల్లో ప్రపంచకప్ కోసం ఎదురుచూసేందుకు ఏమాత్రం వీల్లేదని మెహదీ తాజ్ అన్నాడు. ఈ ఏడాది జూన్‌లో అమెరికా, మెక్సికో, కెనడాలలో ప్రపంచకప్ ఫుట్‌బాల్ టోర్నీ జరుగనుంది. గ్రూప్–జిలో బెల్జియం, న్యూజిలాండ్, ఈజిప్ట్‌లతో ఇరాన్ ఉంది. పస్తుతం ప్రపంచ ర్యాంకింగ్స్‌లో 20వ స్థానంలో ఉన్న ఇరాన్ జట్టు ఏడోసారి ప్రపంచకప్ టోర్నీకి అర్హత పొందింది. జూన్ 15న కాలిఫోర్నియాలో న్యూజిలాండ్‌తో, జూన్ 21న కాలిఫోర్నియాలోనే బెల్జియంతో, జూన్ 26న సియాటెల్‌లో ఈజిప్ట్‌తో ఆడాల్సి ఉంది. అయితే ఇరాన్ ఫీఫా ప్రపంచకప్‌లో ఆరుసార్లు కూడా గ్రూప్ స్టేజ్‌లోనే నిష్క్రమించింది.

## హెచ్‌సీఎలో అవినీతి: క్రికెట్ సంఘాల ధర్నా

**హైదరాబాద్:** హైదరాబాద్ క్రికెట్ అసోసియేషన్ మరోసారి వార్తల్లో ఎక్కింది. విశాఖ కంపెనీకి 70 కోట్ల చెల్లింపులు జరిగాయన్న అంశం వివాదాస్పదంగా మారింది. దీనిపై క్రికెట్ సంఘాలు మండిపడుతున్నాయి. జింఖానా గ్రౌండ్‌లో ఒకవైపు హెచ్‌సీఎ మీడియా సమావేశం జరుగుతుండగానే క్రికెట్ సంఘాలు మెరుపు ధర్నాకు దిగాయి. నిధులు తప్పుదోవ పట్టించారని ఆందోళన చేపట్టాయి. మంత్రి వివేక్‌కు చెందిన విశాఖ ఇండస్ట్రీస్ కి 70 కోట్లు అక్రమంగా చెల్లించారని ఆరోపణలు చేశారు. మంత్రి ఆదేశాల మేరకే హెచ్‌సీఎ పెద్దలు 70 కోట్లు విడుదల చేశారని క్రికెట్ సంఘాల ఆరోపించాయి.




**ఆరోపణల్లో వాస్తవం లేదు–అమర్‌నాథ్**

క్రికెట్ సంఘాల ఆరోపణల్లో వాస్తవం లేదని హెచ్‌సీఎ అధ్యక్షుడు అమర్‌నాథ్ స్పష్టం చేశారు. తాను బాధ్యతలు చేపట్టిన తర్వాత ఎలాంటి చెక్కులపై సంతకాలు పెట్టలేదని తెలిపారు. ఆ చెల్లింపుల ప్రాసెస్ తాను ఛార్జ్ తీసుకోకముందే జరిగిందన్నారు. డబ్బులు చెల్లించాలని కోర్టు ఆదేశాలు ఉన్నాయని వెల్లడించారు.

## ప్రాగ్ చెస్ బోణీ కొట్టని గుకేష్

**ప్రాగ్:** ప్రపంచ ఛాంపియన్ గుకేష్.. ప్రాగ్ చెస్ ఫెస్టివల్‌లో తన మొదటి విజయం కోసం ఎదురుచూస్తున్నాడు. ఫేవరెట్‌గా బరిలోకి దిగిన గుకేష్... ఐదు రౌండ్లలో కేవలం 1.5 పాయింట్లతో ఉన్నాడు. అబ్దుసత్తోరోవ్ (ఉజ్బెకిస్తాన్)తో జరిగిన ఐదో రౌండ్ గేమ్‌లో గుకేశ్ 69 ఎత్తుల్లో ఓడిపోయాడు. మూడు గేమ్‌లు డ్రాగా ముగించగా, మరో రెండు గేమ్‌ల్లో పరాజయాలు ఎదురయ్యాయి. భారత్‌కే చెందిన అరవింద్ చిదంబరంతో ఆరవ రౌండ్‌లో తలపడనున్నాడు. ఈ రౌండ్‌లోనైనా గెలవాలన్న పట్టుదలతో సిద్ధమయ్యాడు. నాలుగు విజయాలు, ఒక ఓటమితో వాక్లావ్ ఫినెక్ అగ్రస్థానంలో కొనసాగుతున్నాడు. పది మంది గ్రాండ్‌మాస్టర్ల మధ్య 9 రౌండ్లపాటు ఈ టోర్నీ జరుగుతోంది.

## ఐసిసి రిజర్వ్‌డే ప్లాన్

**ముంబై:** టీ20 వరల్డ్ కప్ 2026 ఇప్పుడు అత్యంత ఉత్కంఠభరితమైన నౌకౌట్ దశకు చేరుకుంది. లీగ్ దశ, సూపర్8 గండాలను దాటుకుని నాలుగు జట్లు సెమీస్ స్టేజ్‌కు వచ్చాయి. ఇక ఇక్కడి నుంచి జరిగే ప్రతి మ్యాచ్ ఒక యుద్ధమే. ఓడితే ఇంటికి.. గెలిస్తే ఫైనల్‌కు.

వర్షం వల్ల మ్యాచ్‌లు ఆగిపోతే అభిమానులు నిరాశ చెందకుండా ఉండేందుకు ఐసీసీ ఈసారి రిజర్వ్ డే సౌకర్యాన్ని కల్పించింది. ఒకవేళ నేటి మొదటి సెమీఫైనల్ వర్షం కారణంగా పూర్తవ్వకపోతే, ఆ మ్యాచ్‌ను మరుసటి రోజుకు మారుస్తారు. అలాగే రేపు జరగాల్సిన రెండో సెమీఫైనల్‌కు కూడా ఇలాంటి నిబంధనే వర్తిస్తుంది. అయితే ఇక్కడే ఒక ఆసక్తికరమైన ట్విస్ట్ ఉంది. మొదటి సెమీఫైనల్ వర్షం వల్ల వాయిదా పడితే, మార్చి 5వ తేదీన ఒకే రోజు రెండు సెమీఫైనల్ మ్యాచ్‌లు జరిగే అవకాశం ఉంది.

షెడ్యూల్ ప్రకారం మార్చి 5న భారత్‌ఇంగ్లాండ్ మ్యాచ్ రాత్రి 7 గంటలకు ప్రారంభం కావాలి. ఒకవేళ మొదటి సెమీఫైనల్ రిజర్వ్ డేకి మారితే, దానిని మధ్యాహ్నం 3 గంటలకే ప్రారంభిస్తారు. తద్వారా క్రికెట్ ప్రేమికులు ఒకే రోజు రెండు హైవోల్టేజ్ మ్యాచులను చూసే ఛాన్స్ దక్కుతుంది. మ్యాచ్ ఫలితం తేలడానికి ఐసీసీ అదనపు సమయాన్ని కూడా కేటాయించింది.




కేవలం సెమీఫైనల్ మాత్రమే కాదు, మార్చి 8న జరిగే గ్రాండ్ ఫైనల్‌కు కూడా ఇలాంటి నిబంధనలే వర్తిస్తాయి.

ఒకవేళ సెమీఫైనల్ మ్యాచ్ రిజర్వ్ డే రోజు కూడా వర్షం వల్ల పూర్తిగా రద్దయితే...సూపర్8 దశలో అత్యుత్తమ ప్రదర్శన కనబరిచి, పాయింట్ల పట్టికలో అగ్రస్థానంలో ఉన్న జట్టు నేరుగా ఫైనల్‌కు చేరుకుంటుంది.

**వాణిజ్యం**

## మార్కెట్లకు హోలీ సెలవు!




**ముంబయి, మార్చి 3:** ఇరాన్‌పై ఇజ్రాయెల్, అమెరికాల జరుపుతున్న దాడులు ఒకవైపు మరోవైపు పండుగ వాతావరణంలో స్టాక్ మార్కెట్లు, కరెన్సీ మార్కెట్లలో ట్రేడింగ్ మూతపడింది. బాంబే స్టాక్ ఎక్స్ఛేంజి, నేషనల్ స్టాక్ ఎక్స్ఛేంజిలతోపాటు ఫ్యూచర్ మార్కెట్లు, కరెన్సీ కమోడిటీ మార్కెట్లు కూడా పండుగ సెలవుతో మూతపడ్డాయి. ఇక గల్ఫ్‌దేశాలపై ఇరాన్ దాడులతో దుబాయి,అబూదాబిల్లో రెండురోజులనుంచి స్టాక్ మార్కెట్లు మూతపడ్డాయి. కార్పొరేట్ ఇన్వెస్టర్లు ప్రస్తుత పరిస్థితిని గమనిస్తూ పెట్టుబడులపై అప్రమత్తంగా ఉన్నాయి. అంతేకాకుండా తమ పోర్టుఫోలియోలను పునఃసమీక్ష చేసుకుంటున్నారు. గల్ఫ్‌దేశాలపై దాడులవల్ల మార్కెట్లు కోలుకోడానికి కనీసం రెండుమూడు త్రైమాసికాలు పడుతుందని ట్రేడింగ్‌నిపుణులు చెపుతున్నారు. ఇపుడు గల్ఫ్‌దేశాల్లో బ్యాంకులు కూడా అప్రమత్తంగా ఉన్నాయి. భారత్‌లో మాత్రం హోలీ పండుగ కావడంతో స్టాక్ మార్కెట్లు, కరెన్సీ మార్కెట్లు, ఫండ్ మార్కెట్లు మొత్తం మూతపడ్డాయి.







## పశ్చిమాసియా ఉద్రిక్తతలతో విదేశీ బ్యాంకుల రుణ రికవరీ సంక్లిష్టం

**ముంబయి, మార్చి 3:** పశ్చిమాసియాలో నెలకొన్న యుద్ధ వాతావరణం వల్ల ఆసియా బ్యాంకులు ఇచ్చిన రుణాల రికవరీలు ఇపుడు సమస్యాత్మకం అవుతున్నాయి. ఆసియా, చైనా బ్యాంకులు గల్ఫ్ దేశాలకు అత్యధికంగా రుణాలచ్చాయి. గత ఏడాది 15 బిలియన్ డాలర్లవరకూ రుణాలు ఇచ్చాయి. ఎక్కువశాతం సౌదీ అరేబియా, యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్ దేశాలకే ఈ రుణాలు వెళ్లాయి. ఈ పెరుగుదల ఇపుడు ఇరాన్ సంక్షోభంతో సమస్యాత్మకంగా మారింది. సౌదీ అరేబియా రెండు లక్షల కోట్ల డాలర్ల ఆర్థిక పరివర్తన ప్యాకేజి, యుఎఇ ప్రతిష్టాత్మకమైన మౌలికవనరుల వృద్ధి ప్యాకేజి వంటివి ఎక్కువగా విదేశీ మూలధన వనరులపైనే ఆధారపడిఉన్నాయి. అయితేప్రస్తుతం ఈ భారీ బ్యాంకులన్నీ కూడా వేచిచూసేధోరణిలో ఉన్నాయి. గల్ఫ్ రుణాలు తీసుకున్న బకాయిదారులపై ఒత్తిడి పెంచకుండా యుద్ధవాతావరణం ముగిసేవరకూ వేచిచూడాలని భావిస్తున్నాయి ఇకపోతే అబూదాబి నేషనల్ ఆయిల్‌కంపెనీ జారీ చేసేందుకు తలపెట్టిన యువాన్ ఆధారిత బాండ్ల జారీని నిలిపివేసింది. 14బిలియన్‌యువాన్లు అంటే డాలర్లలో రెండు బిలియన్ డాలర్ల బాండ్లజారీకూడా నిలిపివేసింది. చైనా ఇన్వెస్టర్లనుంచి కొన్ని బిలియన్ డాలర్ల రుణాలను కూడా గల్ఫ్ ఫైనాన్షియల్ సంస్థ రాబట్టింది. అయితే యుద్ధంతంట ఈ డీల్‌ప్రస్తుతం పెండింగ్‌లోపడినట్లు అంచనా. చైనా బ్యాంకు కేంద్ర కార్యాలయాలు వీటిని ఆమోదించేందుకు వెనుకంజవేస్తున్నాయి. అందువల్లనే ఇపుడు ఇన్వెస్టర్లుకూడా రుణాల జారీకంటే బాండ్లజారీ, బంగారం,వెండిపై పెట్టుబడులకే మొగ్గుచూపిస్తున్నారు.

## 60% చమురు దిగుమతి ఇతర మార్గాల్లోనే!

**25 రోజులకు సరిపడా చమురు నిల్వలు**



**న్యూఢిల్లీ, మార్చి 3:** ఇరాన్ పరిధిలోని హర్మూజ్ జలసంధిని మూసివేయడం వల్ల భారత్‌కు చమురు కొరత అనేది ఉండదని, ప్రత్యామ్నాయ మార్గాల్లోనే 60శాతం వరకూ చమురు భారత్‌కు దిగుమతి అవుతున్నదని ఆయిల్ కంపెనీలు చెపుతున్నాయి. హర్మూజ్‌జలసంధినుంచి వచ్చే చమురు కంటే 60శాతం ఇతర మార్గాల్లోనే వస్తోందని భారత్ అధికారులు సైతం చెపుతున్నారు. మధ్యప్రాచ్యంలో నెలకొన్న ఉద్రిక్తతలు,యుద్ధ వాతావరణం, క్షిపణి దాడులు వంటి వాటితో ఇరాన్ ముందునుంచే జలసందినిమూసివేసింది. అయినా కూడా భారత్‌కు 25 రోజులకు సరిపడే చమురు నిల్వలున్నట్లు ఆయిల్‌కంపెనీలు చెపుతున్నాయి. హర్మూజ్ జలసంధిని మూసివేసిన ఇరాన్ దాటిరావాలని భావిస్తే పేల్చివేస్తామని కూడా ప్రకటించింది. దీనితో వందలాది నౌకలు ఈ జలసంధి జలాల్లోనే నిలిచిపోయి ఉన్నాయి. ఎల్పీజీ, ఎల్ఎన్‌జి నౌకలు కూడా ఇక్కడే నిలిచిపోయాయి. అమెరికాను, గల్ఫ్‌దేశాలను దృష్టిలో ఉంచుకునే ఇరాన్ ఈ చర్యకు దిగినా ఇతర దేశాల చమురు అవసరాలపై బ్రేక్‌పడుతోంది. ప్రత్యేకించి చైనాకు దిగుమతులు కూడా నిలిచిపోయాయి. 40 శాతం చమురు సరఫరా మాత్రమే ఈ కారిడార్‌గుండా వస్తోందని, 60శాతం ఇతర మార్గాల్లో వస్తున్నట్లు ఇంధనశాఖ వర్గాలు చెపుతున్నాయి. మొత్తంగా హర్మూజ్ మూసివేత భారత్‌కు ఎంతమాత్రం చమురు కొరతను తీసుకురాదని భారత్ ధీమా వ్యక్తంచేస్తోంది.

## ఐటిరంగంలో జాబ్‌మార్కెట్ 12% వృద్ధి

**న్యూఢిల్లీ, మార్చి 3:** భారత్ వైట్‌కాలర్‌జాబ్‌మార్కెట్ గతనెలలో 12% వృద్ధిని నమోదు చేసింది. ఎఐ నైపుణ్యాలున్నవారికి ఉపాధి అవకాశాలు భారీగా పెరిగాయి. ప్రత్యేకించి ఐటిరంగంలోనే ఈ వృద్ధి ఎక్కువ కనిపిస్తున్నట్లు అంచనా. నౌకరీ జాబ్‌స్పీక్ సూచీ ప్రకారంచూస్తే 12శాతంపెరిగింది. నెలవారీగా చూస్తే మరింతగా వృద్ధికనిపిస్తోంది. ఐటిరంగంలో ఆరుశాతం వార్షికవృద్ధినమోదుచేసింది. కొత్త ఉద్యోగార్థుల నియామకాలు కూడా 8శాతంవరకూ పెరిగినట్లునౌకరీ తెలిపింది. భారత్ ఆధారిత బహుళజాతి ఐటి కంపెనీలు 55శాతం నియామకాలను పెంచుకున్నాయి. ఎఐ, మెషిన్ లెరిననంగ్ నైపుణ్యాలు న్నవారికి ఐటిరంగంలో 40శాతం పెరిగాయి. వార్షిక పద్ధతిలోచూస్తే 17శాతం వరకూ ఉన్నాయి. సగటు వార్షిఖ వేతనం 20లక్షలుగా ఉంది. ఈ నియామకాలు 23శాతంవరకూ పెరిగినట్లు తేలింది. ఐటియేతర రంగాల్లోకూడా పెరిగాయి. బీమారంగంలో 28శాతం, బిపిఒ, ఐటిఆధారితసేతలు 22శాతం, రియల్‌ఎస్టేట్ 19శాతం, ఆతిథ్యం పర్యాటకం 15శాతం, రిటైల్‌రంగంలో 14శాతంవరకూ పెరిగినట్లు తేలింది. ఫిబ్రవరిలో భారత బహుళజాతిసంస్థల్లో నియామకాలు 24శాతం పెంచాయి. వీటిలో ఎఐ,మెషిన్ లెర్నింగ్ నియామకాలు 82శాతంపెరిగాయి. విదేశీ కంపెనీలు అయితే 43శాతం మాత్రమే ఉన్నట్లు తేలింది. ఐటిలో నియామకాలు క్రమేపీ పెరుగుతున్నాయి. ఎంఎన్‌సిలు ఎఐ ప్రతిభావంతులపై పెట్టుబడులు పెంచుతున్నాయి.




## 1.14 లక్షల స్టార్టప్‌లలో 12 లక్షల కొలువులు!




**ఆర్థిక వ్యవహారాల విభాగం నివేదిక**

**న్యూఢిల్లీ, మార్చి 3:** దేశంలోని 1.14 లక్షల స్టార్టప్‌లలో ఇప్పటివరకూ 12 లక్షల ఉద్యోగాలను సృష్టించాయని ఆర్థిక మంత్రిత్వశాఖ నివేదిక విడుదలచేసింది. ఆర్థిక వ్యవహారాల విభాగం విడుదలచేసిన నివేదికలో దేశం మొత్తంగా 1.14 లక్షల స్టార్టప్‌లు స్టార్టప్ ఇండియా కార్యాచరణను అనుసరించాయని, 12 లక్షల ఉద్యోగాలు సృష్టించాయని చెప్పారు. డిజిటల్ కామర్స్ ఓపెన్ నెట్‌వర్క్ 2023 నవంబరువరకూ 63 లక్షల లావాదేవీలునిర్వహించింది. ఇ ప్రపంచ వ్యాప్తంగా సవాళ్లు ఎదురవుతున్నప్పటికీ ఐపిఒలు, చట్టపరమైన మార్పులు, స్థూల ఆర్థిక వ్యవస్థ ధోరణులు, భౌగోళిక ఉద్రిక్తతలు వంటివి ఉన్నప్పటికీ భారత్ ప్రపంచంలోనే మూడో అతిపెద్ద టెక్‌స్టార్టప్ ఎకో వ్యవస్థ ఉన్న దేశంగా నిలిచింది.

950 టెక్ స్టార్టప్‌లు ఒక్క గత ఏడాదిలోనే ఆరంభం అయ్యాయి. 31వేల టెక్ స్టార్టప్‌ల ఫండింగ్ 70 బిలియన్ డాలర్లవరకూ పెంచుకున్నట్లునాస్కామ్ వెల్లడించింది. రెండు,మూడోశ్రేణి నగరాల్లో కూడా స్టార్టప్‌లు తమ పరిధిని విస్తరించాయని ఆర్థికవ్యవహారాల విభాగం అంచనావేసింది. డీప్‌టెక్ పెట్టుబడులు కూడా పెరిగాయి. ఎఐ, జెన్‌ఎఐ స్టార్టప్‌ల పెట్టుబడులు 70శాతం వరకూ స్టార్టప్‌లలోనే ఉన్నాయి. కృత్రిమమేధ పరిష్కారాలకే స్టార్టప్‌లు కూడా ప్రాధాన్యత ఇస్తున్నాయి.



## ఇరాన్‌పై వార్‌తో టెక్స్‌టైల్ ఎగుమతులకు విఘాతం

**సందిగ్ధంలో రూ.1500 కోట్ల ఎగుమతులు**

**చెన్నై, మార్చి 3:** భారత్ టెక్స్‌టైల్ ఇండస్ట్రీ ప్రస్తుత పశ్చిమాసియా ఉద్రిక్తతల్లో చిక్కుకుంది. ఇజ్రాయెల్, అమెరికా వైమానిక దాడులు ముమ్మరంచేయడంతో భారత్‌నుంచి అయ్యే ఎగుమతులు,దుస్తులు, రెడీమేడ్ ఉత్పత్తులకు విఘాతం కలిగింది. యుఎఇకి రూ.5వేలకోట్లవరకూ ఎగుమతులు సాగుతాయి. మరో రూ.1500 కోట్లు పశ్చిమాసియా దేశాలకు వెళతాయి. తిరుప్పూర్ ఒక్కటే షిప్‌మెంట్లలో నెలకకు రూ.450 నుంచి 500 కోట్లవరకూ పశ్చిమాసియా దేశాలకు వెళతాయి. వస్త్రపరిశ్రమ, రెడీమేడ్ గార్మెంట్స్ ఎగుమతుల్లో పశ్చిమాసియా భారత్‌కు గ్లోబల్‌ట్రేడ్ పాయింట్ వంటిదని వస్త్ర ఎగుమతిదారులు చెపుతున్నారు. ఖతార్, కువైట్ గగన తలాలు మూసివేయడంతో వైమాపిక మార్గాల్లో రవాణా వ్యయాలుకూడా పెరిగాయి. న్యూరాఫ్యాబ్రిక్‌ను ఇరాన్‌కు ఎగుమతిచేస్తారు. యుద్ధం కారణంగా ఈ ఎగుమతులు పూర్తిగా నిలిచిపోయాయి. దీనికితోడు చమురు సరఫరా విఘాతం కలగడంతో పాలిస్టర్ యార్న్ ఉత్పత్తికి విఘాతం కలుగుతోంది. ఇపుడు యుద్ధం కారణంగా ఆఫ్రికా, యూరోప్, కెనడా, ఉతనతర అమెరికా దేశాలకు ఎగుమతులపై ఎఫెక్ట్ పడిందని చెపుతున్నారు. 40శాతం మా ఎగుమతులు పశ్చిమాసియా ద్వారానే వెళతాయని, విదేశీ కరెన్సీ మార్పిడిరేటు కూడా డాలరుకు 110గా మారుతున్నదని దీనివల్ల డాలర్ రిజర్వులపై ఒత్తిడిపెరుగుతున్నదని చెపుతున్నారు. వాణిజ్యంలో అనిశ్చితి 15 నుంచి 20శాతంవరకూ పెరిగిందని ఎగుమతి దారుల అంచనా. ఇపుడు షిప్పింగ్‌కంపెనీలు కూడా రవాణా ఛార్జిలు పెంచేసాయి. కంటైనర్‌కు 1500 డాలర్లనుంచి రెండువేల డాలర్లకు పెంచాయి. అంతకుముందు 200 నుంచి 250 డాలర్లుగామాత్రమే ఉండేది. కొన్ని కంపెనీలయితే మూడువేల డాలర్లుకూడా కంటైనర్‌కు ఛార్జిచేస్తున్నాయి.

Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., and printed at Sy No.658/A , NH-5, Ankireddy Palem, Guntur Dist-522005. Ph:2355939, 2512322(0863), 9848812526. RNI No : APTEL / 2004 / 13725, Editor : *Damerla Sai Baba, Postal Licence/AP/Vj/GTR/57/08-10 *Responsible for selection of News under the PRBAct. Regd.: No.H/SD/337/12-14